

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం : fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

13-2-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 13, పేజీలు : 10+6 వెల : 6.50


29 వేలు దాటిన భూకంప మృతులు 5లో

16న ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ ప్రత్యేక సమావేశం

# ఉపాధి కల్పనకు ప్రత్యేక ప్రణాళిక

## ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కుల పరిరక్షణకు కార్యాచరణ

## బ్యాంకింగ్ ఉద్యోగాలకోసం తిరుపతిలో శిక్షణ సంస్థ

## సివిల్ సర్వీసు అభ్యర్థులకు విశాఖలో శిక్షణ



**విజయవాడ.ఫిబ్రవరి12,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్సీ,ఎస్టీల సంక్షేమానికి ఉద్యోగ, ఉపాధి కల్పనకు ప్రత్యేక ప్రణాళికను ప్రభుత్వం అమలు చేస్తోంది. ఇందులో భాగంగా ఈ వర్గాల వారి సంక్షేమానికి సంబంధించి ఎప్పటికప్పుడు తాజా నివేదికలను సిఎం జగన్ తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి సాంఘిక సంక్షేమ కార్యక్రమాల అమలు అంశంలో అధికారుల్లో అలసత్వానికి అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రయోజనానికి ఉద్దేశించిన కార్యక్రమాలు కార్యచరణలో లబ్దిదారులకు అందుబాటులో ఉండాలన్నారు. ఎస్సీ,ఎస్టీ చట్టం కింద నమోదైన కేసుల్లో దర్యాప్తు ప్రగతిపై ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలని సీఐడీలోని ఎస్సీ,ఎస్టీ యాక్ట్ పరిధిలోని కేసుల దర్యాప్తు వింగ్ స్పందించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దర్యాప్తునకు సంబంధించి ఎస్ఒపి పంపాలన్నారు. దర్యాప్తులో ఈ ప్రక్రియను అనుసరిస్తున్నారా,లేదా అన్నదానిపై సమీక్ష చేయాల్సి వుందన్నారు.లోటు పాట్లను మూడు నెలల్లో సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. అణగారిన వర్గాలకు పోలీసులు దగ్గరయ్యే విధంగా చర్యలు ఉండాలన్నారు.

ఇప్పటికే గ్రామ సచివాలయాలను వారంలో ఒక సారి కలెక్టర్లు సందర్శించడాన్ని తప్పనిసరి చేసామన్నారు. ఇకపై వారానికి ఒక సారి జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్పీలుకలిసి ఎస్టీ,ఎస్సీ కాలనీల్లోకి వెళ్లాలన్నారు. తద్వారా పోలీసులు అణగారిన వర్గాల సమస్యలను అర్ధం చేసుకోవడంతో పాటు వారికి దగ్గరవుతారన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో అత్యాచారాలు, హత్యకు గురైన కుటుంబాలకు ఉద్యోగావకాశాలు, రూ.10లక్షల వరకు నష్టపరిహారం అందిస్తామన్నారు. జిల్లా స్థాయిలో హైపవర్ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీలు మూడు నెలలకు ఒకసారి సమావేశం కావాలన్నారు. ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పరిధిలో కేసులపై జరిగే సమీక్షలో పాల్గొనాలన్నారు.

ఎస్సీ, ఎస్టీ చట్టంఅమలుకు సంబంధించి కమిటీలో ఉన్నసభ్యులు తమ సలహాలు, సూచనలపై తీసుకోవాల్సినచర్యలపై అధికారులు మేధోమథనం చేయాలన్నారు. తదుపరి దీనిపై కార్యచరణకు దిగాలన్నారు. దళితుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.36,605 కోట్లు వ్యయం చేసినట్లు సిఎం తెలిపారు. ప్రకాశం, కృష్ణాజిల్లాల్లో లిడ్‌క్యాప్, పాదరక్షల తయారీయూనిట్లులో ఆసక్తి కలిగిన ఎస్సీ నిరుద్యోగ యువతకు అవకాశం ≫2



## కొత్త గవర్నర్‌గా జస్టిస్ అబ్దుల్ నజీర్

### ప్రస్తుత గవర్నర్ బిశ్వభూషణ్ చత్తీస్‌గఢ్‌కు బదలీ

**విజయవాడ. ఫిబ్రవరి12, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ గవర్నర్‌గా సుప్రీం కోర్టు పూర్వపు న్యాయమూర్తి జస్టిస్ అబ్దుల్ నజీర్ నియమితులయ్యారు. రాష్ట్ర ప్రస్తుత గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఛత్తీస్‌గఢ్‌కు బదలీ అయ్యారు.నూతన గవర్నర్‌గా నియమితులైన జస్టిస్ అబ్దుల్ నజీర్ సుప్రీం కోర్టులో న్యాయమూర్తిగా పనిచేసారు.విశ్వవ్యాప్తంగా సంచలనం సృష్టించిన త్రిపుల్ తలాక్ చెల్లదని తీర్పు ధర్మాసనంలో జస్టిస్ నజీర్ ఒకరిగా ఉన్నారు. అయోధ్య అంశంలోను కీలక తీర్పును ఇచ్చిన ఇచ్చిన అయిదుగురు న్యాయమూర్తులతో కూడి ధర్మాసనంలో జస్టిస్ నజీర్ సభ్యులుగా ఉన్నారు. కర్నాటకకు చెందిన జస్టిస్ నజీర్ ఆ రాష్ట్రంలో బెలువాయిలో 1958 జనవరి 5 జన్మించారు. మంగళూరులో న్యాయవిద్య అభ్యసించారు. 1983లో కర్ణాటక హైకోర్టులో అడ్వకేట్‌గా ప్రాక్టీస్‌ను ప్రారంభించారు.2003లో కర్ణాటక రాష్ట్ర హైకోర్టు అదనపు న్యాయమూర్తి నియమితులయ్యారు. 2017 ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి అభించింది, కేంద్ర ప్రభుత్వం 12 రాష్ట్రాలకు నూతన గవర్నర్లను నియమించింది. ఈ జాబితాను అనుసరించి రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్‌ను చత్తీస్‌గడ్‌కు బదలీ చేసారు. ఆయన ≫2

12 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు 3లో



## నాలుగు హైకోర్టులకు చీఫ్ జస్టిస్‌ల నియామకం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** దేశంలోని నాలుగు రాష్ట్రాల హైకోర్టులకు ప్రధాన న్యాయమూర్తులను నియమించినట్లు ఆదివారం కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. గుజరాత్ హైకోర్టులో పనిచేస్తున్న జస్టిస్ సోనియా గిరిధర్ గోకంజ్‌ను ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి కల్పించారు. తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా ఆమె గుజరాత్ హైకోర్టులో నేటివరకూ ఉన్నారు. అక్కడ ఉన్న అరవింద్ కుమార్‌ను సుప్రీం కోర్టుకు పదోన్నతిపై పంపించడంతో ఆయన స్థానంలో గోకంజ్‌ను నియమించారు. రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సందీప్ మెహతాను గువాహతి హైకోర్టు న్యాయమూర్తిగా నియమించారు. ఒడిశా హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ ≫2

# జనతంత్ర లేదు.. ధనతంత్రమే!

## రాష్ట్ర పరిస్థితులపై అసంతృప్తి వ్యక్తం చేసిన కేంద్రమంత్రి దేవాన్స్ చౌహాన్

### ఎపికి కేంద్ర బడ్జెట్‌లో రూ. 42 వేల కోట్లు ఇచ్చాం

### రూ. 68 వేల కోట్లతో రోడ్ల నిర్మాణం



ఆదివారం కర్నూలులో మీడియాతో మాట్లాడుతున్న కేంద్రమంతి దేవాన్స్ చౌహాన్

**కర్నూలు బ్యూరో, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో ధనతంత్ర పాలన కొనసాగుతుందని ఎక్కడ కూడా జనతంత్ర అనేది కనిపించడం లేదని కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి దేవాన్స్ చౌహాన్ అన్నారు. కాబట్టి ఏపి ప్రజలు బిజెపికి మద్దతిస్తే జనతంత్రమైన పాలన అందించి చూపుతామన్నారు. కేంద్రబడ్జెట్‌పై రాయలసీమ మేధావులతో ఏర్పాటు చేసిన సదస్సుకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మాజీ రాజ్యసభ సభ్యులు టిజీ వెంకటేష్ అధ్యక్షతన కర్నూలులో జరిగిన ఈ సదస్సునుద్దేశించి మంత్రి మాట్లాడారు. జనరంజకమైన బడ్జెట్‌ను ప్రధాని మోడీ నేతృత్వంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. ప్రతిపక్షాల వాదనలు అర్ధరహితమని తెలిపారు. అలాగే ఏపి అభివృద్ధికి కేంద్రంఅందిస్తున్న సహకారంపై మాట్లాడారు. ఏపికి కేంద్రబడ్జెట్‌లో రూ.42 వేల కోట్లు కేటాయించామని గతంలో ఎప్పుడు ఈ స్థాయిలో బడ్జెట్ కేటాయించలేదన్నారు.

ఏపిలో స్పెషల్‌స్టేటస్ పేరు లేకపోయినా రూ.48 వేల కోట్ల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. అలాగే రూ.68 వేల కోట్లతో రోడ్ల నిర్మాణం కొనసాగుతోందని, ఎయిమ్స్ కోసం రూ.6వేల కోట్లు కేటాయించామని పేర్కొన్నారు. కర్నూలులో డిఆర్‌డిఓకి రూ.3వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని, ఏ అభివృద్ధి విషయమైనా రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించిన తరవాతనే కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని స్పష్టత ఇచ్చారు. నేడు ప్రపంచంలో చాలాదేశాలు దివాళా దిశగా నడుస్తున్నాయని ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, శ్రీలంక వంటి దేశాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయాయన్నారు. అయితే భారత్ మాత్రం ఆర్థిక మాంద్యంను ఎదుర్కొని నిలదొక్కుకుంటుందన్నారు. అదేవిధంగా బిజెపి నేత,మాజీ రాజ్యసభ సభ్యుడు టిజీ వెంకటేష్ మాట్లాడుతూ కేంద్రం లక్షలాది ఇళ్లు కట్టించిందని ప్రభుత్వం వాటిని లబ్దిదారులకి ఇస్తే బిజెపి ప్రభుత్వం మరికొన్ని ఇళ్లు మంజూరు చేస్తుందన్నారు. వాటర్,రోడ్లు,రైల్వేలకు కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందని కానీ రాష్ట్ర ప్రభుత్వం వాటిని జీతాలకు వాడుకుంటోందన్నారు. గత బడ్జెట్‌తో పోలిస్తే ఈ బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి దాదాపు రూ.70వేల కోట్ల నిధులు కేటాయించిందని తెలిపారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం వాటిని సద్వినియోగం చేసుకోకుండ స్పెషల్ స్టేటస్ ఇష్యూను తెరపైకి తీసుకొస్తుందని విమర్శించారు. స్పెషల్ స్టేటస్‌కు బదులుగా ఇన్‌డైరెక్ట్‌గా కేంద్రం పలు అబివృద్ధి పనులకు భారీగా నిధులు ఇస్తోందని రాష్ట్ర ప్రభుత్వం వాడుకోవడం లేదని దీనివల్ల ఆ ఫండ్స్ వెనక్కి వెళుతున్నాయన్నారు. కొందరి నాయకుల వల్ల కర్నూలు శివారులోని రైల్వే రీ హ్యాబిటేషన్ పనులకు ఆటంకం కలిగిందని దీనివల్ల కాంట్రాక్టర్లు పనులు చేయలేకపోతున్నారని టీజీ తెలిపారు.

## 9 జిల్లాలకు డిఇఒల నియామకం

**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాలకు విద్యాశాఖాధికారులు (డిఇఒ)లను నియమించారు. ఆ మేరకు పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ ఉత్తర్వులు జారీచేసారు. రాష్ట్రంలో విద్యాశాఖ పరిధిలోనే వెయిటింగ్‌లో ఉన్న ముగ్గురుతో పాటు మరో అయిదుగురికి ఆయా జిల్లాలకు డిఇఒలను నియమించారు. ప్రకాశం జిల్లా విద్యాశాఖాధికారి విజయ భాస్కర్‌ను ప్రభుత్వం బదిలీ చేసింది. అయితే ఆయనకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వకుండా రాష్ట్ర పాఠశాలవిద్యకు రిపోర్టుచేయాలని ఆదేశించారు. ఐటిడిఎ పాడేరు డిఇఒ డాక్టర్ పి,రమేష్‌ను నెల్లూరులోని డైటప్ ప్రిన్సిపల్‌గా బదలీ చేసారు. ఆర్ గంగా భవానిని నెల్లూరుజిల్లా డిఇఒగా, కె. శ్యామూల్‌ను ఐటీడీఏ పాడేరుకు బదలీ చేయడంతో పాటుగా అల్లూరి సీతారామరాజు జిల్లా డిఇవోగా బాధ్యతలు అప్పగించారు,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా డిఇఒగా ఇన్‌చార్జీ బాధ్యతలపై కమల కుమారిని ఎస్ఎస్ఏ నుంచి నియమించారు. ఏలూరు జిల్లాకు ఎన్వీ రవిసాగర్, అనంతపురం జిల్లాకి ఎం.సాయిరామ్,కాకినాడకు కెఎన్‌వీఏఎస్ అన్నపూర్ణను అనకాపల్లికి ఎం.వెంకట లక్ష్మమ్మలను ఆయా విద్యా విభాగాలనుంచి ఇన్‌చార్జీలుగా నియమించారు.

# సొంతింటి కల నెరవేరేనా?

## టిటిడి ఉద్యోగులకు స్థలం చూపారు..ప్లాటింగ్ మరిచారు!



**తిరుమల,ఫిబ్రవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** దాదాపు మూడుదశాబ్దాల కాలంనుంచి ఎదురుచూస్తున్న సొంతింటి కల ఈ ఏడాది అయినా సాకారమవుతుందా!?అనే విస్మయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగులు వ్యక్తం చేస్తున్నారు. సొంతింటి కోసం ఉద్యోగులు సుమారు 4వేలమందికి పైగా దాదాపు సుదీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్నారు. తమ వాటాగా నగదు రూపంలో డబ్బులు చెల్లించినా ఇప్పటికీ స్థలాలకు ప్లాటింగ్ చేయడం జరగలేదని పలువురు ఉద్యోగులు అంతర్మథనం చెందుతున్నారు. ఇంటిస్థలాల విషయం ఇప్పుడు ముందు నుయ్యివెనుక గొయ్యి చందంగా తయారైందని అంటున్నారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తున్నామని చెబుతున్న టిటిడి అధికారులు, పాలకమండలి ఇంటిస్థలాలపై ప్రత్యేక దృష్టి సారించాలనికోరుతున్నారు. ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో తిరుమల,తిరుపతి పరిసరాల్లోని పలు ఆలయాల్లో, అనుబంధ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగుల నివాసాల కోసం ప్రభుత్వం నిబంధనల మేరకు స్థలాలు చూపినా, మూడునెలలుగా ప్లాటింగ్ చేసి కేటాయించడం మరిచారనే టిటిడిలో గుప్పుమంటోంది.

టిటిడి ఉద్యోగులకు ఇళ్లస్థలాల కోసం తిరుపతి జిల్లా పరిధిలోని వడమాలపేట మండలం అరణ్యంపాదిరేడు గ్రామ శివార్లలోని సుమారు 300 ఎకరాలు భూమిని గత ఏడాదే టిటిడికి ప్రభుత్వం కేటాయించింది.దీనికి సంబంధించి సుమారు 62కోట్ల రూపాయలు నిధులను చెక్కురూపంలో టిటిడి పాలకమండలి ,టిటిడి పూర్వ ఇఒ (ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి) డాక్టర్ కెఎస్ జవహార్‌రెడ్డి చొరవతో ఉద్యోగసంఘాల నాయకులు తిరుపతి జిల్లాకలెక్టర్‌కు అంద జేశారు. అంతేగాక ఈ స్థలం పక్కనే మరో 140 ఎకరాల అదనపు స్థలం కూడా టిటిడికి కేటాయించేందుకు ప్రభుత్వం సుముఖత చూపింది. ఈ స్థలాలను కేటాయించడంలో ఎదురైన చిన్న ఇబ్బందులను పరిష్కరించడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచనలతో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే, తుడ ఛైర్మన్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు.అయితే ఇప్పటివరకు ఉద్యోగుల ఇళ్లస్థలాలకు కేటాయించిన భూమిని అప్పగించక పోవడంతో, అవసరమైన పనులు కూడా ముందుకుసాగలేదు.

ప్రభుత్వం నుంచి స్థలం పూర్తిగా టిటిడికి స్వాధీనం పరిచినా తరువాత అభివృద్ధి నత్తనడకన ఉందని చెబుతున్నారు. ప్రస్తుతం టిటిడికి కేటాయించిన 300 ఎకరాల భూమిలో ఒక్కో ఉద్యోగికి 40 అంకణాలు కేటాయించినా 4,500 మంది వరకు ఉద్యోగులకు ప్లాటింగ్ గుర్తించే వీలుకలుగుతుంది. అయితే దాదాపు ఏడాది కావస్తున్నా తమ ఇళ్లస్థలాల కేటాయింపు విషయంపై ఆలస్యమవుతుండటంతో టిటిడి ఉద్యోగులు అంతర్మథనం చెందుతు ≫2

## ప్రపంచ దేశాల్లో 67.75 కోట్ల మందికి వైరస్

### 67.82 లక్షల మంది మృతి 5లో

## ఆయన రూటే సెపరేటు!

### సివిల్ పంచాయితీల్లో ప్రమేయం?

### గంజాయి కేసులో స్వాధీనం చేసుకున్న కారులో షికార్లు

### వివాదంలో అనకాపల్లి డిఎస్పీ

### చర్యలకు సిద్ధమవుతున్న ఉన్నతాధికారులు



**విశాఖ క్రైం - ప్రభాతవార్త:** పోలీస్ శాఖలో ఆయన గారి రూటే సపరేటు.. తరచూ సివిల్ పంచాయితీల్లో మునుగుతూ తేలుతూ కనిపిస్తారు. ఆయన గారి పరిధిలో ఏ పోలీస్ స్టేషన్ కైనా సివిల్ కేసు వచ్చిందంటే సూపర్ వైజింగ్ పేరిట ప్రత్యక్షమై కాసులు కురిపించేలా కేసును మార్చడంలో ఆయన గారు దిట్టలా ఆరోపణలైతే ఎక్కువగానే ఉన్నాయి. తరచూ జరిపే సివిల్ పంచాయితీలన్నీ పక్కన పెడితే పలు కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను సైతం అయ్య గారు సొంతంగా వాడుకోవడం చర్చనీయాంసంగా మారింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న సదరు పోలీస్ అయ్యగారు ఎవరో కాదు అనకాపల్లి డిఎస్పీ సునీల్. తాజాగా గంజాయి కేసులో పట్టుబడిన కారులో డిఎస్పీ షికార్లు చేసినట్టు ఆరోపణలు చక్కర్లు కొడుతున్నాయి.

**ఆరోపణల్లో వాస్తవమెంత?**

అనకాపల్లి డిఎస్పీ సునీల్‌పై వచ్చిన ఆరోపణలపై వాస్తవం ఎంత ఉందో తెలియదు కానీ గంజాయి కేసులో పట్టుబడిన కారులో ≫2

# మాతృభాషను కచ్చితంగా నేర్చుకోవాలి..

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



**విజయవాడ,ఫిబ్రవరి12, ప్రభాతవార్త ప్రతినిధి:** మాతృభాషను ప్రతి ఒక్కరు కచ్చితంగా నేర్చుకోవాలని భారత పూర్వ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. మాతృభాషను ఎవరు విస్మరించకూడదని, అలాచేస్తే విపరిణామాలు చోటు చేసుకుంటాయన్నారు. పిల్లలకు తెలుగును తల్లిదండ్రులు తప్పని సరిగా నేర్పించామన్నారు. సామాజిక అవసరాలకు అనుగుణం ఇతర భాషల్లో అధ్యయనం మంచిదనేని,అయితే తల్లిభాషను వదిలిపెట్టడం మంచిది కాదన్నారు.విజయవాడలో మహాత్మాగాంధీ రోడ్డును ఎంజీరోడ్డుగా పిలవడం మన దౌర్భాగ్యమన్నారు. ఎంజీ రోడ్డును మహాత్మా గాంధీ రోడ్డుగానే పిలవాలని కోరుతున్నానన్నారు. ధర్మరక్షణ కోసం, మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యం కోసం పూర్వీకులు ఆలయాలు నిర్మించారన్నారు. సూర్యుడి వెలుతురును వినియోగించుకున్నన్నాళ్లు, మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. రాత్రి త్వరగా పడుకుని సూర్యోదయం వేళల్లో లేవాలని సూచించారు.

సెల్‌ఫోన్ అతిగా వినియోగిస్తే హెల్‌ఫోన్ అవుతుందన్నారు. సెల్‌ఫోన్‌ను పరిమితంగా మాత్రమే వాడాలన్నారు.విజయవాడ యనమలకుదురులోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయాన్ని వెంకయ్య నాయుడు సందర్శించి,స్వామివారికి పూజలు చేసారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. సనాతన సంప్రదాయక వ్యవస్ద మంచిజీవితానికి మార్గదర్శనం అన్నారు.నేటి సాయంత్రం ఆయన విజయవాడ పుస్తక మహోత్సవంలో గొల్లపూడి మారుతీరావు సాహిత్యవేదికపై సుప్రసిద్ధ కవి ముదివర్తి కొండమాచార్యుల శతజయంతి సభ, మల్లంపల్లి సోమశేఖరశర్మ వ్యాససంకలనాల ఆవిష్కరణ సభలో పాల్గొన్నారు.

ఎమ్మెస్కో అధినేత విజయకుమార్ సభా నిర్వహణలో సాగిన ఈ సభకు ఐఎఎస్ అధికారి బుడితి రాజశేఖర్,కవి,సాహిత్యవేత్త వాడ్రేవు చిన వీరభద్రుడు, సుప్రసిద్ధ చరిత్రకారులు వకుళాభారణ రామకృష్ణ, ఎమ్మెస్కో సంపాదకులు డి.చంద్రశేఖర రెడ్డి ఆహ్వానితులుగా ఉన్నారు. విజయవాడలో 33వ పుస్తక ప్రదర్శనకు మంచి ఆదరణ లభిస్తోంది.

అయితే మహోత్సవానికి ఎంపిక చేసిన గ్రౌండ్ అధ్వాన్నంగా ఉండటంతో పుస్తక ప్రియులు ఇబ్బంది పడుతున్నారు.



ఆదివారం ఢిల్లీ-ముంబయి ఎక్స్‌ప్రెస్ హైవేను ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ. చిత్రంలో కేంద్రమంత్రి గడ్కరీ ప్రభృతులు

# తెలంగాణ సభ నిరవధిక వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి12:** తెలంగాణ శాసనసభ సమావేశాలు ముగిశాయి. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖరరావు ప్రసంగం అనంతరం సభను స్పీకర్ పోచారం శ్రీనివా స్‌రెడ్డి నిరవధికంగా వాయిదా వేశారు. మొత్తం 56.25 గంటల పాటు బడ్జెట్ సమావేశాలు కొనసాగాయి. ఈనెల 3న తెలంగాణ బడ్జెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగంతో మొదలయ్యాయి. 2నెల 6న ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవే శపెట్టారు. ఆ తర్వాత గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై సభ చర్చించింది. అలా గే పలు బిల్లు,తీర్మానాలపై చర్చ సాగింది. సమావేశాలు చివరి రోజైన ఆదివారం ఆర్థిక మంత్రి హరీశ్‌రావు ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశపెట్టారు. అలాగే ప్రశ్నోత్తరాల్లో భాగంగా బస్తీ దవాఖానాలు, గురుకులాలు, హరిత వనాలు, పునరుత్పాదక ఇంధన వనరులు, సమీకృత వ్యవసాయ మార్కెట్లు, పంట రుణాల మాఫీ, అక్షరాస్యత తదితర అంశా లపై సమా ధానాలు ఇచ్చారు. చివరగా ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ అనంతరం సిఎం కెసిఆర్ సమా ధానం ఇచ్చారు. అనంతరం శాసనసభను నిరవధకంగా వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ పోచారం ప్రకటించారు.

# సొంతింటి కల నెరవేరేనా?

≫న్నారు. టిటిడిలో తిరుమల,తిరుపతితోబాటు స్థానికంగా పలు ఆలయాల్లో, విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు మూడు దశాబ్దాలుగా ఇళ్ళస్థలాల కోసం వేయికళ్ళతో ఎదురుచూస్తు న్నారు. గతంలో పదేళ్ల క్రిందట ఉద్యోగులకు ఇళ్ల స్థలాల కోసం ఎస్వీపూర్‌హోమ్, ఎస్వీ డైరీ ఫామ్, బ్రాహ్మణపట్టు, ఎస్‌జిఎస్ కళాశాలవద్ద, వినాయక నగర్ క్వార్టర్స్ ప్రాంతాల్లో అపార్టుమెంట్‌ల నిర్మాణానికి 3,500మంది ఉద్యోగులకు అవకాశం కల్పించేలా కార్యాచరణ రూపొందించారు. కానీ ఈ స్థలాలపై కొందరు సుప్రీంకోర్టువరకు వెళ్లడంతో ఎక్కడివేసిన గొంగళి అక్కడే ఉంది. ఇంత జరిగినా ఈ స్థలాలు కేటాయింపుపై కూడా టిటిడి ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. మొత్తంమీద స్థలాలు చదును చేసి ప్లాటింగ్ కేటాయిస్తే తప్ప ఈఏడాదిలోఅయినా సొంతింటి కల సాకారమవుతుందో లేదోననే నిరాశతో ఉద్యోగులు మథనపడుతున్నారు.

# ఉపాధి కల్పనకు ప్రత్యేక ప్రణాళిక

≫ కల్పించినట్లు సిఎం స్పష్టం చేసారు.ఎస్సీ నిరుద్యోగులకు బ్యాంకింగ్ ఉద్యోగాల కోసం తిరుపతి,సివిల్ సర్వీస్‌లకు వెళ్లే వారి కోసం విశాఖలో, గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాల కోసం విజయవాడలోను శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ వర్గాలకు అందిస్తున్న సహకారానికి సంబంధించిన ప్రతి దళిత,ఆదివాసీ లబ్ధిదారునికి తెలియచేయాలన్న సిఎం ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. ఎస్సీ,ఎస్టీల సంక్షేమంతో పాటుగా వారికి వర్తించాలని అన్నిహక్కులు ఇందుకు అనుగుణంగా సిఎం జగన్మోహనరెడ్డి కీలకాదేశాలను అధికార యంత్రాంగానికి ఇచ్చారు. ఈ అంశానికి సంబంధించి సిఎం జగన్మోహనరెడ్డి అధికారుల పలు మార్గదర్శకాలు ఇవ్వడంతో పాటుగా ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రయోజనాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు నిర్దేశించారు. వారి హక్కులను కాలరాయడానికి ప్రయత్నించే అరాచకశక్తులను అత్యంత కఠినంగా అణచివేస్తామని స్పష్టం చేసారు. దళిత,ఆదివాసీ వర్గాలకు వ్యతిరేకంగా నేరాలకు పాల్పడే వారు ఎవ్వరైనప్పటికి ఉపేక్షించేది లేదని తెల్చిచెప్పారు. ఎస్సీ,ఎస్టీ చట్టానికి సంబంధించి రాష్ట్ర పరిధిలో తలెత్తిన పోలీసుశాఖ కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. తప్పచేసిన వారు తమ వారైనా సరే. సంబంధిత పోలీసు అధికారు లపై ఆ శాఖ అత్యంత కఠినంగా చర్యలు తీసుకుం దన్నారు. అణగారిన వర్గాల పోలీసులు దగ్గరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అధికారులతో కమిటీ సభ్యుల సమావేశమై.వీటిపై మరోసారి చర్చించాలన్నారు. ప్రత్యేక కోర్టులపైన, ప్రత్యేకంగా న్యాయమూర్తుల నియామకంపైనా, బాధి తులకు అందాల్సిన సహాయంపైన దృష్టి పెట్టాల న్నారు.హోంమంత్రి, పట్టణాభివృద్ధి, ఉపముఖ్య మంత్రులు, ఇతర మంత్రి పదవులను ఎస్సీ,ఎస్టీ వర్గాలకు వెంచిన వారన్నారు.అణగారిన వర్గాలకు అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతోనే,వారికి కంపర్ట్ ఉద్యోగాల ఈ నిర్ణయం తీసుకున్నామ న్నారు. ఎస్సీఎస్టీ అత్యాచార.హత్యకు గురైన వారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం కల్పి స్తున్నామన్నారు.ఎస్సీ,ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం అమలుపై రాష్ట్ర స్థాయి(స్టేట్‌లెవెల్) హైపవర్ విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ సమావేశాల నిర్దేశిత వ్యవధిని పెట్టుకుని నిర్వహించాల్సి వుందన్నారు.ఈ సమావేశాల నిర్ణయాలు కచ్చితంగా అమలు చేయా లన్నారు. ఎస్సీలకు, ఎస్టీలకు అన్యాయం జరుగు తుంటే చూస్తూ ఉరుకునే స్థితిలో ప్రభుత్వం లేద న్నారు. కింది వర్గాలపట్ల గత ప్రభుత్వం చులకనగా వ్యవహరించిందన్నారు. తమ ప్రభుత్వం బలహీన, బడుగు వర్గాలను ఎవ్వరెన్ని అడ్డంకులు సృష్టించిన ఆదుకుంటుందన్నారు. వారి పట్ల ఎవ్వరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించిన సహించబోమన్నారు.చట్టానికి ఎవ్వరు అతీతులు కారనే దృక్పథానికి అనుగుణంగా నియమ, నిబంధనలను ప్రకారం చర్యలు తీసుకుంటు న్నారన్నారు. ఎస్సీలపై హద్దులు మీరి ప్రవర్తిం చడమే కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్పై, సీఐలపై తీవ్రస్థాయిలో చర్యలు తీసుకున్నామ న్నారు. వేధింపులకు గురైన కేసుల్లో బాధితులకు ఆర్థిక సహాయాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నామ న్నారు. గత ప్రభుత్వాలు ఎస్సీ,ఎస్టీల ఆత్మగౌరవా నికి భంగం కలిగించేరీతిలో వ్యవహరించా యన్నారు, వారి కనీస హక్కులకు భంగం కలుగు తున్నా, నిమ్మకు నీరెత్తిన రీతిలో వ్యవహరించా యన్నారు. ఎస్సీ,ఎస్టీ చట్టం అమలుపై క్రమం తప్పకుండా సమీక్ష జరగాల్సివుండగా 2013 తరువాత కాలంలో రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీల అభ్యున్నతి, వారి హక్కుల సంబంధించి ఎస్సీ, ఎస్టీలపై వేధింపుల నిరోధక చట్టం అమలుపై రాష్ట్ర స్థాయి (స్టేట్‌లెవల్) హైపవర్ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగిన విషయాన్ని ప్రస్తావిస్తూ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ సమావేశాన్ని నిర్వహించామన్నారు. గత ప్రభుత్వ చట్టం అమలులో గత ప్రభుత్వ దృష్టి పెట్టకపోయా, అత్యంత దుర్మార్గంగా వ్యవహరించింద న్నారు. ఉన్నత స్థాయిలో ఎన్నడు ఎస్సీ,ఎస్టీల సంక్షేమంపైన దృష్టి పెట్టలేదన్నారు. ఎస్సీ,ఎస్టీ వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం పూర్తి స్థాయి కార్యాచరణ చేపట్టిందన్నారు.ఎస్సీ,ఎస్టీ వర్గాలకు పూర్తి స్థాయి జీవన భద్రత కోసం అన్ని విధాలుగా చర్యలు చేపడుతుంది. వారికి సామాజిక భద్రత, విద్య, ఉద్యోగ కల్పనలో ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టింది. ఇదే సందర్భంలో దళితుల సంక్షేమానికి రూ.40వేల కోట్లను ప్రభుత్వం కేటాయించింది. మన ప్రభుత్వం ఆ కోవసీన పరిస్థితులు లేకుండా తీసుకుంటున్న చర్యలు మంచి ఫలితాలను ఇచ్చిందన్నారు. ఇప్పుడు మనం ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. మనం ప్రతి ఏటా తప్పని సరిగా హైపవర్, విజిలెన్స్, మానిటరింగ్ సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. ఆ విధంగా మనం ప్రతి ఏటా పరిస్థితులను సమీక్షించు కుందా మన్నారు. ఎస్సీఎస్టీ వర్గాల సంక్షేమ విషయంతో పాటుగా వారికి ఉపాధి కల్పన అవకాశాలను మెరుగుపర్చే దిశలో ప్రభుత్వం కార్యచరణను అమలు చేస్తుంది.



ఆదివారం బెంగళూరులో ఏరో ఇండియా కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్

# కొత్త గవర్నర్‌గా జస్టిస్ అబ్దుల్ నజీర్

≫ దాదాపు మూడున్నర ఏళ్లపాటు ఏపీ గవర్నర్‌గా వ్యవహరించి,ప్రజల మన్ననలను అందుకున్నారు. కేంద్రం వీరితో పాటుగా మహారాష్ట్రకు రమేష్‌బైస్, హిమాచల్‌ప్రదేశ్‌కు శివ ప్రతాప్ శుక్లా, అరుణాచల్‌ప్రదేశ్‌కు లెఫ్టినెంట్ జనరల్ కైవల్య త్రివిక్రమ్ పర్నాయక్, సిక్కింకు లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య,జార్ఖండ్‌కు సీపీ రాధాకృష్ణన్, అసోంకు గులాబ్‌చంద్ కటారియా,మణిపూర్‌కు అనుసూయ, నాగాలాండ్‌కు గణేశన్,మేఘాలయకు ఫాగు చౌహన్, బీహార్‌కు రాజేంద్ర విశ్వనాథ్,లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా బీబీ మిశ్రా నియమితులయ్యారు. ఎపి నూతన గవర్నర్‌గా నియమితులైన జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను సిఎం జగన్ అభినందించారు.ఆయన నియామకాన్ని స్వాగతించారు.రాష్ట్రంలో సర్వసమగ్రతాభివృద్ధికి జస్టిస్ నజీర్ సహకారంతో ముందుడుగులు వేస్తామన్నారు.

**బిశ్వభూషణ్‌కు సిఎం జగన్ అభినందనలు**

బిశ్వభూషణ్ హరిచందన్ చత్తీస్‌గడ్ గవర్నర్‌గా నియమితులైన సందర్భంగా ఆయనను సిఎం జగన్ అభినందించారు.తమ ప్రభుత్వం సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల అమలులో సత్ఫలితాలను సాధించడంలో బిశ్వభూషణ్ హరిచందన్ అందించిన సహకారం మరువలేనిదన్నారు. ఆయన చేయూతతోనే ప్రతి కార్యక్రమాన్ని ఫలవంతంగా నిర్వహించామన్నారు.ఏ కార్యక్రమం అమలు విషయంలోనైనా ఆయన క్షుణంగా అవగాహన చేసుకుని చక్కటి మార్గదర్శనం చేసారన్నారు. గవర్నర్‌గా బిశ్వభూషణ్ హరిచందన్ అనితర సాధ్యమైన రీతిలో బాధ్యతలను నిర్వహించారన్నారు.ఆయన బదలీ అనుహ్యమైందన్నారు.ఆయన సహకారం ఎన్నటికి మరువలేమని స్పష్టం చేసారు.సామాన్యులకు సైతం అందుబాటులో ఉండే గవర్నర్‌గా ఆయన గుర్తింపు పొందారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత సఖ్యంగా ఉంటూ,పలు సంక్షేమ కార్యక్రమాల అమలును స్వయంగా పర్యవేక్షించారు.రెడ్ క్రాస్ తదితర స్వచ్ఛంధ సంఘాలకు స్పూర్తిదాయకంగా నిలిచారు.పర్యావరణ పరిరక్షణాంశాల్లో కీలకంగా వ్యవహరించారు.స్వతహా రచయిత అయిన బిశ్వభూషణ్ హరిచందన్ సాహిత్యకారులను ప్రోత్స హించారు.సాహిత్యంలో అకాడమీ పురస్కారాన్ని అందుకున్న ఆయన ఒడిశాలో రచించిన స్వాతంత్ర సంగ్రామ నేపథ్య రూపకాన్ని ఆంధ్రాలోను ప్రదర్శించారు.ముఖ్యమంత్రి జగన్, గవర్నర్ బిశ్వభూషణ్‌ల నడుమ తండ్రి కొడుకులా అన్నట్లుగా సంబంధ బంధావ్యాలు కొనసాగాయి.

# ఆయన రూటే సెపరేటు!

≫ షికారు చేసినట్టు వచ్చిన ఆరోపణలపై మాత్రం ఉన్నతాధికారులు సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. అసలు గంజాయి కేసులో స్వాధీనం చేసుకున్న కారులో అనకాపల్లి డిఎస్పీ సునీల్ కుటుంబంతో షికార్లు చేయడం మరో కేసులోని వాహనం నెంబర్‌ను షికారు చేసిన కారుకు ఉపయోగించారని వెల్లువెత్తుతున్న ఆరోపణల్లో వాస్తం ఎంత ఉందని ఉన్నతాధికారులు ఇప్పటికే విచారణ జరుపుతున్నట్లు తెలుస్తుంది. దీనిపై అనకాపల్లి ఎస్పీ గౌతమి శాలిని ప్రభాతవార్త వివరణ అడిగేందుకు ఫోన్లో ప్రయత్నించగా స్పందించలేదు.

**తీగ లాగండి... డొంక కదులుతుంది...**

గంజాయి కేసులో దొరికిన షిఫ్ట్ డిజైర్ ఎపి 31 బిఎన్ 1116 నెంబర్ గల కారులో డిఎస్పీ సునీల్ షికార్లు చేయడం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అదే విధంగా కొన్ని రోజుల క్రితం విశాఖ బీచ్ రోడ్లో ఓ బైకును ఢీకొని పరారైనట్లు తెలుస్తుంది. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే అనకాపల్లి డిఎస్పీ సునీల్‌పై అన్నీ ఇన్నీ ఆరోపణలు కావు. తీగ లాగితే డొంక కదులుతుందని, పూర్తిస్థాయిలో విచారణ జరిపితే అయ్యగారి వ్యవహారం బయట పడుతుందనే అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. ఓ వైపు సివిల్ సెటిల్‌మెంట్స్ మరోవైపు సిఐలకు, ఎస్సైలకు పెట్టి ఇండెంట్స్, అక్రమ కేసులు బనాయిస్తానంటూ బెదిరింపులు తదితర ఆరోపణలపై డీజీపీ విచారణ జరిపితే అన్నీ బయటకు వస్తాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# నియామకం

≫ జస్వంత్‌సింగ్‌ను త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతిపై నియమించారు. అలాగే గువాహతి హైకోర్టులో న్యాయమూర్తిగా ఉన్న ఎన్ కోటీశ్వర్ సింగ్‌ను జమ్ముకాశ్మీర్, లడక్ ప్రధాన న్యాయమూర్తిగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేసామని కేంద్ర న్యాయశాఖ మంత్రి వివరించారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:12/02/23

DAY - SINGAM SERIES Dr No:173
1st Prize Rs.100000/- 339261
2nd Prize Rs.7000/- 23340
3rd Prize Rs.3500/-
02134 02338 31225 34650 45021
53649 53951 56479 85152 95990
4th Prize Rs.200/-
0936 1014 3505 6163 7149 7434 8145
8641 9235 9628
5th Prize Rs.100/-
0417 0724 0738 3599 4129 5055 6358
6481 7391 9571
6th Prize Rs.50/-
0123 2221 3671 5387 7009 8089 9094
0162 2423 3997 5455 7027 8093 9120
0278 2439 4040 5559 7063 8127 9274
0561 2479 4041 5814 7102 8264 9280
0843 2512 4068 5896 7179 8271 9407
0902 2536 4077 6001 7201 8272 9484
0933 2547 4280 6085 7227 8273 9634
1036 2613 4441 6196 7585 8384 9689
1233 2717 4567 6433 7586 8415 9759
1303 2865 4705 6440 7788 8505 9975
1484 2896 4796 6458 7812 8614
1653 3012 5039 6469 7825 8682
2027 3327 5120 6580 7958 8791
2064 3610 5230 6815 8009 8932
2148 3612 5363 6871 8073 9062

DAY - KUIL SERIES Dr No:173
1st Prize Rs.100000/- 485293
2nd Prize Rs.7000/- 24679
3rd Prize Rs.3500/-
15098 16830 36795 43706 46318
52253 55432 58318 61583 76571
4th Prize Rs.200/-
0174 0574 3046 3132 3297 3433 4491
4820 6268 9315
5th Prize Rs.100/-
0377 1850 2647 3886 4477 6851 7201
8259 8820 9532
6th Prize Rs.50/-
0125 1922 4073 5299 6977 8272 9407
0253 2101 4201 5300 7203 8360 9600
0483 2172 4213 5448 7274 8384 9707
0489 2312 4350 5458 7276 8406 9710
0641 2533 4373 5491 7307 8448 9743
0923 2606 4450 5815 7484 8561 9849
1053 2620 4595 5860 7485 8602 9864
1081 2925 4606 5904 7756 8697 9881
1199 3044 4663 5996 7816 8749 9913
1312 3307 4731 6000 7895 8801 9927
1376 3336 4755 6086 7937 8890
1415 3352 4909 6122 8061 8905
1422 3512 5076 6330 8076 8974
1472 3799 5089 6479 8212 9344
1905 3976 5281 6698 8251 9362

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:12/02/23

DAY - ROSA SERIES Dr No:173
1st Prize Rs.100000/- 235385
2nd Prize Rs.7000/- 91058
3rd Prize Rs.3500/-
03828 09512 10633 35379 56089
56868 57062 61414 68641 89501
4th Prize Rs.200/-
1256 5188 5468 5633 6116 6469 7550
7680 7854 9253
5th Prize Rs.100/-
0724 1209 1827 1978 2364 4492 5956
7728 8843 9330
6th Prize Rs.50/-
0150 2105 4149 5699 7476 8190 9254
0174 2241 4239 5862 7494 8211 9299
0389 2309 4326 6130 7518 8287 9462
0480 2658 4483 6226 7578 8399 9491
0507 2793 4532 6378 7635 8511 9611
0722 2972 4551 6398 7637 8645 9630
0832 3355 4699 6416 7659 8714 9775
1085 3493 4705 6480 7666 8796 9880
1253 3523 4707 6687 7670 8882 9887
1449 3558 4754 6902 7804 8911 9971
1497 3599 4816 7018 7993 8965
1555 3818 4925 7086 7999 9060
1658 3864 5053 7127 8015 9087
1958 3923 5597 7200 8176 9134
2101 3995 5643 7292 8184 9166

DAY - DEAR SERIES Dr No:173
1st Prize Rs.100000/- 553727
2nd Prize Rs.7000/- 19835
3rd Prize Rs.3500/-
02835 37020 38639 39128 42667
45864 75329 85781 90939 93814
4th Prize Rs.200/-
0011 0768 1821 1870 4044 4167 5814
6408 6910 9797
5th Prize Rs.100/-
0084 0114 2420 4711 6503 7375 7716
8998 9333 9405
6th Prize Rs.50/-
0014 1264 2842 4204 6374 7384 8808
0088 1480 2890 4206 6462 7606 9146
0147 1496 2919 4286 6475 7769 9195
0211 1627 2927 4354 6511 7996 9296
0304 1867 3032 4756 6526 8009 9376
0570 1882 3058 4892 6580 8081 9428
0640 1973 3309 4914 6603 8190 9505
0682 1978 3404 4992 6627 8231 9547
0716 2013 3465 5053 6782 8298 9649
0845 2014 3703 5154 6861 8331 9690
0966 2046 3811 5269 6923 8400
1053 2203 3840 5390 6988 8438
1054 2516 3969 5690 7063 8499
1080 2660 4116 5765 7074 8670
1151 2706 4139 6153 7358 8733

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:12/02/23

DAY - THANGAM SERIES Dr No:173
1st Prize Rs.100000/- 581239
2nd Prize Rs.7000/- 36622
3rd Prize Rs.3500/-
28889 37667 41387 45771 48054
49133 54829 57623 64339 88191
4th Prize Rs.200/-
1333 2703 3092 3758 4419 6380 6405
6664 7560 7679
5th Prize Rs.100/-
1817 2756 3207 4643 4657 4926 5385
7192 7438 9691
6th Prize Rs.50/-
0072 1449 2997 4689 5898 7735 9022
0124 1528 3006 4814 5927 7897 9105
0205 1661 3008 4894 6113 7917 9118
0308 1696 3071 4931 6207 7941 9219
0369 1750 3077 5194 6353 7980 9761
0371 1755 3189 5220 6356 8046 9875
0683 1801 3261 5274 6462 8085 9890
0745 1883 3362 5311 6510 8229 9922
0844 2001 3381 5354 6760 8237 9969
1001 2018 3748 5371 6874 8249 9987
1251 2375 3988 5505 6896 8265
1314 2517 4072 5509 7040 8308
1337 2547 4111 5659 7134 8465
1413 2743 4520 5666 7271 8699
1424 2811 4615 5813 7506 8816

DAY - VAIRAM SERIES Dr No:32
1st Prize Rs.50000/- 824176
2nd Prize Rs.7000/- 66294
3rd Prize Rs.3500/-
00099 14267 17721 31893 33086
33198 37707 45860 82438 99107
4th Prize Rs.200/-
2887 3718 4388 5198 5320 7679 8759
8856 9058 9833
5th Prize Rs.100/-
0732 2128 2373 3747 3797 3859 4151
5048 9482 9532
6th Prize Rs.50/-
0193 2184 3659 5519 6507 7736 9150
0231 2202 3828 5532 6531 8054 9199
0273 2288 3853 5568 6534 8172 9242
0407 2351 3877 5658 6600 8267 9279
0412 2402 4140 5834 6648 8376 9347
0694 2460 4236 5856 6659 8391 9647
0820 2466 4306 5924 6927 8618 9688
0874 2501 4498 5940 6960 8668 9859
1259 2573 4588 6058 7087 8673 9933
1284 2690 4591 6096 7137 8744 9938
1434 2753 4675 6106 7187 8785
1504 2831 4755 6281 7327 8794
1679 3131 4952 6474 7329 8796
1847 3381 5232 6482 7553 8857
2050 3383 5361 6491 7554 8997

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:12/02/23

DAY - NALLANERAM SERIES Dr No:173
1st Prize Rs.50000/- 935166
2nd Prize Rs.7000/- 50370
3rd Prize Rs.3500/-
03269 27116 34140 50800 58395
58449 79348 83546 91258 97676
4th Prize Rs.200/-
1250 1324 1524 2058 3666 3970 5167
6450 6542 9060
5th Prize Rs.100/-
0591 1210 2287 2377 2470 4290 7344
7818 8533 8556
6th Prize Rs.50/-
0218 1423 3096 4253 5969 7034 8398
0247 1549 3185 4354 6089 7105 8415
0251 1598 3223 4578 6189 7183 8622
0369 1703 3239 4674 6275 7243 8665
0407 1741 3264 4736 6505 7397 8684
0428 1761 3272 4851 6548 7701 8921
0506 1914 3378 4915 6624 7745 8954
0535 2341 3431 5065 6627 7913 9192
0555 2616 3562 5217 6644 7947 9567
0625 2637 3574 5338 6646 8004 9696
0723 2669 3688 5395 6663 8039
0926 2727 3799 5526 6698 8080
1112 2778 3923 5614 6710 8128
1164 2934 4044 5682 6914 8175
1414 3016 4232 5693 6983 8213

DAY - MANI SERIES Dr No:32
1st Prize Rs.50000/- 155765
2nd Prize Rs.7000/- 55276
3rd Prize Rs.3500/-
07519 09790 11192 20605 24664
27581 32037 56523 85725 92703
4th Prize Rs.200/-
0967 1292 3806 4395 4426 5299 6359
7047 7530 8575
5th Prize Rs.100/-
1959 3028 3205 3603 4614 5717 7037
7551 8085 9479
6th Prize Rs.50/-
0100 1480 2584 4010 5202 7042 8730
0202 1539 2596 4021 5534 7178 8770
0294 1556 2598 4097 5537 7185 8833
0339 1598 2668 4214 5565 7192 8879
0646 1649 2753 4343 5752 7304 8947
0708 1707 2781 4457 5944 7484 9206
0713 1897 3147 4502 5955 7505 9461
0740 2083 3164 4593 6141 7544 9721
0774 2228 3350 4694 6180 7558 9743
0791 2320 3374 4737 6341 7597 9757
0821 2400 3455 4776 6617 8001
1143 2432 3915 4853 6639 8251
1262 2492 3921 5064 6668 8320
1363 2536 3923 5139 6871 8704
1368 2542 3925 5165 7021 8712

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:12/02/23

DAY - KUMARAN SERIES Dr No:173
1st Prize Rs.50000/- 225527
2nd Prize Rs.7000/- 45783
3rd Prize Rs.3500/-
02456 05687 11076 44675 50300
62175 77983 86055 92872 97598
4th Prize Rs.200/-
0391 0498 1216 2213 2455 3600 3865
5757 7106 7726
5th Prize Rs.100/-
3351 3379 5808 5907 6161 6411 7111
8009 8542 9942
6th Prize Rs.50/-
0108 1523 3263 4462 6400 7297 8835
0268 1546 3313 4508 6417 7307 8877
0338 1806 3491 4596 6498 7349 9012
0531 1865 3525 4646 6543 7482 9015
0570 2116 3552 4748 6556 7624 9023
0623 2243 3682 4773 6695 7708 9471
0967 2280 3768 4857 6778 7792 9510
1006 2283 3777 4859 6856 7810 9583
1021 2465 3858 5031 6863 7996 9813
1156 2714 3875 5036 6867 8045 9906
1161 2784 3928 5290 6998 8126
1200 2789 4094 5306 7015 8223
1274 2849 4180 5513 7179 8260
1471 2954 4200 5661 7217 8301
1508 2965 4245 5679 7258 8332

DAY - VISHNU SERIES Dr No:173
1st Prize Rs.50000/- 838156
2nd Prize Rs.7000/- 72900
3rd Prize Rs.3500/-
09043 11386 12954 13841 32428
41727 50276 57270 59530 73922
4th Prize Rs.200/-
0612 2565 2735 2875 3879 7033 7093
7264 8059 9314
5th Prize Rs.100/-
0520 0692 2167 3976 5460 5504 7363
7920 8432 8769
6th Prize Rs.50/-
0267 0967 3027 4638 5595 7954 8979
0359 0971 3066 4751 5668 7986 9040
0369 1014 3099 4821 5884 7996 9652
0459 1153 3168 4930 5956 8044 9674
0476 1457 3440 4941 5966 8080 9736
0484 1491 3776 4965 6257 8105 9794
0506 1696 3949 5050 6371 8591 9838
0568 1722 4081 5174 6879 8691 9856
0581 2593 4124 5180 6927 8733 9860
0599 2620 4211 5227 7150 8740 9890
0654 2672 4216 5237 7396 8754
0662 2686 4217 5256 7715 8761
0716 2805 4218 5397 7745 8766
0770 2928 4313 5509 7820 8826
0873 2946 4489 5549 7891 8965

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:12/02/23

SWARNALAXMI SERIES Dr No:173
1st Prize Rs.50000/- 546776
2nd Prize Rs.7000/- 79138
3rd Prize Rs.3500/-
13747 24411 35341 46103 57536
68236 79973 81747 81987 92828
4th Prize Rs.200/-
0202 0247 2980 3036 3509 3681 5371
6723 7583 9687
5th Prize Rs.100/-
0400 2176 2415 3587 5032 5948 7245
8849 9271 9675
6th Prize Rs.50/-
0075 1479 2995 4145 5904 7568 9176
0089 1780 3017 4176 6100 7754 9276
0191 1861 3172 4195 6122 7761 9349
0397 1881 3178 4371 6454 7803 9350
0450 1882 3285 4395 6602 7821 9409
0457 1986 3295 4438 6972 8122 9471
0610 2034 3348 4499 7035 8227 9772
0620 2138 3368 4578 7038 8257 9881
0768 2152 3455 4975 7086 8283 9899
0791 2290 3502 5037 7097 8388 9948
0936 2320 3555 5176 7165 8606
0979 2367 3744 5210 7218 8716
1226 2661 4035 5287 7466 8816
1239 2674 4065 5679 7485 9014
1243 2911 4072 5759 7535 9044

DAY - LION SERIES Dr No:32
1st Prize Rs.50000/- 434940
2nd Prize Rs.7000/- 67923
3rd Prize Rs.3500/-
12536 12944 23824 34216 34837
45395 56676 78125 89136 91331
4th Prize Rs.200/-
1567 1626 2157 2527 2925 3529 4566
9301 9403 9798
5th Prize Rs.100/-
0130 0726 0840 2653 2953 4957 6241
7113 8463 9889
6th Prize Rs.50/-
0016 1496 3274 4408 5337 7639 8910
0023 1624 3407 4455 5569 7656 8985
0056 1723 3433 4465 5660 7665 9020
0194 1848 3567 4601 5700 7734 9152
0266 1876 3640 4661 5706 7769 9178
0374 1921 3719 4740 5962 7783 9240
0543 1945 3732 4753 6310 7877 9488
0583 2214 3798 4831 6323 7882 9501
0599 2329 3889 4874 6728 8051 9612
0638 2378 4008 4931 6770 8084 9922
0819 2627 4042 4959 7195 8204
0883 2722 4138 5030 7259 8255
1062 2799 4187 5189 7342 8367
1312 2909 4217 5273 7502 8571
1488 3248 4286 5291 7522 8652

# బిజెపి పతనం ఖాయం

## మోడీ గెలిచారు.. ప్రజలు ఓడారు

## వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే: తెలంగాణ అసెంబ్లీలో సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి12:** కేంద్ర ప్రభుత్వ జులుం.. అహంకారం ఎన్నోరోజులు ఉండదని, ప్రజాస్వామ్య దేశంలో ఎవరూ శాశ్వతం కాదని,2024 తర్వాత బిజెపి కుప్పకూలడం ఖాయ మని తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. మన్మోహన్‌సింగ్ హయాంతో పోలిస్తే అన్ని రంగాల్లోనూ మోడీ ప్రభు త్వం వెనుకబడి ఉందని, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) గణాంకాలే చెబుతున్నాయని అన్నారు. తాను చెప్పే మాటలు అవాస్తవ మైతే రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. ఆదివారం అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ అనంతరం సభను ఉద్దేశించి కెసిఆర్ మాట్లాడారు. సుదీర్ఘ ప్రసంగం చేశారు.ఎన్నికలు జరిగినప్పుడు పార్టీలు, నాయకులు గెలుస్తున్నారని కానీ,ప్రజలు ఓడిపోతు న్నారని సిఎం కెసిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి మించి ఏదో చేస్తారని ఆశించి 2014లో బిజెపి,మోడీలకు ఓటు వేస్తే,వాళ్లు గెలిచారని, అయితే భారత దేశ ప్రజలు ఓడిపోయారని అన్నారు. ఇప్పుడు దేశ ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలోకి పడినట్లు అయిందని అన్నారు. దేశంలో ఒక విచిత్రమైన పరిస్థితి నెలకొందని, ఈ పరిస్థితి కారణం ఏంటనేదాని గురించి ప్రతి ఒక్కరూ ఆలోచించాలని, ప్రజల ఆశలు, ఆకాంక్షలు,ఆక్రోశాలపై ప్రజా జీవితంలో ఉన్న వారు చర్చ జర పాలని కోరారు. అలాంటి వాటికే పవిత్ర దేవాలయం ఈ శానసభ అని అసలు విషయం పక్కన పెట్టి,ఇంకేదో మాట్లాడుతున్నారని తెలిపారు. 75 సంవత్సరాల స్వతంత్ర్య దేశంలో ఈ రోజుకీ పక్షపాత ధోరణలు కపడుతున్నాయని, కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రా నికి తీవ్రఅన్యాయం జరిగిందన్నారు. దేశంలో 157 మెడికల్ కాలేజ్‌లు ఇస్తే, ఒకటి కూడా రాదని, ఇది ప్రజాస్వామ్యమా? కో-ఆపరేటీవ్ ఫెదరలిజం అంటే ఇదేనా? 157 నర్సింగ్ కాలేజ్‌లు మంజూరు చేస్తే ఒకటి కూడారాదా? కేవలం తెలంగాణకు మాత్రమే కాదు, ఏ రాష్ట్రానికి అన్యాయం జరిగినా జరిగినట్లే అని తెలిపారు. తెలంగాణకు రావాల్సి న రూ.495 కోట్లు వాళ్ల ఖాతాలోవేశారని, ఏడేళ్లగా అడుగుతున్నా వాటిని ఇవ్వరేం అని ప్రశ్నించారు. కేంద్రం మాటలు చూస్తే కోటలు దాటుతున్నాయని, ఇంతా చేస్తే దేశ రాజధాని ఢిల్లీలో తాగటానికి నీరు లేదన్నారు. రత్న గర్భంలాంటి ఈ దేశంలో పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయని, బిజెపి అధికారం చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు 20లక్షల మంది భారతీయ పౌరసత్వం వదిలేసుకున్నారని, సిటిజన్‌షిప్ వదులుకునే దౌర్భాగ్యం ఏంతో అర్థం కావడం లేదన్నారు. బిజెపి గెలిచిందని, భారత దేశ ప్రజలు ఓడిపోయారని వ్యాఖ్యానించారు. మన్మోహన్‌సింగ్ మంచి వ్యక్తి అని, పని ఎక్కువ చేస్తారు, ప్రచారం తక్కువ చేసుకుంటారని, మోడీ కన్నా కూడా ఆయన ఎక్కువ పనిచేశారని, అయితే ఆయన అవేవీ చెప్పుకోలేదన్నారు.

గోద్రా అల్లర్లపై బీబీసీపై డాక్యుమెంటరీ తీస్తే దాన్ని బ్యాన్ చేశారు. సుప్రీంకోర్టులో అశ్వనీ ఉపాధ్యాయ అనే వకీలు బీబీసీని బ్యాన్ చేయాలని కేసువేశారని, అంత అహంకారమా? అంత ఉన్మాదమా? సుప్రీం కోర్టులో కేసు వేస్తే దేశానికి అలంకారమా? మన గురించి ప్రపంచం ఏమనుకుంటుంది. ఇంత అసహన వైఖరి అవసరమా? ప్రజాస్వామ్యాన్ని గౌరవించే పద్ధతి ఇదేనా? మనుషులన్నాక తప్పులు జరుగుతాయని, ఒప్పుకోవాలని, కొన్నిసార్లు నోరు జారి మాట్లాడుతారు సారీచెబితే తప్పేముంది? అని పేర్కొన్నారు. మాట్లా డితే జైలులో వేస్తామని బెదిరిస్తారు. జులుం,అహంకారం ఎన్నిరోజులు ఉంటుందని,2024 తర్వాత కుప్ప కూలడం ఖాయం,బంగ్లాదేశ్ వార్ గెలిచినప్పుడు పార్లమెంట్‌లో వాజ్‌పేయిగారు స్వయంగా దుర్గామాత ఆఫ్ హిందుస్తాన్' అని ఇందిరాగాంధీని పొగిడారని తెలిపారు.

ఆ తర్వాత అలహాబాద్ జడ్జిమెంట్ వల్ల మహానాయకురాలైన ఇందిరాగాంధీ లాంటి వారినే ఈ దేశం ఓడించిందని, ఈ ప్రజాస్వామ్యంలో ఎవరూ శాశ్వతం కాదని సంయమన ఉండాలని పేర్కొన్నారు. దేశంలో అంతులేని ప్రైవేటేజేషన్ తెస్తున్నారని, రైళ్లు రైల్వే స్టేషన్లు,పోర్టులు అన్నీ పోతున్నాయని, చివరకు ఎల్ఐసిని కూడా అమ్మేయాలా? సోషలైజేషన్ ఆఫ్ లాసెస్, ప్రైవేటేజేషన్ ఆఫ్ ప్రాఫిట్ అనే నీతిని మోడీ ప్రభుత్వం అనుసరిస్తోందని, నష్టం వస్తే సమాజంపైన వెయ్,లాభం వస్తే ప్రైవేటు వాళ్లకు అప్పగించు అన్నట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు.ప్రభుత్వం వ్యాపారాత్మక ధోరణిలో వ్యాపారం చేయకూడదని, అవసరమైన చోట మాత్రమే వ్యాపారం చేయాలని పేర్కొన్నారు. రైతుల ధాన్యం కొనాల్సి వచ్చినప్పుడు నష్టం వచ్చినా కొన్నాం, ఒక చోట అధిక లాభాలు రావచ్చు.మరొక చోట పెద్దగా రాకపోవచ్చు. అన్నింటినీ సమ్మిళితం చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం వ్యాపారం చేయదు అంటే బాధ్యతల నుంచి తప్పుకోవడమే అని మోడీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

## వారం - వర్జ్యం

**13-2-2023 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తి ధనిష్ఠ
అష్టమి తె.04-07; విశాఖ రా.10-16
వర్జ్యం రా.02-08 ల 03-41
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** సామాన్యంగా ఉంటుంది. ఉద్యోగులకు స్థాన చలనం.

**వృషభం:** ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

**మిథునం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. శుభ కార్యాలకు హాజరవుతారు.

**కర్కాటకం:** బ్యాంకు రుణాలు తీర్చి ఊరట పొందుతారు. ఉద్యోగంలో ఒత్తిడి.

**సింహం:** భూ తగాదాలు తీవ్రమవుతాయి. సంయమనంతో వ్యవహరించండి.

**కన్య:** సహనం అలవరచుకుంటే మంచిది. దేశాంతర ప్రయాణ సూచన.

**తుల:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. నూతన వ్యక్తులతో పరిచయం ఏర్పడుతుంది.

**వృశ్చికం:** తీర్థ యాత్రలు చేస్తారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**ధనుస్సు:** సొంతింటి స్వప్నం సాకారం. దేవాలయాలు సందర్శిస్తారు.

**మకరం:** కుటుంబంలో మనస్పర్థలుంటాయి. వృథా ఖర్చులను నివారించలేరు.

**కుంభం:** ప్రముఖులతో పరిచయం. క్రీడాకారులకు, కళాకారులకు సన్మానం.

**మీనం:** ఉద్యోగులకు పనివత్తిడి పెరుగుతుంది. కుటుంబంలో శుభ కార్య ప్రస్తావన.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 'కాటేజీ డోనర్ స్కీమ్'తో 13 విశ్రాంతి గృహాల పునర్నిర్మాణం!

## కొండపై వేగంగా సాగుతున్న పనులు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల పుణ్యక్షేత్రం సందర్శనకు రోజువారీగా లక్షమందివరకు వస్తున్న భక్తులు....వసతి కోసం దాదాపు 7 వేలపైగా గదులు.. 30వేల మందిభక్తులు పైచిలుకుదాటితేనే వసతి కష్టాలు ఇదీ తిరుమలకొండపై ఇప్పుడు ఎదురవుతున్న ప్రధాన సమస్య. కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థమ్ రోజువారీగా వస్తున్న సామాన్యభక్తుల సంఖ్య అనూహ్యంగా రెట్టింపవుతోంది. భక్తుల సంఖ్యకు తగ్గట్లు తిరుమల కొండపై నూతన భవనాలు నిర్మించేందుకు ఎట్టి పరిస్థితులు అనుకూలంగా లేవు. పర్యావరణహితం కోరి కొండను కాంక్రీట్‌జంగిల్‌గా మార్చకూడదనే విషయంపై హైకోర్టు ఇచ్చిన నిబంధనలు అమలులో ఉన్నాయి. ఈ నేపథ్యంలో కొండపై సిఆర్‌ఓ, ఎంబిసి, కౌస్తుభం, పద్మావతి విచారణ కార్యాలయాల పరిధిలో ఉన్న కాటేజీ గదులు,విశ్రాంతి గృహాల గదులు, అతిధిగృహాలు మరమ్మతులు 116కోట్ల రూపాయలతో అధునీకరించారు. ఇంకా కొన్ని దాతల సహకారంతో నిర్మించిన, ప్రస్తుతం పాతబడిన కాటేజీలను, విశ్రాంతి గృహాలను ఆధునీకరించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకోసం ఇప్పటికే "కాటేజీ డోనర్ స్కీమ్" క్రింద ఆసక్తి వున్న దాతలను ఆహ్వానించారు. ప్రస్తుతం తిరుమలలో మరో 13 వరకు పాత విశ్రాంతి గృహాల పునర్నిర్మాణం పనులు చేపట్టేందుకు దాతలు టెండర్లు దాఖలు చేశారు. హెచ్‌విడిసిలోని ఓకాటేజీ నిర్మాణానికి రికార్డుస్థాయిలో దాదాపు 21కోట్లరూపాయలకు టెండర్ వేశారు.

ఇంకా కొన్ని విశ్రాంతి గృహాలకు, కాటేజీల ఆధునీకరణకు 5.50కోట్ల రూపాయల నుంచి 12కోట్ల రూపాయల వరకు పలువురు టెండర్లు వేసి టిటిడికి విరాళాల రూపంలో అంద జేశారు. హెచ్‌విడిసిలోని 493,496 కాటేజీలతో బాటు మరో ఏడు కాటేజీల పునర్నిర్మాణానికి టిటిడి టెండర్లు ఆహ్వానించింది. టెండర్లు వేసిన దాతలు మొత్తం విరాళాలను నెలరోజుల్లోపు టిటిడికి చెల్లించాలి. కాటేజీ డోనర్ స్కీమ్ క్రింద నిర్మాణం పూర్తిచేసిన భవనంలో ఓ గదిని దాతకు కేటాయిస్తామని టిటిడి ప్రకటనచేసింది. గతనెలలో తిరుమలలో ఆప్కాన్స్ సంస్థ ఓ అతిధిగృహాన్ని ఆధునీకరించి 12గదులను టిటిడికి అప్పగించింది. ఈ విశ్రాంతి గృహం భక్తులకు అందుబాటులోకి వచ్చింది. ఇప్పటికే తిరుమలలోని నారాయణగిరి విశ్రాంతి గృహాలు, ఎస్వీ విశ్రాంతి గృహం, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, ప్రజాప్రతినిధులు, ఐఎఎస్, ఐపిఎస్ కేడర్ అధికారులు వారివారి కుటుంబసభ్యులతో వచ్చినపుడు బసచేసే స్పెషల్‌టైప్ విశ్రాంతి గృహాల గదులను అన్ని సదుపాయాలతో టిటిడి ఆధునీకరించింది.

ఈ విశ్రాంతి గృహాల గదుల అద్దెను కూడా టిటిడి పెంపుదలచేసిన విషయం విదితమే. ఇంకా తిరుమలలో సామాన్యభక్తులేగాక విఐపిలుబసచేసే నూరాపురంతోట(ఎస్‌పిటి)విశ్రాంతి గృహాల గదులు కూడా ఆధునీకరించాలని భక్తులు కోరుతున్నారు. ఈ గదుల్లో కొన్నిట్లో మంచాలు,పడకలు బాగలేకపోవడం, కొన్ని గదుల్లో నీరు లీకేజీ అవుతున్నట్లు భక్తుల ఫిర్యాదు. ఈ నేపథ్యంలో రానున్న రెండు నెలల్లో మరో కొన్ని విశ్రాంతి గృహాలు ప్రారంభానికి నోచుకోనున్నాయి.తిరుమలలో ఉన్న గదుల్లో 2వేల వరకు ఆన్‌లైన్‌లో భక్తులు బుక్‌చేసుకునే వీలుకల్పించారు. మిగిలిన గదుల్లో కొన్ని ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు బుక్‌చేసుకున్న భక్తులకు కేటాయిస్తున్నారు. మిగిలిన గదులన్నీ అధికశాతం సామాన్యభక్తులకే కేటాయించేలా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రతిరోజూ వసతి కల్పన విభాగానికి సూచనలు ఇస్తుంటారు.

# 12 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు

## లడక్ యుటికి కూడా కొత్త గవర్నర్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** దేశంలోని 12 రాష్ట్రాలు ఒక కేంద్రపాలిత ప్రాంతానికి కొత్త గవర్నర్లను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీచేసారు. అలాగే మహారాష్ట్ర, లడక్ గవర్నర్ల రాజీనామాలను కూడా రాష్ట్రపతి ఆమోదించారు. వీరిస్థానాల్లో కొత్త గవర్నర్లను నియమిస్తూ ఆదివారం నోటిఫికేషన్ వెలువడింది. రాష్ట్రపతి సెక్రటేరియట్ విడుదలచేసిన నోటిఫికేషన్‌ప్రకారం మొత్తం 13 మంది కొత్త గవర్నర్లు నియమితులయ్యారు. లెఫ్టినెంట్ జనరల్ కైవల్య త్రివిక్రమ్ పర్నాయక్‌ను అరుణాచల్‌ప్రదేశ్‌కు లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్యను సిక్కింగ్ గవర్నర్లుగా నియమించారు. సిపి రాధాకృష్ణన్‌ను జార్ఖండ్ గవర్నర్‌గాను శివప్రతాప్ శుక్లాను హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా నియమించారు. అదేవిధంగా గులాబ్‌చంద్ కటారియాను అస్సాం గవర్నర్‌గాను, రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎస్ అబ్దుల్ నజీర్‌ను ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. రామమందిరం కేసు విచారణలో నజీర్ కూడా రాజ్యాంగ ధర్మాసనంలో ఒక న్యాయమూర్తిగా వ్యవహరించారు. అలాగే ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా ఉన్న బిశ్వభూషణ్ హరిచందన్‌ను ఛత్తీస్‌ఘర్ గవర్నర్‌గాను, సుశ్రీఅనసూయ ఉయ్‌కేను మణిపూర్ గవర్నర్‌గాను పంపించారు. ఇప్పటివరకూ అనసూయ ఛత్తీస్‌ఘర్ గవర్నర్‌గా పనిచేస్తున్నారు. అదేవిధంగా మణిపూర్ గవర్నర్ లాగనేశన్‌ను నాగాలాండ్ గవర్నర్‌గాను, మేఘాలయ గవర్నర్‌గా ప్రస్తుతం బీహార్‌లో ఉన్న ఫగుచౌహాన్‌ను నియమించారు. హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా ఉన్న రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను బీహార్ గవర్నర్‌గా బాద్యతలుచేపట్టాలని ఆదేశించారు. ఇక జార్కండ్ గవర్నర్‌గా ఉన్న రమేష్‌బైస్‌ను మహారాష్ట్ర కొత్తగవర్నర్‌గా నియమితులయ్యారు. రిటైర్డ్ బ్రిగేడియర్ బిడి మిశ్రా ఇప్పటివరకూ అరుణాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా ఉన్నారు. ఇపుడు ఆయన లడక్‌కు కొత్త లెఫ్టినెంట్ గవర్నర్‌గా బాధ్యతలుచేపడతారు. వీరి నియామకాలు వారు ఆయా రాష్ట్రాల్లో బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అమలులోకి వస్తాయని రాష్ట్రపతి సెక్రటేరియట్ ప్రకటించింది.

## విజయవాడ ఆరోగ్య విశ్వవిద్యాలయం

# వైస్ ఛాన్సలర్‌గా డా.కె బాబ్జి



**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ వైఎస్సార్ హెల్త్ యూనివర్శిటీ వైఎస్ చాన్సలర్‌గా డాక్టర్ కె.బాబ్జి నియమితులయ్యారు. ఆయన కాకినాడలోని రంగరాయ మెడికల్ కాలేజీ పూర్వపు ప్రిన్సిపల్‌గా వ్యవహరించారు.ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసారు.కె,బాబ్జి నియామకాన్ని రాష్ట్ర గవర్నర్,విశ్వవిద్యాలయం ఛాన్సలర్ గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ ఇప్పటికే ఆమోదించారు. బాబ్జీ విశ్వవిద్యాలయం ఉప సంచాలకునిగా మూడేళ్లపాటు కొనసాగుతారు.ఈ నెల 9వతేదిన ప్రభుత్వం వీసీ ఎంపిక కోసం సెర్చ్ కమిటీని ఏర్పాటు చేసింది.ముగ్గురు వైద్యవిద్యా ప్రముఖులు డాక్టర్ బాబ్జి.డాక్టర్ శివరామరెడ్డి,డాక్టర్ పెద్దిరెడ్డి వెంకటసుధాకర్‌లతో పాటు మరో 25 మంది విశ్వవిద్యాలయ ఉప సంచాలక పదవి కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో డాక్టర్ బాబ్జిని సెర్చ్ కమిటీ ఎంపిక చేసింది.

బాబ్జి కాకినాడలో న్యూరో సర్జరీ విభాగంలోను పనిచేసారు.డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో అకడమిక్ డీఎంఈగా. అనంతరం పదోన్నతిపై డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌గాను పనిచేసారు.కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌గా గత ఏడాది ఫిబ్రవరి28న పదవి విరమణ చేసారు.

## జగ్గయ్యపేటలో జాతీయ మెగా లోక్ అదాలత్‌లో 1560 కేసులు పరిష్కారం

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో 1560 కేసులు పరిష్కారించారు. లోక్ అదాలత్ ఇన్‌ఛార్జి చైర్మన్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి శోభారాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు యర్రమాసు ధనుంజయ, పలువురు న్యాయవాదులు, పోలీసు అధికారులు, బ్యాంకుల, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. 1526 క్రిమినల్ కేసులు, 7 సివిల్ కేసులు, 16 బ్యాంక్ రికవరి కేసులు, 3 ఎక్సైజ్ కేసులు, 5 చెక్‌బౌన్స్ కేసులు, 3 మనోవర్తి కేసులు పరిష్కరించి రూ.21,42,870 చెల్లింపజేసినట్లు సిబ్బంది వివరించారు.

# శివరాత్రికి సిద్ధమవుతున్న శతాబ్ది చరిత్ర గల శివాలయం



జెడ్డంగి భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో అన్ని శైవక్షేత్రాలు మహాశివరాత్రి ఉత్సవాలకు సిద్దమవుతున్నాయి. 18 సం.తరువాత శనివారం రోజున మహాశివరాత్రి, మాసశివరాత్రి, శనిత్రయోదశి ఒకే రోజున రావడం విశేషం. జెడ్డంగి గ్రామంలో ఏకరాతి గృహలో భూమి నుండి ఉద్భవించి స్వయంభూ వెలసిన భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి ఆలయానికి శతాబ్ధ చరిత్ర ఉంది. ఈఆలయానికి సమీపంలో ప్రవహిస్తున్న వాగుకు మదేరు అని పిలుస్తారు. సర్‌ఆర్థర్ కాటన్ జీవిత చరిత్రపై 1975 సం.ముద్రించి పుస్తకంలో ముఖ్య దేవాలయాలు ప్రస్తావించారు. 64 దేవాలయాల్లో జెడ్డంగి ఆలయ ప్రస్తావనలో ఈప్రాంతంలో మాండవ్యముని సంచరించడం వలన వాగుకు 'మదేరు' అని పేరు వచ్చిందని స్పష్టంగాఉంది. రంపచోడవరం ఐటిడిఏద్వారా గుర్తించి ప్రముఖ పర్యాటక కేంద్రాల్లో ఈఆలయం గుర్తింపు పొందింది. సంతాన, కుటుంబ, ఆర్థిక అనేక సమస్యలుతో ఉన్నవారు ఈఆలయంలో పూజలు చేయడంతో సమస్యలు తీరుతున్నట్లు భక్తులు వెల్లడిస్తున్నారు. కోరిన కోర్కెలు తీర్చే దేవుడుగా భక్తులు ప్రగాడ విశ్వాసం. విశాఖ శారదాపీఠం స్వామిజీ, ఎమ్మెల్యేలు, యంపిలు ఈ ఆలయానికి దర్శించి పూజలను చేయడం జరిగింది. మహాశివరాత్రి సందర్భంగా నాలుగురోజులుపాటు ఉత్సవాలు జరపడానికి ఆలయకమిటీ ఏర్పాటు చేస్తున్నారు. మొదటిరోజు రాత్రి జెడ్డంగి పురవీధులు గుండా భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి ఊరేగింపు జరుగుతుంది. ఇప్పటివరకూ పల్లకీలో స్వామి ఊరేగింపు జరిగేది.

ఈఏడాది ఆలయ ధర్మకర్త కుటుంబీకులుచే ఊరేగింపుకు రధాన్ని సిద్ధం చేస్తున్నారని కమిటీ అన్నారు. మొదటిరోజు అన్నదానంకు ఆలయ ధర్మకర్త కొంగర బాబ్జీదొర కుటుంబీకులు ఏర్పాటు చేస్తున్నారు. రెండు రోజులు కూడా భక్తులు అన్నదానం చేయనున్నట్లు ఆలయకమిటీ తెలిపారు. ఈకార్యక్రమంలో కమిటీ పెద్దలు శింగిరెడ్డి రామకృష్ణ, కొంగర మురళీకృష్ణ, గణజాల తాతారావు, శింగిరెడ్డి రవి, బదిరెడ్డి శ్రీధర్, వాశంశెట్టి గంగాధర్, తోట దుర్గాప్రసాద్, శింగిరెడ్డి సురేష్, గుడివాడ రాజేష్, దొంగర శ్రీనివాస్, వీరమళ్ళ సత్యనారాయణ పలువురు పాల్గొన్నారు. మండలంలో వాతంగి, రాజవొమ్మంగి, గొబ్బిలమడుగు, లబ్బర్తి, కిర్రాబు, అమ్మిరేకుల, వంచంగి కుంతీదేవి ఆలయాలు మహాశివరాత్రి పూజలకు సిద్ధమవుతున్నాయి. ఆలయాల కమిటీల ఆద్వర్యంలో భక్తులకు సౌకర్యాలను ఏర్పాట్లు చేస్తున్నారు.

# మోటారు సైకిళ్ల దొంగ అరెస్టు

## రూ.6 లక్షల విలువైన 11 మోటార్ సైకిళ్లు స్వాధీనం

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** మోటార్ సైకిళ్లు చోరీచేస్తూ వాటిని అమ్ముకుని జల్సాలకు అలవాటుపడిన మోపిదేవి గ్రామానికి చెందిన నిందితుడు పులి వెంకటేశ్వరరావును ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ పోలీసులు అరెస్ట్‌చేశారు. నిందితుడినుండి రూ.6లక్షల విలువైన 11 మోటార్ సైకిళ్లు స్వాధీనంచేసుకున్నారు. జగ్గయ్యపేట సిఐ అడపా నాగమురళి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నేరపరిశోధన వివరాలను వెల్లడించారు. ఇటీవలి కాలంలో మోటార్‌సైకిళ్లు చోరీకి గురవుతున్న నేపథ్యంలో విజయవాడ సిటి పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా ఆదేశాలతో డిసిపి మేరిప్రశాంతి పర్యవేక్షణలో నందిగామ ఏసిపి నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో సిఐ నాగమురళి, జగ్గయ్యపేట ఎస్‌ఐబి వెంకటరామారావు, సిబ్బంది కానిస్టేబుళ్లు హరి, సురేష్, లక్ష్మీనారాయణలతో ఒక బృందంఏర్పడి నేర పరిశోధన చేశారు. జగ్గయ్యపేట, నల్గొండ, గుంటూరు, ప్రకాశం, మోపిదేవి, రొయ్యూరు తదితర ప్రాంతాల్లో నిందితుడు పులి వెంకటేశ్వరరావు మోటార్ సైకిళ్లు చోరీచేశాడు. దీంతో దర్యాప్తు విస్తృతం చెయ్యగా మొత్తం 11 మోటారు సైకిళ్లను గుర్తించి వాటిని స్వాధీనపర్చుకున్నారు. వీటి విలువ దాదాపు రూ.6 లక్షలు ఉంటుందని తెలిపారు.

# ప్రజాసేవకు అవకాశం పూర్వజన్మ సుకృతం

## సీనియర్ల సలహా సూచనలే తమకు శిరోధార్యం

## రైల్వేకార్మిక సంబంధాల ఉన్నతాధికారి చౌహాన్



రైల్వేలో సీనియర్లను గౌరవప్రదంగా సత్కరిస్తున్న సీనియర్ డిపిఓ చౌహాన్

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** మానవసేవయే-మాధవసేవగా భావించి, ఉద్యోగరూపంలో ప్రజాసేవచేసే అవకాశం రైల్వే పర్సనల్ బ్రాంచ్ సిబ్బందికి లభించడం పూర్వజన్మ సుకృతం అని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్ పేర్కొన్నారు. స్థానిక రైల్వే ఉన్నత పాఠశాలలో ఆదివారం రైల్వే పర్సనల్ బ్రాంచి ఆడంబరంగా నిర్వహించిన పూర్వ ఉద్యోగుల సమ్మేళన కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది. ఈసందర్భంగా సీనియర్ డిపిఓ చౌహాన్ మాట్లాడుతూ.. గత కొన్ని దశాబ్దాలుగా గుంతకల్లు రైల్వే డివిజన్‌లో పనిచేస్తున్న సిబ్బందితో తనకు సోదరభావ సంబంధం ఉందని, ప్రస్తుతం తాను గుంతకల్లు రైల్వే డివిజన్‌లో సీనియర్ డిపిఓగా నపిచేయడం అదృష్టంగా, ఆనందంగా ఉందన్నారు. ఆనందం ఎక్కడో ఉండదని ఎక్కడో ఉండదని బంధాల్లో, స్నేహ సంబంధాలలో మాత్రమే ఉంటుందని పలకరింపులు, ఆప్యాయత, అనురాగాలు లేకపోతే మనిషి జీవితం శూన్యం అని అన్నారు.

రెండు మూడు దశాబ్దాల సుదీర్ఘ కాలం అనంతరం కలుసుకున్న అలనాటి ఉద్యోగస్తులు తమ తమ యోగ క్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. కోవిడ్-19లో ప్రాణాలు కోల్పోయిన తమ సహచారులతో గల అనుబంధాలను స్మరించుకుంటూ వేదన భరిత హృదయాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రైల్వే కార్మిక సంబంధాల విభాగంలో పనిచేసి ఉద్యోగ విరమణ గావించిన అలనాటి తన సహచర అధికారులు డి.గురుప్రసాద్‌పాటు దాదాపు 65 మంది పర్సనల్ బ్రాంచి సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన ఘనంగా గౌరవప్రదంగా సత్కరించారు.

కార్యక్రమంలో పర్సనల్ బ్రాంచి అధికారులు సెల్వకుమార్, కిశోర్‌కుమార్ బరోసీ, జిత్తేంద్ర, రైల్వే పాఠశాల ప్రిన్సిపాల్ మధుసూధనరావు, అఖిల భారత రైల్వే పెన్షనర్స్ సమాఖ్య డివిజనల్ కార్యదర్శి సుంకప్ప, ప్రస్తుత సిబ్బంది మీనాకుమారి, విజయకళ, రాజేష్; అధిక సంఖ్యలో పర్సనల్ బ్రాంచిలో పనిచేసి ఉద్యోగ విరమణ గావించిన అలనాటి సీనియర్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేనలో భగ్గుమన్న వర్గ విభేదాలు

## పోలీ స్స్టేషన్‌కు చేరిన పంచాయితీ, కేసు నమోదు

## కేతంరెడ్డిపై సస్పెన్షన్ వేటు, సాయంత్రానికి నిలుపుదల

## పార్టీ నాయకులు, కార్యకర్తల్లో నెలకొన్న గందరగోళం

**నెల్లూరు,ఫిబ్రవరి12 ప్రభాతవార్త:** విద్య జిల్లా జనసేన పార్టీలో ఇన్ని రోజులు అంతర్గతంగా ఉన్న వర్గవిభేదాలు ఒక్కసారిగా ఉన్నాయి భగ్గుమన్నాయి. నగరంలోని స్థానిక 53వ డివిజన్‌లో పార్టీ జిల్లా అధ్యక్షులు, నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిర్వహించిన ప్రచార కార్యక్రమం ఈ విభేదాలకు కేంద్రమైంది. శనివారం సాయంత్రం ప్రచారం నిర్వహిస్తున్న మనుక్రాంత్ వర్గంపై జనసేన నగర నేత కేంతంరెడ్డి వినోద్‌రెడ్డి వర్గానికి చెందిన కోందరు దాడికి పాల్పడటం, మహిళా నాయకురాలు వారించినా ఫలితం లేకపోవటం విధితమే. కాగా దీనిపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నెల్లూరు రెండవ పట్టన పోలీస్‌స్టేషన్‌లో కేసు కూడా నమోదైంది.

కేతంరెడ్డి వినోద్‌రెడ్డి వర్గానికి చెందిన హేమంత్, జాఫర్, వరప్రసాద్, పి.జీవన్‌లు మనుక్రాంత్ చెన్నారెడ్డి వర్గానికి చెందిన రేవంత్‌ను అడ్డుకుని దాడికి పాల్పడుతున్న సమయంలో అక్కడే ఉన్న మహిళా నాయకురాలు వారించినా ఫలితం లేకపోగా కేతంరెడ్డి వర్గం అమెను కూడా దుర్భాషలాడాదని బాధితుడు రేవంత్ పోలీసుకు ఫిర్యాధు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేశారు. ఇది ఇలా ఉండగా తమ పార్టీలోఉంటూ పార్టీకి నష్టంకలిగించే పనులు చేస్తున్నారని, పార్టీ నాయకులపై దాడికి పాల్పడ్డారని, గతంలో నెల్లూరు కార్పొరేషన్ ఎన్నికల్లో కేతంరెడ్డి పార్టీకి చెందిన కొందరు వ్యక్తులను బ్లాక్‌మెయిల్ చేశారని, దాడి ఘటనలో కేసు నమెదుజరిగిందని, అందువల కేతంరెడ్డి వినోద్ రెడ్డిని పార్టీనుండి సస్పెండ్ చేయటం జరిగిందని జనసేన పార్టీ జిల్లా కార్యాలయం నుండి జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి ద్వారా ఆదివారం ఓ నోట్‌ను విడుదల చేశారు.

అలాగే కేతంరెడ్డి చేస్తున్న నష్ట కార్యక్రమాలను పార్టీ పెద్దలకు వివరింటచం జరిగిందని, వారి ఉత్తర్వులు వచ్చే వరకు కేతంరెడ్డి సస్పెన్షన్ అమలులో ఉంటుందని ఆ లేఖలో ఆయన పేర్కొన్నారు. దీనిని పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా సోషల్ మీడియాలో ప్రచారం సైతం చేశారు. ఎం జరిగిందో ఏమో తెలియదు గానీ అదేజిల్లా పార్టీ కార్యాలయంనుండి జిల్లా అధ్యక్షులు ఆదివారం సాయంత్రానికి కేతంరెడ్డి సస్పెన్షన్‌ను నిలుపుదల చేస్తున్నామని మరో లేఖను విడుదల చేశారు. ౨ ంండురోజుల క్రితం జరిగిన గోడవ, అందుకు సంభందించిన చర్యలు తదితర విషయాలను అదినేత పవన్‌కళ్యాణ్‌కు అందిస్తామని వారు తీసుకునే నిర్ణయం వచ్చేవరకు తాము ప్రకటించిన సస్పెన్షన్ నిలిపేశామని ఆలేఖలో పేర్కొన్నారు. దీనిని చూసిన ఆపార్టీ నేతలు, కార్యకర్తలు గందరగోళానికి గురౌతున్నారు. ఉదయం సస్పెన్షన్ వేటు వేసిన జిల్లా అధ్యక్షులు, సాయంత్రానికి నిలుపుదల చేయటం ఏంటా అని విస్మపోతున్నారు.

# రాయలసీమ నీటికోసం పోరాటం!

## త్వరలో సంతకాల సేకరణ: రాయలసీమ స్టీరింగ్ కమిటీ





**తిరుపతి, ఫిబ్రవరి12, ప్రభాతవార్త ప్రతినిధి:** రాయలసీమ ప్రాంత ప్రజలకు తాగు,సాగునీటి అవసరాలకు ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఏర్పడుతోందని, ఇందుకు సంబంధించి అన్ని రాజకీయ పార్టీలు జెండా, ఎజెండాలు పక్కనపెట్టి ముందుకు నడవాలని రాయలసీమ పోరాట సమతి కన్వీనర్, స్టీరింగ్ కమిటీ సభ్యుడు పి.నవీన్‌కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. నీటిప్రాజెక్టులకు కలుగుతున్న అడ్డంకులు, ఇతర రాష్ట్రాల్లో ఏర్పడుతున్న ఇబ్బందులపై ప్రజలనుంచి సంతకాల సేకరణతోబాటు రాష్ట్రంలోని అన్ని రాజకీయపార్టీలు తెలుగుదేశం, కాంగ్రెస్, జనసేన, సిపిఐ,సిపిఎం నాయకులతో చర్చించి ఉద్యమ కార్యాచరణను స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ప్రకటిస్తారని నవీన్ కుమార్ తెలిపారు. రాయలసీమలోని నంద్యాల జిల్లా కొత్తపల్లిమండలం సిద్ధేశ్వరంవద్ద కృష్ణా నదిపై కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తున్న ఐకానిక్(తీగల) వంతెనకు బదులు 'బ్యారేజీ కమ్‌బ్రిడ్జి' నిర్మాణం చేపట్టాలన్న డిమాండ్, కర్ణాటకరాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న 'అపరభద్ర'ప్రాజెక్టు కారణంగా భవిష్యత్తులో రాయలసీమలోని అన్ని జిల్లాలు తాగునీరు, సాగునీరులేక ఎడారిగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై రాయలసీమ జిల్లాల్లోని అందరూ ఎమ్మెల్యేలు, ఎంపిలు, అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రజల ప్రయోజనాల కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించేందుకు తగిన చర్యలు చేపట్టేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో సీమ ప్రాంత ఎంపిలు, ఎమ్మెల్యేలు చర్చించాలని కోరారు.

రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ బైరెడ్డి రాజశేఖరరెడ్డి పిలుపుమేరకు తిరుపతి జిల్లా పరిధిలోని ఉపముఖ్యమంత్రి కె.నారాయణస్వామి, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డిని, సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలంను, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మధుసూదనరెడ్డిని, రాజంపేట ఎమ్మెల్యే మేడ మల్లికార్జునరెడ్డిని రాయలసీమ స్టీరింగ్ కమిటీ సభ్యుడు నవీన్‌కుమార్‌రెడ్డి కలసి వినతిపత్రం అందజేశారు. తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి, చంద్రగిరి ఎమ్మెల్యేలకు ఫోన్‌ద్వారా సమాచారం తెలియజేసి మద్దతు కోరినట్లు తెలిపారు.

# భోళాశంకరుని సన్నిధిలో మహాశివరాత్రి సంబరాలు

## నేడు కన్నప్ప ధ్వజారోహణంతో శివరాత్రికి శ్రీకారం



స్వర్ణశోభితంగా కనువిందు చేస్తున్న భక్తకన్నప్ప నూతన ధ్వజస్తంభం

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు అధికారులు చక్కటి ఏర్పాట్లు చేశారు. స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనంరెడ్డి చొరవతో ఈ ఏడాది ధర్మకర్తల మండలి ఉండటంతో పనులు యుద్ధ ప్రాతిపదికపై సాగాయి, అంతేకాకుండా ఈ ఏడాది గతం కన్నా భిన్నంగా నిర్వహించాలని ఎంఎల్ఏ పదే పదే ఆదేశించారు. రెండేళ్ల పాటు కోవిడ్ నిబంధనలతో భయపడుతూ భయపడుతూ ఉత్సవాలు నిర్వహించారు.

ఈ ఏడాది అలాంటి ఇబ్బంది లేనందువల్ల భారీ ఎత్తున ఉత్సవాల నిర్వహణకు నిర్ణయం తీసుకున్నారు. ఇక్కడి ఉత్సవాల్లో అగ్రతాంబూలం భోళాశంకరుడు తనకు కన్నులు అర్పించిన తిన్నడికి ఇచ్చారు.ఇది ఈ దివ్యక్షేత్రంలో ప్రసిద్ధి. ఆలయానికి తూర్పున కొండపై భక్తకన్నప్ప ఆలయ నిర్మాణం గమనిస్తే మూగజీవాలకే కాకుండా తన భక్తులకు కూడా ఎంతటి ప్రాధాన్యత ఇచ్చారో మనకు అర్థమౌతుంది. ఈ ఏడాది ఉత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి.ఈఏడాది ఉత్సవాలు సోమవారం రావటంతో ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. సోమవారం సాయంత్రం భక్త కన్నప్ప ధ్వజారోహణతో ఉత్సవాలు ప్రారంభమౌతాయి. ఇందుకు అధికారులు ముస్తాబులు చేశారు. నెలరోజులనుంచి ధర్మకర్తలమండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పరుగులు తీస్తూ అధికారులు, సిబ్బందిని రేయింబవళ్లు తేడా లేకుండా కృషిచేసి ఏర్పాట్లు పూర్తి చేశారు.శివరాత్రికి అవసరమైన ఏర్పాట్లు అన్ని చేపట్టారు.

**స్వర్ణశోభిత ఆలయంలో బ్రహ్మోత్సవ సంబరం:** దక్షిణకైలాసంగా బాలసిల్లుతున్న శ్రీకాళహస్తీశ్వరాలయం స్వర్ణశోభితంతో విరాజిల్లుతోంది.రెండేళ్ల క్రితం మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు కైలాస నాథుని ఆలయం స్వర్ణశోభితంగా మారి భక్తజనాలకు కనువిందు చేస్తుంది. ఈ ఏడాది భక్త కన్నప్ప ఆలయంలోని ధ్వజస్థంభంను శ్రీసిటి ఎండి సౌజన్యంతో బంగారు తాపటం చేయించారు. ఇదో కొత్త ఆకర్షణ. సాధారణంగా పరమేశ్వరుడు స్మశానాధీశుడుగా విష్ణుమూర్తిని లక్ష్మినిలయుడుగా వర్ణిస్తుంటారు. శివుని ఆలయాలు సాధారణ అలంకారాలతో కనిపిస్తుంటే, వైష్ణవాలయాలు స్వర్ణకాంతులతో కనువిందు చేస్తూంటాయి. ఇక్కడి పాలకమండలి ప్రత్యేక శ్రద్ధచూపడంతో దాతలసహకారంతో కైలాస నాధున్ని నిలయాన్ని స్వర్ణమయంగా మార్చారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకాళహస్తికి తలమానికమైన గాలిగోపురం కూడా బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక కళ సంతరించుకుంది. . ఇక ఆలయం లోపల స్వామివారి ధ్వజస్తంభానికి బంగారు తాపడం భక్తులు ఆనందపరవశులయ్యేలా చేస్తోంది. స్వామి గర్భాలయంలో స్వామివారికి పవిత్రమైన పానమట్టంకు స్వర్ణతాపడం చేయడంతో భక్తజనాన్ని విశేషంగా ఆకర్షిస్తోంది. స్వామి వారి గర్భాలయమే అత్యంత విశేష మహిమాన్వితమైనది స్వామివారి ఉచ్ఛ్వాసనిశ్వాసలకు నిలయమైన వాయుదీపం చూసి భక్తులు భక్తితత్వయత్వంలో మురిసి పోతుంటారు. అలాంటి మహాభాగ్యంతో పాటు శివరాత్రికి స్వామివారి పానమట్టం స్వర్ణతాపడం భక్తజనాన్ని మనో ఆనందాన్ని రెట్టింపుచేయనున్నది. నేటి నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏటా బ్రహ్మోత్సవాలు భక్తకన్నప్ప ధ్వజారోహణంతో శ్రీకారం చుట్టనున్నారు. గత ఏడాది కన్నా ఈ ఏడాది రెట్టింపు భక్తులు వస్తారనే అంచనాలతో ఏర్పాట్లు చేస్తున్నారు.

వార్త

పరుల దయ కోరటం అంటే తన స్వాతంత్ర్యాన్ని అమ్ముకోవడమే.

-జాన్ రస్కిన్

-గాంధీజీ

# దాయాది ప్యాకేజికి ఆంక్షల ముళ్లు!

అటు ఉగ్రవాదం, ఇటు చొరబాట్లు, పొరుగు దేశాలపై దుమ్మెత్తిపోయడమే పనిగాపెట్టుకున్న పాకిస్థాన్ ఇపుడు అంతర్గత సంక్షోభంలో కూరుకునిపోయింది.ఒకపక్క చైనాను మచ్చిక చేసుకని గ్వదర్ ఓడరేవు ఆధునీకరణ పనులు అప్పచెప్పి వందలాదికోట్ల డాలర్ల ఆర్థికసాయం పొందుతున్నప్పటికీ వాటన్నింటినీ వడ్డీతోసహా తనచైనామిత్రుడు ముక్కుపిండి వసూలుచేస్తున్నాడు. దీనితో ఇపుడు గల్ఫ్ దేశాల కూటమినుంచి కూడా కొంత ఆర్థికసాయం అందుతుందని ఆశించిన దాయాదికి ఇపుడు ఆర్థికవనరులు అడుగంటిపోయి అంతర్గత ఆర్థికసంక్షోభంలో కూరుకుని పోయింది. గడచిన రెండేళ్లుగా ఐఎంఎఫ్‌వద్ద ప్రతిపాదించిన బెయిలౌట్ ప్యాకేజి ఇప్పటికీ ఒక కొలిక్కిరాలేదు. రానురాను,రోజురోజుకూ పాకిస్థాన్ పరిస్థితులు క్షీణిస్తుండటంతో ఐఎంఎఫ్ బెయిలౌట్ ప్యాకేజి విడుదలకు పలు షరతులు విధించింది. ఇప్పటికీ సిబ్బందిస్థాయిలోనే చర్చలుకొనసాగుతున్నాయి. అత్యున్నతస్థాయి భేటీ ఎప్పుడు జరిగేను? ఎప్పటికి ఈ ఒప్పందం కొలిక్కివస్తుందన్నది పాకిస్థాన్ ప్రధానమంత్రి షరీఫ్‌కుసైతం అంతుబట్టని అంశంగా ఉంది. మరోపక్క తమకు మిత్రులుగా ఉన్న దేశాలు కూడా మొండిచెయ్యిచూపిస్తున్నాయి. ఉదారంగా ఆదుకునే సౌదీ నుంచి కూడా అంతంత మాత్రంగానే నిధులు సాయం అందాయి. దీనితో ఇపుడు ఐఎంఎఫ్ బెయిలౌట్ ప్యాకేజి ఒక్కటే పాకిస్థాన్‌కు దిక్కయింది. ఒకవేళ ఐఎంఎఫ్ ప్యాకేజి అందినా పాక్‌లో ఆర్థిక సంస్కరణలు అమలు అనేది అనివార్యం అవుతున్నది. ఇంతకీ ఐఎంఎఫ్‌నుంచి పాకిస్థాన్‌కు అందేసాయం 700 కోట్ల డాలర్లు. ఇందుకోసం ఆర్థిక, విధివిధానాల ఒడంబడికలు పూర్తయ్యాయి. అన్ని షరతులను విధిలేక ఒప్పుకున్న పాకిస్థాన్‌కు మొదటి విడతగా 1.7బిలియన్ డాలర్లు అందుతుందన్న నమ్మకం ఎక్కడా కలగడంలేదు. పాక్ అందచేసిన నివేదికలు, క్షేత్రస్థాయి పరిశీలనకు ప్రపంచ బ్యాంకు ప్రతినిధిబృందం నాథన్ పోర్టర్ నేతృత్వంలో గతనెలలోనే పర్యటించి తన నివేదికను అందించింది. ఎగుమతులు లేవు. దిగుమతులు చేసుకుందామన్నా చెల్లింపులకు విదేశీకరెన్సీ నిధులులేవు. ఇప్పటికే పాకిస్థాన్‌లో విద్యుత్‌సమస్యలు, వంటగ్యాస్ లభించని పరిస్థితి. నిత్యావసరాలు కొండెక్కి కూర్చున్నాయి. ఒకవిధంగా చెప్పాలంటే ఒకప్పుడు శ్రీలంకలో నెలకొన్న పరిస్థితులు ఇపుడు పాకిస్థాన్‌లో అలుముకుని ఉన్నాయి. అందుకేనేమో పాక్ యువతలో ఎక్కువశాతం ఇపుడు విప్లవ భావాలకు ఆకర్షితులవుతున్నారనిపిస్తోంది. ఈపరిస్థితులు ఇలా ఉంటే స్మగ్లింగ్,మత్తుపదార్థాల రవాణా,అఫ్ఘాన్‌సరిహద్దుల నుంచి గంజాయిని దిగుమతులు చేసుకోవడం లేదా సాగుచేసి అక్కడినుంచి డ్రోన్లసాయంతో భారత్ సరిహద్దుల్లో స్మగ్లర్లకు జారవిడవడం వంటి పనులుచేస్తున్న పాకిస్థాన్ పాలకులకు వీటిని అరికట్టడం మాట ఎలా ఉన్నా ముందున్న ప్రధాన సమస్య ఆర్థిక పతనం నుంచి గట్టెక్కడం. ఈపరిస్థితులపైనే ఇపుడు పాక్‌ప్రధాని షెహబాజ్‌షరీఫ్ తలమునకలవుతున్నారు. ఆర్థికపరిస్థితి ఎలా ఉందంటే ఆదేశంలో మూడు బిలియన్ డాలర్ల దిగువకు విదేశీ కరెన్సీ నిల్వలుపడిపోయాయి. మొదటి విడతగా అందాల్సిన 1.2 బిలియన్ డాలర్ల బెయిలౌట్ ప్యాకేజి ఇప్పటికీ రాలేదు. సరికదా వస్తుందన్న ఆశలు ఆశలుగానే ఉండిపోతున్నాయి.వీటన్నింటినీ అధిగమించాలంటేపాక్‌లో ఇపుడు ఐఎంఎఫ్ సూచించిన సంస్కరణలు రావాలి. వాటిలోప్రధానంగా 170 బిలియన్ రూపాయలు అంటే సుమారు 17వేల కోట్ల రూపాయల పన్నులు వసూళ్లు చేయాలి. ఇప్పటికేఉన్న పన్నులకుతోడు అదనంగా వీటిని విధిస్తారు. సామాన్యమానవునికి ఇబ్బందులు లేకుండా ఈ పన్నువసూళ్లు ఉంటాయని పాక్ ఆర్థికమంత్రి ఇషాక్ ధర్ చెపుతున్నా ఖచ్చితంగా సామాన్యులకు ధరాఘాతం తప్పదని చెప్పకతప్పదు.ఇక విద్యుత్ ఛార్జిలను పెంచాలి. దేశంలో విద్యుత్‌ఉత్పత్తికి రెండునుంచి మూడులక్షలకోట్లు వ్యయం అవుతుంటే రాబడులు 1.8లక్షలకోట్లు మాత్రమే ఉన్నాయి. దీనివల్లనే ఆర్థికలోటుపెరగడం, తద్వారా రుణభారం కూడాపెరుగుతోంది.ఇక విధిలేనిపరిస్థితుల్లోట్యారిఫ్‌ను కూడా పెంచాల్సి ఉంటుంది. ఇక విదేశీ కరెన్సీ ఖజానాకోసం మిత్రదేశాలను అభ్యర్థించామని, ఖచ్చితంగా చేయూతనిస్తాయన్న ధీమాతో ఉంది. ఏది ఎలా ఉన్నా ప్రస్తుతం దేశంలో ఉన్న విదేశీ కరెన్సీ నిల్వలు 2.916 బిలియన్ డాలర్లరానున్న పక్షంరోజుల దిగుమతులకు సరిపోతాయి.మూడేళ్లక్రితం ఐఎంఎఫ్‌తో ఆరుబిలియన్ డాలర్ల బెయిలౌట్‌ప్యాకేజికి ఒప్పందంచేసుకోగా అదికాస్తా ఇపుడు ఏడు బిలియన్ డాలర్లకుపెరిగింది.ఇపుడు పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి మొత్తం ఐఎంఎఫ్ బెయిలౌట్ ప్యాకేజి లేదంటే సంస్కరణల మాటున పన్నులపెంపుపైనే ఆధారపడి ఉన్నది.విద్యుత్ ట్యారిఫ్‌లు పెంచడం, కస్టమ్స్ సుంకాలు, అమ్మకపు పన్ను, ఇంటిపన్ను,ఇలా అందుబాటులో ఉన్న అన్ని పన్నులను పెంచక తప్పేపరిస్థితులు లేవు. ప్రజల్లో ప్రభుత్వంపట్ల వ్యతిరేకత ఎదురుకాకుండా జాగ్రత్తలుపడుతున్నా అలుముకున్న పరిస్థితులు ప్రజలు తెలుసుకోలేని అజ్ఞానులేమీ కాదు.ఒకపక్క ఉగ్రవాదంపై అటు ఐక్యరాజ్య సమితి నుంచి అగ్రరాజ్యాలవరకూ పాకిస్థాన్‌ను ఏకాకిని చేసే పనిలోపడ్డాయి. గల్ఫ్‌దేశాలకూటమి తనకు చేతనైనంతగా ఆదుకుంటూవస్తోంది.స్వదేశంలో వస్తున్న పన్నురాబడులు పాలకుల వ్యయాలకే సరిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో మిత్రదేశాల చేయూతతోపాటు ఐఎంఎఫ్‌వంటి అంతర్జాతీయ సంస్థలనుంచి అందే భూరి ఆర్థిక సాయం ఒక్కటే పాక్‌కు కొండంత బలాన్ని ఇస్తుంది. ఈలోపు పన్నులపెంపుద్వారా మొత్తం 170 బిలియన్ రూపాయల వసూళ్లను లక్ష్యంగా పెట్టుకుంటున్న షరీఫ్ ప్రభుత్వం పన్నులపెంపుతో ప్రజావ్యతిరేకతను మూటగట్టుకుంటే మరోసారి ఎన్నికలకు వెళ్లక తప్పదన్నది నిర్వివాదాంశం.

యుద్ధకాలంలోనైనా, శాంతి సమయంలోనైనా ప్రభుత్వ ఆశయం ఒక్కటే కావాలి.



విలియం హెన్రీ హ్యారిసన్

శాస్త్రంలో అపార పరిజ్ఞానంగల మేధావి కఠిన పదాలను అతి తక్కువగా ప్రయోగిస్తాడు. అల్పజ్ఞాని మాత్రం అలాంటి పదాలపై ఎక్కువ మక్కువ చూపుతాడు.



హెర్మన్ మెల్‌విల్

# ప్రజావాక్కు



## రాజకీయాలలో సంయమనం అవసరం

రాజకీయాలలో సంయమనం, మాట నిలకడతనం వంటి లక్షణాలు ఉండటం ఎంతోఅవసరం. అయితే ఈ మధ్య రాజకీయ నాయకుల భాష చూస్తుంటే ఎంతో ఆందోళన కలుగుతోంది. ఉన్నతపదవులలో ఉన్నవారు,విస్తారమైన రాజకీయ అనుభవం ఉన్నవారు కూడా ఆవేశంతో రగిలిపోతూ ప్రత్యర్థులపై ప్రచురణార్హం కాని భాష వినియోగిస్తుండడం, అవి వైరల్ అయ్యి ప్రపంచ దేశాలలో ఉన్న మన తెలుగువారు చదవడం కూడా జరుగుతోంది. తిత్తి తీస్తా, నాలుక కోస్తా, చంపుతా, చెప్పుతో కొడతా,కుక్కలు,నక్కలు,తోడేళ్లు వంటిఅసభ్యకర పదజాలంతో పరస్పర విమర్శలు చేసుకుంటుండడం బాధాకరం. విమర్శలు నిర్మాణాత్మకంగా,మంచి పదజాలంతో, వ్యంగ్యంగా ఉంటే ఎవరికి ఏం బాధ కలగదు. తామువాడుతున్న పదజాలం యావత్ ప్రపంచంవింటోందన్న విషయం మననేతలకు ఎరుక కావాలి. అంతేగాని ఎంతఅసభ్య పదజాలం ప్రయోగిస్తేఅంతగా ప్రజలు మనల్ని ఇష్టపడతారనుకోవడం ఉట్టి భ్రమ. మీడియా కూడా ఇలాంటిపదజాలాన్ని ప్రింటులోగాని,టెలికాస్ట్‌లోగాని రాకుండా ఉండేలా స్వీయ నియంత్రణ విధించుకోవడం మంచిది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## బిజెపి పేదల పార్టీ కాదు

బిజెపిలో కోట్ల రూపాయలు అంతకన్న ఎక్కువ కరెన్సీ నోటు ్లఉన్నవారే అధికంగా ఉన్నారు. ఆనోట్లను తీసుకుని ఎన్నికలలో పోటీ చేసేందుకు వారికి అవకాశం కల్పిస్తున్నారు. పేదవారికి మాత్రం అవకాశం ఇవ్వడం లేదు. రాజకీయాల్లో సరే కనీస జీవనాన్ని గడిపే అవకాశం అయినా ఇవ్వటం లేదు. అధికారం లోకి వచ్చిన తొమ్మిదేళ్ల నుంచి పేదవారి పట్ల వివక్ష చూపు తూనేఉంది. బడ్జెట్‌లోను వారికి మొండిచేయి. భిన్నమైన పార్టీ బిజెపి అధికారంలోకి వస్తే తమకంతా మంచి జరుగుతుం దని తమ దరిద్రంపోతుందని ఆశించిన పేదలు, మధ్యతరగతి వారికి నిరాశ మిగిలింది.

-మిథునం, హైదరాబాద్

## మధ్యాహ్నభోజనంలో నాణ్యతాలోపం

మధ్యాహ్నభోజనం తిన్నపాఠశాల విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారు.నిర్వాహకులకు బిల్లులు చెల్లించకపోవడంతో వారు నాసిరకం పదార్థాలతో మమ అనిపిస్తున్నారు. వండి వడ్డించే వారికి వేతనాలు కూడా సరిగా ఇవ్వడం లేదు. నాడు- నేడు విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు అంటూ పత్రికల్లో భారీ ప్రకటనలు గుప్పిస్తున్న పాలకులు వాస్తవ పరిస్థితిని గుర్తించి మధ్యాహ్నభోజనం కాస్తనాణ్యతగా ఉండేలా చూడాలి.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

## బస్సుల్లో స్త్రీలకు సీట్లు పెంచాలి

హైదరాబాద్ నగరంలో ప్రతివెయ్యిమంది పురుషులకు తొమ్మిది వందల యాభైఐదు మందిమహిళలు ఉన్నారు. అంటే దాదాపు అంతే నిష్పత్తిలోఉన్నారు. స్త్రీలుకూడా మగవాళ్లతో సమానంగా విద్యలో, ఉద్యోగాల్లో పోటీపడుతున్నారు. వారు ప్రతి రోజు ఉద్యోగాలకు,కళాశాలలకు వెళ్లాలంటే సామాన్య ధరలతో అందుబాటులో ఉన్న రవాణాసౌకర్యం బస్ మాత్రమే. రోడ్డు రవాణా సంస్థ బస్సులలో మహిళలకు అతి తక్కువగా సీట్లు ఉండటం వలనచిన్నారిఆడపిల్లలు,బాలింతలు,ఉద్యోగినీలు చాలా దూరం అతికష్టంగా ప్రయాణిస్తున్నారు.కాలేజీ చదివేయువతీ, యువకులు స్మార్ట్‌ఫోన్ చూస్తూ సాటి మహిళలకు కూర్చోడానికి సీట్ ఇవ్వడంలేదు. యువస్త్రీ శిఖామణులు ముందుగావచ్చి స్నేహితురాళ్లతో ముచ్చటిస్తూ నిలబడి ఉన్న తోటి వృద్ధ స్త్రీలకు సీట్ ఇవ్వడం లేదు. చట్టసభల్లో, ఉద్యోగాల్లో స్త్రీలకు రిజర్వేషన్లకు అవకాశం కలిగిస్తున్నారు. కానీ రోజువారి బస్ ప్రయాణంలో వయస్సు మీరిన స్త్రీలు చాలా కష్టాలు ఎదుర్కొంటున్నారు.

-ఆళవందార వేణుమాధవ్, హైదరాబాద్

## స్వార్థ రాజకీయాలు విడనాడాలి

మనభారతదేశంలో స్వాతంత్ర్యం రాకముందు ఎంతో మంది భారతీయులు నిస్వార్థంగా స్వాతంత్ర్యపోరాటం చేసి అమరులయ్యారు. వారు బ్రిటిష్ కొలువులో ఉద్యోగాలు చేసి ఉండి ఉంటే లక్షలు సంపాదించే వారేమోకాని వారు అలా చేయలేదు. కాని నేడు మనదేశంలో రాజకీయ నాయకులు పదవులు అడ్డం పెట్టుకొని పందికొక్కుల్లా రాబందుల్లా ప్రజల సొమ్ము తింటున్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచిస్తే ఆయన పొందుపరిచిన రాజ్యాంగ సూత్రాలు తుంగలో తొక్కి స్వార్థపూరితంగా కోట్లు సంపాదిస్తున్నారు. ఇదే ఇలాగేపోతే ప్రజాస్వామ్యం అంతరించిపోయే అవకాశం ఉంది. కావునా రాజకీయ నాయకులు, పార్టీలు తమ పద్ధతులు మార్చుకోవాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

## జోనల్ కార్యాలయాల ఏర్పాటు ఎప్పుడు?

రాష్ట్రంలోని కోస్తాప్రాంతం ప్రజల సౌలభ్యం కొరకు విజయవాడ, విశాఖపట్నంలో లోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర లోకాయుక్త రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరి సంవత్సరం కాలం గడిచిపోయింది. అయినా ప్రభుత్వం వైపు నుంచి ఎటువంటిస్పందన లేదు. పాలన వికేంద్రీకరణతోనే అభివృద్ధి సాధ్యం అంటున్న పాలకులు లోకాయుక్త జోనల్ కార్యాలయాలను ఎందుకు విజయవాడ, విశాఖలో ఏర్పాటు చేయలేకపోయారో ప్రజలకు చెప్పాలి.

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఉప ప్రణాళికల అమలులో ఉదాసీనత!

**ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక చట్టం అమలుకు ఇప్పటికైనా పటిష్ట ఏర్పాటు జరగాలి. దళిత ఆదివాసీల ప్రాధాన్యాలను పరిగణనలోకి తీసుకొని పథకాలు సంఘాలను భాగస్వాములను చేయడం తప్పనిసరి. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. తెలుగు రాష్ట్రాల్లో ఉన్నత విద్యకు నోచుకొని ఎస్సీల్లో 22శాతం, ఎస్టీలలో 33శాతం విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రణాళిక రచించి అమలు చేయాలి.మానవాభివృద్ధి సూచికలో అత్యంత ప్రధానమైన విద్యతో పాటు వైద్యాన్ని చేర్చాలి. తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ,ఎస్టీల జనాభా నిష్పత్తి మేరకు నిధులు ఖర్చు చేయడం ప్రభుత్వాల బాధ్యత. పాలకులు దానికి కట్టుబడి ఉన్నప్పుడే దళిత, గిరిజన సాధికారత సాకారమవుతుంది. ఎస్సీ,ఎస్టీల సంక్షేమం కోసం వారి జనాభాను గణనలోకి తీసుకుని ప్రత్యేక పథకాలను రూపొందించాలి.**



గుమ్మడి లక్ష్మీనారాయణ

షెడ్యూల్డు కులాలు, తెగల అభ్యున్నతి, సామాజిక భద్రతకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక, షెడ్యూల్డ్ తెగల ఉప ప్రణాళిక (ఆర్థిక వనరుల ప్రణాళికా రచన, కేటాయింపు, వినియోగం) చట్టం-2013 తెచ్చారు. ఈ చట్టం ప్రకారం అన్ని శాఖలకు ప్రభుత్వ కేటాయింపుల్లో 16.4 శాతం నిధులను ఎస్సీలకు, 6.6శాతం నిధులు ఎస్టీలకు జనాభా ప్రకారం ఖర్చు చేయాలి. ఉమ్మడి రాష్ట్ర విభజన తరువాత కేటాయింపులు మారాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీలకు 16.4, ఎస్టీలకు 5.3 శాతం, తెలంగాణలో ఎస్సీలకు 15.45, ఎస్టీలకు 9.3 శాతం చొప్పున అభివృద్ధి వ్యయాన్ని బడ్జెట్‌లో కేటాయించాల్సి ఉంది. చట్టం అమలులోకి వచ్చి 2023 జనవరి 24 నాటికే పదేళ్లు గడిచింది. దాని అమలుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వాలు నేటికీ ఎస్సీ,ఎస్టీలకు చేసింది అంతంత మాత్రమే. ఎస్సీ,ఎస్టీ ఉప ప్రణాళిక చట్టం ద్వారా బడ్జెట్ కేటాయింపుల్లో 2011 జనాభా లెక్కలను కాకుండా 2001 లెక్కలనే పరిగణనలోకి తీసుకున్నారు. అంటే పదేళ్లలో పెరిగిన జనాభాను విస్మరించారు. చట్టం అమలుకు పదేళ్ల కాల పరిమితి విధించారు. చట్టం అమలు అనేది నిరంతర ప్రక్రియగా ఉండాలి తప్ప, కాలపరిమితితో సాధించేది ఏమీ ఉండదని ఇవి తేటతెల్లం చేస్తున్నాయి. సాధారణ పథకాల ఖర్చును సైతం ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికలో చూపించే అవకాశం కల్పించడం ఈ చట్టంలోని మరో లొసుగు. ఉపాధి హామీ పథకంలో పనిచేసే ఎస్సీ, ఎస్టీల మళ్లింపు వల్ల తీరని నష్టం జరుగుతోంది. వారికి ఇచ్చే వేతనం, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల ప్రజలకు ఇచ్చే పింఛన్, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న 'నవ రత్నాల'ను ఉపప్రణాళిక బడ్జెట్ ఖర్చుగానే చూపుతున్నారు. ఇది ఆ వర్గాలకు అన్యాయం చేయడమే. ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికలకు కేటాయించిన బడ్జెట్లో మిగిలిన మొత్తం మురిగిపోయేలా చట్టం చేశారు. మిగులు బడ్జెట్‌ను వచ్చే యేడాది కేటాయింపులకు కలపాలన్న సూచనలను గాలికి వదిలేశారు. 2017-22 మధ్య అయిదేళ్లకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అభివృద్ధి వ్యయ బడ్జెట్ రూ.5,89,309 కోట్లు. అందులో 16.4 శాతం (రూ.96,647 కోట్లు) ఎస్సీలకు వెచ్చించాలి. కానీ రూ.69,213 కోట్లు మాత్రమే కేటాయించారు. ప్రత్యేకంగా ఎస్సీలకు ఉద్దేశించిన (లక్షిత)పథకాలకు రూ. 27,394 కోట్ల వ్యయం చేశారు. ఎస్టీలకు 5.3 శాతం (రూ.31,233 కోట్లు) వెచ్చించాల్సి ఉండగా రూ. 24,003 కోట్లు కేటాయించారు. రూ. 7,284 కోట్లు మాత్రమే లక్షిత తెలంగాణలో వెచ్చించారు. అయిదేళ్లకు అభివృద్ధి రూ. 4,97,719 కోట్లు.అందులో 145.45 శాతం(రూ.58,000కోట్లు) ఎస్సీలకు కేటాయించాలి. రూ. 81,070 కోట్లు కేటాయించిన లక్షిత పథకాలకు రూ.31,825 కోట్లు ఖర్చు చేశారు. ఎస్టీలకు 9.3 శాతం (48,288కోట్లు) బదులు రూ.79 కోట్లు కేటా




యించారు.లక్షిత పథకాలకు రూ.18,915 కోట్లు వ్యయం చేశారు. నిరుపేద ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు మండలాన్ని ప్రామాణికంగా తీసుకొని అక్కడ ఉన్న బెస్ట్‌కార్పొరేట్ స్కూల్‌ను గుర్తించి ఎస్సీ, ఎస్టీ విద్యార్థులనూ స్కూల్లో చదివించేందుకు అయ్యే ఖర్చును సబ్‌ప్లాన్ నిధుల ద్వారా మంజూరు చేసేందుకు ఉద్దేశించిన పథకం 'బెస్ట్ అవైలబుల్ స్కీం' ద్వారా చాలామంది లబ్ధిపొందారు. ఇతరదేశాల్లో డిగ్రీ అనంతర విద్యను చదువుకునేందుకు విద్యోన్నతి పథకం ద్వారా ఆ ప్రభుత్వం చేయూత నిచ్చింది. మెరిట్ అప్‌గ్రేడేషన్, స్కిల్ అప్ గ్రేడేషన్, బుక్‌బ్యాంక్ వంటి పథకాల ద్వారా పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్థులకు ప్రోత్సాహకాలు అలాగే కేంద్ర నిధులద్వారా స్వయం ఉపాధిపథకాలు గతంలో అమలుజరిగాయి. ఎస్సీ,ఎస్టీలు ఇతర వర్గాలతో సమాన స్థాయికి వచ్చేందుకు ఇటువంటి పథకాలు దోహదపడతాయి. ఎస్సీ సబ్‌ప్లాన్ గత వార్షిక బడ్జెట్‌లో ఎస్సీకార్పొరేషన్‌కు దాదాపు 2000 కోట్లుకేటాయింపులు చూపించగా, వాటిని నవరత్న పథకాలకు మళ్లించడం విచిత్రం. ఇదే తరహాలో ఉంటే అభివృద్ధి వేగవంతం ఎలా అవుతుంది? ప్రతి ప్రభుత్వానికి వారి ప్రాధాన్యతలు వారికి ఉంటాయి. వైఎస్సార్ పార్టీ నవరత్నాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంలో ఏ విధమైన వ్యతిరేకత లేదు. కానీ ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ విషయంలో అలక్ష్యం వహిస్తూ, వారి నిధులను వారికేఖర్చు చేయాలనే ప్రాథమిక సూత్రాన్ని విస్మరిస్తున్నది. మొక్కుబడిగా బడ్జెట్ కేటాయింపులు చేసి సాధారణ పథకాల్లో ఎస్సీ,ఎస్టీల శాతాన్ని లెక్కగట్టి వారికి నిధులను కేటాయిస్తున్నట్లు చూపించడం ద్వారా సబ్‌ప్లాన్ అమలు తీరును అవహేళన చేస్తున్నారు. గతంలో సబ్‌ప్లాన్ నిధులను హైదరాబాద్ సుందరీకరణకు కూడా వాడారు.ఇరు రాష్ట్రాలలో ఎస్సీ,ఎస్టీ స్టేట్ కౌన్సిల్ సమావేశాలు జరగడం లేదు. నోడల్ ఏజెన్సీల సమావేశాలు జరిగిన సందర్భాలు చాలా తక్కువ. ఇక ఉన్నతస్థాయి వర్కింగ్ గ్రూప్ సమావేశం ఊసే ఎత్తడం లేదు. జిల్లా మానిటరింగ్ కమిటీల ఏర్పాటుకాని,సమీక్షలు కానీనివేదికలు భూతద్దంలో వెతికినా కనిపించవు. ఇది ప్రభుత్వ బాధ్యతారాహిత్యమే. చట్టాన్ని సక్రమంగా అమలు చేసే ఉద్దేశంగాని, ఎస్సీ,ఎస్టీల నిధులను కొన్ని ప్రత్యేక పథకాల ద్వారా వారికి ఉపయోగించాలనే శ్రద్ధ ఈ ప్రభుత్వాలకు లేదు.వారం రోజుల క్రితం చట్టాన్ని మరో 10 సంవత్సరాలకు పొడిగించేందుకు ఆర్డినెన్స్ ఇచ్చినట్లు తెలుస్తోంది. చట్టం అమలే సరిగా లేనప్పుడు పొడిగింపు ద్వారా ఒనగూరే ప్రయోజనం ఏమున్నది. ఉప ప్రణాళిక సక్రమ అమలు కొరకు ఉద్దేశించిన పాలనావ్యవస్థలను ఒకసారి అయిన సమావేశపరిస్తే అధికారులు, సంబంధితులు ఇచ్చే సూచనలు ఆధారంగానైనా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుంది. గతంలో ప్రభుత్వాలు రూపొందించిన సబ్‌ప్లాన్ నిబంధనలను ఒక్కసారి పరిశీలిస్తే నిబంధనల అమలు ఎలాఉందో అవగతమవుతుంది. ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక చట్టం అమలుకు ఇప్పటికైనా పటిష్ట ఏర్పాటు జరగాలి. దళిత ఆదివాసీల ప్రాధాన్యాలను పరిగణనలోకి తీసుకొని పథకాలు సంఘాలను భాగస్వాములను చేయడం తప్పనిసరి. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. తెలుగు రాష్ట్రాల్లో ఉన్నత విద్యకు నోచుకొని ఎస్సీల్లో 22శాతం, ఎస్టీలలో 33శాతం విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రణాళిక రచించి అమలు చేయాలి.మానవాభివృద్ధి సూచికలో అత్యంత ప్రధానమైన విద్యతో పాటు వైద్యాన్ని చేర్చాలి. తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ,ఎస్టీల జనాభా నిష్పత్తి మేరకు నిధులు ఖర్చు చేయడం ప్రభుత్వాల బాధ్యత. పాలకులు దానికి కట్టుబడి ఉన్నప్పుడే దళిత, గిరిజన సాధికారత సాకారమవుతుంది. ఎస్సీ,ఎస్టీల సంక్షేమం కోసం వారి జనాభాను గణనలోకి తీసుకుని ప్రత్యేక పథకాలను రూపొందించాలి. ●

# అన్నదాతను ఆదుకోవడం అందరి బాధ్యత

**దుర్గమ్ భైతి**

మనది వ్యవసాయ ప్రధాన దేశం.రైతే రాజు. రైతు లేనిదే రాజ్యం లేదని గర్వంగా చెప్పుకుంటాం. జై జవాన్, జైకిసాన్ అని గట్టిగా నినాదాలు చేస్తాం. నిత్య కృషి వలురైన రైతుల పరిస్థితి దినదినగండమే. ప్రతిపాలక పక్షం తమది రైతు ప్రభుత్వమని చెబుతారు. తమని గెలిపిస్తే రైతులకు మేలు చేస్తామని ప్రతిపక్ష పార్టీలు వాగ్దానాలు చేస్తుంటాయి. గల్లీ నుండి ఢిల్లీ వరకు నాయకులు వేదికలపై రైతుల కోసమే తాము పని చేస్తున్నామని ప్రకటిస్తారు. మనది వ్యవసాయ ప్రధాన దేశం కాబట్టి అందరు రైతుల గురించి ప్రస్తావిస్తారు. ఇది మనమందరం గర్వపడాల్సిన విషయం. అయినప్పటికీ రైతులు సంతోషంగా వ్యవసాయం చేస్తున్నారా అనేది బాగా ఆలోచించవలసిన విషయం.వర్షాభావ పరిస్థితులపై ఆధారపడిన రైతులు ఆ సంవత్సరం వర్షాలు కురియనిచో వారు పొట్టకూటి కోసం నగరాలకు లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లవలసిన దుస్థితి. ఇక నీటి వనరుల ద్వారా సేద్యం చేసే వారు అయితే విత్తన కొనుగోలు నుండి ధాన్యం అమ్మకం వరకు రైతులు ఎక్కడో ఒకచోట మోసపోతూనే ఉన్నారు. నకిలీ విత్తనాలు కావచ్చు, ట్రాక్టర్ యజమానులు కావచ్చు. పంట సమయంలో చీడపురుగుల బెడద కావచ్చు. చేతికి వచ్చిన పంట ప్రకృతి వైరీత్యాల వల్ల (అకాల వర్షం, వరదలు, రాళ్లు, గాలివానలు, కరవు మొదలైనవి) వచ్చే నష్టం కావచ్చు. మార్కెట్‌లో దళారీల దోపిడీ వలన ఇలా రైతు జీవనం దినదిన గండంగా మారింది. రైతు అంటే అందరికి అలుసే.ఏదో ఒక రకంగా రైతులను మోసం చేయాలనే చూస్తారు. ప్రకృతి కరుణించి, పంటలు మంచిగా పండినా రైతులకు పెద్దగా ప్రయోజనాలు లేవు. ఉదాహరణకు ఒక రైతు ఎకరం పొలంలో వరి పంట సాగు చేస్తే సగటున 18 నుండి 25 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. ప్రభుత్వ మద్దతు ధర 2060 రూపాయల ప్రకారం అతనికి సగటున దాదాపు 46 వేల రూపాయలు వస్తాయి. ఎకరానికి సాగుకి అయ్యే ఖర్చు,విత్తనాలకు 1800, సహజ ఎరువు లకు 3000, ట్రాక్టర్ దున్నకమునకు పదివేలు, కృత్రిమ ఎరు వులకు 2,500,చీడపురుగుల నివారణకు వెయ్యి,నారు, నాట్లు, కలుపు, కూలీలకు ఐదువేలు, గొర్రు, ఒడ్డు చదును చేయడానికి రెండువేలు (60 శాతం మంది ఈ పని రైతులే చేస్తారు), వరి కోత మిషన్‌కు2500,రవాణా, మార్కెట్ ఖర్చులు 1500, అద నపు ఖర్చులు వెయ్యి రూపాయలు అనుకున్నా రైతుకు మిగిలేది పదివేల నుండి 15వేలవరకు మాత్రమే.ఇది ఒక అంచనా మాత్రమే. అన్ని చోట్లా ఇలాగే ఉండకపోవచ్చు. ఒక్కొక్కసారి పెట్టుబడి కూడా గిట్టుబాటు కాకపోవచ్చు. ఎక్కువ లేదా తక్కువ అక్కడి పరిస్థితులను బట్టి మారవచ్చు అనే విషయాన్ని గమనించాలి. కౌలు రైతులయితే వారికి ఇంకా ఖర్చులు అదనంగా ఉంటాయి. కొన్ని నేల స్వభావం, విత్తనాల నాణ్యత, ఎరువుల వాడకం, నీటిపారుదల, రైతుచూపించే శ్రద్ధను బట్టి దిగుబడిలో హెచ్చు తగ్గులుంటాయి. ఏరకంగా చూసినా ఆరు నెలలపాటు శ్రమించిన రైతుకు మాత్రం సరైన ప్రతిఫలం రావలసి ఉంది. ఇప్పటికైనా ధాన్యం మద్దతు ధరను ప్రభుత్వం రైతుశ్రేయస్సుని దృష్టిలో పెట్టుకుని పెంచాలి. ఎరువుల ధరలు నియంత్రణ చేయాలి. నకిలీ విత్తనదారుల నుండి రైతులను రక్షించాలి. ఎక్కువ మంది రైతులకు సాంకేతికత గురించి తెలియదు. వ్యవసాయశాఖ నిత్యం రైతులకు అందుబాటులో ఉండి, వారిని జాగృతపరచాలి. పంట చేను సంరక్షణ కొరకు వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు రైతులకు సూచనలు తెలియచేయాలి. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. డాక్టర్, ఇంజినీర్, లాయర్, పోలీసు, క్రికెటర్ నవుతాను అనే నేటి విద్యార్థులు నేను రైతునై మట్టిలో మాణిక్య సిరులు పండిస్తాను అని గర్వంగా చెప్పిన రోజు మన రైతులకు మంచి రోజులు వచ్చినట్లుగా భావించవచ్చు. పారిశ్రామిక వేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, క్రికెటర్లు, సినిమారంగ ప్రముఖులు రైతుల గురించి ఆలోచన చేయాలి. చిన్న,సన్నకారు రైతులకు పెట్టుబడి సహాయం చేయాలి. ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో చేయూతనివ్వడానికి ముందుకు రావాలి. లాభం వచ్చినా, నష్టం వచ్చినా నేలతల్లిని నమ్ముకుని వ్యవసాయాన్ని అంకితభావంతో చేస్తూ దేశంలో ఆహార కొరత లేకుండా నిత్యం శ్రమిస్తున్న ఓ అన్నదాత నీకు వందనం. అటువంటి అన్నదాతలను ఆదుకోవడం మనందరి బాధ్యతగా ప్రతి వారు భావించాలి. నిజమైన భారతం వ్యవసాయ క్షేత్రంలో ఉన్నదని ప్రపంచానికి చాటి చెప్పాలి. భావి భారత పౌరులైన విద్యార్థులను క్షేత్రపర్యటనల నిమిత్తం వ్యవసాయ పొలాలకు తీసుకెళ్లి రైతుల గొప్పదనం గురించి తెలియపరచాలి. ●

# రాజకీయాలలో యువత పాత్ర పెరగాలి

**పి.సుష్మ**

రాజకీయాలంటే వయసు మళ్లీ పోవాలి. తలలు పండిపోవాలి అన్నది ఒకప్పటి మాట. కానీ ప్రస్తుత పరిస్థితులు మారాయి. అదొక అంతుపట్టని ఆట.ఒక వర్గానికో ఆర్థికంగా బాగా కలిగి ఉన్న వ్యక్తులకో సంబంధించిన విషయం. ఇది సామాన్యుడికి ఆలోచించడానికి కూడా అర్హత లేని విషయంగా పరిగణించబడుతుంది. అదే ఆలోచన ధోరణితో తరాలు అడుగులేస్తున్నాయి అని చెప్పుకోవడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఈ సువిశాల భారతదేశంలో 14 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాల వయసు గల వ్యక్తులతో కూడిన తరగతి అనగా యువతే అత్యధిక సంఖ్యలో ఉన్నారు. శారీరకంగానూ, మానసికంగానూ అత్యంత శక్తివంతమైన తరగతి కాకుండా దేశాభివృద్ధికి తమ కుటుంబాల అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేసేవారు వీరే. భారతదేశానికి వెన్నుముక యువత. నేటి యువతే రేపటి దేశభవిత అన్న సూక్తులతో తప్పవారి శక్తిసామర్థ్యాలను రాజకీయాల్లో ఉపయోగించుకునే అవకాశం ఏ రాజకీయపార్టీలు ఇవ్వడం లేదనే చెప్పుకోవాలి. వ్యక్తిగతంగాను సామాజికంగానూ కుటుంబపరంగాను వాటిగల కారణాలు కూడా లేకపోలేదు. రాజకీయం అంటే పెట్టుబడులతో కూడుకున్న వ్యాపారంలా మారిపోయింది. అందులోనూ వారసత్వ రాజకీయాలు, తండ్రితాతలు ఇతర రక్తసంబంధీకుల అండదండలతో బరిలోకి దిగేవాళ్లు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. కొత్తగా అభివృద్ధి సమాజసేవ అనే ఆశలతో వచ్చేవాళ్లు ఆర్థికంగా బలంగా ఉన్నవారైతే ఏఅధికార పార్టీలోనూ నామమాత్రపు పదవుల్లోనూ, ఆర్థికంగా లేనివారు కార్యకర్తలుగానో నిలదొక్కుకోవడానికి నానా అవస్థలు పడుతున్నారు. బరిలో దిగేముందు కర్తవ్యాల గురించి దిగాక కహానీలు చెప్పే నాయకులు కూడా కోకొల్లలు. వరుస వారసత్వ రాజకీయాల చరిత్రలు విని అది మనకు సంబంధం లేని విషయంగా తీసుకున్న యువత కూడా లేకపోలేదు. కొత్త సీసాల్లో పాతసారాలాగానే పరిస్థితులను చూసి రాజకీయాల పట్ల చైతన్యవంతం అయ్యే యువత కంటే విసిగిపోయి అసహ్యించుకొని, మనకు అనవసరమైనదని భావించేవాళ్లే ఎక్కువ మోతాదులో ఉన్నారు. సమాజంలో వ్యక్తిగతంగా తమ కాళ్లపై తాము నిలబడటమే నిలువెత్తు ప్రశ్నలా మిగిలిపోయింది. కుటుంబం దగ్గరే సగం యువత జీవితాలు అగాధంలో నెట్టి వేయబడుతున్నాయి. ఆర్థిక వెనుకబాటుతనం ఒక కారణమైతే దాన్ని అధిగమించడానికి గల ఉపాధి అవకాశాలు లేకపోవడం ఇంకో కారణం.ఇంకో 20ఏళ్లపాటు జనాభా పరంగా భారతదేశంలో యువతే అత్యధికంగా ఉంటారని మరే దేశం భారతదేశాన్ని అందుకోలేదనే అంచనాలు ఆనందంతోపాటు ఎన్నడూ లేని స్థాయిలో నిరుద్యోగిత ఉందని చేదు వార్తను కూడా చేరవేసింది. నూతన విద్యావిధానాలు యువతను విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో అభివృద్ధిచెందుతున్న ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశాలను కల్పించడంలో కొంత మేరకు వెనుకబాటుతనంలోనే ఉంది.వారి శక్తిసామర్థ్యాల మేరకు ఉపాధి కల్పన యువత దేశానికి వరమవుతుంది. పని దొరకని, దొరికినా భద్రత లేని జీవితాన్ని జీవిస్తున్నారు. అలాంటివారు సమాజాభివృద్ధికి తమవంతు తోడ్పాటును ఎలా అందిస్తారు?తమ జీవితానికి మనుగడ ముప్పు ఉన్నప్పుడు ఉపాధి అవకాశాల కోసం తప్ప వేరే ఆలోచన లేకుండా దేశం పట్ల కుటుంబపట్ల తమ హక్కులను బాధ్యతలను రోజు




రోజుకు మర్చిపోతున్నారు. దీనికితోడు తల్లిదండ్రులు ఒక నిర్దిష్ట లక్ష్యంతో పిల్లల్ని తయారు చేస్తున్నారు. వారు వారికి సంబంధించిన పనులతోనే భవిష్యత్తు నిర్మించుకోమని చెప్తున్నారేతప్ప సామాజిక కార్యక్రమాలు సహకరించాలని కోరుకోవడం లేదు.నిరుద్యోగం, ప్రభుత్వ ఉద్యోగాలు చేరడానికి లంచాలు, రికమండేషన్లు అంటూ అసాంఘిక కార్యకలాపాలని చూసిన యువత రాజకీయ అధికారానికి దూరంగా ఉండాలని కోరుకుంటున్నారు. దేశ అభివృద్ధిలో యువతను భాగంచేస్తూ రాజకీయ చైతన్యం కలిగించే కార్యక్రమాలు ఏప్రభుత్వాలుకానీ పార్టీలుకాని చేయడంలేదు.తమ తాత్కాలిక ప్రయోజనాలకోసం పార్టీలు ప్రలోభాలు పలుకుతూ, శాశ్వత ప్రయోజనాలను విస్మరిస్తూ దేశభక్తి అనే మాటను పక్కకు పెట్టి కులతత్వం, మతతత్వం, ప్రాంతీయతత్వం అంటూ సమాజాన్ని నాలుగు రకాలుగా విడగొట్టి విద్వేషపూరితమైన చర్యలకు పాటుపడుతున్నాయి. రోజురోజుకి నాయకుల అవినీతి కథలు బయటికి వస్తున్న తీరు కూడా దేశ యువతకు రాజకీయాల పట్ల అసహనాన్ని పెంచుతున్నది. ప్రభుత్వాలు సరైన యువజన విధానాలను అమలుపరచకపోగా కార్పొరేట్ పెట్టుబడులతో ఆకర్షణీయంగా తెలియకుండానే విలువైన సమయాన్ని, మన ఆర్థిక సంపదను ఏకపక్షంగానూ ప్రభుత్వ అనుమతితో ఉన్నా అది బయటకు కనిపించకుండా గుట్టుచప్పుడుగా యువతశక్తిని సమయాన్ని దోచేస్తున్నాయి. మద్యపానాలు, ధూమపానం సామాజిక మాధ్యమాలు అంటూ తమ ఒత్తిడిని తగ్గించుకోవడానికి అలవాటుగా వాడుతూ అది కాస్త వ్యసనంగా మారి పెడదారి పడుతున్నారు. ప్రస్తుత రాజకీయాలలో సుభాష్‌చంద్రబోస్, భగత్‌సింగ్, ఆజాద్, తిలక్ మొదలైనటువంటి మార్గదర్శకత్వం చూపించే నాయకులు లేరు. తమ భావాలతో ఆలోచనలతో యువత మదిలో కొత్త విప్లవాన్ని తీసుకువచ్చే రాజకీయ గురువులు కరవయ్యారు. తమ స్వార్థాల కోసమే పని చేస్తూ ప్రజాసంపద కొల్లగొడుతూ అక్రమ ఆస్తులు ఆర్జిస్తూ వారసత్వ రాజకీయాలను విస్తరింప చేసుకుంటున్నారు తప్పా ఓ కొత్తతరం, ఓ కొత్త ఒరవడి సృష్టించడానికి సహాయసహకారాలు అందించట్లేదు.రాజకీయ వాతావరణం రోజురోజుకు క్షీణించడమే కాక నిజమైన రాజకీయ నాయకుల స్థానంలో అధికారం, సంపద కోసం అత్యాశగా వచ్చి అనవసరమైన అలజడులను సమాజంలో సృష్టించేవ్యక్తులే ఎక్కువ. ఏదిఏమైనప్పటికీ సామాజిక స్పృహ లేని యువత దాన్ని కల్పించలేని, కప్పిపుచ్చుకొనే ప్రభుత్వాలు పార్టీలు, నాయకులు ఉన్నంతవరకు ఏ దేశాభివృద్ధి జరగదు. ముందు తరాలకు ఆర్థికసామాజిక న్యాయం జరగాలంటే నేటియువతను చైతన్యపరిచే దిశగా ముందుకువెళ్లాలి. ఉన్నతమైన లక్ష్యాలతో, ప్రణాళికలతో సమాజాన్ని నిర్మించే నాయకులను ప్రభుత్వాలు, పార్టీలే తయారు చేయాలి.దానికి కావాల్సిన అవకాశాలను అర్హతలను కల్పించాలి. ఒకప్పటితో పోలిస్తే ప్రస్తుతం ఉన్న సమాజంలో అన్ని రంగాల్లో యువతకు ప్రాధాన్యం లభిస్తుంది. అలాగే రాజకీయాల్లోకూడా యువత క్రియాశీల పాత్రవహించే సదుపాయాలను కల్పించాలి. అందుకు రాజకీయ పార్టీల్లో ప్రక్షాళన జరగాల్సిన అవసరం ఉన్నది. కళాశాలలో, విశ్వవిద్యాలయాల్లో జరిగే ఎన్నికల పోటీ చేసే విద్యార్థినాయకుల ద్వారా ఇంకా చైతన్యం కల్పించి రాజకీయ అవకాశంతో పెంపొందించి కృషి చేయాలి. రేపటి సమాజ నిర్మాణానికి తమ వంతు బాధ్యత ఎంత ఉందో యువతకు తెలియచేస్తూ మార్గదర్శకత్వం చేయాలి. రాజకీయాల్లోకి యువత ప్రవేశించడం ద్వారా ఎంతో కొంత రాజకీయ పరిస్థితి మారి నవ యువ సమాజం రూపుదిద్దుకుంటుంది. ●

13-02Pg5:Layout 1 2/13/23 12:46 AM Page 1



# 29 వేలు దాటిన భూకంప మృతులు

**● 50 వేలు దాటుతుందని ఐరాస అంచనా ● శిథిలాల నుంచి సజీవంగా బయటపడ్డ 2నెలల పసిపాప**



**ఇస్తాంబుల్, ఫిబ్రవరి 12:** టర్కీ, సిరియాల్లో భూకంపం వల్ల మరణించినవారి సంఖ్య ఆదివారానికి 29 వేలు దాటింది. టర్కీలో 24,617మంది, సిరియాలో 4500 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. మరణాల సంఖ్య 50వేలకుపైగా ఉండే అవకాశమున్నదని ఐక్యరాజ్యసమితి రిలీఫ్ చీఫ్ మార్టిన్ గ్రిఫిత్స్ అంచనా వేశారు. రెస్క్యూ బృందాలు చేపట్టిన సహాయక చర్యల్లో కొన్ని అద్భుతాలు నమోదవుతున్నాయి. టర్కీలోని హతేలో 128 గంటల తర్వాత రెండు నెలల పసిపాపను రెస్క్యూ బృందాలు శిథిలాల నుంచి ప్రాణాలతో బయటకు తీశాయి. మరోచోట 70 యేళ్ల వృద్ధురాలిని, ఆరు నెలల గర్భిణిని రెస్క్యూ బృందాలు కాపాడాయి. గడ్డకట్టే చలిలోనూ రెస్క్యూ బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. సిరియాలో జబ్లేహ్‌కు చెందిన సెల్‌ఫోన్ షాప్ ఉద్యోగి జఖారియా(23) మురికినీరు తాగి ప్రాణాలు దక్కించుకున్నాడు. తాను బతుకుతానని అనుకోలేదంటూ శిథిలాల నుంచి బయటపడ్డ అనంతరం కన్నీటిపర్యంతమయ్యాడు. సహాయక బృందాలు కాపాడినవారిలో ఏడు నెలల బాలుడు, ఏడేళ్ల బాలిక, 12 ఏళ్ల బాలిక ఉన్నారు.

**సాయమందిస్తున్న పలు దేశాలు:** తమ దేశంలోని బంధువుల ఇళ్లలో టర్కీ భూకంప బాధితులు తాత్కాలికంగా తలదాచుకోవచ్చని జర్మనీ తెలిపింది. బాధితులకు తమ వంతు సాయమందిస్తామని పేర్కొంది. చైనా 53 టన్నుల టెంట్లను టర్కీకి పంపించింది. ఇప్పటికే భారత బృందాలు టర్కీకి చేరుకొని సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. దాంతోపాటు బాధితులకు అవసరమైన ఔషధాలు, ఇతర సామగ్రిని కూడా భారత్ అక్కడికి పంపించింది. రెండు దేశాల భూకంప బాధితులకు అమెరికా 85 మిలియన్ డాలర్ల సాయాన్ని ప్రకటించింది.

**దొంగల చేతివాటం, 48మంది అరెస్ట్:** ఇళ్లు కాలి ఒకడేడుస్తుంటె..చూరుల చుట్ట కాలక మరొకడేడ్చినట్లు..టర్కీలో కొందరు దొంగతనాలకు ఇదే అదనుగా భావిస్తున్నారు. భూకంపం ధాటికి పెద్దపెద్ద భవనాలు కూలి శిథిలాల దిబ్బలుగా మారిన ప్రాంతాలను టార్గెట్‌గా చేసుకొని కొందరు దొంగలు చేతివాటం ప్రదర్శిస్తున్నట్లుగా టర్కీ అధికారులు గుర్తించారు. అలాంటివారిలో 48మందిని ఇప్పటికే అరెస్ట్ చేసినట్లు వారు వెల్లడించారు. హాటే ప్రావిన్స్‌లో దోపిడీలకు పాల్పడిన 42మందిని, గజియాటెంప్‌లో ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. దోపిడీదారులు కూలిన భవనాల నుంచి నగదుతోపాటు, మరణించిన వారిపై ఉన్న విలువైన ఆభరణాలను ఎత్తుకెళుతున్నట్లు అధికారులు తెలిపారు. దోపిడీలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని టర్కీ అధ్యక్షుడు ఎర్దోగాన్ హెచ్చరించారు. ఇప్పటికే భూకంపం సంభవించిన 10 ప్రావిన్సుల్లో 3 నెలలపాటు టర్కీ ప్రభుత్వం అత్యవసర పరిస్థితి విధించింది. అత్యవసర పరిస్థితుల్లో గతంలో దోపిడీలకు పాల్పడినట్లు పోలీస్ రికార్డుల్లో ఉన్నవారిని 4 రోజులపాటు నిర్బంధించే ఆనవాయితీ ఉంది. ఇప్పుడు ఆ సమయాన్ని వారం రోజులకు పెంచారు.

**భారత్ నుంచి అపూర్వ సాయం:కృతజ్ఞతలు తెలుపుతున్న టర్కీ ప్రజలు:** భూకంప బాధితులకు సాయపడేందుకు భారత్ నుంచి రెస్క్యూ బృందాలతోపాటు వైద్య బృందాలు కూడా వెళ్లాయన్నది గమనార్హం. టర్కీలోని హతాయ్ ప్రావిన్స్ ఇస్కెండ్రన్‌లో ఏర్పాటు చేసిన 60 పారాఫీల్డ్ ఆస్పత్రిలో భారత ఆర్మీతోపాటు 96మంది భారత వైద్య సిబ్బంది పని చేస్తున్నారు. కష్టకాలంలో ఉన్న తమకు భారత్ అన్ని విధాల సాయపడటం చూసి టర్కీ ప్రజలు కృతజ్ఞతలు చెబుతున్నారు. భారత ఆర్మీ ఏర్పాటు చేసిన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ బాధితుడు మాట్లాడుతూ భారత్‌కు ధన్యవాదాలు. కష్టకాలంలో ఉన్న మాకు తోడుగా వచ్చినందుకు అభినందనలు. భారత ఆర్మీ సేవలు పొందుతున్నందుకు సంతోషిస్తున్నాం' అన్నారు.

ఇటీవల ఓ టర్కీ మహిళ మనం అందిస్తున్న సాయానికి మెచ్చి భారత సైనికురాలిని ముద్దాడిన చిత్రం సోషల్ మీడియాలో వైరల్ అయింది.

హతాయ్ ప్రావిన్స్‌లో భారత సైన్యం తాత్కాలిక ఆస్పత్రిని ఏర్పాటు చేసింది. భూకంపం సంభవించిన ఆరు గంటల్లోనే అక్కడ సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేసి, నిరంతర సేవలు అందిస్తోంది. తాత్కాలిక ఆస్పత్రిలో ఎక్స్‌రే పరికరాలు, వెంటిలేటర్లు, ఆపరేషన్ థియేటర్లు కూడా ఉన్నాయి.

అక్కడ దాదాపు 800మందికి చికిత్స అందించి కాపాడినట్లు భారత లెఫ్టినెంట్ కల్నల్ యదువీర్‌సింగ్ తెలిపారు. అవసరం ఉన్నన్ని రోజులు వైద్య సేవలు కొనసాగిస్తామని తెలిపారు. భూకంప బాధితుల్లో 10మందికి క్లిష్టమైన శస్త్ర చికిత్సలు కూడా చేసినట్లు మరో అధికారి తెలిపారు.

## మరో గుర్తు తెలియని వస్తువును కూల్చేసిన అమెరికా

**వారంలో మూడో కూల్చివేత**

**వాషింగ్టన్, ఫిబ్రవరి 12:** ఇటీవల తమ దేశంపై చైనా నిఘా బెలూన్లు తిరుగుతున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో తాజాగా మరో గుర్తుతెలియని వస్తువును కూల్చివేసినట్లు అమెరికా ప్రకటించింది. కెనడా గగనతలంపై ఎగురుతున్న గుర్తు తెలియని వస్తువును తమ యుద్ధ విమానం కూల్చివేసిందని అమెరికా తెలిపింది. కెనడా ప్రధాని జస్టిన్‌ట్రూడో అనుమతితోనే ఈ కూల్చివేత జరిపినట్లు పేర్కొంది. ఈ ఘటనకన్నా ముందు శుక్రవారం ఉత్తర అలాస్కా తీరప్రాంత గగనతలంపై ఎగురుతున్న గుర్తుతెలియని వస్తువును కూల్చివేసినట్లు అమెరికా రక్షణశాఖ ప్రధాన కార్యాలయం పెంటగాన్ ప్రకటించింది. రెండురోజుల వ్యవధిలో రెండు గుర్తు తెలియని వస్తువులను అమెరికా యుద్ధ విమానాలు కూల్చివేశాయి. వీటి కన్నాముందు, వారం రోజుల క్రితం చైనాకు చెందిన గూఢచారి బెలూన్‌ను అమెరికా కూల్చి వేసిందన్నది గమనార్హం. దీంతో, మొత్తంగా మూడు వస్తువుల్ని అమెరికా కూల్చి వేసింది. తమ రక్షణ నిపుణులు కూలిన శకలాలను సేకరించి విశ్లేషిస్తున్నారని కెనడా ప్రధాని ట్రూడో వెల్లడించారు. ఈ అంశంపై ఎప్పటికప్పుడు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తోపాటు ఆ దేశ రక్షణశాఖతో సంప్రదింపులు జరుపుతున్నామని ట్రూడో తెలిపారు.

## 16న ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక సమావేశం

**మేయర్, డిప్యూటీల ఎన్నికకు ఎల్జీ ఆమోదం**



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** వాయిదాలు పడుతూ వచ్చిన ఢిల్లీ మేయర్ ఎన్నికకు నిర్వహించే సమావేశం ఎట్టకేలకు ఈనెల 16వ తేదీ నిర్వహించేందుకు గవర్నర్ వికె సక్సేనా ఆమోదం తెలిపారు. ఢిల్లీమున్సిపల్‌కార్పొరేషన్ ప్రత్యేకసమావేశం ఈనెల 16వ తేదీ నిర్వహించేందుకు ఆమ్ ఆద్మీపార్టీ గవర్నర్‌కు లేఖను పంపించింది. మేయర్ ఎన్నికపై ఇప్పటివరకూ సందిగ్ధం నెలకొంది. రెండు మూడు పర్యాయాలు వాయిదాలుపడుతూ వచ్చింది. న్యూఢిల్లీమేయర్ ఎన్నిక కోసం ఈనెల 16వ తేదీ ఉదయం 11గంటలకు డా.ఎస్‌పి ముఖర్జీ సివిక్‌సెంటర్ నాలుగో అంతస్తులో ఈప్రత్యేక సమావేశం నిర్వహిస్తారు. మేయర్ డిప్యూటీ మేయర్ల ఎన్నికతోపాటు స్థాయీసంఘానికి ఆరుగురుసభ్యుల ఎన్నిక కూడా అదేరోజు నిర్వహిస్తారు. అంతకుముందు ఈనెల 9వ తేదీ మున్సిపల్ కార్పొరేషన్‌కు ఢిల్లీ ప్రభుత్వం నుంచి ఈ తేదీపై ఆమోదం తెలుపుతూ లేఖ ఇచ్చింది. అయితే తుది విడతగా లెఫ్టినెంట్ గవర్నర్ ఖరారుచేయాల్సి రావడంతో ఆదివారం 16వ తేదీ నిర్వహించేందుకు ఎల్జీ ఆమోదం తెలిపారు. అంతకుముందు జనవరి ఆరు, జనవరి 24, ఫిబ్రవరి ఆరవ తేదీల్లో మూడు సార్లు ఎన్నికలు వాయిదా పడ్డాయి. చివరకు ఆరవ తేదీ ఢిల్లీమున్సిపల్ కార్పొరేషన్ సమావేశం కార్యకలాపాలను తదుపరి నోటీసు వచ్చేంతవరకూ వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. వరుసగా మూడుసార్లు వాయిదాపడిన తర్వాత ఇపుడు నాలుగోసారి అయినా మేయర్, డిప్యూటిమేయర్ల ఎన్నికలు జరిగేందుకు విపక్షాలు సహకరిస్తాయన్న ఆశాభావంతో అధికారపక్ష సభ్యులున్నారు.

## ప్రతిష్టాత్మక అయోధ్య కేసు బెంచ్‌లో ఎపి గవర్నర్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** ఆంధ్రప్రదేశ్‌కు కొత్తగవర్నర్‌గా నియమితులయిన సుప్రీం కోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి ఎస్ అబ్దుల్‌నజీర్ ఎపి రాష్ట్రానికి మూడో గవర్నర్‌గా బాధ్యతలు చేపడుతున్నారు. ఈ ఏడాది జనవరి నాల్గవ తేదీనే నజీర్ సుప్రీంకోర్టు న్యా యమూర్తిగా పదవీ విరమణచేసారు. ప్రస్తుత గవర్నర్ బిశ్వభూషణ్ హరి చందన్ ఛత్తీస్ ఘర్‌కు బదలీకావడంతో ఆయనస్థానంలో ఇపుడు నజీర్ నియమి తులవుతున్నారు. న్యా యమూర్తిగా పలు కీలకమైన తీర్పులు వెలు వరించిన నజీర్ త్రిపుల్ తలాక్‌కేసు, అయోధ్య బాబ్రిమసీదు వివాదంకేసులు, పెద్దనోట్ల రద్దుకేసు, గోప్యత హక్కు ఒక ప్రాథమిక హక్కు అన్న కేసుల విచారణలో విలక్షణ తీర్పులు వెలువరించారు. అంతేకాకుండా న్యాయవ్యవస్థలో మహిళల ప్రాతినిధ్యం పెరగడాన్ని ఆయన ప్రోత్సహించారు. ఇప్పటికీ మహిళల ప్రాతి నిధ్యం తక్కువగానే ఉందని ఆయన బాహాటంగానే చెప్పారు. మహిళా సాధికా రత శక్తివంతంగా అమలయితేనే అభివృద్ధి కూడా మరింత వేగవంతం అవు తుందన్న కోఫీ అన్నన్ సూక్తిని కూడా ఈసందర్భంగా ఉదహరించారు. తన వీడ్కోలు సభలో బార్ అధ్యక్షుడు వికాస్‌సింగ్ జస్టిస్ నజీర్ పాల్గొన్న అయోధ్య వివాదం కేసును ప్రస్తావించి ప్రశం సించారు. అత్యంత వివాదాస్పదమైన ఈకేసులో ఏకైక ముస్లిం న్యాయమూర్తిగా నజీర్ వ్యవహరించారని కేసును విచారించి ఏకగ్రీవ ఆమోదంతో తీర్పును వెలువరించారన్నారు. ప్రస్తుత చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు భవిష్యత్ సవాళ్లను కూడా సమర్థవంతంగా ఎదుర్కొనగలదని ఆయన తన వీడ్కోలు సభలో ప్రకటించారు.



## గవర్నర్ మార్పిడిని స్వాగతించిన శివసేన,ఎన్సీపీ

**ముంబయి, ఫిబ్రవరి 12:** మహారాష్ట్ర గవర్నర్ మార్పును శరద్‌పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపి, ఉద్ధవ్‌థాకరే శివసేనలు స్వాగతించాయి. భగత్‌సింగ్ కోష్యారీ రాజీనామా చేయడం ఆస్థానంలో కొత్తగవర్నర్‌ను నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీచేసిన సంగతి తెలిసిందే. ఈ నియామకంపై ఎన్‌సిపి, థాకరే శివసేనలు స్వాగతిస్తూ కొత్త గవర్నర్ రాజ్‌భవన్ హుందాతనాన్ని పరిరక్షిస్తారని ఆకాంక్షిస్తూ బిజెపికి కీలుబొమ్మగా మారవద్దంటూ సూచనలు చేసారు. జార్ఖండ్ గవర్నర్ రమేష్ బైస్ మహారాష్ట్ర కొత్తగవర్నర్‌గా నియమితులయిన సంగతి తెలిసిందే. ఎన్‌సిపినేత జయంత్‌పాటిల్ మాట్లాడుతూ వచ్చే గవర్నర్ బిజెపికి కీలుబొమ్మగా ఉండరనే ఆశిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం మహారాష్ట్ర గవర్నర్‌ను మార్చిన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు వెల్లడించారు. మహావికాస్ అగాఢి ఎప్పటినుంచో గవర్నర్‌ను మార్చాలని డిమాండ్‌చేస్తోంది. ముందున్న గవర్నర్ ఆయన హోదాను సైతం కించపరుచుకన్నారని, రాష్ట్రంలో ఉన్న సామాజిక నేతలను సైతం కించపరిచేవిధంగా వివాదాస్పద వ్యాఖ్యలుచేసారన్నారు. అలాగే ప్రస్తుతం రాజ్యాంగ విరుద్ధమైన రాష్ట్రప్రభుత్వ ప్రమాణస్వీకారానికి ఆయన ప్రోత్సాహం ఇచ్చారని పేర్కొన్నారు. అలాగే థాకరేవర్గం నేత ఆదిత్య థాకరే కూడా గవర్నర్ రాకను స్వాగతించారు. మహారాష్ట్రకు ఇదొక గొప్ప విజయమని పేర్కొన్నారు. కోష్యారీ ఛత్రపతి శివాజీ మహరాజ్‌ను, మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయిపూలేలను అవమానించారని, మన రాజ్యాంగం, అసెంబ్లీ, ప్రజాస్వామ్య సిద్ధాంతాలను కూడా ఇప్పటిగవర్నర్ విస్మరించి వ్యవహరించారని ఆదిత్యథాకరే పేర్కొన్నారు. కోష్యారికి ఎంవిఎ ప్రభుత్వానికి మధ్య తీవ్ర యుద్ధమే నడిచింది. రాష్ట్రప్రభుత్వం పంపించిన ప్రతిపాదనలకు విరుద్ధంగా కోష్యారి 12 ఖాళీ ఎమ్మెల్సీ పదవులను భర్తీచేయడం అప్పట్లో రాద్ధాంతం అయింది. గవర్నర్‌గా పరిధిని మించి వ్యవహరించారని థాకరేవర్గం ఆరోపణలుచేసింది. 2019 నవంబరులో కోష్యారి గవర్నర్‌గా అప్పటి బిజెపినేత దేవేంద్ర ఫడ్నవిస్, ఎన్‌సిపి అజిత్‌పవార్‌లను ముఖ్యమంత్రి, ఉపముఖ్య మం త్రులుగా ప్రమాణ స్వీకారం చేయించారు. బిజెపి, శివసేనల మధ్యనే అప్పట్లో ముఖ్యమంత్రి పదవిపై తీవ్ర రాద్ధాంతం జరిగిన సంగతి తెలిసిందే.

## పెళ్లి దుస్తుల్లోనే పరీక్ష హాల్‌కు..

**ఓ నవ వధువు సాహసం**

**తిరువనంతపురం, ఫిబ్రవరి 12:** పెళ్లిరోజే పరీక్ష ఉండటంతో ఓ నవవధువు పెళ్లి దుస్తుల్లోనే పరీక్షా హాల్‌కు వెళ్లిన ఘటన కేరళలో జరిగింది. అందుకు సంబంధించిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కేరళకు చెందిన శ్రీలక్ష్మి బేథని నవజీవన్ కళాశాలలో ఫిజియోథెరపీ చదువుతోంది. ఆమెకు ఇంట్లో పెద్దలు పెళ్లి నిశ్చయించారు. సరిగ్గా అదేరోజు కాలేజీకి వెళ్లి ఓ పరీక్ష రాయాల్సి ఉంది. దాంతో, ఆమె పెళ్లి కూతురిగా ముస్తాబైన దుస్తులతో నేరుగా పరీక్ష హాల్‌కు వెళ్లాల్సి వచ్చింది. తన తల్లిదండ్రులతోపాటు వరుడి కుటుంబీకులు కూడా ఆమెను పరీక్ష రాయడానికి ప్రోత్సహించారు.

స్నేహితులు కూడా ఆమెకు పలు విధాల సాయపడ్డారు. దాంతో, ఆమె పట్టుచీర, మెరిసే నగలు ధరించి కళాశాలకు వెళ్లింది. శ్రీలక్ష్మి మిగతా విద్యార్థుల వలె ల్యాబ్ కోట్ ధరించి పరీక్ష రాసింది. ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్ అయింది. నవ వధువుగా ఆమె తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ నెటిజన్లు అభినందిస్తున్నారు. పెళ్లి తర్వాత కూడా ఆసక్తి ఉంటే



చదువుకు ఆటంకం కలగకూడదన్న అభిప్రాయానికి ఈ చర్య ఓ ప్రోత్సాహంగా ఉంటుందని పలువురు కామెంట్ చేశారు.

## హనీట్రాప్‌లో చిక్కుకొని సమాచారం లీక్

**ఇద్దరు హెచ్‌ఎసిఎల్ ఉద్యోగుల అరెస్ట్**

**సిమిలిగుడ, ఫిబ్రవరి 12:** వలపు వల(హనీట్రాప్)లో చిక్కుకొని ముఖ్యమైన సమాచారాన్ని లీక్ చేసిన ఆరోపణలపై హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్(హెచ్‌ఎసిఎల్)కు చెందిన ఇద్దరు ఉద్యోగుల్ని సిబిఐ అధికారులు అరెస్ట్ చేశారు. అరెస్టయిన ఇద్దరు ఒడిశా కొరాపుట్ జిల్లా సునాబెడలోని హెచ్‌ఎసిఎల్‌లో పనిచేస్తున్నారు. సంస్థలో సీనియర్ అధికారిగా పని చేస్తున్న సత్యజిత్ ఖడంగా, మరో ఉద్యోగి దేబాశిస్‌కుమార్ నాయక్‌లు ఓ యువతి విసిరిన వలపు వలలో పడి సమాచారాన్ని లీక్ చేసినట్లు గుర్తించారు. నాసిక్‌లోని హెచ్‌ఎసిఎల్ ప్రధాన కార్యాలయానికి అందిన ఫిర్యాదుతో దర్యాప్తు జరిపిన అధికారులు వారిద్దరినీ అరెస్ట్ చేశారు. రక్షణశాఖ పరిధిలో ఉండే హెచ్‌ఎసిఎల్‌లోని సమాచారం ఎంతో కీలకమైందనేది తెలిసిందే.

## పెట్రోల్ బంకులో హైకోర్టు జడ్జికే టోకరా..!

**50 లీటర్ల ట్యాంక్‌లో 57 లీటర్లు పోసినట్లు బిల్లు**

**భోపాల్, ఫిబ్రవరి 12:** పెట్రోల్ బంకుల్లో మోసాల గురించి అప్పుడప్పుడూ వింటూ ఉంటాం. తాజాగా ఓ పెట్రోల్ బంకు నిర్వాహకులు హైకోర్టు జడ్జినే మోసగించి ఇరకాటంలో పడ్డ ఘటన మధ్యప్రదేశ్‌లో జరిగింది. 50 లీటర్ల పెట్రోల్ సామర్థ్యమున్న కారులో 57 లీటర్లు నింపినట్లు ఇచ్చిన బిల్లు చూసి మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి ఒకరు ఆశ్చర్యపోయారు. వెంటనే విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తెచ్చారు. దాంతో, రంగంలోకి దిగిన అధికారులు ఆ పెట్రోల్ బంకును సీజ్ చేశారు. జబల్‌పూర్‌లో ఈ ఘటన జరిగింది. ఈఘటనతో అక్కడి ఇతర బంకులనూ తనిఖీలు చేయిస్తున్నారు.

హైకోర్టు జడ్జి ఇటీవల కారులో వెళ్తూ ఓ పెట్రోల్ బంకు దగ్గర ఆగారు. ట్యాంక్ ఫుల్ చేయించమని డ్రైవర్‌కు చెప్పారు. ఆ తర్వాత బంకు నిర్వాహకులు ఇచ్చిన బిల్లు చూసి కంగారుపడ్డారు. కారు ఇంధన ట్యాంక్ సామర్థ్యం 50 లీటర్లు కాగా, 57 లీటర్లు పోసినట్లు బిల్లు ఇవ్వడంతో అవాక్కయ్యారు. దాంతో, ఈ విషయాన్ని వెంటనే జిల్లా అధికారులకు తెలియజేశారు. అక్కడికి చేరుకున్న అధికారులు ఆ పెట్రోల్ బంకును సీజ్ చేశారు. ఆ ప్రాంతంలోని ఇతర పెట్రోల్ బంకుల విషయంలోనూ అను మానాలు వ్యక్తం కావడంతో..తనిఖీలు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## తోపుడు బండిపై ఆసుపత్రికి తండ్రి


**ఆరేళ్ల బుడత సాహసంపై నెటిజన్ల స్పందన**



**బరోడా, ఫిబ్రవరి 12:** అనారోగ్యంతోబాధపడుతున్న తండ్రిని ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ఆరేళ్లకుర్రాడు పడ్డ అవస్థ చూస్తే కళ్లు చెమర్చక మానవు. అంబులెన్స్ లేక ఆటోలో తీసుకెళ్లేందుకు సొమ్ములేక చివరకు తోపుడు బండిని తీసుకుని తండ్రిని తోపుడు బండిపై పడుకోబెట్టి ఆసుపత్రికి లాక్కెళ్లాడు. మధ్యప్రదేశ్‌లోని సింగ్రౌలిలో చోటు చేసుకున్న ఈ ఘటన నెటిజన్లను కంటతడిపెట్టిస్తోంది. ఈ ఘటనను అక్కడున్నవారు విడియోతీసి సోషల్‌మీడియాలో పోస్టుచేసారు. దీనితో విడియో వైరల్‌గా మారింది. సింగ్రౌలికి చెందిన షా కొంతకాలంగా అనారోగ్యంతో సతమతం అవుతున్నాడు. ఇటీవల మరింత తీవ్రం కావడంతో షాను ఆసుపత్రికి తీసుకెళ్లేందకు ఆయన భార్య ఆరేళ్లకొడుకు ప్రయత్నించారు. అంబులెన్స్‌కోసం ఆసుపత్రికి ఫోన్‌చేస్తే అటువైపునుంచి స్పందనలేదు. నిరుపేద కుటుంబం కావడంతో ఆటోలో వెళ్లే స్తోమత లేక ఏంచేయాలో తోచక చివరకు తోపుడు బండిపై షాను ఆసుపత్రికి తీసుకెళ్లాలని తల్లీకొడుకులు నిర్ణయించారు. ఇద్దరూ కలిసి షాను తోపుడు బండిపైకి చేర్చారు. ఆపై బండిని మూడు కిలోమీటర్లదూరంలోని ఆసుపత్రికి తోసుకుంటూనే వెళ్లడం అందరినీ కంటతడిపెట్టించింది.

## భూ ఆక్రమణ చేసారని ఆంజనేయస్వామికి రైల్వేనోటీసులు!

**మోరీనా(మధ్యప్రదేశ్), ఫిబ్రవరి 12:** రైల్వే స్థలంలో గుడి కట్టినందున హనుమాన్‌జీ మా భూమిని ఆక్రమించారంటూ రైల్వే అధికారులు నోటీసులు జారీచేసిన వింత సంఘటన మధ్యప్రదేశ్‌లో చోటు చేసుకుంది. అంతేకాకుండా ఏడురోజుల్లోగా ఆక్రమణలు తొలగించాలని హనుమాన్‌జీకి అల్టిమేటం ఇచ్చి లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పింది. జెసిబి వంటి ఇతర ఖర్చులు కూడా హనుమంతుడి నుంచే వసూలు చేస్తామని రైల్వేశాఖ ఆ నోటీసులో పేర్కొంది. గ్వాలియర్ షియోపూర్‌రూట్‌లోబ్రాడ్‌గేజ్ లైన్ పనులు జరుగుతున్నాయి. మోరెనా జిల్లాలోని సబల్‌ఘర్ తహసీల్‌పరిధిలోబ్రాడ్‌గేజ్‌లైన్‌మధ్యలో ఆంజనేయస్వామి ఆలయం అడ్డుగా వస్తోంది. ఈ ఆలయాన్ని రైల్వేభూమిలోనిర్మించినట్లు సదరు రైల్వేశాఖ అధికారులు తెలిపారు. ఈ కారణంగానే అధికారులు ఆంజనేయస్వామికి నోటీసులు జారీ చేసారు. మీరు రైల్వే భూమిలో గుడికట్టుకోవడం దురాక్రమణ కిందకు వస్తుంది. ఈ ఆక్రమణను వెంటనే



తొలగించాలి. లేదంటే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుంది. అక్రమణలు తొలగించేందుకు వినియోగించే జెసిబి ఇతర ఖర్చులు కూడా హనుమంతుడే భరించాలి అంటూ అధికారులు తమ నోటీసులో వివరించారు. హనుమంతుడికి ఇచ్చిన నోటీసు కాపీని గ్వాలియర్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్, జిఆర్‌పి స్టేషన్ ఇన్‌ఛార్జికి కూడా పంపించారు. ఈనెల 8న నోటీసు జారీచేయగా ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. రైల్వే అధికారులను వివరాలు కోరితే నిజమేనని ధృవీకరించారు. ఆల య ఛైర్మన్ పేరుకు బదులుగా ఆంజనేయుడి పేరుమీద నోటీసులు ఇవ్వడం జరిగిందని, పొరపాటుగా జరిగిందని రైల్వే అధికారులు వివరణ ఇచ్చారు.

## ప్రపంచదేశాల్లో 67.75 కోట్ల మందికి వైరస్

**67.82 లక్షల మంది మృతి**

**జెనీవా, ఫిబ్రవరి 12:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నచిన్న దేశాల్లో అయితే మరింత కలవరం వ్యక్తం అవుతోంది. ఆదివారం నాటికి ప్రపంచవ్యాప్తంగా మొత్తం 67.75 కోట్లమందికికరోనాసోకి వారిలో 67.82 లక్షలమందిచనిపోయారు. మరో 41,267 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 64.99 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.08 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.54 కోట్లమందికికరోనాసోకి 20.11 లక్షలమందిచనిపోయారు. మరో 6447 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 24.09 కోట్లమందికిపైగా నమోదుకాగా మరో 24.30 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.39 కోట్లమందికికరోనాసోకి వారిలో 16.04 లక్షలమందిచనిపోయారు. మరో 8296 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.90 కోట్లకుపైగా నమోదుకాగా మరో 33.23 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోసతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.35 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.32 లక్షలమంది చనిపోయారు. మరో 15,688 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.80 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 6.78 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 13.48 లక్షలమందిచనిపోయారు. మరో 10,217 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.60 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 4,67,266 మందిపరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగానే ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2,58,538 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,57,740 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం కరోనా బాధితులు 1.39 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 25,715 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,19,219 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే వైరస్‌తో సతమతం అవుతున్నట్లు తేలింది.





## కెమికల్ ఫ్యాక్టరీలో ప్రమాదం నలుగురికి తీవ్రగాయాలు

**థాణె, ఫిబ్రవరి 12:** మహారాష్ట్రలోని థాణెజిల్లాలో ఒక రసాయ ఫ్యాక్టరీలో జరిగిన అగ్నిప్రమాదంలో నలుగురు కార్మికులు తీవ్ర గాయాలపాలయ్యారు. ఆదివారంమధ్యాహ్నం జరిగిన ఈప్రమాదంలో తీవ్ర గాయాలపాలయిన నలుగురినీ సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. బాద్లాపూర్ ఎంఐడిసిలో ఉన్న రసాయనఫ్యాక్టరీలో హఠాత్తుగా మంటలు చెలరేగినట్లు అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. కుల్గాం మున్సిపల్‌ప్రాంతంనుంచి ఆనంద్‌నగర్ ఎంఐడిసి నుంచినాలుగు ఫైరింజన్లను ఈప్రాంతానికి పంపించి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈప్రమాదంలో మరొక కార్మికుడికి 30శాతం కాలిన గాయాలయ్యాయి. మరో ముగ్గురికి స్వల్పగాయాలు మాత్రమే కావడంతో వెంటనే ఆసుపత్రులకు తరలించారు. మంటలనుంచి తప్పించుకునే క్రమంలో వీరు గాయాలపాలయినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రమాదస్థలంలో శీతలీకరణ పనులు జరుగుతున్నాయి. ప్రమాదానికి కల కారణాలపై దర్యాప్తుచేస్తున్నట్లు అగ్నిమాపకశాఖ అధికారి వివరించారు.

# భక్తసంద్రమైన ఇంద్రకీలాద్రి

## క్యూలైన్లలో భక్తులతో నడిచి వెళ్లిన ఆలయ చైర్మన్, పాలకమండలి



ఆలయ పాలకమండలి చైర్మన్‌కు, అధికారులకు అన్నదాన విరాళం అందచేస్తున్న దాతలు

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో ఆదివారం ఆలయ ఈవో దర్భముళ్ళ భ్రమరాంబ ఆలయానికి దర్శనార్థం విచ్చేయు భక్తుల రద్దీ దృష్ట్యా భక్తులకు ఎటువంటి అసౌకర్యములు కలుగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు. నిత్య ఆర్జిత సేవల్లో విశేషముగా భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శిం చుకున్నారు. ఆ క్రమంలో లోక సంక్షేమం కోసం సౌరం, అరుణం, ఆదిత్యహృదయం తదితర పూజాధి కాలతో సూర్యా రాధన నిర్వహించి, గోధమ నూకతో చేసిన పాయసమును స్వామివారికి నివేదించి, భక్తులకు ప్రసాదం అందచేశారు. అలాగే పాలక మండలి చైర్మన్ కర్నాటి రాంబాబు, పాలక మండలి సభ్యులు మరియు ఆలయ సిబ్బందితో కలసి మహామండపం 7 అంతస్తుల క్యూలైన్‌లో భక్తులతో పాటు వెళ్లి క్యూలైన్లలో భక్తుల పరిస్థితిని పర్యవేక్షించి భక్తుల సమస్యలు, సూచనలు అడిగి తెలుసుకుని ప్రతి ఫ్లోరు నందు భక్తులకు మంచి నీటి సదుపాయం, క్యూలైన్లలో ఎప్పటికప్పుడు శుభ్రత ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుతో పాటు పాలక మండలి సభ్యులు కట్టా సత్తయ్య, బచ్చు మాదవి, చింతా సింహాచలం, చింక శ్రీనివాస్, డిఈఈ సత్యనారాయణ, శానిటేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**స్వామి అమ్మవార్ల సేవలో ప్రముఖులు :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానమునకు ఆదివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు రాగా, వారిని ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు ఆలయ మర్యాదలతో స్వాగతించి, వారికి స్వామి అమ్మవార్ల దర్శనా నంతరం, వేద పండితులు ఆశీర్వచనం చేయగా, అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మొమెంటోలను అందజేశారు.

**నిత్యాన్నదాన పథకానికి విరాళం :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో దుర్గమ్మ సన్నిథిలోని నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్, కూకట్‌పల్లికి చెందిన జి.పవిత్ర రూ.1,00,000/-లు విరాళాన్ని ఆలయ పాలక మండలి చైర్మన్ కర్నాటి రాంబాబుకు, హైదరాబాద్‌కు చెందిన సిహెచ్ ధనలక్ష్మి రూ.1,00,001/-లు విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు. వారికి స్వామి అమ్మ వార్ల దర్శనానంతరం, వేద పండితులు ఆశీర్వచనం చేయగా, అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మొమెంటోలను అందజేశారు.



హైకోర్టు జస్టిస్‌ను స్వాగతిస్తున్న ఆలయ చైర్మన్, క్యూలైన్లలో భక్తుల సౌకర్యాలను అడిగి తెలుసుకుంటున్న పాలక మండలి సభ్యులు

# మహాశివరాత్రి ఉత్సవాలు-వాహనాల ప్రాధాన్యత!

## బంగారు తాపడం వాహనాలతో ప్రత్యేక ఆకర్షణ



స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులు

**ప్రభాతవార్త-శ్రీకాళహస్తి:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలంటే ఎన్నో వింతలు,ప్రతి రోజు ఓ వాహన సేవను నిర్వహిస్తారు. అయితే ఈ వాహనాలనే ఎందుకు వాడుతున్నారన్నది దేవస్థానం నిర్వాహాకులు వివరిస్తూ వాహన మండపం వద్ద సమాచారం అందిస్తే బాగుంటుంది. ప్రతి రోజూ ఏదో వాహనంపై స్వామి అమ్మవార్లు వస్తారు. దర్శించుకుంటున్నామనే భావనే తప్ప ఈ వాహనంపై స్వామి అమ్మవార్లు ఎందుకు వస్తున్నారనే విషయం పలువురికి తెలియదు. అయితే స్థానిక ఆర్చకుల కథనం మేరకు వాహనాలకు సంబంధించిన సమాచారం ఇలా ఉంది. దేవతల్ని త్రిపురాసురుడనే రాక్షసుడు ఇక్కట్లు పెడుతున్నట్లు చెబుతున్నారు. వారి తపస్సులకు భంగం కల్గిస్తూ ఆధ్మాతిక కార్యక్రమాలను జరగనివ్వకుండా ఇబ్బందులు పెడుతుంటే ఆతన్ని సంహరించే శక్తి ఒక్క శివునికే ఉందని భావించిన మునులు, ఋషులు దేవ దేవుని వేడుకున్నట్లు స్థల పురాణంలో పేర్కొన్నారు. మహాశివరాత్రి పది రోజులు ఒక్కొక్క రోజుకు ఒక్కొక్క ప్రధాన్యత ఉంది.

**దేవరాత్రి:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో మొదటి రాత్రిని దేవరాత్రి అంటారు. త్రిపురాసురుని సంహరించుటకు సముద్రంలో అమృతమథనం కోసం దేవతలందరూ సమావేశమై తమను త్రిపురాసురుని బాధనుంచి కాపాడేది ఒక్క కైలాసనాథుడే అని చర్చించుకోవటాన్ని దేవరాత్రి అంటారు. హాలాహాలాన్ని ముక్కంటీశుడు భక్షించి దేవతలకు అమృతం పంచిన రాత్రి అనికూడా అంటారు.దేవతలందరూ సమావేశమై నిర్ణయించుకోవటానికి దేవరాత్రి అంటారు. అంటే శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో మొదటి రోజు ధ్వజారోహణం సందర్భంగా స్వామిని దేవతలు వేడుకోవటాన్ని వివరిస్తారు. ఆ రోజు స్వామి వారు వెండిపల్లకిలో దర్శన మిస్తారు.

**భూత రాత్రి:** త్రిపురాసురుడు ఒక్క దేవతల్నే కాకుండా అన్ని వర్గాల వారిని వేధిస్తూ అల్లకల్లోలం సృష్టించటంతో ప్రకృతి ఆతని బారి నుంచి ఎలా బయటపడాలనే యోచన చేస్తున్నట్లు చెబుతారు. రెండవ రాత్రిని భూత రాత్రి అంటారు. భూతాలందరూ సమావేశమై తమ ఆరాధ్యదైవమైన ముక్కంటీశుని ప్రార్థించటాన్ని భూత రాత్రి అంటారు.భోళాశంకరుడు భూత నాదుడంటారు. కాబట్టి తమ నాధుని వేడుకునే రాత్రిని భూత రాత్రి అంటారు. శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజు భూత నాధుడు భూతకీ వాహనంపై దర్శన మిస్తాడు

**మూడవ రాత్రి గాంధర్వ రాత్రి:** శివునికోసం ఘోర తపమాచరించి వరాలు పొందిన రావణాసురుడు సామవేదానికి అధిపతి అంటారు.గంధర్వులందరూ సమావేశమై తమను త్రిపురాసురుని బారినుంచి రక్షించాలని వేడుకునేందుకు తీర్మానించినట్లు చెబుతారు. ఈ సందర్భంగా రావణాసురుని దౌత్యంతో మూగజీవాలకు మోక్షమిచ్చిన ముక్కంటీశుని వేడుకోవటం అని అర్థం. ఈ రాత్రిని గాంధర్వ రాత్రి అంటారు. అందుకు ఆ రోజు స్వామి రావణాసుర వాహనంపై దర్శన మిస్తాడు.

**నాల్గవ రాత్రి నాగ రాత్రి:** నాల్గవ రాత్రిని నాగరాత్రి అంటారు. నాగలోకంలోని నాగదేవతలందరూ సమావేశమై తమను త్రిపురాసురుడనే రాక్షసుని బారి నుంచి తప్పించాలంటూ తీర్మానం చేయటాన్ని నాగరాత్రి అంటారు. పాములను హారాలుగా ధరించిన పరమేశ్వరుని వేడుకునేందుకు సమావేశం కావటాన్ని నాట్యాలకు ప్రతీతిగా చెబుతారు. ఆ రోజు రాత్రి అర్థనారీశ్వరుడు 'శేషవాహనంపై' దర్శనమిస్తాడు.

**ఐదవ రాత్రి శివరాత్రి:** అన్ని వర్గాలు, సంస్థల అభ్యర్థన మేరకు సాగరమథనంలో మొదట వచ్చిన హాలా హాలాన్ని తాను మింగి పార్వతిదేవి ఒడిలో రెప్పకాలం పాటు విశ్రయించి నిద్రలేచిన సందర్భంగా శివయ్య మరణాన్ని జయించాడంటూ అన్ని వర్గాలు ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకుంటారు. ధర్మ స్వరూపుడు నంది. కాబట్టి నంది వాహనంపై కైలాసనాథుడు దర్శనమిస్తాడు.ఎనంది సేవ' అంటారు. ఐదవ రాత్రి అర్థరాత్రి దాటిన తరువాత నందివాహనంపై శ్మశానాధీశుని దర్శించుకోవటం ఎంతో శ్రేష్టమని స్థల పురాణం చెబుతోంది.

**ఆరవ రాత్రి అనందరాత్రి:** దేవదానవుల సాగరమథనంలో హాలాహలాన్ని భక్షించి మేల్కొన్న సందర్భంగా ఐదవ రాత్రిని దేవ దానవులు ఆనందోత్సాహాలతో నంది సేవను జరుపుకోగా మరుసటి రోజు ప్రకృతి అంతా కైలాసనాథుని రథంపై ఊరేగించినట్లు చెబుతారు. అదే రథోత్సవం.ఎరథస్థం -కోటి జన్మల పాపహరణం' అంటారు.త్రిపురాసురుని సంహరించిన సందర్భంగా రథంపై ఊరేగిన శివుని దర్శించుకుంటే కోటి జన్మల పాపం హారిస్తోందని ప్రతీతి.ఈ ఆనందోత్సాహాలనే రథోత్సవం తెప్పోత్సవంగా జరుపుకుంటారు.

**ఏడవ రాత్రి స్కందరాత్రి:** ఏడవ రోజు రాత్రి స్కంద రాత్రి అంటారు.త్రిపురాసురుని సంహరించిన కైలాసనాథుడు మళ్ళీ జన్మనెత్తినట్లు భావించిన ప్రకృతి అర్థనారీశ్వరుని కళ్యాణోత్సవంను నిర్వహిస్తారు. ఈ వేడుకల్ని స్కందరాత్రి అంటారు. ఆ రోజు అర్థరాత్రి దాటిన తరువాత స్వామి వారు అంబారి వాహనంలో వరుడుగా ముస్తాబై రావటం విశేషం.తనను వరించిన పార్వతీ దేవిని వివాహామాడే రాత్రినే స్కంద రాత్రి అం టారు.ఆ రోజు 'ఏనుగు వాహనంపై' స్వామి వారు దర్శన మిస్తారు.

**ఎనిమిదవ రాత్రి ఆనందరాత్రి:** ఎనిమిదవ రాత్రిని ఆనందరాత్రి అంటారు.త్రిపురాసురుని సంహరించిన తరువాత స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం తరువాత అందరు ఆనందంగా ఉండటాన్ని ఆనందరాత్రి అంటారు ఆ రోజు రాత్రి దేవదానవ, ప్రకృతి ఆనందంతో పరవశించి పోతూ నృత్యాలు చేసినట్లు చెబుతారు.

**రుషి రాత్రి:** తొమ్మిదవ రాత్రిని రుషి రాత్రి అంటారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంక్రాంతి సందర్భంగా స్వామి అమ్మవార్లు కైలాసగిరుల్లోని ముక్కోటి దేవతలకు ఆహ్వానిస్తారు.ఈ నేపథ్యంలో దేవతలతో పాటు రుషులు కూడా హాజరౌతారు. త్రిపురాసురుని సంహారం,అనందోత్సాహాల ఉత్సవాల అనంతరం ఎవరి విడిదికి వారిని చేర్చటాన్ని రుషి రాత్రి అ ంటారు.దీనినే గిరి ప్రదక్షిణం అని అంటారు ఆ రోజు రాత్రి స్వామి అశ్వవాహనంపై దర్శనమిస్తారు.



ఉత్సవాలకు సిద్ధమైన బంగారు వాహనాలు

**పల్లకి రాత్రి:** బ్రహ్మోత్సవాలు పూర్తి అయిన తరువాత చివరి రోజు పల్లకి సేవను నిర్వహిస్తారు. దీనిని పల్లకి రాత్రి అంటారు స్వామి అమ్మవార్లు పట్టణ ప్రజలకు పల్ల కిల్లో దర్శన మిస్తారు. ఉత్సవాలు ప్రశాంతంగా పూర్తిచేసిన సందర్భంగా చివరగా స్వామిఅమ్మవార్లను వధూ వరులుగా పల్లకిల్లో దర్శనం చేసుకుంటారు. ఇలా ఒక్కొక్క రోజు ఉత్సవాలకు వాహనాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది దీనిని మరోసారి దేవస్థానం అధికారులు పరిశీలించి ప్రాధాన్య క్రమంలో వాహన సేవకు సంబంధించి ప్రజలకు వివరిస్తే బాగుంటుందనే అభిప్రాయం ఉంది.

# ఆల్‌ఇండియా ఒబిసి చైర్మన్ కెప్టెన్ అజయ్‌సింగ్ యాదవ్‌కి ఘన సన్మానం




అజయ్‌సింగ్ యాదవ్‌ని సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు

**విజయవాడ,ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆంధ్రరత్న భవన్‌లో ఆల్ ఇండియా ఓబిసి చైర్మన్ కెప్టెన్ అజయ్‌సింగ్ యాదవ్‌కి ఆదివారం ఘన సన్మానం చేశారు. ఆ క్రమంలో ఆయన మాట్లాడుతూ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌లో 2008లో హర్యానా నుంచి ఫారెస్ట్ మినిస్టర్‌గా, ఇరిగేషన్ మినిస్టర్‌గా అనేక శాఖలు నిర్వహించానని పార్టీలో దేశానికి సేవ చేయ డానికి నాకు వచ్చిన అవకాశాన్ని మర్చిపోలేనని అన్నారు. దేశంలో ఓబిసి'లు ఓటింగ్‌ను బట్టి విభజన జరిగితే దేశ భవిష్యతు అత్యంత ఉన్నతస్థాయికి చేరుతుందన్నారు. ఓబిసిల అభ్యున్నతికి అనేక సలహాలు సందేశాలు, ఉపయోగాల అన్ని చూసి సమస్యలన్నింటికి పరిష్కారంగా వివరించి చెప్పడానికి ఆంధ్రప్రదేశకు రావడం అత్యంత ఆనందదాయకమన్నారు. అనంతరం గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ యుపి ప్రభుత్వంలో 8సార్లు పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికయ్యారని, దేశ సేవలో కెప్టెన్‌గా రిటైరై, సమాజంలో మంచి వ్యక్తిగా పేరున్న ఆయనను మన రాష్ట్రానికి ఆహ్వానించి సన్మానించడం సంతోషదాయ మన్నారు. అనంతరం ఏపి ఓబిసి డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకట్రావు మాట్లాడుతూ ఆయన ఆంధ్ర రాష్ట్రానికి విచ్చేసి కాంగ్రెస్ పార్టీలో ఓబిసి విభాగం ప్రజా క్షేత్రంలో వారి మనసులకు పార్టీ చేరువ కావడానికి ఇచ్చిన అమూల్యమైన సూచనలు ఎంతో ఉపయోగకరమన్నారు. నియోజకవర్గాల్లో సమస్యలు బిసిలపై వచ్చిన జీవోలు, వాటి వల్ల ఇబ్బందులు ఏ విధంగా ఎదుర్కోవాలో తెలిపిన ఆయన సూచనలు తూచా తప్పక పాటించి పార్టీ అభ్యు న్నత స్థాయికి ఎదిగేలా కృషి చేస్తామన్నారు. కార్యక్ర మంలో అన్ని జిల్లాల కాంగ్రెస్ పార్టీ ఓబిసి చైర్మన్లు, కార్య దర్శులు పాల్గొన్నారు.

# నాగోల్ నుంచి ఎల్‌బినగర్ దాకా మెట్రోరైలు

## మూడోసారి అధికారంలోకి రాగానే పెద్ద అంబర్‌పేట దాకా మెట్రో


### తెలంగాణ శాసనమండలిలో మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మెట్రోరైల్ రెండోదశ పనుల్లోనే నాగోల్ నుంచి ఎల్‌బీనగర్ పనులను పూర్తి చేయనున్నట్టు ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీ రామారావు తెలిపారు. శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి సభ్యులడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. శాసనమండలి సమావేశాలు ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కాగానే ప్రశ్నోత్తరాలను చేపడుతున్నట్టు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు. జీఎస్‌టీ రూపంలో కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంత చెల్లించింది.. కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎంత వచ్చింది వివరాలను తెలపాలని ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రశ్నించగా.. ముఖ్యమంత్రి తరపున పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సమాధానమిస్తూ.. కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 3.20 లక్షల కోట్లను చెల్లించగా.. కేంద్రం నుంచి రాష్ట్రానికి రూ. 16,570.42 కోట్లు చెల్లించారని తెలిపారు. కేంద్రం నుంచి రూ. 2433.41 కోట్ల బకాయిలు జీఎస్‌టీ రూపంలో రావల్సి ఉందన్నారు. బీఆర్ఎస్ కోసం వచ్చిన దరఖాస్తులను ఎప్పటి లోగా పూర్తి చేస్తారని సభ్యులు రాజేశ్వరరావు ప్రశ్నించగా.. అందుకు మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సమాధానమిస్తూ.. 2015వ సంవత్సరంలో బీఆర్ఎస్ పథకాన్ని తీసుకొచ్చినట్టు మంత్రి కేటీఆర్ తెలిపారు. ఇందులో భాగంగా 1985 జనవరి 1 నుంచి 2015 అక్టోబర్ 28 వరకు నిర్మితమైన అనధికారిక నిర్మాణాలు, అతిక్రమణలను క్రమబద్ధీకరించడానికి ఈ పథకం అమలు చేస్తున్నట్టు మంత్రి సభకు తెలిపారు. ఈ పథకం కింద 2,12,381 దరఖాస్తులు వచ్చాయని మంత్రి చెప్పారు. ఈ పథకంకు సంబంధించి కోర్టులో కేసు కొనసాగుతున్నందున ఎప్పటిలోగా దరఖాస్తులను క్లియర్ చేస్తామనేది చెప్పలేమని.. కోర్టు తీర్పుకు అనుగుణంగా ప్రభుత్వం వ్యవహారిస్తుందని మంత్రి సభకు తెలిపారు. రాష్ట్రంలో దివ్యాంగుల కోసం అభివృద్ధి కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను తెలపాలని సభ్యులు యు గంగాధర్‌గౌడ్ ప్రశ్నించగా.. అందుకు షెడ్యూల్ కులా అభివృద్ధి దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమాధానమిస్తూ రాష్ట్రంలోని దివ్యాంగుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. ఉపకారవేతనాలను అందించడం, ఆర్థికపరమైన పునరావాసం, వివాహాల ప్రోత్సాహక అవార్డులు, ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగులకు 4 శాతం, విద్యలో 3 శాతం రిజర్వేషన్ల అమలు, పేదరిక నిర్మూలన కార్యక్రమాలోలన 5 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్టు మంత్రి కొప్పుల ఈశ్వర్ సభకు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,68,988 మంది దివ్యాంగులు వివిధ పథకాల ద్వారా లబ్ది పొందుతున్నారని మంత్రి సభకు చెప్పారు. మెట్రోరైల్ రెండోదశలో నాగోల్ నుంచి ఎల్‌బీనగర్ వరకు జతపరే అవకాశం ఉందా? అని సభ్యులు ఎగ్గే మల్లేషం ప్రశ్నించగా.. అందుకు ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీ రామారావు సమాధానం ఇస్తూ నాగోల్ నుంచి ఎల్‌బీనగర్ వరకు మెట్రోరైల్ రెండో దశలో పనులు చేపట్టే ఆలోచన ప్రభుత్వానికి ఉందని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేయకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే సొంత నిధులతో పనులు పూర్తి చేస్తుందన్నారు. అలాగే హ్యాట్రిక్‌గా మూడవ సారి అధికారంలోకి రాగానే నాగోల్ నుంచి పెద్ద అంబర్‌పేట్ వరకు కూడా మెట్రోరైల్‌ను కొనసాగిస్తామని మంత్రి కేటీఆర్ శాసనమండలిలో ప్రకటించారు.



# తెలంగాణ కౌన్సిల్ డిప్యూటీ చైర్మన్‌గా బండ ప్రకాష్ ఏకగ్రీవం

## అభినందించిన తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్



డిప్యూటీ చైర్మన్‌గా ఎన్నికైన బండ ప్రకాశ్‌ను అభినందిస్తున్న సిఎం కెసిఆర్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌గా భారత్ రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) ఎమ్మెల్సీ బండ ప్రకారష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా ఎన్నికైన బండ ప్రకాష్‌కు ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు అభినందనలు తెలిపి శుభాకాంక్షలు చెప్పారు. శాసనమండలి డిప్యూటీ చైర్మన్ ఎన్నికకు సంబంధించి ఈ నెల 9న నోటిఫికేషన్‌ను జారీ చేశారు. ఈ నెల 11న బీఆర్ఎస్ తరపున బండ ప్రకాష్ తన నామినేషన్‌ను సమర్పించారు. ఆదివారం ఉదయం 10 గంటల కు శాసనమండలి సమావేశాలు ప్రారంభం అయిన తరువాత ప్రశ్నోత్తరాలను చేపడుతున్నట్టు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు. ప్రశ్నోత్తరాలు ముగిసిన అనంతరం డిప్యూటీ చైర్మన్ ఎన్నిక ప్రక్రియను చైర్మన్ ప్రకటించారు. డిప్యూటీ చైర్మన్ పదవి కోసం బండ ప్రకాష్ ఒక్కరే నామినేషన్ వేశారు. డిప్యూటీ చైర్మన్ కోసం ఒక్క నామినేషనే రావడంతో బండ ప్రకాష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు. డిప్యూటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన బండ ప్రకాష్‌ను ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బండ ప్రకాష్‌ను మండలి హాల్‌లో నుంచి చైర్మన్ కుర్చీ వరకు మంత్రులతోపాటు తోడ్కొని వెళ్లి చైర్మన్ కుర్చీలో కూర్చోబెట్టి పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీఎం కేసీఆర్ మాట్లాడుతూ సాధారణ కుటుండంలో పుట్టి.. అంచలంచెలుగూ ఎదుగుతూ నేడు డిప్యూటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఆనందంగా ఉందన్నారు.

# పాకిస్థాన్‌పై భారత మహిళల ఘన విజయం

## ఏడు వికెట్ల తేడాతో పాక్ జట్టు ఓటమి



**కేప్‌టౌన్:** పాకిస్థాన్‌తో భారత్‌మహిళలు ఆడిన టి20 ప్రపంచకప్‌మ్యాచ్‌లో భారత మహిళలు ఏడు వికెట్ల తేడాతో ఘన విజయంసాధించారు. జెమీమా రోడ్రిగ్స్ 38 బంతుల్లో 53 పరుగులుచేసి అర్ధశతకం నమోదు చేసింది. రీచాఘోష్ కూడా 20 బంతుల్లో 31 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచి మెరుపులు మెరిపించారు. మరో ఓవర్ మిగిలి ఉండగానే భారత్ మహిళా జట్టు లక్ష్యాన్ని ఛేదించింది. మహిళల టి20ల్లో భారత్‌కు ఇదే అత్యధిక లక్ష్యఛేదన కాగా ఓవరాల్‌గా ఇదే రెండో అత్యధిక లక్ష్యఛేదన కావడం గమనార్హం. 150 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియాకు యష్టికా భాటియా 17, షెఫాలీ వర్మ33 పరుగులతో బోణీచేసారు. ఇద్దరూ 5.3 ఓవర్లలో తొలివికెట్‌కు 38 పరుగులుజోడించారు. బాగా ఆడుతున్న దశలో భాటియాను సాదియా ఇక్బాల్ పెవిలియన్ చేర్చింది. జెమీమాతో కలిసి రెండో వికెట్‌కు 27 పరుగులుజోడించిన షెఫాలీ సిక్స్ కొట్టేందుకు ప్రయత్నించగా బౌండరీలైన్‌వద్ద నష్రా సంధు అద్భుతక్యాచ్‌తో ఆమె ఔట్ అయింది. దీనితో భారత్ 65 పరుగులవద్ద రెండో వికెట్ నష్టపోయింది. జెమీమాతోకలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్(16) పాక్ కెప్టెన్ మరూఫ్ బౌలింగ్‌లో క్యాచౌట్‌గా వెనక్కిపోయింది. దీనితో భారత్ 93 పరుగులవద్ద మూడో వికెట్ నష్టపోయింది. చివరి మూడు ఓవర్లలో టీమిండియా విజయానికి 28 పరుగులు అవసరం కాగా 18వ ఓవర్‌లో రీచాఘోష్ హ్యాట్రిక్ ఫోర్లు బాది 19వ ఓవర్‌లో జెమీమా మూడు ఫోర్లు బాదడంతో భారత్ విజయం సాధించింది. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లనష్టానికి 149 పరుగులుచేసింది. రెండో ఓవర్‌లోనే జావేరియా ఖాన్ వికెట్‌కోల్పోయిన పాక్ 12.1 ఓవర్లలో 68 పరుగులకే నాలుగు వికెట్లునష్టపోయింది. పాక్ ఆడుతున్న తీరు చూస్తే ఆజట్టు 130 పరుగులు చేయడమే గొప్ప అన్నట్లుగా కనిపించింది. కానీ కెప్టెన్ బిస్మా మరూఫ్ 55 బంతుల్లో 68 పరుగులుచేసి మరో ఎండ్‌లో పాతుకుపోయింది. బిస్మా అర్థశతకంతో సత్తా చాటితే ఆయేషా నసీమ్ 25 బంతుల్లో 43 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది. ఇద్దరూ చివరి ఐదు ఓవర్లలో 58 పరుగులు రాబట్టారు. దీనితో పాకిస్థాన్ నాలుగు వికెట్లనష్టానికి 149 పరుగులుచేసింది. ప్రపంచకప్‌లో భారత్‌పై పాకిస్థాన్‌కు ఇదే అత్యధిక స్కోరు అని చెప్పవచ్చు. ఈమ్యాచ్‌లో భారత ఫీల్డర్లు బౌండరీలైన్‌వద్ద డైవ్‌చేస్తూ బౌండరీలను ఆపారు. కానీ చివరి రెండు ఓవర్లలో ఆయేషా ఇచ్చినక్యాచ్‌ను రెండుసార్లు జారవిడిచారు. చివరి ఓవర్‌లో క్యాచ్‌వది లేయడంతో అదికాస్తా సిక్స్‌గా మారింది.



# రాష్ట్రంలో 3520 కోట్లతో 9 ఫిషింగ్ హార్బర్లు

## ప్రారంభానికి జువ్వలదిన్నె హార్బర్ సిద్ధం : ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

రాష్ట్రంలో 3520.56 కోట్లతో 9 ఫిషింగ్ హార్బర్లు ఏర్పాటు కానున్నట్టు రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదకగా ఆదివారం పలు అంశాలను వెల్లడించారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రారంభానికి తుది మెరుగులు దిద్దుకుంటోందని అలాగే ఉప్పాడ, నిజాంపట్నం, మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం శరవేగంగా జరుగుతోందని అన్నారు. భారీ బోట్ల రాకపోసం బ్రేక్ వాటర్ ఛానల్ నిర్మాణం పూర్తయినట్టు తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో మత్స్యకారుల జీవితాల్లో కొత్త వెలుగులు వచ్చాయిని ఫిషింగ్ హార్బార్ల నిర్మాణంతో 60,858 మత్స్యకార కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని ప్రభుకార కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.

### విద్యాలయాలుగా ఆర్బీకేలు

రైతు భరోసా కేంద్రాలు విద్యాలయాలు మారనున్నాయని యూనివర్సిటీల్లో పాధ్యాంశంగా ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రభుత్వ సిలబస్‌లో చేర్చిందని విజయసాయిరెడ్డి అన్నారు. డిగ్రీ

మిగతా 9లో

# రక్తదానం ప్రాణదానం

## డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



9లో

# ఆయన రూటే సపరేటు

## - సివిల్ పంచాయితీల్లో ప్రమేయం...? - గంజాయి కేసులో స్వాధీనం చేసుకున్న కారులో షికార్లు....
## - వివాదంలో అనకాపల్లి డిఎస్పీ - చర్యలకు సిద్ధమవుతున్న ఉన్నతాధికారులు

విశాఖ క్రైం / అనకాపల్లి- ప్రభాతవార్త

పోలీస్ శాఖలో ఆయన గారి రూటే సపరేటు.. తరచూ సివిల్ పంచాయితీల్లో మునుగుతూ తేలుతూ కనిపిస్తారు. ఆయన గారి పరిధిలో ఏ పోలీస్ స్టేషన్ కైనా సివిల్ కేసు వచ్చిందంటే సూపర్ వైజింగ్ పేరిట ప్రత్యక్షమై కాసులు కురిపించేలా కేసును మార్చడంలో ఆయన గారు దిట్టలా ఆరోపణలైతే ఎక్కువగానే ఉన్నాయి. తరచూ జరిపే సివిల్ పంచాయితీలన్నీ పక్కన పెడితే పలు కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను సైతం అయ్య గారు సొంతంగా





వాడుకోవడం చర్చనీయాంసంగా మారింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న సదరు పోలీస్ అయ్యగారు ఎవరో కాదు అనకాపల్లి డిఎస్పీ సునీల్. తాజాగా గంజాయి కేసులో పట్టుబడిన కారులో డిఎస్పీ షికార్లు చేసినట్టు ఆరోపణలు చక్కర్లు కొడుతున్నాయి.

### ఆరోపణల్లో వాస్తవమెంత...

అనకాపల్లి డిఎస్పీ సునీల్‌పై వచ్చిన ఆరోపణలపై వాస్తవం ఎంత ఉందో తెలియదు కానీ గంజాయి కేసులో

మిగతా 9లో

# ప్రాణాలు తీసిన అతివేగం

*ప్రమాదాలు ఎప్పుడు ఎలా... ఎటు నుంచి వస్తాయో చెప్పలేం. నిత్యం ఎక్కడో దగ్గర భయంకరమైన రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. వేగం వద్దు ప్రాణం ముద్దు.. నిదానమే ప్రధానం అంటూ నిత్యం ట్రాఫిక్ పోలీసులు చెప్తున్నా కొందరు అతివేగంతో ఇతరుల ప్రాణాలు తీయడంతో పాటుగా వాళ్ల ప్రాణాలను కూడా పోగొట్టుకొంటున్నారు. రోడ్డులు ఖాళీగా ఉన్నా లేకపోయినా కొందరి అతివేగం కారణంగా రోడ్డు ప్రమాదాలు సంభవించి ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. వెంకోజీపాలెం, జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం మరువక ముందే తాజాగా విశాఖలో మరో ఘటన వెలుగు చూసింది.*

## - ఎదురెదురుగా వస్తున్న బైకులు ఢీ - జ్ఞానాపురం బీఆర్టీఎస్ రోడ్డులో ఘోర ప్రమాదం
## - ఇద్దరు యువకుల మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు - ఓవర్ స్పీడే ప్రమాదానికి కారణం

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

అతివేగంతో ప్రయాణం రెండు నిండు ప్రాణాలను బలిగొంది. ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఒకదానిని మరొకటి ఢీకొనడంతో ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు. జ్ఞానాపురం బీఆర్టీఎస్ రోడ్డులో శనివారం అర్ధరాత్రి ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మురళీనగర్, బర్మాకాలనీకి చెందిన దినేష్ కుమార్ (27) శనివారం అర్ధరాత్రి 12.30 గంటల ప్రాంతంలో సుజుకీ యాక్సెస్ బైకుపై సీపోర్టు నుంచి కాన్వెంట్ మీదుగా కంచరపాలెం వైపు ప్రయాణిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఆరిలోవ ప్రాంతానికి చెందిన రామిరెడ్డి (27), పి.సాయిసాగర్‌లు సింహాచలం నుంచి కంచరపాలెం మీదుగా కాన్వెంట్ వైపు ఆర్కే బీచ్ వద్దకు డ్యూక్ బైక్‌పై ప్రయాణిస్తున్నారు. సరిగ్గా జ్ఞానాపురం, బీఆర్టీఎస్ రోడ్డు వద్ద కంచరపాలెం వైపు వెళ్తున్న దినేష్ కుమర్ వాహనాన్ని ఎదురుగా డ్యూక్ బైక్ మీద ప్రయాణిస్తున్న రామిరెడ్డి ఢీకొన్నాడు. ఈ ఘటనలో అక్కడికక్కడే దినేష్ కుమార్, రామిరెడ్డిలు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. రామిరెడ్డి వెనుక కూర్చున్న సాయినగర్ తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న కంచరపాలెం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.

ప్రమాదంలో మృతి చెందిన దినేష్ కుమార్, రామిరెడ్డి మృతదేహాలను కెజిహెచ్ మార్చురీకి తరలించి, గాయాల పాలైన సాయిసాగర్‌ను చికిత్స నిమిత్తం కెజిహెచ్‌లో చేర్చారు. అతివేగమే ప్రధాన కారణంగా ఈ ప్రమాదం సంభవించినట్టు పోలీస్ అధికారులు పేర్కొన్నారు. కంచరపాలెం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### హెల్మెట్స్ ధరించలేదు...

జ్ఞానాపురం బీఆర్టీఎస్ రోడ్డులో ఘోర ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు యువకులూ హెల్మెట్స్ ధరించలేదు. కనీసం ధరించి ఉంటే ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశాలు ఉన్నాయి. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మోటారు బైక్‌లు నడిపేవారు హెల్మెట్ ధరించి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని వెస్ట్‌జోన్ ఏసీపీ అన్నెపు నరసింహామూర్తి సూచిస్తున్నారు.

# పరవాడలో నాలుగేళ్లుగా తెరుచుకోని ఇఎస్ఐ ఆసుపత్రి

## ఆసుపత్రి కోసం భవనానికి అద్దె చెల్లింపు

పరవాడ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



పారిశ్రామిక ప్రాంతం పరవాడలో ఇఎస్ఐ ఆసుపత్రి మంజూరు అయ్యి సుమారు నాలుగు సంవత్సరాలు అయ్యింది. ఇఎస్ఐ ఆసుపత్రి కోసం ఒక భవనంను కూడా అధికారులు ఏంపిక చేసి దానికి నెలనెల అద్దె కూడా చెల్లిస్తున్నారు. ఇక్కడ ఆసుపత్రి ఏనాడు తెరుచుకున్న దాఖలాలు లేవు. సిబ్బంది కొరత చూపి పరవాడలో ఇఎస్ఐ ఆసుపత్రికి తాళం వేశారు. కనీసం పరవాడలో ఇఎస్ఐ ఆసుపత్రి ఉన్నట్లు ఇక్కడి ప్రజాప్రతినిధులకు, పరిశ్రమల వర్గాల వారికి కూడా తెలియదు అంటే విచిత్రమే. ఇటీవల పరవాడ మండలంలో అనేక పరిశ్రమల్లో ప్రమాదాలు జరగడం అనేకమంది క్షతగాత్రులు అయిన విషయం తెల్సిందే. ఎన్టీపిసి, ఫార్మాసిటితో పాటు పలు చిన్నపాటి పరిశ్రమలు కూడా ఈ ప్రాంతంలో ఉన్నాయి. ఇక్కడ పరిశ్రమల్లో అనేక వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. వారి అందరు దగ్గర జీతాల్లో ఇఎస్ఐ సొమ్ము రికవరి చేసి కార్మిక శాఖ వారికి ప్రతినెల పరిశ్రమల యాజమాన్యాలు జమ చేస్తునే ఉంటాయి. ఇంతటి ప్రాధాన్యత ఉన్న ఇఎస్ఐ శాఖ వారు పరవాడలో ఆసుపత్రి నిర్వహించాల్సి ఉండగా ఇక్కడ మాత్రం భవనం అద్దెకు తీసుకున్న ఏరోజు దానిని తెరవలేదు. ఇన్ని రోజులుగా అనేక కార్మిక సంఘాలు, కార్మికులు పలుమార్లు పరవాడలో ఇఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని ఆందోళనలు, ధర్నాలు చేస్తునే ఉన్నారు. వారికి కూడా పరవాడలో ఇఎస్ఐ ఆసుపత్రి మంజూరు అయ్యిందన్న విషయం తెలియకపోవడం విశేషం. వెంటనే సంబందిత అధికారులు పరవాడలో ఇఎస్ఐ ఆసుపత్రికి సిబ్బందిని కేటాయించి వెంటనే వినియెగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు. ఇటీవల అయితే పరవాడలో ఇఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు కోసం ఒక కార్మిక సంఘం అయితే ఉద్యమానికే సిద్దపడింది. ఇకనైనా అధికారులు ఇఎస్ఐ ఆసుపత్రి భవనంను వినియోగంలోకి తీసుకువచ్చి కార్మికులకు వైద్య సేవలు అందించే విధంగా చూస్తారని ఆశిద్దాం. పరవాడ పారిశ్రిమికవాడలో ఇఎస్ఐ ఆసుపత్రి నిర్వాహణకు అనువైన భవనం ఉన్నందున వెంటనే అధికారులు స్పందించకపోతే కనీసం ప్రజాప్రతినిధులు అయిన సరే ఆసుపత్రి తెరిచేవిధంగా చూడాలని పలువురు కోరుతున్నారు.

# 202 కిలోల గంజాయితో ముగ్గురు అరెస్ట్

## రెండు కార్లు సీజ్ - నిందితుల్లో ఒకరు లక్నోకి చెందిన ఆర్పీఎస్ఎఫ్ కానిస్టేబుల్
## - పరారీలో మరో ఇద్దరు నిందితులు : ఎస్ఐ సంతోష్



అరకులోయ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

అరకులోయ పట్టణంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు కార్లులో తరలిస్తున్న 202 కిలోల గంజాయిని పట్టుకుని, ముగ్గురుని అరెస్ట్ చేసి రెండు కార్లను సీజ్ చేసినట్లు ఎస్ఐ ఆర్.సంతోష్ తెలిపారు. ఆదివారం విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ గంజాయి తరలిస్తున్నట్లు ముందస్తు సమాచారంతో స్థానిక ఎన్టీఆర్ గార్డెన్ పోలీస్ చెక్ పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్నామన్నారు. అదే సమయంలో ఒడిశా రాష్ట్రం పాడు నుంచి అతివేగంగా వస్తున్న రెండు కార్లను ఆపి తనిఖీ చేయగా వాటిలో గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు. మొదటి కారులో ఉన్న ముగ్గురు నిందితులతో పాటు అక్రమంగా తరలిస్తున్న గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. మరో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు పరారైనట్లు ఎస్ఐ తెలిపారు. రెండు కార్లలో ఏడు మూటల్లో ఉన్న రెండు వందల రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు నాలుగు లక్షల నాలుగువేలు ఉంటుందని ఎస్ఐ సంతోష్ చెప్పారు. పట్టుబడిన వారిలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నోకు చెందిన నరేంద్ర కుమార్ (ఆర్‌పిఎస్ఎఫ్ కానిస్టేబుల్) ప్రైవేటు సెక్యూరిటీ పనిచేస్తున్న రాజస్థాన్‌కు చెందిన రాహుల్ సింగ్, ఒడిశా రాష్ట్రం పొడువాకు చెందిన తాఈస్వా అనంతరామ్‌లను అరెస్ట్ చేశామని, కోర్టుకు హాజరు పరచి రిమాండ్‌కు తరలిస్తామని తెలిపారు. కాగా పరారీలో ఉన్న ఇద్దరు నిందితుల కోసం గాలిస్తున్నామన్నారు.

# కుటుంబ తగాదాలతో ఒకరి ఆత్మహత్య

మాడుగుల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



కుటుంబ తగాదాలతో ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆదివారం మాడుగుల్లో జరిగింది. ఇందుకు సంబంధించి స్థానిక ఎస్సై ఆదివారం సాయంత్రం అందించిన వివరాల ప్రకారం మాడుగుల అర్బన్ కాలనీలో నివాసముంటున్న చక్రధర మహంతి రాంప్రసాద్ (5) ఆదివారం ఉదయం తన నివాసంలో ఉంటున్న ఇంటో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు భార్య వరలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు పై పోలీసులు కేసు నమోదు చేశారు. వృత్తి రీత్యా ప్రవేటు డ్రైవర్‌గా పనిచేస్తున్న ప్రసాదుకు అతడు భార్య మధ్య మనస్పర్థలు చోటు చేసుకున్న నేపథ్యంలో అతడు ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టంకి తరలించారు.

# నక్కపల్లిపై కప్పిన మంచు దుప్పటి



నక్కపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

గత నాలుగు రోజుల నుంచి పగలు ఎండ తీవ్రత... రాత్రి నుంచి తెల్లవారు జాము వరకూ మంచు ప్రభావం కనబడుతోంది. దీంతో వేకువ జామున ప్రయాణం చేసేవారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఏ మాత్రం ఆదమర్చి వాహనాలను వేగంగా నడిపినా 50మీటర్ల దూరంలో ఉన్న వాహనాలు కూడా కనిపించని విధంగా మంచు కురుస్తోంది. ఆదివారం ఉదయం ఉపమాక వెంకన్న క్షేత్రం మంచు పరదా కప్పినట్టు కనిపించింది. కొండపై నుంచి చూస్తే కింద ఆలయం. కింద నుంచి చూస్తే కొండపై ఉన్న ఆలయం కనబడనంతగా మంచు ప్రభావం కనిపించింది. స్వామి వారి ఆలయాన్ని దర్శించుకున్న కొందరు భక్తులు ఈ దృశ్యాలను తమ మొబైల్ ఫోన్లలో చిత్రీకరించుకున్నారు.

# తుది దశకు చేరుకున్న జై మోదకొండమ్మ చిత్రీకరణ

మాడుగుల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ఈ ప్రాంత ఇలవేల్పు మోదకొండమ్మ వారి మహిమాన్వితాలు, చరిత్ర పురాణ గాధలను వివరిస్తూ నిర్మిస్తున్న జై మోదకొండమ్మ చిత్రం చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. ఈమేరకు గత నాలుగు రోజులుగా మాడుగుల అడవిలో గల శ్రీ ఉబ్బలింగేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంతంలో ప్రత్యేకంగా ఒక గిరిజన గ్రామ సెట్టు ఏర్పాటు చేసి చివరి షెడ్యూలు చిత్రీకరణ చేపడుతున్నారు. శ్రీ మోదనందన క్రియేషన్స్ బ్యానర్‌పై పోలాకి శివ దర్శకత్వంలో హిమాలయ క్వాలిటీ స్వీట్స్ యజమాని ఎర్రంశెట్టి కిషోర్ నిర్మాతగా, సిహెచ్ శివాజీ రాజా, జంధ్యాల బాలగంగాధర్ శర్మ కో నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ చిత్రం ఇప్పటివరకు ఐదు షెడ్యూల్‌లను పూర్తి చేసుకుని ఆరో షెడ్యూలు మాడుగుల అడవిలో చిత్రీకరణ జరుపుకుంటుంది. ఒకటి, రెండు రోజుల్లో తుది దశ చిత్రీకరణ పూర్తికానుందని నిర్మాత కిషోర్ చెప్పారు. ఈ చిత్రంలో ప్రముఖ నటి ప్రేమ మోదకొండమ్మ వారి పాత్రను పోషిస్తున్నారు. ఆదివారం జరిగిన చిత్రీకరణలో నలుగురు ఆదివాసీ గిరిజన పిల్లలు చెరువులో స్నానానికి వెళ్లి విషపు నీరు మింగి మృత్యువాతకు గురైన సంఘటనలో వైద్యులు కూడా చేతులెత్తేస్తే అమ్మవారు ప్రత్యక్షమై ఆకుపసరును నలుగురు చిన్నారుల నోట్లో వేయడం ద్వారా ఆ చిన్నారులు ఒక్కసారిగా లేచి కూర్చున్న సంఘటన అమ్మవారి మహిమగా గుర్తించి ఆదివాసి గూడెలో సంబరాలు జరుపుకున్న సంఘటనపై చిత్రీకరణ చేశారు.

### మాడుగుల అడవిలో చిత్రం షూటింగ్



ఇదంతా అమ్మవారి మహిమ అంటూ ఆదివాసీ గిరిజనులు అమ్మవారిని మొక్కుకున్నారు. అనేక మంది గ్రామస్తులు చిత్ర షూటింగ్‌ను వీక్షించేందుకు తరలివచ్చారు. పలువురు నటీనటులతో పాటు స్థానిక కొందరు పిల్లలు కూడా ఈ చిత్రంలో నటించారు. ఇప్పటివరకు ఈ చిత్రంలో బాహుబలి ప్రభాకర్, సత్యప్రకాష్, శివకృష్ణ, బజర్దస్త్ గణపతి, నటి ప్రేమతో పాటు జూనియర్ ఆర్టిస్టులు కూడా నటించారు. ప్రభుత్వ విప్ చోడవరం సభ సభ్యులు కరణం ధర్మశ్రీ కూడా ప్రత్యేక పాత్ర పోషించగా స్థానిక ఉప సర్పంచ్ ఎస్.శ్రీనివాస్ కూడా ఒక సన్నివేశంలో పాల్గొన్నారు. పలువురు స్థానికులు కూడా కొన్ని సన్నివేశాలలో పాల్గొన్నారు. ఈ చిత్రానికి మేనేజర్‌గా నవీన్, కెమెరామేన్‌గా పార్థు వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా చిత్రదర్శక నిర్మాతలు పోలాకి శివ ఎర్రంశెట్టి కిషోర్ మాట్లాడుతూ జై మోదకొండమ్మ చిత్రం షూటింగు చివరి దశకు చేరుకుందని రెండు రోజుల్లో చిత్రీకరణ పూర్తయ్యి మే జూన్ మాసాలలో చిత్రం విడుదల చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు.

# మాడుగులకు చేరుకున్న ఏకశిలా ధ్వజస్తంభం

మాడుగుల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



మాడుగుల గవర వీధిలో వేంచేసి ఉన్న శ్రీ రామాలయంలో ప్రతిష్ఠించ తలపెట్టిన ఏకశిలా ధ్వజస్తంభం ఆదివారం ఉదయం మాడుగులకు చేరకుంది. కృష్ణాజిల్లా మైలవరం నుంచి ఆరు టన్నుల బరువు గల ఈ ఏకశిలా ప్రత్యేక వాహనంలో మాడుగులకు తరలించారు. దీంతో రామాలయ కమిటీ గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ధర్మ ప్రచార పరిషత్ జిల్లా ప్రచార కార్యదర్శి తవ్వ సన్యాసి శెట్టి నాయకత్వంలో వివిధ గ్రామాలకు చెందిన భజన. బృందాలు కీర్తనలు ఆలపించగా మంగళ వాయిద్యాలు మందు గుండు సామాగ్రితో పురవీధుల్లో ఏకశిలను ఊరేగించారు. గ్రామస్తులు ఈ ధ్వజస్తంభానికి పూజలు నిర్వహించారు. క్రేన్ సాయంతో ఈ ఏకశిలను ఆలయానికి చేర్చారు. ఈ నెల 25 నుంచి ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం ప్రారంభిస్తారు. మార్చి ఒకటో తేది ఉదయం ఏడున్నర గంటలకు ఈ ధ్వజస్తంభాన్ని ప్రతిష్టిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు భీమర శెట్టి గంగాధర్ రావు, అధ్యక్షులు బొడ్డేటి గగాధర్ రావు, ఉపాధ్యక్షులు కె.మహాలక్ష్మినాయుడు, కార్యదర్శి పల్లెల రాము, కోశాధికారి బి.నారాయణరావుతో పాటు ఎంపీపీ వి.రామధర్మజ, ఎంపీటీసీ పొలిమేర విజయలక్ష్మి, మాజీ ఎంపీపీ పుష్పాల అప్పలరాజు, మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, పొలిమెర చిన్నారావు, భీమశెట్టి పైడినాయుడు తదితర సభ్యులు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి సిద్ధమవుతున్న శతాబ్ద చరిత్ర గల శివాలయం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో అన్ని శైవక్షేత్రాలు మహాశివరాత్రి ఉత్సవాలకు సిద్ధమవుతున్నాయి. 18 సం.తరువాత శనివారం రోజున మహాశివరాత్రి, మాసశివరాత్రి, శనిత్రయోదశి ఒకే రోజున రావడం విశేషం. జెడ్డంగి గ్రామంలో ఏకరాతి గృహలో భూమి నుండి ఉద్భవించి స్వయంభూ వెలసిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లికార్జునస్వామి ఆలయానికి శతాబ్ద చరిత్ర ఉంది. ఈ ఆలయానికి సమీపంలో ప్రవహిస్తున్న వాగుకు మదేరు అని పిలుస్తారు. సర్‌ఆర్థర్ కాటన్ జీవిత చరిత్రపై 1975 సం.ముద్రించి పుస్తకంలో ముఖ్య దేవాలయాలు ప్రస్తావించారు. 64 దేవాలయాల్లో జెడ్డంగి ఆలయ ప్రస్తావనలో ఈ ప్రాంతంలో మాండవ్యమునిని సంచరించడం వలన వాగుకు "మదేరు" అని పేరు వచ్చిందని స్పష్టంగా ఉంది. రంపచోడవరం ఐటిడిఏ ద్వారా గుర్తించి ప్రముఖ పర్యాటక కేంద్రాల్లో ఈ ఆలయం గుర్తింపు పొందింది. సంతాన, కుటుంబ, ఆర్థిక అనేక సమస్యలతో ఉన్నవారు ఈ ఆలయంలో పూజలు చేయడంతో సమస్యలు తీరుతున్నట్లు భక్తులు వెల్లడిస్తున్నారు. కోరిన కోర్కెలు తీర్చే దేవుడుగా భక్తుల ప్రగాఢ విశ్వాసం. గిరిజనులు అత్యంతంగా పరమేశ్వరుని పూజలు చేస్తారు. విశాఖ శారదాపీఠం స్వామీజీ, ఎమ్మెల్యేలు, యంపీలు ఈ ఆలయానికి దర్శించి పూజలను చేయడం జరిగింది. మహాశివరాత్రి సందర్భంగా నాలుగు రోజులు పాటు ఉత్సవాలు జరపడానికి ఆలయకమిటీ ఏర్పాటు చేస్తున్నారు. ఆలయానికి వెళ్ళే రహదారి, జల్లుపట్టం, ఆలయానికి రంగులు వేసి సిద్ధం చేస్తున్నారు.



మొదటిరోజు రాత్రి జెడ్డంగి పురవీధుల గుండా శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లికార్జునస్వామి ఊరేగింపు జరుగుతుంది. ఇప్పటివరకూ పల్లకిలో స్వామి ఊరేగింపు జరిగిది. ఈ ఏడాది ఆలయ ధర్మకర్త కుటుంబీకులచే ఊరేగింపుకు రథాన్ని సిద్ధం చేస్తున్నారని కమిటీ అన్నారు. మొదటిరోజు అన్నదానం ఆలయ ధర్మకర్త కొంగర జాబ్బీరాజ్ కుటుంబీకులు ఏర్పాటు చేస్తున్నారు. రెండు రోజులు కూడా భక్తులు అన్నదానం చేయనున్నట్లు ఆలయకమిటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ పెద్దలు శింగిరెడ్డి రామకృష్ణ, కొంగర మురళీకృష్ణ, గణజాల తాతారావు, శింగిరెడ్డి రవి, బదిరెడ్డి శ్రీధర్, వాశంశెట్టి గంగాధర్, తోట దుర్గాప్రసాద్, శింగిరెడ్డి సురేష్, గుడివాడ రాజేష్, దొంగర శ్రీనివాస్, వీరమళ్ళ సత్యనారాయణ పలువురు పాల్గొన్నారు. మండలంలో వాతంగి, రాజవొమ్మంగి, గొబ్బిలమదుగు, లబ్బర్తి, కిర్రాబు, అమ్మిరేకుల, వంచంగి కుంతీదేవి ఆలయాలు మహాశివరాత్రి పూజలకు సిద్ధమవుతున్నాయి. ఆలయాల కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు సౌకర్యాలను ఏర్పాట్లు చేస్తున్నారు.

## గరిమండలో రామలింగేశ్వర 23వ తీర్థమహోత్సవాలు

కొయ్యూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

మండలంలోని మారుమూల బూదరాళ్లపంచాయితీ, గరిమండలో ఈనెల18నుండి 21వరకు రామలింగేశ్వర 23వ తీర్థమహోత్సవాలు నిర్వహించడానికి ఉత్సవకమిటీ సభ్యులు ఏర్పాట్లుచేస్తున్నారు. ఈమేరకు కరపత్రాలు ద్వారా చుట్టుపక్కల గ్రామాల్లో ముమ్మరప్రచారం నిర్వహిస్తున్నారు. 18న ప్రత్యేక పూజాకార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించి, అన్నసంతర్పణ నిర్వహించనున్నట్లు ఆదోళంరాత్రి సినిమాలు ప్రదర్శించి, 19న రాత్రి రాజమండ్రివారిచే డాన్స్‌హంగామా, 20న విజయనగరం వారిచే డాన్స్‌హంగామా, 21న విశాఖపట్నంవారిచే డాన్స్‌బేబీడాన్స్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ తీర్థమహోత్సవాలకు ప్రజలు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఉత్సవకమిటీ సభ్యులు కోరుతున్నారు.

## నూతన దేవాలయంలో అరకు ఎంపి దంపతుల పూజలు



కొయ్యూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

మండలంలోని ఎం.మాక వరంలో నూతనంగా నిర్మాణం జరపబడిన నాగలింగేశ్వర దేవాలయాన్ని ఆదివారం అరకుఎంపి గొడ్డేటిమాధవి, ఆమె భర్త శివప్రసాద్ నేస్తం ఛారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.శివప్రసాద్ సందర్శించి ప్రత్యేకపూజలు చేసారు. ఈ సందర్భంగా ఎంపి దంపతులు మాట్లాడుతూ-ప్రతిమనిషి వ్యక్తిగత జీవితంలో తప్పనిసరిగా ఆధ్యాత్మికచింతన అవసరమన్నారు. నిత్యకృత్యాలతో అలసిసొలసి ఉన్న మానవులకు ఆధ్యాత్మికచింతనలు, దైవప్రార్ధనలు విశ్వాసాన్ని, అలాగే విశ్రాంతిని, మనశ్శాంతిని కలుగజేస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆలయపూజారి పిండం సత్యనారాయణ, యువనేత గొడ్డేటిమహేష్, సర్పంచ్ రాజుబాబు, ఎంపిటిసి రత్నం, మాజీసర్పంచులు పొడుగుసూరిబాబు,కొర్రరామ్మూర్తి, ఆలయకమిటీసభ్యులు, పలువురు భక్తులు పాల్గొన్నారు. అటుపై రామరాజుపాలెంలో జరిగిన సెగ్మెంటుబాబు కుమార్తెలు పూజిత,ప్రేమిత రజస్వలామహోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎంపిమాధవి దంపతులు ఆ చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో వారితోపాటు డౌనూరుఎంపిటిసి బిడిజానప్పారావు, చింతపల్లి ఎంపిటిసి రాజుబాబు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సకాలంలో జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోని ప్రభుత్వం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

సకాలంలో జీతాలు లేక ఉద్యోగస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ఆరోపించారు. ఉద్యోగస్తులపై ఈప్రభుత్వం కక్షసాధింపు చర్యలు వ్యవహరిస్తోందని ప్రకటనలో పేర్కొన్నారు. ఒక వైపు కుటుంబాన్ని జీతంతో పోషించుకోవాల్సిన నెలవారి ఇయమ, ఇతర రుణాలతీసుకున్న వారు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జీతాలను విడుదల చేయాలని రామారావు వెల్లడించారు.

## రాంకో సిమెంట్ ఆధ్వర్యంలో కంటి చికిత్స శిబిరం



కశింకోట, జనవరి 12, ప్రభాతవార్త

మండలంలోని జబ్బువరెడ్డితుని పంచాయతీ ఆధ్వర్యంలో రాంకో సిమెంట్స్ కంపెనీ వారు సౌజన్యంతో జబ్బువరెడ్డితుని పంచాయతీలో రాంకో సిమెంట్స్ కంపెనీ వారు ఉచిత కంటి శిబిరం నిర్వహించారు. 280 మందికి కంటి పరీక్షలు చేయగా సుమారు 200 మందికి కళ్ళ అద్దాలు ఇవ్వడం జరిగిందని డాక్టర్ పీ.ప్రవీణా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోన అరుణ నాగేశ్వరరావు, రాంకో సిబ్బంది కె.రవికుమార్,కే.వి.వి సత్యనారాయణ,మజ్జి గణేష్,ఎస్సై నాగేశ్వరరావు, మునగపాక గోవింద్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులకు వితరణ

కశింకోట జనవరి 12,ప్రభాతవార్త



మండలం కేంద్రమైన కశింకోటలో స్థానిక గత 40 సంవత్సరాలు క్రితము జెడ్.పి.హైజ్ స్కూల్ (1982-83)10వ బ్యాచ్ చదువుకున్నారు. గతనెల వాటైర్ క్లబ్‌లో కలుసుకొని పులకరించిపోయారు. తనతో పాటు చదువుకున్నా కుండల అప్పల నాయుడు పరిస్థితిని తెలుసుకొని చలించుకుపోయారు. అతను అనారోగ్యం కారణంగా ఒక కాలు పోగొట్లుకున్నా సంగతి తెలుసుకొని అండగా నిలబడాలని ఉద్దేశంతో ఆధివారం అతని ఇంటికి తమ బ్యాచ్ తరుపున వెళ్ళి 70,000 నగదును వ్యాపారం చేసుకోమని అతని కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు తరపున ప్రభాకర్, సి.హెచ్.వి.ఎస్.ఎన్.రాజు, డి సత్యారావు, సత్యకుమార్, అచ్చయ్యనాయుడు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ అప్పులు పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ కె.షరీఫ్




రాజవొమ్మంగి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం చికిలింత పంచాయతీ వెంకటనగరం గ్రామంలో జెడ్డంగి ఎస్ఐ కె.షరీఫ్ ఆద్వర్యంలో ఆన్‌లైన్ అప్పు..ప్రాణాలకు ముప్పు అనే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఆన్‌లైన్ అప్పులు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ అవగాహన కల్పించారు. మైనర్ యువకులు వాహానాలను ఇవ్వవద్ధని అన్నారు. వాహానాలను నడిపేటప్పుడు తగు జాగ్రత్తలను పాటించాలన్నారు. ద్విచక్ర వాహానాలను నడిపేటప్పుడు హెల్మట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. మహిళల చట్టాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కె.షరీఫ్, కానిస్టేబుల్ ప్రసాద్‌రెడ్డి, ఎపిఎస్‌పి పోలీసులు పాల్గొన్నారు.

### అంబేద్కర్‌పై ఆర్ఎస్ఎస్ కార్యకర్త అమర ప్రసాద్ చేసిన
## అనుచిత వ్యాఖ్యలపై దళిత సంఘాలు తీవ్ర ఆగ్రహం



భీమునిపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

భీమునిపట్నం మండలంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఆర్ఎస్ఎస్ కార్యకర్త అమర ప్రసాద్ భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను భీమునిపట్నం దళిత సంఘాలు తీవ్రంగా ఖండించాయి. నేటికీ స్వతంత్రం వచ్చి 75సం.లు అయినప్పటికీ ఇంకా భారతదేశంలో దళితులపై హత్యలు, అత్యాచారాలు, బెదిరింపులు తగ్గలేదని అయినా సరే అంబేద్కర్ రాసిన రాముడు కృష్ణ రహస్యలపై అంబేద్కర్ రాసిన సమయంలో నేను ఉంటే మహాత్మా గాంధీనీ కాల్చి చంపిన గాడ్సే లాగా నేను కూడా అంబేద్కర్ని కాల్చి చంపే వాడిని అని అమర ప్రసాద్ అన్నమాటలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సీరియస్‌గా తీసుకొని ఆర్ఎస్ఎస్ కార్యకర్త అమరప్రసాద్‌పై దేశద్రోహం ఎస్సీ, ఎస్టీ అట్రాసిట్ కేసులు పెట్టి రిమాండ్‌కు పంపి ఉరిశిక్ష పడేవిధంగా చెయ్యాలని దళిత సంఘాల నుండి డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర దళిత నాయకులు భాగంగా గోపాలరావు, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భాగం లక్ష్మి, దళిత నాయకులు బోని కుమార్, బోని నర్సింగరావు, పారుపల్లి నర్సింగరావు పట్టా ఈశ్వరరావు కింతాడ అప్పలరాజు, సాయి, మాజీ సర్పంచ్ గంధవరపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దట్టమైన మంచుతో స్తంభించిన ట్రాఫిక్

భీమునిపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



దట్టమైన పొగ మంచుతో ఎదుటివారు కనిపించని పరిస్థితి ఏర్పడింది. ఉదయం 6గం.ల నుండి మంచు విపరీతంగా వ్యాపించింది. దట్టమైన పొగ మంచుతో ఎక్కడ వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. ఉదయం 9గం.ల వరకు మంచు విడక పోవడం ఆశ్చర్యం. 9గం.ల వరకు జన జీవనం కదల్లేదు. మంచులో బయటికి వెళ్తే ఊపిరితిత్తులలోకి పొగ మంచు చేరుతుందని జనం బయటికి రావడానికి భయపడ్డారు.

## సీతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఐఐటి ప్రొఫెసర్స్ సదస్సు




మాధవధార, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌లో అవకాశాలు అనే అంశంపై సదస్సు ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా ఐఐటి ఖరగ్పూర్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ విభాగానికి చెందిన ప్రొ.అరిజిత్ దే ప్రసంగిస్తూ ఏకాగ్రతతో కూడిన నిరంతర సాధన ద్వారా మాత్రమే ఏ రంగంలోనైనా అత్యున్నత శిఖరాలను అధిరోహించవచ్చని తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సదస్సులో విద్యార్థులు, ఉపాధ్యాయులతో సంభాషిస్తూ పలు సంస్థలలో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ విద్యార్థులకు అవకాశాలు ఉన్నాయని విద్యార్థులు తమ నైపుణ్యాలను సందర్భోచితంగా మెరుగు పరుచుకోవాలని పిలుపునిచ్చారు. ఐఐటీలలో వలె సకా రాత్మక, పరిష్కార సహిత, ప్రయోగాత్మక విద్యా విధానం సీతంలో కూడా ఆచరణలో ఉండడం ఎంతో హర్షదాయకమని ప్రొఫెసర్ దే తన ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ తమ సందేహాలను ప్రశ్నల ద్వారా నివృత్తి చేసుకున్నారు. ప్రొఫెసర్ అరిజిత్ దే, ఐఐటి ఖరగ్పూర్ ప్రొ.డా. దెబాశిష్ గయేన్, డా.బిశ్వజిత్ ప్రమానిక్‌లు పలు ఆసక్తికర అంశాలపై చర్చించారు. సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు, కళాశాల ప్రిన్సిపల్ డా.డి.వి.రామమూర్తి సీతం అధ్యాపకులు విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన సౌందర్యలహరి ప్రవచనా మహోత్సవం

మాధవధార, ఫిబ్రవరి12 ప్రభాతవార్త



ఆధునిక యుగంలో భారతీయ సనాతన సం స్కృతీ సంప్రదాయాన్ని, ఆధ్యాత్మిక విజ్ఞాన చైతన్య ప్రభోదాన్ని విశ్వ వ్యాప్తం చేసిన సద్గురు శివా నందమూర్తి, ఎక్కిరాల కృష్ణమాచార్య, భాష్యం అప్పలచార్యులు వంటి మహోన్నతులు నడచిననేల, సుబ్రహ్మణ్యస్వామి పేరున వెలసిన విశాఖపట్నమని, ఇది పరమపునీత మహానగరమని సమన్వయ సరస్వతి బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ పేర్కొన్నారు. గత తొమ్మిది రోజులుగా ఎంవీపీ కాలనీ సెక్టార్-6లోని ఏబీసీ పార్క్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న శ్రీ శక్తి పంచాయతన యాగ పూర్వక శ్రీ సౌందర్యలహరి ప్రవచనా మహోత్సవాలు ఆదివారం సాయంత్రం ఘనంగా ముగిశాయి. నగరంలోని పలువురు భక్తులు ప్రముఖులు షణ్ముఖశర్మని ఘనంగా సత్కరించారు. ముఖ్యఅతిథిగా ఆంధ్రరాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి ఎల్‌వి సుబ్రహ్మణ్యం, విశిష్ఠ అతిధులుగా మాస్టర్ ఇకె స్పిరిట్యువల్ సర్వీస్ మిషన్ వ్యవస్థాపక, అధ్యక్షులు ఎక్కిరాల అనంతకృష్ణ, జగద్గురుపీఠం డైరెక్టర్ చింతలపాటి సత్యదేవ్ పాల్గొన్నారు. కేవీఎస్ శ్యామ్, అరుణాగాయత్రీ దంపతుల నేతృత్వంలో యజ్ఞ, యాగాది క్రతువులు, వ్రతాలు, సామూహిక కుంకుమార్చనాది ప్రత్యేక పూజలు నిర్వాహకులు వీ.వీ ఆదినారాయణ మూర్తి, దొంతకుర్తి శ్రీనివాస్, శ్రీ మాత భక్త బృందం నిర్వహించగా 250మందికి పైగా దంపతులు పాల్గొనడం విశేషం. జివి.సురేష్, పి.కామేశ్వరి బృందం తమ భక్తి సంగీత గానామృతంతో ఆద్యంతం ఆహుతులను అలరించారు. ఈ కార్యక్రమాలలో ఏయూ పూర్వపు రిజిస్ట్రార్ డా.వి.కృష్ణమోహన్, శ్రీవారి సేవా బృందం -మాస్టర్ ఇకె జనకులం కో-ఆర్డినేటర్ సిహెచ్. శ్రీనివాసరాజు వేయిమందికి పైగా భక్తులు శ్రద్ధ ఆసక్తితో పాల్గొన్నారు.

## గిరిజనులకు అండగా సత్యసాయి సేవలు



మోతుగూడెం, ఫిబ్రవరి12 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా వైరామవరం మండలం మంగంపాడు గ్రామంలో శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరమును నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు రాష్ట్రంలో వున్న సుమారు 25 గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో గుండె చర్మ వ్యాధులు స్త్రీల వ్యాధులు కీళ్లవ్యాధులు కంటి వ్యాధులు దంత వ్యాధులకు సంబంధించిన వైద్య నిపుణులు పరీక్షల నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో వెయ్యి మందికి వైద్య సేవలను అందించారు. 302 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 15 మందికి శాస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. వీరందరినీ ఆపరేషన్ నిమిత్తం రాజమహేంద్రవరంనకు తరలిస్తామని తెలిపారు. 157 అందుకే కంటి అద్దాలు అవసరమని వైద్య నిపుణులు సూచించారు. ఈ ఉచిత వైద్య శిబిరం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంనకు చెందిన ప్రముఖ జనరల్ ఫిజీషియన్ వైద్య నిపుణులు గోలి రామారావు వారి పర్యవేక్షణలో కొనసాగింది. వైద్య శిబిరానికి హాజరైన గిరిజనులు అందరికీ సత్య సేవా సమితి కమిటి సభ్యులు భోజన సౌకర్యాలను కూడా ఏర్పాటు చేశారు. అలాగే ఉచిత వైద్య శిబిరానికి హాజరైన వృద్ధులకు రగ్గులను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆనాటి ఆ స్నేహం ఆనందభరితం..

మోతుగూడెం, ఫిబ్రవరి12 ప్రభాతవార్త



యదలోతులో ఏమూలనో నిదురించు జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయి. 20సం.ల క్రితం నాటి మాటా, ఆనాటి ఆ జ్ఞాపకాలు ఎప్పటికీ మధుర స్మృతులే అని పూర్వ విద్యార్థుల అంతా ఆదివారం మోతుగూడెంలో ఒక్కటైయ్యారు. ఎపిజెన్కో ప్రాజెక్టు ఉన్నత పాఠశాలలో 2002-03 మధ్య పదవతరగతి చదువుకున్న విద్యార్థులు దేశ విదేశాలలో ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలో స్థిరపడినారు. పాఠశాల ఆవరణలో ఒకే చోట కలుసుకుని పాత జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. చిలిపి చేష్టలను గుర్తుకు తెచ్చుకుని ఆద్యంతం ఉల్లాసంగా ఉత్సాహంగా అదే చదువులమ్మ బడి ఒడిలో గడిపారు. ఆనంద భాష్పాలతో వారి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థులు మాట్లాడుతూ చదువు చెప్పిన గురువులను మరిచి పోకుండా వారిని గౌరవించడం మన బాధ్యత అని తెలిపారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఒకరినొకరు కలుసుకుని ఆనందంగా గడిపారు. విద్యార్థులు గోవిందరాజులు గణేష్ మల్లికార్జున రాజా సంజీవ్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నదాన కార్యక్రమం

చోడవరం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

చోడవరం గల శ్రీ కేశవ స్వామి వారి 750వ వార్షిక కళ్యాణోత్సవాలు ముగింపు సందర్భంగా ఆదివారం ఆలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున నిర్వహించిన అన్నదాన కార్యక్రమం విజయవం తమైంది. పట్టణంలో గల వందలాది మంది భక్తులు, ప్రత్యేకంగా మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.



## రఘురామ్‌ను పరామర్శించిన ధర్మశ్రీ



చోడవరం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రోగ్రామ్స్ ఇన్‌చార్జి తలసల రఘురాం సతీమణి ఇటీవల పరమపదించిన నేపథ్యంలో ఆదివారం రఘురాంని ప్రముఖ సినీనటుడు ఆలీతో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పరామర్శించి సానుభూతి తెలియజేశారు. పురస్కరించుకుని ధర్మశ్రీ మాట్లాడుతూ రఘురాం సతీమణి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరారు.

## వాకర్స్ క్లబ్‌లో బెంచీలు ప్రారంభించిన సీఐ

చోడవరం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



చోడవరం వాకర్స్‌క్లబ్‌లో కొందరు దాతలు అందజేసిన సిమెంట్ బెంచీలను కొత్తకోట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సయ్యద్ ఇలియాస్ అహ్మద్ ఆదివారం ప్రారంభించారు. వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు ఓరుగంటి రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ నడక ద్వారా సర్వ రోగాలు నయమై సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతాదని చెప్పారు. ప్రతి ఒక్కరూ నిత్యం నడక చేయాలని చెబుతూ చోడవరంలో నడుస్తున్న వారంతా క్లబ్ గా ఏర్పడి ఐక్యమత్యంగా వ్యవహరించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది డేవిడ్ సిఐని సత్కరించారు. అలాగే సుధ బ్యూటీ పార్లర్ అధినేత సుధీర్ అందజేసిన హ్యాండ్ మైక్ సెట్‌ను ఇన్‌స్పెక్టర్ సయ్యద్ ఇలియాస్ మహ్మద్ ప్రారంభించారు. అయిదు సీమెంట్ గార్డెన్ బల్లలు ఏర్పాటు చేసిన దాతలు దాడి నాగ అప్పారావు- మహేష్ సోదరులు, ఉప్పల బాబు, కామిరెడ్డి జగన్నాథం, బెహరా కృష్ణారావు, సూరిబాబు- జగ్గారావులను సత్కరించారు. 4 స్తంభాలకు బిగించిన వీధి దీపాలను నాగ అప్పారావు, చంద్రశేఖర్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చింతల శ్రీరామమూర్తి మనువరాలు పునర్విక తృతీయ జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా సీఐ న్యాయవాది కాండ్రేగుల డేవిడ్, వార్డు మెంబర్ టి.శ్రీనివాస్‌లకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జాజుల జగ్గారావు, ప్రధాన కార్యదర్శి, తటవర్తి సూరిబాబు కోశాధికారిలతో పాటు కోకా రాంబాబు, దేవనాంద్, తుమ్మల గోపాలరావు, బ్రహ్మాజీ, పైడిరావు, గుప్త, కన్నం నాయుడు, కె.రామకృష్ణ పాల్గొన్నారు.

## యలమంచిలిలో సందడి చేసిన ఇద్దరు జెసిల వివాహ రిసెప్షన్



### పెద్ద సంఖ్యలో పాల్గొన్న బంధువులు ప్రముఖులు

యలమంచిలి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

యలమంచిలిలో ఆదివారం ఇద్దరు జాయింట్ కలెక్టర్ల వివాహ రిసెప్షన్ వేడుకలు ఘనంగా జరిగాయి. వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి బంధువులు శ్రేయోభిలాషులు రాజకీయ ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. యలమంచిలి పట్టణ సమీపంలోని పోలిమేరమ్మ తల్లి అమ్మవారి ఆలయ సమీపంలో జరిగిన ఈ రిసెప్షన్ వేడుకలతో పట్టణంలో సందడి నెలకొంది. యలమంచిలికి చెందిన కొట్టారు రామకృష్ణ ఎక్సైజ్ శాఖలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్నారు. ఈయన కుమారుడు సోమశేఖర్ అప్పారావు ఢిల్లీలోని నార్త్ జాయింట్ కలెక్టర్‌గా, విద్యాధరి నెల్లూరు జాయింట్ కలెక్టర్లుగా పనిచేస్తున్నారు. వీరిద్దరి వివాహం ఈనెల 9న తిరుపతిలో పెద్దలు సమక్షంలో జరిగింది. వివాహం అనంతరం రిసెప్షన్ కార్యక్రమాన్ని ఆదివారం యలమంచిలిలో వైభవంగా జరుపుకున్నారు. డిసిసిబి మాజీ చైర్మన్ యు.సుకుమార వర్మ మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ పప్పుల చలపతిరావు టిడిపి నేత ప్రగడ నాగేశ్వరరావు, లాలం భాస్కరరావులు, ఎంపీపీ బోధపు గోవింద్, యలమంచి మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, వైఎస్ఆర్సిపి యలమంచిలి పట్టణ అధ్యక్షుడు దొర తదితరులు పాల్గొన్నారు.

## 17 బస్తాలు రేషన్ బియ్యం పట్టివేత

యలమంచిలి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

యలమంచిలి మండలం పులపర్తి గ్రామంలో శనివారం అక్రమంగా తరలిస్తున్న 17 బస్తాలు రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సచివాలయం వీఆర్వో జిలాని తెలిపారు. స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం ఎంఎల్ఎస్ గోడౌన్ కుతరలించినట్లు తెలిపారు.

## మత్స్యకారుల నిరసన



నక్కపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

ఔషధ పరిశ్రమ వ్యర్థ జలాలను విడిచి పెట్టేందుకు పైపులైను వేస్తే మాకు మరణమే శరణ్యం. అంటూ ఆదివారం మత్స్యకారులు మహాశాంతియుత ధర్నా 437వ రోజు సందర్భంగా నక్కపల్లి మండలం, రాజయ్యపేటలో మెడకు ఉరి తాళ్ళు వేసుకుని నిరసన తెలియజేశారు. ఇప్పటికే ఉపాధి కోల్పోయి పుట్టిన స్వంత గ్రామాలు వదిలి వలసలు పోతున్నామని, మరలా రెండో పైపులైను వేస్తే పూర్తిగా గ్రామాలు ఖాళీ చేసి వెళ్లిపోవలసిన పరిస్థితులు ఏర్పడుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. పైపులైను వేయవద్దని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పైపులైను వేసుకోవడానికి అనుమతులు ఇవ్వవద్దని పోరాడుతున్న, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారులను మోసం చేస్తూ పైపులైన్‌కు అనుమతులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలిపారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన అనుమతులు రద్దు చేయకపోతే చూస్తూ ఊరుకోమని, కంపెనీ యాజమాన్యంకి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెబుతామని తెలిపారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, సీపీఎం మండల కమిటీ సభ్యులు ఎం. మహేష్ బాబు, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి వాసుపల్లి నూకరాజు, గోసల సోమేశ్వరరావు, పిక్కి రమణ, కోడా కాశీ రావు, కారే రాజారావు,కారే కోదండరావు, చొక్కా గోపి, మైలపల్లి బాపూజీ, వాసుపల్లి దేముడు, మైలపల్లినల్లోడు, వాసుపల్లి శ్రీను, అర్జిల్లి కాశీ, మైలపల్లి దాశ్రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలు కోల్పోయిన గిరిజన కుటుంబాలను ఆదుకోవాలి

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం లక్ష్మీపురం గ్రామస్తులు గిరిజన కార్మిక కుటుంబాలకు సంబంధించిన పర్రెడ పంచాయితీలో గల లక్ష్మీపురం గ్రామానికి చెందిన వెచ్చంగి సాగర్, వెచ్చంగి నర్సింగరావు వెచ్చంగి కృష్ణారావు ఉపాధి కోసం కాకినాడ పరిధిలో గల ఆయిల్ కంపెనీలో పనిచేస్తూ ఆయిల్ ట్యాంకర్ శుభ్రం చేస్తుండగా విషవాయువు లీక్ అయ్యి గిరిజన కార్మికులు ప్రాణాలు కోల్పోయారని వారి కుటుంబాలను పరామర్శించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీసెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గడ్డంగి రామమూర్తితదితర నాయకులు వెచ్చంగి కొండయ్య మాజీ మండల అధ్యక్షులు తెలుగుదేశం కార్యవర్గ సభ్యులు వంతాల చిన్నీ వంతాల రామస్వామి కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ మరణించిన కుటుంబ సభ్యులకు ప్రకటించినటువంటి రుసుము తక్షణమే అందిస్తూ నష్టపోయినవారిని రాష్ట్రప్రభుత్వాలు ఆదుకోవాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గిడ్డంగి రామూర్తి డిమాండ్ చేశారు.

## ఓటర్ల జాబితా తయారీలో అధికారులు

నక్కపల్లి,ఫిబ్రవరి12,ప్రభాతవార్త



మండలంలోని దేవవరం ఎంపిటిసి చినదొడ్డిగల్లు, రేబాక 1,3 వార్డులకు సంబంధించి కొద్దిరోజుల్లో నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో ఓటర్ల జాబితాలను సిద్ధం చేస్తున్నారు. ఆదివారం ఎండిఓ దెందుకూరి సీతారామరాజు ఈఓపిఆర్‌డి వెంకట నారాయణల ఆధ్వర్యంలో దేవవరం సచివాలయం నందు ఈ ఓటర్ల లిస్టుకు సంబంధించి వివరాలను సిద్ధం చేశారు. సిద్ధం చేసిన ఓటర్ల జాబితాని జిల్లా కలెక్టర్ ఆమోదంతో డిఎల్‌పిఓ నర్సీపట్నం ద్వారా డిపిఓకు పంపిస్తామని తెలిపారు. ఈ ఓటర్ల జాబితాలను ఆయా కార్యదర్శుల సమక్షంలో సిద్ధం చేశారు.

## సామాజిక తనిఖీలకు సిద్ధమవుతున్న డిఆర్‌పిలు

నక్కపల్లి,ఫిబ్రవరి12,ప్రభాతవార్త



కొద్దిరోజుల నుండి ప్రతిష్టాత్మకంగా జరిగిన ఉపాధిహామీ పనులకు సంబంధించి సామాజిక తనిఖీలు విషయమై ఆదివారం మండల పరిషత్ కార్యాయం ముందు ఎండిఓ దెందుకూరి సీతారామరాజు చర్చించారు. ముందుగా సోషల్ ఆడిట్‌కోసం మండలానికి వచ్చిన ఎస్ఆర్‌పి, డిఆర్‌పిలతో ఆయన చర్చించారు. ప్రతీ గ్రామంలో జరిగిన పనులకు తనిక్ర చేయడంతో పాటు నివేదిక సక్రమంగా ఉండాలని, ఏర్పాటు చేసిన రికార్డులు టీం సభ్యులకు అందజేయాలని, ఎక్కడా ఎటువంటి విభేదాలకు పోకుండా బాధ్యతగా తనిఖీలు చేపట్టాలని సూచించారు. ఏపీఓ ఈశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎర్ఆర్‌పి జి.రామారావు, కిఆర్‌పిలు, ఏపిఓలతో పాటు పలువురు ఉన్నారు.

## బ్రాండిక్స్ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 100వ ఉచిత కంటి వైద్యశిబిరం

### విశేష స్పందన వచ్చిందని బ్రాండిక్స్ భాగస్వామి దొరైస్వామి

విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



బ్రాండిక్స్ సంస్థ సామాజిక కార్యక్రమాల్లో భాగంగా బ్రాండిక్స్ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 100వ ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శంకర్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరానికి అనకాపల్లి విశాఖతో సహా చుట్టుపక్కల జిల్లాల నుంచి 525 మందికి పైగా హాజరయ్యారు. వీరిలో 509 మందికి శంకర్ ఐ ఫౌండేషన్ అనుభవజ్ఞ వైద్యులు కంటి పరీక్షలు చేశారు. పరీక్షల అనంతరం కంటి అద్దాలు అవసరమైన 355 మందికి శిబిరం వద్దనే కంటి అద్దాలు తయారు చేయించి పంపిణీ చేశారు. 76 మందికి కంటి సంరక్షణ కోసం మందులు ఇచ్చారు. శిబిరానికి హాజరైన వారందరికి నిపుణులచే చిన్నారుల నుంచి వృద్ధుల వరకూ కంటి సమస్యలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కలిగించడం జరిగింది. ఈ శిబిరంలో నిర్వహించిన పరీక్షల్లో గుర్తించిన 47 మందికి క్యాటరాక్ట్ ఆపరేషన్లు ఇతర కంటి శస్త్ర చికిత్సలు చేయించుకోవాల్సిందిగా వైద్యులు సూచించారు. ఈ సందర్భంగా బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ భారతీయ భాగస్వామి దొరైస్వామి మాట్లాడుతూ బ్రాండిక్స్ సంస్థ బ్రాండిక్స్ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలు 100వ మైలురాయికి చేరుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. 2017 జనవరి 22న ఉచిత కంటి వైద్య శిబిరాల నిర్వహణ ప్రారంభించామని ఇప్పటి వరకు నిర్వహించిన 100 శిబిరాల ద్వారా39వేల మందికి కంటి వైద్య నిపుణులచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. 26వేల కంటి అద్దాలను అందించడం జరిగిందని 3వేల 700 మందికి కంటి శస్త్ర చికిత్సలు చేయించి వారి కంటి చూపును మెరుగుపరచడం జరిగిందన్నారు. ఈ మహాయజ్ఞం నిర్విఘ్నంగా కొనసాగడంలో సహకారం అందించిన శంకర్ ఫౌండేషన్ వారికి బ్రాండిక్స్ సిబ్బంది, వాలంటీర్లు, మీడియా ప్రతినిధులు పరిసర ప్రాంత ప్రజాప్రతినిధులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తిగా స్ఫూర్తితో మరింత మందికి ఉచిత కంటి వైద్య సేవలు అందించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని దొరైస్వామి వివరించారు. ఈ కార్యక్రమంలో బ్రాండిక్స్ సిబ్బంది, శంకర్ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## 100వ నేత్ర శిబిరం నిర్వహించిన బ్రాండిక్స్

విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

బ్రాండిక్స్ ఇండియా విజయవంతంగా తమ 100వ నేత్ర శిబిరం నిర్వహించినట్లు వెల్లడించింది. బ్రాండిక్స్ భారత్ ట్రస్ట్ (బీబీటీ) ఈ శిబిరాన్ని ఫిబ్రవరి 12వ తేదీ నిర్వహించిందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. ఈ శిబిరాల ద్వారా బ్రాండిక్స్ భారత్ ట్రస్ట్ దాదాపు 38వేల మంది ప్రజలకు కంటి పరీక్షలను బ్రాండిక్స్ ఇండియా అప్పెరల్ సిటీ (బీఐఏసీ) చుట్టుపక్కల మండలాలు, జిల్లాల్లో నిర్వహించిందన్నారు. ఈ శిబిరాల వద్ద ప్రజలకు నేత్ర పరీక్షలను నిర్వహించడంతో పాటుగా దాదాపు 25వేల కళ్లద్దాలను రోగులకు అందజేశారని అలాగే 3600 మందికి కంటి శస్త్ర చికిత్సలను విశాఖలోని శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్ కాకినాడలోని సాయికిరణ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆప్తమాలజీ సహకారంతో నిర్వహించారని తెలిపారు.

## మత్తుకు బానిసలై జీవితాన్ని పాడుచేసుకోవద్దు

జగదాంబ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



యువత, విద్యార్థులు మత్తుకు బానిసై భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దని విద్యార్థులు యువత మత్తుకు బానిసై బంగారు భవిష్యత్‌ను పాడు చేసుకుంటున్నారని చెడు మార్గంలో నడిస్తే జీవితం నాశనం అవుతుంని రామశరణ్య హాస్పిటల్, శ్రీకృష్ణా చైల్డ్‌కేర్ సెంటర్ ఎండి.డాక్టర్ ఆర్.అచ్చుంనాయుడు, సింహాద్రి టిఎంటి డైరెక్టర్ వి.వి.కృష్ణారావు పేర్కొన్నారు. హిమ హ్యూమానిటేరియన్ అసోసియేసన్, అనిట్స్ కాలేజ్ ఇసిఇ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఆర్‌కెబీచ్ కాళీమాత గుడి వద్ద'యాంటి డ్రగ్స్ డ్రైవ్' అంశంపై జరిగిన సదస్సులో ఆయన ప్రసంగించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటుపడితే వారి ఉజ్వల భవిష్యత్‌తో పాటు ఆరోగ్యవంతమైన సమాజనిర్మాణానికి అవరోధం కలుగుతుందన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న అనిట్స్ కాలేజ్ ప్రిని ్సపాల్ ప్రొ కల్వశ్రీ రామకృష్ణా మాట్లాడుతూ మద్యం, మత్తుకు దూరంగా చదువుపై దృష్టిసారించాలన్నారు 'హిమ'ఫౌండర్ టివిడి దాస్ అధ్యక్షతలో జరిగినీ కార్యక్రమంలో జివిఎంసి సిఎంఒ డాక్టర్ కెఎస్‌ఎల్‌జి శాస్త్రి, సీనియర్ న్యాయవాది, ఆవర్‌వికె నాయుడు, ప్రొఫెసర్ వి.రాజ్యలక్ష్మి, ప్రొ.మన్మథరావు, జి.వి.హరి, హిమ చైర్మన్ బిఎన్ మూర్తి, కె.ఎ.వెంకటేశ్వరరావు,భూతం భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాలకు వ్యతిరేక పోస్టర్లతో ఆర్కేబీచ్ కాళీమాత టెంపుల్ నుంచి వైఎంసిఎ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ ఎస్ఐ అల్లిపిల్లి, అప్పారావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ర్యాలీకి ఎటువంటి సమస్యలు లేకుండా ట్రాఫిక్‌ను పోలీస్‌లు క్రమబద్దీకరించి సహకరించారు.

## వాలంటైన్స్ డే షాపింగ్ వేదిక

విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

తమ వాలంటైన్స్ డే స్టోర్ తో మీ ప్రేమను వ్యక్తీకరించడానికి అమోజన్.ఇన్ ఉత్తేజభరితమైన అవకాశాన్ని తెచ్చింది. చాకొలెట్స్ తాజా పూలు, బహుమతి సెట్స్, ఎలక్ట్రానిక్స్, హోమ్ డెకార్, కిచెన్ ఉపకరణాలు ఫ్యాషన్, సౌందర్య అవసరాలు, పెద్ద ఉపకరణాలు యాక్సరీస్, స్మారట్ ్ట ఫోన్ ్స అమెజాన్ పరికరాలు, ఇంకా ఎన్నో శ్రేణులను ప్రతే ్యక ంగా రూపొందించిన ఉత ్తత్తులుపై కస్టమర్స్ అమెజాన్.ఇన్ పై ఉత్తేజ భరితమైన ఆఫర్స్, డీల్స్‌ను ఫిబ్రవరి 14 వరకు ఆనందించవచ్చు, మీరు ప్రేమించిన వారితో ప్రేమను సంబరం చేసుకోండి, తమ బహుమతి అవసరాలు అన్నింటి కోసం ఏకైక వేదికగా నిలిచిన అమేజాన్ వారి అవసరాలను తీర్చండి కస్టమర్స్ క్యాడ్ బరీ వ్యాన్ హ్యూసేన, గివా, జేయా బై కుందన, దహోల్ ట్రూత్, బాంబే షేవింగ్ కంపెనీ, ఓలే, హెర్బల్ ఎసన్స్ ఓపెన్ సీక్రిట్స్, జనస్య, ప్యూమా, గో కలర్స్ క్లోవియా, గ్లోబల్ దేశీ సహాపలు బ్రాండ్స్ కోసం కస్టమర్స్ షాపింగ్ చేయవచ్చు ఆమోజాన్ షాపింగ్ యాప్ పై అలెక్సాను ఉపయోగించి వాలంటైన్స్ డే స్టోర్‌ను పొందడానికి కస్టమర్స్ తమ వాయిస్ ను కూడా ఉపయోగించవచ్చు. మరింకా ఎన్నో వాటిని చూడవచ్చు, ఈ లైవ్ స్ట్రీమ్స్ సిమ్రాన్ బలార్, చింకీ మింకీ, సురభి, రాఠోర్ కరన్ ధింగ్రా ఫిజా ఖాన్ సహా ప్రసిద్ద చెందిన కంటెంట్ తయారీ దారులను చూపిస్తాయి. ఆఖరి నిమిషంలో కలిగే సమస్యలు నివారించడానికి వారి సలహాలు ఉపాయాలు తెలియజేస్తాయి. తయారీదారులను వీక్షించవచ్చు వారితో చాట్ చేయవచ్చు డ్రెస్సింగ్ బహుమతులపై వారి సిఫారసులను ఇక్కడ లైవ్ షాపింగ్ చేయవచ్చు.

## అత్యంత వైభవంగా గోవిందనామ స్మరణల మధ్య శ్రీనివాసకళ్యాణం



జగదాంబ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

గోవిందనామ స్మరణల మధ్య శ్రీనివాస కళ్యాణంను ప్రముఖ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో లోకకళ్యాణార్థం సీతమ్మధార టిపిటి ద్రవిడ సంక్షేమ సంఘం సభ్యుడు, గాయకుడు శృతిలయ ప్రభాకర్ ఆధ్వర్యంలో శ్రీలలిత నూకల కామేశ్వరి కళ్యాణమండపంలో శ్రీ శ్రీనివాస కళ్యాణంను కన్నుల పండువగా నిర్వహించారు. శ్రీరంగనాధాచార్యులు, శ్రీసుబ్రహ్మణ్యాచార్యులు వారి నిర్వహణలో జరిగిన స్వామి వారి కళ్యాణంలో పలువురు దంపతులు పాల్గొన్నారు. తొలుత రపముఖసంగీత దర్శకుడు ఉదయ్‌కుమార్ సారధ్యంలో ప్రారంభమైన అన్నమయ్య సంకీర్తన వైభవం ప్రత్యేకంగా నిలిచింది. కొణతాల వెంకటసురేష్‌పాడిన మేలుకో సింగరాయ, శృతిలయ ప్రభాకర్ పాడిన అంతయునీవే, మెలోడి సత్యనారాయణ పాడిన ఎ పురాణంలో ఇతికినా, సత్యశ్రీ పాడిన కట్టిదురా వైకుంఠం, కడలి వీరాస్వామి పాడిన అదివో అల్లదివో గీతాలు భక్తులను అలరించాయి. వీరితో పాటు భూమిక, ధరణి, సంతోషి, నాగలక్ష్మి, లయ, ఎన్.రాజేశ్వరి, కృష్ణంరాజు, మేఘనలు పాడిన హరిసంకీర్తనలకు భక్తులు పరవశించారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ శ్రీనివాసుడి కళ్యాణంలో గల మధుర ఘట్టాలను తన వ్యాఖ్యానంతో ఆవిష్కరించారు. దీనిలో భాగంగా హెచ్‌బి కాలనీ వద్ద గల శ్రీత్రిమూర్తిక వెంకటేశ్వరస్వామి దేవాలయం నుంచి స్వామి వారి తిరువీధి మహోత్సవ ఊరేగింపులో లలితాదేవి కోలాటం, శ్రీగౌరీసాయి కోలాటం, నవచైతన్య కళామండలి తదితర బృందాలు గోవిందనామస్మరణలతో స్వామివారి కళ్యాణ వేదిక వరకు సాగింది. హరినాధ్ బృందం ప్రదర్శించిన శ్రీనివాస కళ్యాణం నృత్యరూపకం విశేషంగా ఆకట్టుకుంది. కళ్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులకు శేష వస్త్రాలు, ర్పసాదాలు, స్వామి వారి చిత్రపటాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెంచూరియన్ యూనివర్శిటి ఉపకులపతి డాక్టర్ జిఎస్ఎన్ రాజు, రైటర్స్ అకాడమి, రైటర్స్ అకాడమి అధ్యక్షులు వి.వి.రమణమూర్తి, కళ్యాణోత్సవ కమిటీ సభ్యులు కొణతాల రాజు, సిహెచ్‌వి సత్యనారాయణ, టిటిడి ధర్మ ప్రచార పరిషత్ అధ్యక్షుడు ఎస్‌కె చంద్రమౌళీశ్వర శర్మ, చింతలపూడిచిట్టిబాబు, చెన్నా తిరుమలరావు, ఎమ్మెలస్ మాధవ్, మేడా మస్తాన్‌రెడ్డి, ఆర్.యాదకుమార్, జిఎంఆర్ నెహ్రూ, కందర్పరాధ, ఎం.త్రినాధరావులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

## రాష్ట్రంలో 3520 కోట్లతో 9 ఫిషింగ్ హార్బర్లు

7వ పేజీ తరువాయి

ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఆర్బీకేల్లో ఇంటర్న్ షిప్ కల్పించనున్నారని నెల నుంచి ఐదు నెల నుంచి ఐదు నెలల పాటు వీటి కేంద్రంగానే పాఠాలు నేర్పించనున్నారని నెల నుంచి ఐదు నెలల పాటు వీటి కేంద్రంగానే పాఠశాలు చేర్పించనున్నట్టు తెలిపారు.

### వ్యవసాయ స్టార్ట్ అప్స్‌ను పెద్దఎత్తున ప్రోత్సహించాలి

దేశంలో వ్యవసాయ స్టార్ట్ అప్స్‌ను పెద్దఎత్తున ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని విజయసాయిరెడ్డి అభిప్రాయపడ్డారు. వ్యవసాయ క్షేత్రంలతో మట్టి పరీక్షలు నిర్వహించడం నుంచి పంటను మార్కెటింగ్ చేసేవరకు ప్రయోగాలు, ఉపాధి, వ్యాపారాలకు అనేక అవకాశాలు ఉన్నాయని తెలిపారు. వ్యవసాయ రంగానికి సంబంధించి అనేక సమస్యలు స్టార్ట్ అప్స్‌ను ప్రోత్సహించడం ద్వారా పరిష్కారం కాగలవని అన్నారు.

### ఏపి కొత్త గవర్నర్‌కు అభినందనలు

ఏపీ కొత్త గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు అభిందనలు తెలియజేస్తున్నానని, ఆయన విశేష అనుభవం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రజలకు ఎంతగానో సహాయపడుతుందని విజయసాయిరెడ్డి తెలిపారు. ఆయన పదవీకాలం విజయవంతంగా సాగాలని కోరుకుంటున్నానని ఆయన అన్నారు.

## రక్తదానం ప్రాణదానం

### డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

మాడుగుల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మార్చి నెల 12వ తేదిన నిర్వహించనున్న రక్తదాన శిబిరం పోస్టర్‌ను ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ఆదివారం తారువలోని క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చేపడుతున్న సేవలను మంత్రి ప్రశంసించిన మంత్రి ప్రతీ ఒక్కరు రక్తదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ గొంప వెంకట్రావు, మాస్టర్ సూర్రెడ్డి బాబూరావు, ట్రస్ట్ వైస్ చైర్మన్ సింగంపల్లి అర్జున్, సభ్యులు బొబ్బిలి సన్యాసిరావు, వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆయన రూటే సపరేటు

7వ పేజీ తరువాయి




పట్టుబడిన కారులో షికారు చేసినట్టు వచ్చిన ఆరోపణలపై మాత్రం ఉన్నతాధికారులు సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. అసలు గంజాయి కేసులో స్వాధీనం చేసుకున్న కారులో అనకాపల్లి డిఎస్పీ సునీల్ కుటుంబంతో షికార్లు చేయడం మరో కేసులోని వాహనం నెంబర్‌ను షికారు చేసిన కారుకు ఉపయోగించారని వెల్లువెత్తుతున్న ఆరోపణల్లో వాస్తం ఎంత ఉందని ఉన్నతాధికారులు ఇప్పటికే విచారణ జరుపుతున్నట్లు తెలుస్తుంది. దీనిపై అనకాపల్లి ఎస్పీ గౌతమి శాలిని ప్రభాతవార్త వివరణ అడిగేందుకు ఫోన్లో ప్రయత్నించగా స్పందించలేదు.

### తీగ లాగండి... డొంక కదులుతుంది...

గంజాయి కేసులో దొరికిన షిఫ్ట డిజైర్ ఏపీ 31 బీఎన్ 1116 నెంబర్ గల కారులో డిఎస్పీ సునీల్ షికార్లు చేయడం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అదే విధంగా కొన్ని రోజుల క్రితం విశాఖ బీచ్ రోడ్లో ఓ బైకును ఢీకొని పరారైనట్లు తెలుస్తుంది. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే అనకాపల్లి డిఎస్పీ సునీల్‌పై అన్నీ ఇన్నీ ఆరోపణలు కావు. తీగ లాగితే డొంక కదులుతుందని, పూర్తిస్థాయిలో విచారణ జరిపితే అయ్యగారి వ్యవహారం బయట పడుతుందనే అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. ఓ వైపు సివిల్ సెటిల్‌మెంట్స్ మరోవైపు సిఐలకు, ఎస్సైలకు పెట్టి ఇండెంట్స్, అక్రమ కేసులు బనాయిస్తానంటూ బెదిరింపులు తదితర ఆరోపణలపై డీజీపీ విచారణ జరిపితే అన్నీ బయటకు వస్తాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

## విద్యారంగంలో స్ఫూర్తిగా నిలుస్తున్న ఎస్ఎఫ్ఎస్ స్కూల్

### ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త




క్రమశిక్షణతో కూడిన ఉత్తమ విద్యను అందిస్తూ ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థాయికి వెళ్ళేందుకు దోహదపడుతున్న ఎస్ఎఫ్ఎస్ స్కూల్ యాజమాన్యం స్ఫూర్తిగా నిలిచిందని ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి పేర్కొన్నారు. ఇక్కడ విద్యతో పాటు ఇతర అంశాలలో కూడా అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తూ జాతీయ స్థాయిలో పలు అవార్డులను సాధిస్తున్నారని కొనియాడారు. ఆదివారం సాయంత్రం స్కూల్ ప్రాంగణంలో పాల్గొని మాట్లాడుతూ విశాఖలో సుహృద్భావ వాతావరణంలో ఇంత చక్కటి స్కూలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇక్కడ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలోనూ సంస్కృతి కార్యక్రమాలలోనూ ప్రతిభను కనబరుస్తూ ఒక ప్రత్యేకతను చాటుకుంటున్నారని కొనియాడారు. స్కూల్ ప్రిన్సిపల్ రెవరెండ్ మనోజ్ మాట్లాడుతూ తమ స్కూలు విద్యార్థులు ఏ రంగంలో అయినా ముందుకు దూసుకుకోగల సత్తా ఉన్న వాళ్ళని కొనియాడారు. అన్ని అంశాలలో ఇక్కడ విద్యార్థులకు చాలా అవగాహన ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సినీ నటుడు ప్రశ్నకుమార్, లు పాల్గొని క్రమశిక్షణతో కూడిన విద్యాను ఆందిస్తూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిధుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

## గ్రామాల్లో సమస్యలుంటే పోలీసులు తెలపండి

### అడిషనల్ ఎస్ఐ ఎం.ఎస్.కె.రాజు



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

గ్రామాల్లో సమస్యలుంటే పోలీసులకు నేరుగా తెలుపవచ్చునని రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పోలీస్‌స్టేషన్ అడిషనల్ ఎస్ఐ యం.యస్.రాజు గిరిజనులకు సూచించారు. ఆదివారం జెడ్డంగి వారపుసంతలో పోలీసులు తనిఖీలను నిర్వహించారు. గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు, సారా, గంజాయి, పంటలను తక్కువ ధరకు కొనుగోలు, తూకాలు మోసాలు చేస్తే తెలియజేయవచ్చునని అన్నారు. అపరిచిత వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే తెలుపాలని గిరిజనులను కోరారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ ఎస్ఐ యం.యస్.కె.రాజు, కానిస్టేబుల్ రామకృష్ణ, ఎపిఎస్‌పి పోలీసులు పాల్గొన్నారు.

## టికెట్ భాగ్యలక్ష్మికేనా?.. ఈశ్వరి టిడిపి అభ్యర్థి అయితే..?

### శుభకార్యంలో వైసిపి, టిడిపి నేతల మధ్య ఆసక్తికర రాజకీయ చర్చ

కొయ్యూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



చెట్టుకాడ. పుట్టకాడ, పొలంగట్టుకాడ.. ఎక్కడ చూసినా, ఏ నలుగురు కలిసినా తప్పదు రాజకీయచర్చ. కాదేదీ అనర్హం రాజకీయచర్చకు అన్నట్టుగా ఓ శుభకార్యంలో కలుసుకున్న నియోజకవర్గంలోని గుర్తింపు ఉన్న వైసిపి, టిడిపినేతల మధ్య చోటుచేసుకున్న రాజకీయచర్చ ఆసక్తిని రేకెత్తించింది. ఆదివారం మండలంలోని మర్రివాడలో ఉపాధ్యాయుడు సడ్డా వెంకటేశ్వర్లు కుమారుడు హరికేశవ వివాహ శుభకార్యానికి విచ్చేసిన టిడిపినేత, జిసిసి మాజీచైర్మన్ ఎంవివిప్రసాద్, వైసిపినేత,చింతపల్లి జెడ్పీటిసి పోతురాజు బాలయ్య, వైసిపిసర్పంచుల మండలఫోరం అధ్యక్షుడు రేగటిముసిలినాయుడు, వైసిపిచీడిపాలెం సర్పంచ్ నత్తూరుసోమన్నదొర, వైసిపినేత పొత్తూరుతాతారావు, టిడిపికిచెందిన ఎఎంసి మాజీడైరెక్టర్ శ్రీరాములు, సురబోయినచిన్ని మరికొంతమంది కలిసి భోజనాల అనంతరం ఇష్టాగోష్టిగా తాజారాజకీయాలపై కాసేపు ముచ్చటించారు. ఈసారి ఎన్నికల్లో వైసిపినుండి మరలా ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మికి టికెట్ వస్తుందా?అని ఒకరు సందేహం వ్యక్తంచేయగా, తప్పకుండా వస్తుందంటూ జెడ్పీటిసి పోతురాజుబాలయ్య అభిప్రాయం వ్యక్తంచేయగా, సిట్టింగ్‌లకు ఇవ్వకపోవచ్చునేమో? రంటూ మరొకరు అనుమానం వ్యక్తంచేసారు. ఇక టిడిపి అభ్యర్థి మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరే అయితే వైసిపి గెలుపు సునాయాసమేనంటూ టిడిపినేత ఒకరు అభిప్రాయ పడగా, దానికి కొందరు వైసిపినేతలు ఏకీభవించగా, అక్కడేఉన్న కొంతమంది విస్మయం వ్యక్తం చేయడం కనిపించింది. మొత్తంమీద శుభకార్యంలో రాజకీయం ఆసక్తిగా మారింది.



## నేడు స్పందన కార్యక్రమం నిర్వహణ

విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ పి.రాజాబాబు ఈనెల 13వ తేదీ ఉదయం 11 గంటల నుంచి 1.00 గంట వరకు స్పందన కార్యక్రమం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని ప్రజలకు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. కావున నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని తెలిపారు.

## రహదారి భద్రతపై గీతం దంత వైద్య విద్యార్థుల ర్యాలీ

రుషికొండ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

రహదారి ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించడంతో పాటు శిరస్త్రాణం ధరించడం కండిషన్ లో ఉన్న వాహనాలను నడపడం అత్యవసరమని తెలియజెబుతూ గీతం దంత వైద్య కళాశాల మరియు ఆసుపత్రి వైద్య విద్యారు ్ధల ఆదివారం బీచ్ రోడ్డులో అవగాహన ర్యాలీని నిర్వహించారు. గీతం దంత కళాశాల వైద్యులు సిబ్బంది, జాతీయ సేవా విభాగం (ఎన్ఎస్ఎస్) వలంటీర్లు పెద ్ద ఎత్తున పాల్గొని స్థానిక ఆర్ కె బీచ్ నుంచి వైఎమ్‌సిఎ వరకు ఈ ర్యాలీని నిర్వహించారు. రహదారి భద్రతను తెలిపే బోర్డులను ప్రదర్శించడంతో పాటు వీధి నాటిక ద్వారా రహదారి ప్రమాదాలపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో గీతం దంత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీతారామరాజు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శశిధర్, విభాగం అధిపతి డాక్టర్ సత్య భూషణరావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన మద్యపాన నిషేధం హామీ ఏమైంది

### - మనుషుల ప్రాణాలు కంటే మద్యంపై ఆదాయమే ముఖ్యం

### -మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ

అనకాపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



రాష్ట్రంలో ఏరులై పారుతున్న కల్తీ మద్యానికి ముఖ్యమంత్రి బ్రాండ్ అంబాసిడర్ అని మాజీ శాసన సభ్యులు నియోజకవర్గం ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన మద్యపాన నిషేదం హామీ ఏమైందని ప్రశ్నించారు. వైకాపా ప్రభుత్వానికి మనుషుల ప్రాణాలు కన్నా మద్యంపై ఆదాయమే ముఖ్యం అని అన్నారు. అనకాపల్లి పట్టణం జీవీఎంసీ 84వ వార్డు కొండ కొప్పాక గ్రామంలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ పాల్గొన్నారు. కల్తీ మద్యాన్ని ప్రోత్సహిస్తున్నారని అన్నారు. కల్తీ మాద్యాన్ని అరికట్టాల్సిన ప్రభుత్వమే కల్తీ మద్యాన్ని ప్రోత్సహిస్తున్నారని అన్నారు కల్తీ మద్యం త్రాగి చనిపోయిన ప్రతిఒక్క చావుకు కారణం నేటి ప్రభుత్వం అని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విచిత్ర బ్రాండ్లు ను జగన్‌రెడ్డి కుటుంబ సభ్యులే తయారు చేస్తున్నారని అన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే కల్తీ మద్యంపై ఉక్కుపాదం మోపుతామని అన్నారు. ఈకార్యక్రమంలో మాధశెట్టి నీలబాబు, కొప్పాక బాబురావు, మిర్తిపాటి గోపాలరావు మురళీ, గిరి, 84వ వార్డు టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వాడచీపురుపల్లిలో రాష్ట్రస్థాయి 13వ కరాటే పోటీలు



పరవాడ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

విద్యార్థుల్లో చిన్నతనం నుండే ఆటలో ప్రావీణ్యత ఉండాలని మాజీ మంత్రి తెలుగుదేశం నాయకులు బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. రామచంద్రమ్మవారి పండుగ సందర్భంగా వాడచీపురుపల్లిలో ఆదివారం రాష్ట్ర స్థాయి 13వ కరాటే పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలను మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి ఛైర్‌మేన్, మాజి ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు, ఉత్సవ కమిటీ సభ్యులు, మాజీ ఎంపిపి మాదంశెట్టి నీలబాబు, మండల తెలుగుదేశం పార్టీ అద్యక్షులు వియ్యపు చిన్నా, నాయకులు కూండ్రపు మధు, తెలుగుదేశం మండల మహిళ అద్యక్షులు వరలక్ష్మి, పలవురు నాయకులు, కార్యకర్తలు కరాటే శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన రామచంద్రమ్మవారి ఉత్సవాలు

### సుందరంగా తయారైన వాడచీపురుపల్లి

పరవాడ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



వాడచీపురుపల్లి గ్రామ ఇలవేల్పు రామచంద్రమ్మ వారి పండుగ సంభరాలు ఆదివారం నుండి ప్రారంభం అయ్యాయి. ఈ సందర్బంగా ఉత్సవకమిటి ఛైర్‌మేన్ మాజి ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు ఆదివారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతు 3 రోజుల పాటు నిర్వహించే రామచంద్రమ్మ వారి పండుగ మంగళవారం అమ్మవారి ఆలయంలో భక్తులు దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పండుగ ముగింపు కానుందని అన్నారు. వాడచీపురుపల్లి గ్రామంలో రాజకీయాలు అతీతంగా రామచంద్రమ్మవారి ఉత్సవాలు ప్రతి ఏడాది నిర్వహించె విధంగానే ఈ ఏడాది కూడా నిర్వహిస్తున్నామన్నారు.ఇప్పటికే వాడచీపురుపల్లి గ్రామం అంతటా సుందరంగా తయారు కాగా పలు వీధుల్లో ప్రత్యేకంగా విద్యుత్ దీప అలంకరణలు చేసామని తెలిపారు. ఆదివారం, సోమవారం, మంగళవారం గ్రామంలో పలుచోట్ల ప్రత్యేక సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారని అన్నారు. అమ్మవారి ఆలయం వద్ద గ్రామ కమిటి సభ్యుల ఆద్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. రామచంద్రమ్మ వారి పండుగ నిర్వాహణకు అందరు సహకరించాలని కోరుతున్నామని ఉత్సవ కమిటీ ఛైర్‌మేన్ మాసవరపు అప్పలనాయుడు అన్నారు.

## ప్లాటినమ్ లవ్ బ్యాండ్‌లతో వాలెంటైన్స్ జరుపుకోండి

విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

వాలెంటైన్స్ డేతో ప్రేమ నెలలోకి ప్రవేశిస్తున్నప్పుడు మీరు పంచే ప్రేమను జరుపుకోవడానికి ఆదరించడానికి స్మరించుకోవడానికి ఇది సంవత్సరంలోనే అత్యంత సరైన సమయం ఒకరికొకరు పరిపూర్ణతను కనుగొనడానికి అటువంటి అంతుచిక్కని పరిపూర్ణ వ్యక్తిని కనుగొనే ప్రయాణపు హద్దులను దాటేదే ప్రేమ పరస్పర గౌరవం సాంగత్యం ప్రగతిశీల విలువల ద్వారా నిర్వహించబడిన ఈ ప్రేమను జరుపుకోవడానకి ప్లాటినం మాత్రమే క్లిష్టపరిస్థితలనుంచి తట్టుకునే స్థితిస్థాపకంగా ఉండే లోహం మాత్రమే దాని సూక్ష్మమైన మెరుపు, రూపానిన ఆకారాన్ని సంవత్సరాల తరబడి నిలుపుకునే ఏకైక సామర్థ్యంతో సరిపోతుంది. ఈ వాలెంటైన్స్ డే మీరు మీ అరుదైన ప్రేమ తెలపడానికి గుర్తు కోసం వెతుకుతున్నప్పుడు పిజిఐ ప్లాటినం డేస్ ఆఫ్ లవ్ ద్వారా అద్భుతంగా రూపొందించబడిన ప్లాటినం లవ్ బ్యార్‌ల శ్రేణి నుంచి దానిని ఎంచుకోండి అదు ్భతమైన తెల్లని లోహం అయిన ప్లాటినం మెటల్ ఆఫ్ లవ్‌గా ప్రసిద్ధి చెందింది. ఎక్కవ నవ్వు అనేది కన్నీళ్లపై విజయం సాధిస్తుంది. పరస్పర గౌరవం పురాతన సామాజిక నిబంధనలను అధిగమిస్తుంది. స్నేహ సంబంధానికి పునాదిని ఏర్పరుస్తుంది. ప్రేమ బ్యాండ్లపై మృదువుగా వేళ్లానుకునే ఆ ప్రత్యేక వ్యక్తి వేళ్ల పై మరొకరు ఎంతో జాగ్రత్తగా ఉంచిన ప్రేమ బ్యాండ్లుపై మృదువుగా వేళ్లానుకునే ఆ ప్రత్యేక వ్యక్తి వేళ్ల మీ ప్రతి మృదువైన స్పర్శతో మీరు చేయగలిగినదంతా ఆదరించడానికి, ప్రోత్సహించడానికి ఆదరించడానికి ఎల్లప్పుడూ ప్రేమ యొక్క వాగ్దానం ఉంటుంది.

## గ్రామంలో ప్రజలకు సేవలందిద్దాం

### వైకాపా నేత అయినంపూడి మణిరాజు

నక్కపల్లి, ఫిబ్రవరి 12,ప్రభాతవార్త



గ్రామంలో ఉన్న నిరుపేదలందరికీ సంవత్సర ంన్నర కాలంలో అందుబాటులో ఉంటూ, సేవలందించే విషయంలో ప్రతీ ఒక్కరం కృతనిశ్చయంగా పనిచేయాలని డిసిఎంఎస్ మాజీ ఉపాధ్యక్షులు, వైకాపా జిల్లా నాయకులు అయినంపూడి మణిరాజు పిలుపునిచ్చారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, గ్రామ వాలంటీర్లతో ఆదివారం మండలంలోని వేంపాడు సచివాలయంలో సమావేశమ య్యారు. ఈ సమావేశంలో అయినంపూడి మణిరాజు మాట్లాడుతూ, 2024 సంవత్సరంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని రెండవ సారి ఎన్నుకోవాల్సిన అవసరం ప్రతీ ఒక్కరిపైన ఉందని అన్నారు. ఆ నేపథ్యంలో జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్కరికీ చేరే విధంగా విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. పేదలు సంతోషంగా ఉన్నారంటే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల వల్లేనని అన్నారు. సచివాలయ కన్వీనర్లుగా, గృహసారధులుగా ఎంపికైన ప్రతీ ఒక్కరూ పార్టీకి, ప్రభుతా ్వనికి పేరొచ్చే విధంగా కృషిచేయాలన్నారు. ఎంపికైన సచివాలయ కన్వీనర్లను మణిరాజు సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏడిద నూకరత్నం, వైకాపా సచివాలయ కన్వీనర్లు అయినంపూడి సురేష్‌రాజు, మొల్లి శ్రీనులతో పాటు పాముగణేష్, ఏడిద సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.

## ముత్యాల శ్రీనివాస్ సేవలు మరవలేనివి : జడ్పిటిసి రంగారెడ్డి



వి.ఆర్.పురం, ఫిబ్రవరి 12,ప్రభాతవార్త

వి.ఆర్.పురం మండల తెలుగుదేశం పార్టీ మాజీ కార్యాదర్శి ముత్యాల శ్రీనివాస్ సేవలు ఎన్నటికి మరవలేనివని, జడ్పిటిసి సభ్యులు, టిడిపి సీనియర్ నాయకులు వాళ్ళ రంగారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వి.ఆర్.పురంలో శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి వేడుకలు జరిగాయి. శ్రీనివాస్ చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి సభ్యులు రంగారెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు ముత్యాల రామారావులు మాట్లాడారు. శ్రీనివాస్ మండలంలో టిడిపి పార్టీ అభివృద్ధి కోసం చేసిన సేవలను నాయకులు కొనియాడారు. శ్రీనివాస్ సేవలను పార్టీ ఎన్నటికి మరవ జాలదని పునర్ఘటించారు. ఈ కార్యక్రమంలో జీడిగుప్ప ఎంపిటిసి వాళ్ళ వెంకటేశ్వర రెడ్డి, టిడిపి మండల అధ్యక్ష, కార్యాదర్శులు ఆచంట శ్రీనివాసరావు, బురకా కన్నారావు, ఆ పార్టీ సీనియర్ నాయకులు బీరకా సూర్యప్రకాష్ రావు, మండల నాయకులు బురకా సారయ్య, బొర్రా నరేష్, ముత్యాల చంద్రశేఖర్ రావు, ముత్యాల సిద్దార్ధ (సిద్ధు), ముత్యాల బుజ్జి, బొర్రా నరసింహారావు, గొంది చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ నెలాఖరు వరకు పశువుల కట్టడి చేయాలి : సిపిఎం



వి.ఆర్.పురం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

ఏప్రిల్ నెలాఖరు వరకు పశువుల కట్టడి పకడ్బందిగా చేపట్టాలని సిపిఎం నాయకులు పాడి పశువు రైతులకు, పశువుల కాపర్లకు పిలుపు నిచ్చారు. ఆదివారం సిపిఎం నాయకుల బృందం శబరినది పరివాహంలోని మిర్చి తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు పంటలు పూర్తిగా చేతికి అందిరావటానికి మరో నెలరోజులు సమయం పడుతుందని, కాని ఇప్పుడే కొందరు పశువులను వదిలేస్తుండటంతో, చేతికి అందవచ్చిన తమ పంటలు పాడవుతున్నాయని వారు వాపోయారు. దీనిపై స్పందించిన సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ మాట్లాడారు. గతేడాది సంభవించిన గోదావరినది వరదల కారణంగా వి.ఆర్.పురం మండలంలోని రైతులు నెల రోజులపాటు ఆలశ్యంగా పంటసాగుచేశారని, అవి చేతికి అందటానికి మరో నెలరోజులు పడుతుందన్నారు. అంత వరకు ఎవరు తమ పశువులను నిర్లక్షంగా వదిలేయకుండా రైతులకు సహాకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నబాబు, రైతు సంఘం నాయకులు వద్లది రమేష్, పంకు సత్తిబాబు, చల్లా హజ్రత్, నాళ్ళారపు ప్రకాష్‌రావు, మిర్చి రైతులు తలగాని వెంకన్నబాబు, కదుపు రాము, బొర్రా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావనతో చేసే ఉచిత వైద్యసేవలు పరమపవిత్రం



తాటిచెట్లపాలెం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

అంకిత భావనతో సకాలంలో అందించే ఉచిత వైద్య సేవలు ఎంతో పరమ పవిత్రమైనవని ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ పూర్వ ప్రధానకార్యదర్శి ఎల్.వి.సుబ్రహ్మణ్యం అన్నారు. తాటిచెట్లపాలెంలోని మాస్టర్ ఇ.కె.సంస్కృతి సదన్ భవనంలో ఆదివారం సెవెన్ హిల్స్ హాస్పటల్స్ సౌజన్యంతో ది వరల్డ్ టీచర్ ట్రస్ట్ (జగద్గురుపీఠం) నిర్వహించిన 3వ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. జగద్గురుపీఠం వంటి ఆధ్యాత్మిక సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్లహించబడే ఉచిత వైద్య శిబిరాల కారణంగా రోగులకు వైద్యులపట్ల మరింత విశ్వాసం పెరుగుతుందని ఆయన అన్నారు. సామాన్యుల చెంతకువెళ్ళి సేవల నందిండం వలన వారికి వ్యయ ప్రయాసలు తగ్గుతాయన్నారు. భగవాన్ సత్యసాయిబాబా, మాస్టర్ ఇ.కె. సద్గురు శివానందమూర్తి, మాస్టర్ పార్వతీకుమార్ వంటి మహనీయులందించిన జీవన విధానం, జ్ఞానం వలన వేలాది మంది సంస్కరింపబడడం జరిగిందని ఎల్.వి. సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. సెవెన్ హిల్స్ హాస్పటల్ హృద్రోగ నిపుణులు డా.ఎం.ఎన్.రాజు మాట్లాడుతూ జగద్గురుపీఠం వంటి సంస్థల ప్రభావం, సమాజానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. వైద్య శిబిరంలో సేవలనందించిన డా.ఎం.ఎన్.రాజు, జనరల్ ఫిజీషియన్ డా.అఖిల్ భరద్వాజ్‌లను ఎల్.వి.సుబ్రహ్మణ్యం శాలువాలతో సన్మానించారు. జగద్గురుపీఠం డైరెక్టర్ ఆఫ్ సర్వీసెస్ చింతలపాటి సత్యదేవ్ మాట్లాడుతూ సంస్కృతి సదన్‌లో గత 27సం.గా మాస్టర్ పార్వతీకుమార్ మార్గదర్శకత్వంలో సామాజిక సేవలను అందిస్తున్నామన్నారు. సెవెన్ హిల్స్ మార్కెటింగ్ మేనేజర్ మింది లోకేశ్ మాట్లాడుతూ పరీక్షించిన రోగులకు ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన సేవల నందిస్తామన్నారు. వంద మందికి పైగా గుండెకు సంబంధిత ఇ.సి.జి, బీపీ, షుగర్ వంటి పలు రక్తపరీక్షలను చేసి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. వైద్య శిబిర నిర్వహణలో సంస్థ నిర్వాహక సభ్యురాలు బి.ఉషాసుజన్, దాట్లరాధ, గొల్లపూడి రవికుమార్, బి.వి.రమణరావు, కె.వి.రామకృష్ణ, బాలకృష్ణ తదితరులు పాల్గొని సహరించారు.

## గ్రామ శాఖ అధ్యక్షుడ్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అనిత



పాయకరావుపేట ఫిబ్రవరి 12వ ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ నామవరం గ్రామానికి చెందిన టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు గొర్ల లక్ష్మీనారాయణను టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఆదివారం ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఇటీవల నామవరం జాతీయ రహదారి పక్కన నుంచుని మాట్లాడుతుండగా లారీ టాంకర్ జాతీయ రహదారి పై ఐదు వ్యక్తులు ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా మరో ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయిన విషయం తెలిసిందే. ఈ గాయపడ్డ ముగ్గురిలో నామవరం గ్రామానికి చెందిన టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు గొర్ర లక్ష్మీనారాయణ ఉన్నారు. గాయంతో చికిత్స పొందిన అనంతరం తిరిగి ఇంటికి వచ్చిన లక్ష్మీనారాయణ మాజీ ఎమ్మెల్యే వంగలపూడి ఎంత పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. దేవుడి దయవల్ల ఎలాంటి ప్రాణాపాయం లేకుండా లక్ష్మీనారాయణ బయటపడ్డారని, ఆయనకు ధైర్యం చెప్పి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు సర్పంచ్ కురుందాసు శివ, టిడిపి నాయకులు చింతకాయల రాంబాబు వేములపూడి అప్పారావు మండల బీసీ సెల్ అధ్యక్షులు సూరిబాబు తదితరులు ఉన్నారు.


## కంపు కొడుతున్న డ్రైనేజీ చెత్త.. ఇబ్బంది పడుతున్న ప్రజలు



పాయకరావు పేట ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

పాయకరావుపేటలోని పలు వీధుల్లో డ్రైనేజీ చెత్త కంపు కొడుతుంది. పంచాయితీ పారిశుధ్య సిబ్బంది రోజు డ్రైనేజీలో చెత్త తీయవలసి ఉండగా, కొన్ని డ్రైనేజీలకు మాత్రమే ప్రతి రోజు చెత్త తీస్తున్నారు. మిగిలి డ్రైనేజీల్లో నాలుగు రోజులకు, వారం పది రోజులకు ఒక్కసారి మాత్రమే వచ్చి చెత్త బయటకు తీస్తున్నారు. అప్పటికే డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తతో డ్రైనేజీ కాలువ కంపు కొడుతుంది. డ్రైనేజీ కాలువ వెనుక వైపు నివాసం ఉంటున్న వాళ్లు ఈ కంపును భరించలేకపోతున్నామని కాగా అప్పుడప్పుడు పారిశుధ్య కార్మికులు చెత్త తీసినా ఏ రోజు తీసిన చెత్తను ఆరోజు తీసిన చెత్తబండిలో తీసుకు వెళ్ళవలసి ఉన్నప్పటికీ రెండు మూడు రోజులు చెత్త అలాగే వదిలేసి తరువాత తీసుకు వెళ్తున్నారు. ఈలోపు పందులు వచ్చి డ్రైనేజీ చెత్తను మరింత చెత్తగా తయారు చేస్తున్నాయి. దీంతో విపరీతమైన దుర్వాసన వెదజల్లుతుంది. ఈ చెత్త ద్వారా వచ్చే దోమల వల్ల ఆరోగ్యం పాడైపోయే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తక్షణం పారిశుద్ధ కార్మికులు డ్రైనేజీలో చెత్తను తీసిన మరుక్షణమే బళ్ళలో చెత్త తీసుకుపోయే విధంగా పంచాయితీ అధికారులు చర్య తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పంచాయితీ సిబ్బంది పట్టించుకోకపోవడం వల్లే పారిశుద్ధ కార్మికులు ఇలా చేస్తున్నారని పలువురి విమర్శిస్తున్నారు. లక్ష్మీ థియేటర్ వెనుక శనివారం తీసిన డ్రైనేజీ చెత్త ఇప్పటివరకు చెత్త బల్ల వాళ్ళు తీసుకు వెళ్ళలేదని దీంతో ఆ ప్రాంతంలో ఉన్న వాళ్ళు డ్రైనేజీ చెత్త కంపుతో ఇబ్బంది పడుతున్నారని డ్రైనేజీ చెత్త తీసిన ప్రతిసారి ఇదే సమస్య ఈ ప్రాంతంలో తలెత్తుతుందని ఇప్పటికైనా అధికారులు స్పందించి ఏ రోజు చెత్తను ఆరోజే తీయించి వేయాలని కోరుతున్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహనా కార్యక్రమం



ఎస్.రాయవరం. ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం కొనవానిపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు, మహిళ సంఘాల సభ్యులకు అవగా హనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎం.టి.రామ గోవిందు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానంలో నవధాన్యాలు పిఎమ్ డిఎస్ గురించి రైతులకి వివరిస్తూ తొలకరి వర్షాలకు ముందుగా దుక్కు దున్ని (పిఎమ్‌డిఎస్) 18 నుంచి 30 రకాల విత్తనాలు వేసుకుని వాటిని కలియదున్నడం వలన ప్రధాన పంటకి అధిక లాభాలు వస్తాయని తెలిపారు. ప్రాజెక్టు మేనేజర్ లచ్చన్న ఆదేశాల మేరకు గ్రామంలో మహిళా సంఘాల సభ్యులు, రైతులతో నవధాన్యాలు సాగు-నేలతల్లి బాగు అనే నినాదాలతో అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొన అప్పలరాజు, మామిడి నాగరాజు, ధార బోయిన లోవరాజు, కొర్ని బాబ్జి, కోన గురవాచార్యులు, రైతులు, గ్రామ యువత ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ 1 రాము, పి.ఆర్.పి నాగ గోవిందు, ఎల్ 3లు కాసులు, దుర్గా, నందిని, లావణ్య, అనురాధ, కనకారావు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన క్రియాశీల కార్యకర్తకు చెక్కు పంపిణీ

### జనసేన రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్





నక్కపల్లి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఎస్.రాయవరం మండలం భీమవరం గ్రామానికి చెందిన జనసేన క్రియాశీలక సభ్యుడు మడగల ప్రసాద్‌కు ప్రమాద బీమా పథకం కింద మంజూరైన రూ.30వేల చెక్కును జనసేన రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్, జనసేన యువనాయకులు గడ్డం చైతన్య చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శివదత్ గ్రామంలో నెలకొన్న పలు సమస్యలు గురించి గ్రామస్తులతో చర్చించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. 2024 ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ జనసేన పార్టీకి అండగా ఉండాలని పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఆయనతోపాటు లింగంపల్లి జ్యోతికుమార్, లింగంపల్లి ప్రసాద్, బాలకృష్ణ, పప్పల శివశంకర్, బీసెటి సతీష్, తాకాసి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం


అనారోగ్యంతో బాధపడుతున్న నక్కపల్లి మండలం జానకయ్యపేట గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త చాలాపాక చందర్రావుకి నక్కపల్లి మండలం జానకయ్యపేట గ్రామానికి చెందిన జనసేన నాయకులు కురందాసు అప్పలరాజు ఆధ్వర్యంలో జనసైనికులు అంతా సొంత నిధులు సేకరించి జనసేన రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అప్పలరాజు, డి.శ్రీనివాస్, పి.శివ, సిహెచ్ సతీష్, హేమ, తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## భావన ఋషి సంబరానికి ఘనంగా ఏర్పాట్లు

### ముస్తాబైన చుక్కల వాణి లక్ష్మీపురం







నక్కపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

మండలంలోని సీహెచ్.ఎల్.పురం గ్రామంలో సోమవారం ఉదయం భద్రావతి సమేత భావనారుషి స్వామి వారి కళ్యాణోత్సవం నిర్వహించేందుకు ఆదివారం నాటికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతీ ఏటా ఈ గ్రామంలో నిర్వహించే భావనారుషి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి అనేక మంది భక్తులు వస్తారు. ఈ గ్రామానికి చెందిన పద్మశాలీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజమహేంద్రవరానికి చెందిన ఆమంచి ఆంజనేయగురుస్వామి కళ్యాణోత్సవాన్ని జరిపిస్తారని నిర్వాహకులు చెప్పారు. ఈ సందర్భంగా గ్రామంలో స్వామివారి ఊరేగింపు, కోలాట ప్రదర్శనలు వుంటాయని తెలిపారు. రాత్రి 7గం.ల నుంచి శూలాల సంబరం జరుగుతుంది. ఈ సంవత్సరం 60శూలాలతో ఊరేగింపు జరుగుతుందని నిర్వాహకులు చెప్పారు.

## మండల టైలర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ సమావేశం



యలమంచిలి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ఆదివారం యలమంచిలి మండల టైలర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ సమావేశం పి.వి.కంప్లెక్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఉత్తరాంధ్ర టైలర్స్ ఐక్య వేదిక వ్యవస్థాపకులు అతికినిశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ టైలర్స్‌కు ఇంతవరకు గతంలో ఏ ప్రభుత్వం కూడా మేలు చేయలేదని, వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాతనే మా వృత్తికి గుర్తింపు వచ్చిందని, సంత్సరానికి రూ.10వేలు అందించి టైలర్స్‌ను ఆర్థికంగా ఆదుకుంటున్నారని అన్నారు. మండల అధ్యక్షులు వియ్యపు సత్యనారాయణ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఫిబ్రవరి 28, టైలర్స్ డే సందర్భంగా యలమంచిలిలో ఘనంగా వేడుకలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మళ్ల శ్రీనివాస్, పిల్లా శివ, డి.సూరిబాబు, శేశెట్టి శ్రీను, రైవాడ శంకరరావు, వద్దిపర్తి సత్తిబాబు, వేగి విజయ, గిడుతూరి అప్పారావు, గొట్టేడ గణపతి, కట్టా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


## వార్షిక సర్వసభ్య పెన్షనర్ల సమావేశం



యలమంచిలి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో రైల్వే స్టేషన్ ఎలక్ట్రికల్ ఆఫీసర్ దగ్గర రైల్వే విశ్రాంతి కార్మికుల సంక్షేమ సంఘం వార్షిక సర్వసభ్య పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్ల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా సంఘం అధ్యక్షుడు రమణారావు మాట్లాడుతూ మండల కార్యాలయంలో విజయవాడ నందు పెన్షనర్స్, ఫ్యామిలీ పెన్షనర్స్ సమస్యలు చాలా జాప్యం జరుగుతున్నాయని కాబట్టి సమస్యలను త్వరగా పరిష్కరించి ఆదుకోవాలని సంక్షేమం జరగడంలేదని కాబట్టి సభ్యులు, డివిజనల్ వారికి సమస్యలను తొందరగా పరిష్కరించాలని కోరుతున్నామని తెలిపారు. ప్రధానంగా పెన్షనర్స్ డిమాండ్ ఫిక్స్ మెడికల్ అలౌన్స్ పెంపు మూడు వేల రూపాయలు, మరణించిన వారి కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చులు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఇవ్వాలని పెన్షనర్స్‌కి తాత్కాలిక కాంప్లిమెంటరీ పాస్‌కి రిజర్వేషన్ సదుపాయం కల్పించవలెనని ఓల్డ్ ఏజ్ పెన్షన్ పెంపు 80సం.కు బదులు 65సం.లో ఇవ్వగలరని న్యూ పెన్షన్ ఎత్తివేసి పాత పెన్షన్ విధానం కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. అనంతరం రైల్వే పెన్షనర్స్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్‌గా కె.కాశీ విశ్వేశ్వరరావు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జీవీఎం సాగర్ వైస్ ప్రెసిడెంట్‌గా ఆర్.రాజారావు వైస్ ప్రెసిడెంట్‌గా కెఆర్‌వి కృష్ణారావు సెక్రెటరీగా ఆర్.రామ్మోహన్‌రావు ట్రెజరర్‌గా ఏ.నూకరాజు, సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. సమావేశానికి రైల్వే పెన్షనర్లు పాల్గొన్నారు.

## అధ్వానంగా గ్రామీణ రహదారులు



ఎటపాక ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

ఇంటింటికి సీపీఎం కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని కన్నాపురం గ్రామంలో పర్యటించిన సి.పి.ఎం. బృందానికి ప్రజలు తమ రహదారులు అలాగే గ్రామంలో ఉన్న సమస్యలు గురించి వివరించారు. గ్రామంలో ప్రజలు వ్యవసాయ పనులకు వివిధ అవసరాలకు వెళ్ళడానికి ఇది ఒక్కటే మార్గం అని, వర్షాకాలం వచ్చింది అంటే అసలు తిరగలేమని గ్రామస్తులు తమ గోడును వారి ముందు చెప్పుకున్నారు. అలాగే గత మే నెలలో ఇరపా వెంకన్న ఇల్లు అగ్ని ప్రమాదంలో కాలిపోయిందని అధికారులు వచ్చి వ్రాసుకొని వెళ్ళారు తప్ప ఇంత వరకు అగ్ని ప్రమాద బాధితులకు న్యాయం జరగలేదని అన్నారు. కన్నాపురం గిరిజన ప్రజల సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని లేదంటే ఆ ప్రజలను తీసుకు వచ్చి లక్ష్మీపురం సచివాలయం ముందు ధర్నా చేస్తామని సి.పి.ఎం. పార్టీ మండల కార్యదర్శి ఐ.వి. హెచ్చరించారు.

## సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు

చింతపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

మండలంలోని స్థానిక సెంటెన్స్ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఆదివారం మోషిన్ స్కూల్ హెల్త్ ఐ కేర్ ప్రాజెక్ట్ విశాఖ ఐ బ్యాంక్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజర్ సాయి కృష్ణ మాట్లాడుతూ 5 నుంచి 15 ఏళ్ల విద్యార్థులకు అంధత్వ నివారణ ధ్యేయంగా తమ సంస్థ పని చేస్తుందన్నారు. విద్యార్థులకు కంటి సమస్యలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత పాఠశాల యజమాన్యం, వైద్య సిబ్బంది తీసుకోవాలన్నారు. కంటి సమస్యలున్న విద్యార్థులకు అవసరమైన మందులు డ్రాప్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సూపర్వైజర్ ఆప్టోమెట్రిస్టు మౌనిక, ఇమ్రాన్, భవాని, ప్రిన్సిపల్ రేణు సిస్టర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## పేద యువకుడి వైద్యానికి ఫాబ్ వితరణ



భీమునిపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

భీమిలి కొంకివీధికి చెందిన చిలకా శ్యామల రావు అనే యువకుడికి వైద్య ఖర్చుల నిమిత్తం ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి వారు పదివేల రూపాయలు అందజేశారు. మానసిక అనారోగ్యంతో పాటు వినికిడి సమస్యతో బాధ పడుతున్న చిలకా శ్యామలరావుకు హియరింగ్ మెషీన్ పెట్టు కోడానికి అవసరమైన డబ్బులను ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి (ఫాబ్) ప్రతినిధులు సన్నీ కాళ్ళ, గోపి మారోజు, దేవానంద్, అశోక్ కట్టమూరి, శ్రీరామమూర్తి మొకర పాల్గొన్నారు.

## బిఆర్ తాళ్లవలసలో సీసీ రోడ్డుపైన అక్రమంగా బోరు తవ్వకం



పద్మనాభం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా, పద్మనాభం మండలం, బి.ఆర్.తాళ్లవలస పంచాయితీలో కొండపల్లి వారి వీధిలో ఒక వ్యక్తి ప్రభుత్వం నిర్మించిన సి.సి.రోడ్డుపైనే అక్రమంగా బోరు తవ్వకమును చేపట్టడం జరిగినది. దీనిపై గ్రామస్తులు గ్రామ సచివాలయ సెక్రెటరీకి, వీఆర్వోకు ఫిర్యాదు చేయుట జరిగిందని ఈ విధంగా సిసి రోడ్డుపై అక్రమంగా బోరు తవ్వడం వల్ల ఆ సిసి రోడ్డు గుండా వెళ్లే పాదాచార్లు, ద్విచక్ర వాహనదారులు చాలా ఇబ్బంది పడతారని నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అనుమతులు లేకుండా బోరు చేపట్టడం వలన రవాణా సదుపాయాలకు చాలా ఇబ్బంది పడుతున్నారని వాపోయారు. వెంటనే అధికారులు ఈ బోరును తొలగించి సర్వీసు రోడ్డును కాపాడాలని కోరుచున్నారు.

## గాయపడిన జనసైనికుడిని ఆదుకున్న జనసేన పార్టీ



భీమునిపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

జనసైనికుల కుటుంబాలకు భరోసా కల్పించేలా, ప్రమాదవశాత్తు గాయపడిన వారిని ఆదుకునేందుకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ప్రారంభించిన క్రియాశీల సభ్యత్వం ద్వారా భీమిలి నియోజకవర్గ పరిధిలో ప్రమాదవశాత్తు గాయపడిన జనసైనికుడు వెంపాడ అచ్చిరెడ్డికి హాస్పిటల్ ఖర్చులు నిమిత్తం రూ.42వేలు చెక్కు ద్వారా స్వయంగా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సంతకం చేసి పంపడం జరిగింది. ఆదివారం సాయంత్రం 4గం.కు, భీమిలి మండలం, మూలకుద్దు గ్రామం సచివాలయం వద్ద భీమిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి డా.సందీప్ పంచకర్ల చేతుల మీదుగా భీమిలి జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళల, క్రియాశీల వాలంటీర్స్ సమక్షంలో గాయపడిన వారికి ఈ డబ్బుని అందజేశారు. జనసేన పార్టీ మూడో విడత సభ్యత్వం కార్యక్రమం ఈ నెల 10వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరగనున్నాయి. జనసేన పార్టీ ఇస్తున్న భరోసాతో, పార్టీ సిద్ధాంతాలు నచ్చి భీమిలి నియోజకవర్గ పరిధిలో అనేకమంది ప్రజలు జనసేన పార్టీ సభ్యత్వాలు నమోదు చేసుకోడానికి ముందుకు వస్తున్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, శాఖర శ్రీనుబాబు, నాగోతి నాయుడు, పోతిన అనురాధ, శంకర్ రెడ్డి, రోహిత్ రెడ్డి, కొయ్య శ్రీనివాస్, గుడివాడ కిరణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి పోటీ పరీక్షల్లో సత్తా చాటిన గిరిజన అభ్యర్థులు



పాడేరు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్వహించిన పోటీ పరీక్షల్లో 9 మంది గిరిజన అభ్యర్థులు ప్రతిభను చాటారు. ఎస్ఎస్‌సి కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవెల్ టైర్ వన్ ఫలితాలను శనివారం స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ప్రకటించింది. ఐటిడిఏ ఆధ్వర్యంలో వేపగుంట వైటిసిలో 21వ సెంచరీ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ అందిస్తున్న శిక్షణను గిరిజన అభ్యర్థులు సద్వినియోగం చేసుకుంటున్నారు. సివిల్స్ పరీక్షలకు శిక్షణ పొందుతూ వివిధ పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు. ఇటీవల గ్రూప్ వన్ పోటీ పరీక్షల్లో 12 మంది మెయిన్స్‌కు అర్హత సాధించగా ఎస్ఎస్సి పరీక్షల్లో 9 మంది అభ్యర్థులు గ్రాడ్యుయేట్ లెవెల్ టైర్ వన్ పరీక్షల్లో విజయం సాధించి టైర్-2 పరీక్షకు అర్హత సాధించారు. కే.పృథ్వీరాజ్, బి.శ్రీహరి నాయుడు, ఏ.ఉమాసాయి, సిహెచ్.వెంకట చైతన్య, పి.జయరాం, ఎస్.కమల్ చంద్ర, కే.ప్రదీప్ కుమార్, ఎస్.శ్రీనివాస్, డి.నవ్య టైర్-2 పరీక్షకు అర్హత సాధించారు. ఐటీడీఏ పీవో ఆర్.గోపాలకృష్ణ అభ్యర్థులకు అభినందనలు తెలియజేశారు. పోటీ పరీక్షలు హాజరవుతున్న గిరిజన అభ్యర్థులను ప్రోత్సహిస్తామని పీవో చెప్పారు. 21 సెంచరీ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ అధినేత ధరణి మాట్లాడుతూ విద్యార్థులు పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని చెప్పారు.

## కాకినాడ ఆయిల్ ఫ్యాక్టరీ బాధిత కుటుంబానికి పరామర్శ

### కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వండి : మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు, ఫిబ్రవరి12,ప్రభాతవార్త

అరకు నియోజకవర్గం పెదబయలు మండలానికి చెందిన ఐదుగురు గిరిజనులు ఇటీవల కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం రాగంపేట సుబ్బన్న ఆయిల్ ఫ్యాక్టరీలో పర్రెడ పంచాయితీ లక్ష్మీపురం గ్రామంలో మరణించిన వారి కుటుంబసభ్యులకు తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పరామర్శించారు. అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని ఏదైతే నష్ట పరిహారం ప్రభుత్వం ప్రకటించారో వెంటనే బాధిత కుటుంబాల ఖాతాలో జమ చేయాలని భవిష్యతులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వైసిపి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఆయిల్ ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల అమాయక గిరిజనులు ప్రాణాలు కోల్పోయిన దుస్థితి నెలకొందని రాష్ట్ర ప్రభుత్వం మరణించిన వారి కుటుంబానికి ఆదుకోవాలని తక్షణమే బాధిత కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారం ఇచ్చి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వానికి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెచ్చంగి కొండయ్య, టీడిపి సీనియర్ నాయకులు తైసభు త్రినాథ్, మండల జనరల్ సెక్రటరీ పాంగి నాగేశ్వరరావు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు సీతగుంట ఎంపీటీసీ బొంజుబాబు, దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అరకు పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షుడు కూడ భూషణంరావు, అరకు అసెంబ్లీ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు సల్లంగి రవికుమార్, అరకు అసెంబ్లీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కర్జా అచ్చిబాబు, మండల మహిళా అధ్యక్షురాలు కిముడు మహేశ్వరీ, టీడిపి సీనియర్ నాయకులు కొర్రు కృష్ణరావు, టీడిపి యువ నాయకులు నాగేంద్ర టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ ఉమానీలకంఠేశ్వరస్వామి వార్షిక దివ్యకళ్యాణ మహోత్సవాలు



పాడేరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు శ్రీ ఉమానీలకంఠేశ్వరస్వామి వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవాలు ఈనెల ఫిబ్రవరి 16,17,18 ప్రచార పోస్టర్ని పాడేరు శాసన సభ్యులు శ్రీమోదకొండమ్మ, శ్రీ ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయకమిటీ చైర్‌పర్సన్ కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, డా.తమర్భనరసింగరావు దంపతులు, ఆలయ ప్రధాన అర్చకులు రామం పంతులు కొట్టగుల్లి సింహాచలం నాయుడు, కొట్టగుల్లి సుబ్బారావు, ఉప్పలవెంకటరత్నం, వర్తనాపిన్నయ్య డోరా, శివరాత్రి శ్రీనివాస్, వైస్ ఎం.పీ.పీ. గంగాపూజారి శివకుమార్, కొట్టగుల్లి రామారావు రమేష్ నాయుడు పాలసీ బాలన్న కొట్టగుల్లి పోతురాజు, కొండాజీ, చిట్టినాయుడు, తమర్భకొండబాబు, బోనంగి వెంకట రమణ, పాలసీ బాబురావు కొట్టగుల్లి సింహాచలం నాయుడు (పెద్ద), మహేష్, రవి, సాయి, వర్తన పద్మ, కిముడు వెంకటరత్నం రామానాయుడు, మహిళలు ఆధ్యాత్మిక సేవబృంద సభ్యులు పాల్గొన్నారు.

## గో రక్ష ట్రస్టుకు గో రక్ష సమావేశం



మాడుగుల ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

హిందువులంతా సర్వ దేవత మూర్తిగా కొలిచే గోమాత రోజురోజుకు వధింపబడుతున్న నేపథ్యంలో గోరక్షణకు యువత సిద్ధం కావాలని మాడుగుల గోరక్ష సమితి పిలుపునిచ్చింది. ఆదివారం మాడుగుల గోరక్ష సమితి ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో తొలి సమావేశాన్ని నిర్వహించారు. సమితి కన్వీనర్ ఎం.సతీష్ ఆధ్వర్యంలో పలువురు గోరక్షకులు సమావేశం మాడుగుల్లో గోశాల ఏర్పాటు తద్వారా గోవధ నిషేధం అమలు చేయడం, గోరక్ష ట్రస్ట్ ఏర్పాటు చేయడం అంటే వివిధ కార్యక్రమాలు చేపట్టేందుకు చర్చించారు. ఈ మేరకు గ్రామంలో గల యువత ఆధ్యాత్మిక వ్యక్తులు గో ప్రేమికులు ముందుకు వచ్చి గోరక్ష సమితిలో సభ్యులుగా చేరి గోవులను కాపాడుకోవాలని ఇందుకు తమ సహకారం అందించాలని సమావేశం కోరింది. మరోసారి సభ్యులు సమావేశమై తీసుకోవలసిన చర్యలు గురించి చర్చించి గోరక్ష కమిటీ గోరక్ష ట్రస్టు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

13-02Pg7exHMNWJQE:Layout 1 2/13/23 12:47 AM Page 1



# రాష్ట్రంలో 7.7 శాతం పెరిగిన పచ్చదనం

## ● అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాల వల్ల రాష్ట్రంలో పచ్చదనం పెరిగిందని అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. శాసనసభలో ఆదివారం ప్రశ్నోత్తరాల సమ యంలో హరిత వనాల విస్తీర్ణం పెంపుదలపై సభ్యులు కె.కిరణ్, మనోహర్‌రెడ్డి అడిగిన ప్రశ్నలకు జవాబిస్తూ తాము చేపట్టిన చర్యల కారణంగా ఈ ఏడేళ్లలో తెలంగాణలో 7.70 శాతం పచ్చదనం పెరిగిందన్నారు. అడవుల లోపల, వెలుపల హరిత హారం కార్యక్రమం కింద పెద్దఎత్తున మొక్కలను పెంచడానికి ఈ యేడాదిలో 19.29 కోట్ల నారు మొక్కలు, 2024లో 20.02 కోట్ల నారు మొక్కలను పెద్దఎత్తున పెంచాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అంతరించిపోతున్న అడవుల పునరుజ్జీవన కార్యకలాపాలను రాష్ట్రంలోని 6.7 లక్షల ఎకరాల విస్తీర్ణంలో పచ్చదనాన్ని పెంచడానికి పెద్దఎత్తున పనులు కూడా చేపట్టడం అవుతుందన్నారు. నాటిన మొక్కల పరిరక్షణ, మనుగడపై ప్రత్యేక శ్రద్ధ చూపడమైందన్నారు. నాటిన మొక్కల్లో 85 శాతం మనుడగలో ఉండేవిధంగా పటిష్టమైన చర్యలు తీసుకున్నామని వివరించారు. హరిత నిధి కింద 35 కోట్ల రూపాయలకు పైగా నిధులు సమకూరాయని వెల్లడించారు. ఇప్పటి వరకూ హరితహారం కార్యక్రమానికి 10,417 కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్లు చెప్పారు. పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల్లో మొక్కల పెంపకం కార్యక్రమాలను చేపట్టడానికి వాటి బడ్జెట్‌లలో 10 శాతం గ్రీన్ బడ్జెట్‌గా కేటాయించినట్లు వెల్లడించారు. నాటిన మొక్కలకు సక్రమంగా నీటిని అందించేలా చేసేందుకు ప్రతీ పంచాయతీకి ఒక ట్రాక్టర్‌ను సమకూర్చినట్లు చెప్పారు. మొక్కల పెంపకాన్ని సక్రమ పర్యవేక్షణ జరిగేలా చేసేందుకు జియో ట్యాగింగ్ ఆఫ్ ప్లాంటేషన్స్‌ను చేపట్టడమవుతున్నట్లు వివరించారు.

### కోతుల వల్ల 72,133 ఎకరాల్లో పంట నష్టం

రాష్ట్రంలో రైతులకు నష్టాన్ని కలిగిస్తున్న కోతుల బెడదను నియంత్రించేందుకు పలు చర్యలు తీసుకున్నట్లు సభ్యులు యాదగిరిరెడ్డి అడిగిన ప్రశ్నలకు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సమాధానమిస్తూ కోతుల బెడద వల్ల 72,133 ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. వీటి నియంత్రణకు పలు చర్యలు తీసున్నామని తెలిపారు. ఇందులో భాగంగా 148.51 లక్షల రూపాయల వ్యయంతో రెండేళ్ల క్రితం నిర్మల్ వద్ద కోతుల రక్షణ, పునరావాస కేంద్రాన్ని అటవీ శాఖ ఏర్పాటు చేసిందన్నారు. ప్రతీ కంపార్టుమెంట్‌లో 50 కోతుల చొప్పున 4 కంపార్టు మెంట్లలో ఒకేసారి 200 కోతులను ఉంచేలా ఇక్కడ సౌకర్యాలు ఉన్నాయని చెప్పారు. వ్యవసాయ, అటవీ శాఖ అధికారులతో కమిటీని ఏర్పాటు చేశామని, అన్ని జిల్లా కేంద్రాలకు విస్తరింపచేసి కోతుల సంతానోత్పత్తి తగ్గించేందుకు ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు.

# రాష్ట్రంలో గురుకులాలకు పెద్దపీట

## విద్యా శాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి



**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** తెలంగాణలో గురుకులాలకు తాము పెద్దపీట వేసినట్లు విద్యా శాఖ మంత్రి పి సబితాఇంద్రారెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఇప్పటివరకూ ఎస్సీ, ఎస్టీ తదితర శాఖలకు సంబంధించి మొత్తం 709 పాఠశాలలు, కళాశాలలకు సంబంధించి గురుకులాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. శాసనసభలో ఆదివారం సభ్యులు కిషోర్ కుమార్, ఎన్ భగత్, హరిప్రియ బానోతు, వెంటక వీరయ్య, మొహిద్దీన్ అడిగిన ప్రశ్నలకు మంత్రి జవాబిస్తూ వీటిలో 25వేల మంది టీచింగ్, మరో 8 వేల మంది నాన్‌టీచింగ్ స్టాఫ్ ఉన్నారని వివరించారు. ఈ గురుకులాల్లో 5 లక్షల 19 వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని చెప్పారు. ఈ గురుకులాలకు ఈ బడ్జెట్లో 9,480.30 కోట్ల రూపాయలను కేటాయించినట్లు చెప్పారు. రాష్ట్రంలోని పలు గురుకుల పాఠశాలలను అప్‌గ్రేడ్ చేశామని వెల్లడించారు. అలాగే పలు గురుకులాలకు భవనాలను సకాలంలో నిర్మిస్తామని స్పష్టం చేశారు. గురుకుల విద్యార్థులకు హెల్త్ ప్రొఫైల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చే ఆలోచన చేస్తున్నట్లు వెల్లడించారు. మరోపక్క బలహీనవర్గాలకు చెందిన 3 వేల మంది విద్యార్థులకు విదేశాల్లో వైద్యం, ఇంజినీరింగ్ తదితర వాటిల్లో ప్రవేశం పొందేందుకు అవసరమైన, అద్భుతమైన విదేశీవిద్య కార్యాక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియచేశారు.

### 100 శాతం అక్షరాస్యతకు చర్యలు

రాష్ట్రంలో 100 శాతం అక్షరాస్యతకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సబిత తెలిపారు. సభ్యులు ఎం.ఆనంద్ అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ 2011 జనగణన ప్రకారం అక్షరాస్యత రేటు మొత్తం 66.54 శాతం ఉండగా, ఇందులో పురుషుల రేటు 75.04 శాతం, మహిళలు 57.99 శాతం ఉండన్నారు. రాష్ట్రంలో అక్షరాస్యత కార్యక్రమాలకుగాను 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్రం తమ వాటాగా నిధులు సమకూర్చుతున్నాయని వివరించారు.



డైరీని ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపి సంజీవరెడ్డి, చిత్రంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌డి.చంద్రశేఖర్, మాజీ ఎంపి విహెచ్, పొన్నాల లక్ష్మయ్య తదితరులు

# మోడీ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మికులంతా ఏకం కావాలి

## ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మికవర్గ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులంతా ఉమ్మడిగా ఉద్యమించాలని మాజీ ఎంపి, ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి 93వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు ఎపి, తెలంగాణ రాష్ట్రాల నుంచి రాష్ట్ర అధ్యక్షులు, ముఖ్యమైన నాయకులు పాల్గొని సత్కరించి అభినందించే కార్యక్రమం ఐఎన్‌టియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌డి.చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో ఉమ్మడి పిసిసి అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎంపి వి.హనుమంతరావు, మాజీ ఎమ్మెల్యే ఎం.కోదండరెడ్డి, ఐఎన్‌టియుపి తెలంగాణ ఉపాధ్యక్షుడు జనక్ ప్రసాద్, నల్లబెల్లి అంజిరెడ్డి, మున్సిపల్ యూనియన్ నేతలు ఆదిల్ షరీఫ్, నాగన్నగౌడ్, ఉపేందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ కార్మికులు అనేక ఏళ్ళుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4కోడ్‌లుగా విభజించడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతతత్వ విధానాలతో కార్మికులు, ప్రజలు ఐక్యం కాకుండా విచ్ఛిన్నం చేసేందుకు కుట్రలకు పాల్పడుతోందని అన్నారు. ఈ విషయం పట్ల కార్మికులు అప్రమత్తం కావాలని సూచించారు, ఈ సందర్భంగా నూతనంగా ముద్రించిన డైరీని ఆవిష్కరించారు.

# పేద ప్రజలకు వరం బస్తీ దవాఖానాలు

- త్వరలో సిబ్బందికి బయోమెట్రిక్ విధానం
- జిహెచ్ఎంసి పరిధిలో 1,540 ఆశా పోస్టుల భర్తీ
- అసెంబ్లీలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** బస్తీ దవాఖానాలు పట్టణాల్లో ఉండే పేద ప్రజలకు వరంగా మారాయని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి టి హరీశ్‌రావు పేర్కొన్నారు. బస్తీ దవాఖానాల వల్ల ప్రధానంగా హైదరాబాద్‌లోని గాంధీ, ఉస్మానియా, నీలోఫర్, ఫీవర్ తదితర ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్య బాగా తగ్గిపోయిందని చెప్పారు. శాసనసభలో ఆదివారం బస్తీ దవాఖానాలపై సభ్యులు వికేకానంద్, బి గణేశ్, కె.చందర్, జాఫర్ హుస్సేన్, విఎం అబ్రహం, భూపాల్‌రెడ్డి అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ బస్తీ దవాఖానాలు అద్భుతమైన విజయాన్ని సాధించాయన్నారు. ముఖ్యంగా ప్రతీ 2 లక్షలమంది పేద ప్రజలకు ఇవి అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేసినట్లు తెలియచేవారు. బస్తీ దవాఖానాలతో పేద ప్రజల ఆరోగ్యం సమయమవు తోంద న్నారు. లిపిడ్ ప్రొఫైల్, థైరాయిడ్ వంటి ఖరీదైన పరీక్షలను కూడా ఈ బస్తీ దవాఖానాల్లో ఉచితంగా చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం బస్తీ దావాఖానాల్లో 57 రకాల వైద్యపరీక్షలు జరుగుతున్నాయని, మార్చి నెలాఖరు నుండి 134 రకాల పరీక్షలను అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. అలాగే 158 రకాల మందులను కూడా ఉచితంగా అందిస్తున్నామని వివరించారు. త్వరలోనే బస్తీ దవాఖానాల్లో సిబ్బందికి బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేస్తామని వివరించారు. పేదప్రజల సౌకర్యార్థం బస్తీ దవాఖానాల పని దినాల్లో మార్పు చేస్తున్నామని చెప్పారు. ఇకపై శనివారం సెలవు ఉంటుందని, ఆదివారం యదావిధిగా పనిచేయనున్నాయని వెల్లడించారు. ఈ బస్తీ దవాఖానాల్లో ఇప్పటివరకూ కోటి మంది పేద ప్రజలు వైద్య సేవలు అందుకున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా ఏప్రిల్ నెల నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేస్తామన్నారు. వీటితోపాటు మేడ్చల్ జిల్లాకు త్వరలోనే మెడికల్ కాలేజీని మంజూరు చేస్తామని తెలియచేశారు. క్రమంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వైద్య కళాశాలను ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు.

# ఫ్లోటింగ్ సోలార్‌ప్లాంట్లతో మత్స్యకారులకు నష్టం

## విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి



**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని పెంచేందుకు తమ ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని విద్యుత్ శాఖ మంత్రి జి జగదీశ్‌రెడ్డి తెలిపారు. ప్రధానంగా సౌర, పవన, వ్యర్థాల నుండి విద్యుత్ ఉత్పత్తి పెంచడానికి, వినియోగించుకోవడానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం ద్వారా 287 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని చెప్పారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగంపై సభ్యులు కె చందర్, మహేశ్‌రెడ్డి అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ కాళేశ్వరం తదితర సాగునీటి ప్రాజెక్టుల రిజర్వాయర్లపై ఫ్లోటింగ్ సోలార్ ఉత్పత్తి యూనిట్లను ఏర్పాటు చేసేందుకు పలు సమస్యలు వస్తున్నాయని, ప్రధానంగా చేపల సంపదకు నష్టం వాటిల్లుతుందని మత్స్యకారుల నుండి అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో దీనికి ప్రోత్సాహం కల్పించడం లేదని స్పష్టం చేశారు. అయితే కాల్వలు తదితర నీటి వనరులపై ఫ్లోటింగ్ సోలార్‌ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవచ్చని చెప్పారు. వీటితో పాటుగా, ఇళ్లపై కప్పులు, స్కూళ్లు తదితర వాటిపై ఎవరు సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకున్నా ప్రభుత్వం ప్రోత్సాహన్ని ఇస్తుందని తెలపారు. రాష్ట్రంలోని 1,520 స్కూళ్లపై సోలార్‌ప్లాంట్లను ఇప్పటికే ఏర్పాటు చేశామన్నారు. గత ఏడేళ్లలో రాష్ట్రంలో సౌర విద్యుత్ 5,748 మెగావాట్లు, పవన్ విద్యుత్ 128.10 మెగావాట్ల మేర ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. రాబోయే రెండు సంవత్సరాల్లో 2500 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

# దేశ ప్రగతిని విస్మరిస్తోన్న కేంద్రం

**రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చడానికి చూస్తోంది**

**శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో రాష్ట్ర ప్రభుత్వ వాటాను కొనసాగిస్తాం.. అవసరమైతే పెంచుతాం**

**మండలిలో ద్రవ్య వినిమయ బిల్లు ఆమోదం సందర్భంగా మంత్రి హరీశ్‌రావు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** కేంద్రంలో భారతీయ జనతా పార్టీ(బీజేపీ) నాయక త్వంలోని ప్రభుత్వం దేశ ప్రగతిని మరచిపోయిందని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. దేశాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే అంశాన్ని పక్కన బెట్టిన బీజేయేతర రాష్ట్ర ప్రభుత్వాలను ఎలా కూల్చాలో ఆలోచిస్తోందని మండిపడ్డారు. ద్రవ్య వినిమయ బిల్లు-2023 ఆమోదంపై శాసన మండలిలో ఆదివారం జరిగిన చర్చకు మంత్రి హరీశ్‌రావు సమధాన మిచ్చారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నిర్వహణలో జీఎంఆర్ సంస్థలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ వాటాను కొనసాగిస్తామని..దానిని ఉపసంహరించుకునే ఆలోచన ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. అవసరం అయితే రాష్ట్ర ప్రభుత్వ వాటాను పెంచుతామని మంత్రి తెలిపారు. కేంద్రంలోని బీజేపీ పార్టీ ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేస్తుందని మండి పడ్డారు. ఇప్పటి వరకు రూ. 4 లక్షల 6వేల కోట్ల ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేసిందని మంత్రి సభలో తెలిపారు. రైతులు వినియోగించే విద్యుత్‌కు మీటర్లను ఏర్పాటు చేయాలన్న కేంద్ర ఆదేశాలను సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని స్పష్టం చేశారు. దీంతో రాష్ట్రానికి రావల్సిన నిధులను సైతం రాకుండా కేంద్రం అడ్డుకుంటోందన్నారు. సింగరేణిని ప్రైవేటుపరం కానివ్వం కాగా కాన్వివమని మంత్రి స్పష్టం చేశారు. ఓల్డ్‌సిటీ అభివృద్ధికి ఇప్పటికే రూ. 15వేల కోట్లను ఖర్చు చేశామన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేయడమే కాకుండా అదనంగా కూడా ఖర్చు చేసినట్టు మంత్రి సభకు తెలిపారు. గిరిజన బంధు విషయంలో ఫిబ్రవరి నెలలో పోడు భూముల పట్టాల పంపిణీ అనంతరం భూములు లేని గిరిజనుల లెక్క తేలుతుందని.. ఆ సమయంలో గిరిజనబంధు పథకం అమలు చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది 150నర్సింగ్ కాలేజీలను మంజూరు చేస్తే వాటిలో ఒక్కటి కూడా తెలంగాణకు ఇవ్వలేదన్నారు. గత ఏడాది మంజూరు చేసిన మెడికల్ కాలేజీల్లోనూ ఒక్క కాలేజీని కూడా రాష్ట్రానికి మంజూరు చేయలేదని మంత్రి మండిపడ్డారు. యూపీఏ కంటే బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ అధికారంలో అభివృద్ధి తక్కువగా జరిగిందన్నారు. హిండేన్‌బర్గ్ నివేదికపై ప్రధాని మోడీ ఎందుకు మాట్లాడటం లేదని మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు. తప్పు చేశారు కాబట్టే మాట్లాడటం లేదని.. రేపు ప్రజాక్షేత్రంలో తప్పకుండా ప్రజలు గుణపాఠం చెబుతారని మంత్రి స్పష్టం చేశారు. మంత్రి సమాధానం అనంతరం రెండు ద్రవ్యవినిమయ బిల్లులు-2023ను శాసనమండలి ఆమోదించినట్టు మండలి ఛైర్మన సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు.

# రాష్ట్రంలో దివాలాదిశగా విద్యుత్ పంపిణీ సంస్థలు

**కరెంట్ ఉత్పత్తి, కొనుగోలుపై శ్వేతపత్రం విడుదల చేయాలి**

**కాంగ్రెస్, బిజెపి అధికార పక్షంతో కుమ్మక్కు**

**వైఎస్సార్ ప్రతి పథకాన్ని మళ్లీ అమలుచేస్తాం: షర్మిల**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** ముఖ్యమంత్రి కెసిఆర్ మిస్‌మేనేజ్మెంట్ కారణంతో రాష్ట్రంలో దివాలా దిశగా విద్యుత్ పంపిణీ సంస్థలు చేరుకున్నాయని వైఎస్సార్‌టిపి చీఫ్ షర్మిల ఆరోపించారు. జనగామ జిల్లా అమ్మాపూర్, వెల్దండ, బచ్చన్నపేట మండలంలోని కొడ్వటూరు, కేసిరెడ్డిపల్లి మీదుగా సాగనున్న ప్రజాప్రస్థానం కార్యక్రమంలో షర్మిల మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా కూడా ఐదుగంటలు కరెంట్ అందడం లేదని, 24గంటలు కరెంట్ ఇస్తున్నాం అని కేసీఆర్ ఊదరగొడుతున్నారు కానీ రైతుల ఫోన్లకు ఎందుకు మేసేజ్‌లు వస్తున్నాయని అన్నారు. రైతులు పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తంచేస్తున్నారన్నారు. కేసీఆర్ ఇలాకా గజ్వేల్‌లో కూడా 24గంటల కరెంటు లేదని ఆరోపించారు. కరెంట్ కోతలపై ఇంతవరకు ప్రభుత్వం నోరువిప్పడం లేదని, పచ్చి అబద్దాలు, గోబెల్స్ ప్రచారం తప్ప అని విమర్శించారు. విచ్చలవిడిగా విద్యుత్‌ను వాడి పవర్ డిస్ట్రిబ్యూటరీ కంపెనీలను దివాలా తీయించాడని, విద్యుత్ వాడకం విషయంలో మిస్ మేనేజ్మెంట్ ఎక్కువన్నారు. ఒక కాళేశ్వరం ప్రాజెక్టుకోసమే ఐదువేల కోట్లు కరెంటు బిల్లులు కట్టాల్సి ఉందని ఆరోపించారు. ఎస్‌పీడీసీఎల్, ఎన్‌పీడీసీఎల్ కంనెనీలను దివాళా తీయించాడని, ఎన్‌పీడీసీఎల్ నష్టాలు 19వేల కోట్లు అయితే ఎస్‌పీడీసీఎల్ 21వేల కోట్లు నష్టం అని తెలిపారు. మనం ఉత్పత్తి చేస్తే నాలుగు రూపాయలతో పోయేది మూడింతలు ఎక్కువ ఖర్చు పెడుతున్నారని, పవర్ తక్కువ డిస్ట్రిబ్యూటర్ లైన్స్ మాత్రం ఎక్కువ.. నీళ్ల లేవుకానీ పైపులు వేసుకుని కూర్చున్నట్లు ఉంది కేసీఆర్ పద్ధతి అని ఎద్దేవా చేశారు.

### కెసిఆర్ ఓ బోడ మల్లన్న లెక్క

బచ్చన్నపేట మండల కేంద్రంలో జరిగిన మాట ముచ్చట కార్యక్రమంలో షర్మిల మాట్లాడుతూ ఎనిమిదేళ్లుగా సీఎం కేసీఆర్ ఆడింది ఆట పాడింది పాట అని, అందుకు కాంగ్రెస్, బీజేపీ పార్టీలు పూర్తిగా లొంగిపోయి అధికార పక్షంతో కుమ్మక్కయ్యాయని ఆరోపించారు. ప్రజా సమస్యలు తీర్చడంలో వారు విఫలమయ్యారన్నారు. ప్రజల సమస్యలు తీర్చడానికి వైఎస్ఆర్ ప్రతి పథకాన్ని మళ్లీ అద్భుతంగా అమలుచేస్తామన్నారు. కేసీఆర్‌కు ఓట్లతో పని, కేసీఆర్ బోడమల్లన్న లెక్క అరచేతిలో బంగారు తెలంగాణ అని చూపించారని ఆరోపించారు. బీఆర్ఎస్‌పార్టీ అకౌంట్‌లో 860కోట్లు ఉన్నాయని, కేసీఆర్ కమీషన్‌లు, ఆయన బిడ్డ లిక్కర్ స్కాంలు, కొడుకు రియల్ ఎస్టేట్ చేస్తున్నారని ఆరోపించారు.

# వ్యవసాయ రుణాల మాఫీకి కట్టుబడి ఉన్నాం

## ● మంత్రి నిరంజన్‌రెడ్డి స్పష్టీకరణ



**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని లక్ష రూపాయలలోపు వ్యవసాయ రుణాలను మాఫీ చేసేందుకు తాము కట్టుబడి ఉన్నామని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి స్పష్టం చేశారు. అసెంబ్లీలో ఆదివారం ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెస్ సభ్యుడు పి వీరయ్య అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ రాబోయే రోజుల్లో రూ. 36 వేల నుండి రూ. 90 వేల వరకూ ఉన్న వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తామన్నారు. ఇందుకు 2023-24 బడ్జెట్‌లో రూ. 6,385 కోట్లను కూడా కేటాయించినట్లు చెప్పారు. రుణ మాఫీ నిమిత్తం మొత్తం 21.556.64 కోట్ల రూపాయల మేర అవసరం అవుతాయని అంచనాగా చెప్పారు. ఇప్పటి వరకూ 36 వేల రూపాయల లోపునకు సంబంధించి 5.42 లక్షల మంది రైతుల వ్యవసాయ రుణాలను మాఫీ చేసినట్లు వెల్లడించారు. కాగా 2014లో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని 35.31 లక్షల మంది రైతులకు సంబంధించి రూ. 16,144 కోట్ల చొప్పున వ్యవసాయ రుణాలను మాఫీ చేసినట్లు చెప్పారు.

### కొల్లాపూర్‌లో మామిడి మార్కెట్

రాష్ట్రంలోని కొల్లాపూర్‌లో మామిడి మార్కెట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి నిరంజన్‌రెడ్డి తెలిపారు. మామిడి కాయల మార్కెట్‌పై సభ్యులు హర్షవర్ధన్ రెడ్డి, మొహిద్దీన్, డి చిన్నయ్య అడిగిన ప్రశ్నలకు జవాబిస్తూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొల్లాపూర్, వ్యవసాయ మార్కెట్ యార్డులో ఒక కొత్త మామిడి మార్కెట్‌ను ప్రకటించడం జరిగిందన్నారు. ఉత్తర తెలంగాణలోని జగిత్యాల, నిర్మల్ తదితర జిల్లాల్లో పండించే మామిడికి మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు గాను మార్కెట్ యార్డు పరిధిలో 12 గుంటల విస్తీర్ణం కేటాయించామని తెలిపారు. వీటి పనులను త్వరలోనే చేపడతామని పేర్కొన్నారు. జరుగుతుందని చెప్పారు.

# 5 రోజులపాటు కొనసాగిన మండలి బడ్జెట్ సమావేశాలు

## 5 బిల్లులకు ఆమోదం

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసనమండలి సమావేశాలు 5 రోజులపాటు కొనసాగినట్టు శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. బడ్జెట్ సమావేశాలు 17 గంటల పాటు సాగాయన్నారు. 10 షార్ట్ క్వశ్చన్స్‌పై చర్చించామని తెలిపారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా మొత్తం 47 మంది చర్చల్లో పాల్గొన్నారని చెప్పారు.

శాసనమండలి బడ్జెట్ సమావేశాల సందర్భంగా మొత్తం 5 బిల్లులను ఆమోదించినట్టు తెలిపారు. ఆదివారం సాయంత్రం 6.35 గంటలకు శాసనమండలి సమావేశాలను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్టు ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిన ప్రకటించారు.

### శాసన మండలి చీఫ్‌విఫ్‌గా భానుప్రసాదరావు

శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్‌గా బండ ప్రకాష్ ఎన్నిక పూర్తయిన తరువాత శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్‌విఫ్‌గా టి భానుప్రసాద రావును నియమించినట్టు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ విప్‌లుగా సుంకరి రాజు, పాడి కౌశిక్‌రెడ్డిలను నియమించినట్టు ప్రకటించారు.

# అన్నిరంగాల్లో అభివృద్ధిలో సాగుతోన్న తెలంగాణ

**ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఎపి**

**ఆంధ్రప్రదేశ్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తోట చంద్రశేఖర్**



ప్రసంగిస్తున్న ఆంధ్రప్రదేశ్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తోట చంద్రశేఖర్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధిలో ముందుకు సాగుతోందని, కాని పొరుగు రాష్ట్రమైన ఎపిలో మాత్రం అభివృద్ధి కుంటుపడిందని ఆంధ్రప్రదేశ్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ అన్నారు. తెలంగాణ నేటివిటి ఎంప్లాయిస్ వర్కింగ్ ఇన్ సిమాంధ్ర (టిఎస్ఈడబ్ల్యుఎస్ఏ) నాన్‌లోకల్ టీచర్స్ అసోసియేషన్ (ఎన్ఎల్‌టిఎ) సంయుక్త ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఉద్యోగుల అంతరాష్ట్ర బదిలీలపై ఉమ్మడి సదస్సు టిఎస్ ఈడబ్ల్యుఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగింది. తోట చంద్రశేఖర్ మాట్లాడుతూ మీ సమస్యలను సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ఈ విషయంలో వినతిపత్రాన్ని కూడా ఇచ్చానన్నారు. సిఎం కెసిఆర్ కూడా సానుకూలంగా స్పందించారన్నారు. గడిచిన 9 సంవత్సరాల్లో తెలంగాణ అన్నిరంగాల్లో ముందుకు సాగుతోందని, వలసలు ఆగిపోయాయని, పోడు భూములు నేడు పచ్చదనంతో కళకళలాడుతున్నాయన్నారు. రెండు రాష్ట్రాలు భౌగోళికంగా విడిపోయినా ఎపితో పోలిస్తే తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా ముందంజలో ఉందని అన్నారు. ఎపిలో ఉద్యోగులకు జీతాలు సరైన సమయంలో రావడం లేదని, ఉద్యోగుల పరిస్థితి ఈ విధంగా ఉంటే సామాన్య ప్రజలు ఎన్ని కష్టాలు ఎదుర్కొంటున్నారో చెప్పనక్కర్లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు రావడంతో నిరుద్యోగ సమస్యలేదని, ఎపిలో కొత్త పరిశ్రమలు రాకపోవడంతో నిరుద్యోగులు వివిధ రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. మూడున్నర సంవత్సరాల్లో కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసుకుని కోటి ఎకరాలకు నీరు అందిస్తోందని, ఎపిలో పోలవరం ప్రాజెక్టు నేటికి పూర్తి కాలేదని విమర్శించారు. మంచి పాలనకు అందించే పార్టీలనే ఎన్నుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నేతలు రావుల కిషోర్ బాబు, రమేశ్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి బి.అంజయ్య, మోమన్‌రావు, ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ, డాక్టర్ శ్రీనివాస్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమం విజయవంతం



కొత్తవలస, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : మండలంలో వియ్యంపేట పరిధిలో గల ఎనిమిది సచివాలయాలలో ఈ నెల 11,12,13 తేదీల్లో 24 గ్రామాల్లో 18,267 జనాభాకి గాను 17,485 మంది జనాభాకి డీఈసీ అల్బండాజోలు మాత్రలు మిగించినట్లు వైద్యాధికారి తెలిపారు. ఎ.ఎన్.ఎంలు, ఆశవర్కర్లు, వలంటీర్లు కలిసి బోధవ్యాధి నివారణకు డిఈసి మాత్రలు, కడుపులో నివారణకు అల్బండాజోల్ మాత్రలు, కడుపులో నివారణకు అల్బండాజోలు మాత్రలు ఇంటింటికి పంచి మింగించినట్లు తెలిపారు. ఈ మాత్రలు గర్భిణీలు, రెండు సంవత్సరాలలోపు పిల్లలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు వేసుకోరాదని, ఖాళీ కడుపుతో వేసుకోరాదని, భోజనం తరువాత వేసుకోవాలని తెలిపారు. 95 శాతం బోధ వ్యాధి నివారణ కార్యక్రమం విజయవంతం అయినట్లు మిగతా ఐదు శాతం జనాభా కవర్ చేస్తామని తెలిపారు. వియ్యంపేట, బి.ఆర్.అంబేద్కర్ గురుకుల విద్యార్థినిలకు, ప్రిన్సిపాల్ జయశ్రీ ఆధ్వర్యంలోను, బి.సి బాయ్స్ హాస్టల్‌లో వార్డెన్ సమక్షంలో వైద్యాధికారులు మాత్రం మింగించారు. రామలింగపురం, నిమ్మలపాలెంలో ఎ.ఎన్.ఎంలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓలు గోవిందరాజులు, తిరుపతిరావు, పి.హెచ్.ఎన్.జగదాంబ, హెచ్.వి.పద్మావతి, హెచ్.ఎన్.రామ, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఎ.ఎన్.ఎం భవానీలు పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థుల ఆత్మీయ అపూర్వ కలయిక



కురుపాం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : చిరకాల స్వప్నం వెదజల్లుతూ... ఆత్మీయ కలయిక ఆదివారం కురుపాం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది. 1975లో 10 తరగతి చదివిన విద్యార్థులు మళ్లీ 45 సంవత్సరాల తరువాత కలవటం చిరకాల స్వప్నం నెరవేరిందని విద్యార్థుల అభిప్రాయపడ్డారు. బెంగుళూరు, హైదరాబాద్, విశాఖపట్నం, శ్రీకాకుళం వట్టి దూరప్రాంతాల నుంచి అప్పటి 60 మంది విద్యార్థులు కుటుంబాలతో విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులలో, డాక్టర్ కిరణ్ కుమార్, పిహెచ్ వరసగా రెండు పర్యాయాలు పదవి పొందిన వాన కృష్ణ వందను పార్వతీపురం, మన్యం జిల్లా హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడుగా ఎన్నికైన జి.వెంకటరావును ఘనంగా సన్మానించారు. అప్పటి తీపి గుర్తులు నెమరువేసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. శంకరరావు 71-75 మధ్యలో చదువుకున్న విద్యార్థులు కలవటం చాలా అరుదు అని అటువంటిది మీ బ్యాచ్ కు దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని కొత్తకోట విశ్వనాథం, గోటారి వెంకటరావు, గోవిందా కృష్ణ రావు, కె.కోటేశ్వరరావు, వెంకట సన్యాసిరావు నిర్వహించారు.

## ఆచార్య క్లబ్ ద్వారా విస్తృత సేవలు



గరివిడి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : వాసవి ఆచార్య క్లబ్ ద్వారా సేవలను మరింత విస్తృత పరుస్తామని వాసవి ఆచార్యక్లబ్ కోశాధికారి వి.వి.ఎస్.ఎస్. గుప్తా పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో వాసవి క్లబ్‌కు అనుబంధంగా నూతన నంగా వాసవి ఆచార్యక్లబ్‌ని ఏర్పాటు చేశారు. ఆచార్యక్లబ్‌లో ఉపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయులు భాగస్వామ్యంగా రూపకల్పన జరిగింది. వాసవి ఆచార్యక్లబ్ జిల్లా నూతన అధ్యక్షులుగా సత్యవరపు ఉమామహేశ్వరరావు, కార్యదర్శిగా పొట్టా శ్రీనివాసరావు, కోశాధికారిగా వి.వి.ఎస్.ఎస్. గుప్తా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఇమ్మిడిశెట్టి ఎ.వి సంతోష్ వర్తవర్ర, ఆత్మకూరు సతీష్, బి.పి.వి.ఎస్.రామయ్య, ఆదిమూలపు రత్నావతి తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు గుప్తా, వాసవి ఆచార్యక్లబ్ కోశాధికారిగా నియామకం పట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం, గరివిడి ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. ఆచార్య క్లబ్ సహకారంతో నిరంతర ప్రజాసేవలో తరిస్తానని గుప్తా స్పష్టం చేశారు.

## రాష్ట్ర స్థాయి షటిల్ విజేతగా శ్రీనివాసరావు

– ఘనంగా సత్కరించిన సహక్రీడాకారులు



నెల్లిమర్ల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : కడపలో ఇటీవల జరిగిన ఏపి షటిల్ బాడ్మింటన్ మాస్టర్స్ ఓపెన్ చాంపియన్ షిప్ పోటీల్లో 40ప్లస్ కేటగిరీ సింగిల్స్ విభాగంలో నెల్లిమర్లకు చెందిన మీసాల శ్రీనివాసరావు ద్వితీయ బహుమతి సాధించారు. అలాగే మార్చిలో గోవాలో జరుగనున్న జాతీయ స్థాయి పోటీలకు శ్రీనివాసరావు ఎంపికయ్యారు. నెల్లిమర్లలో షటిల్ బాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పైడిరాజు, సహ క్రీడాకారులు శ్రీనివాసరావును ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ నెల్లిమర్ల నుంచి షటిల్ బాడ్మింటన్‌లో శ్రీనివాసరావు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికకావడం అభినందనీయమన్నారు. శ్రీనివాసరావు పట్టుదలతో ప్రయత్నించి ఈ స్థాయికి వచ్చాడని, ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సత్కార గ్రహీత శ్రీనివాసరావు మాట్లాడుతూ నెల్లిమర్లలో తోటి క్రీడాకారుల ప్రోత్సాహం వల్లనే తాను జాతీయ స్థాయికి వెళ్లగలిగానని అన్నారు. నెల్లిమర్లలో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేస్తే మరింత మంది రాష్ట్ర ,జాతీయ స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచేందుకు కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు లెంక శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి వి.ఎం.లక్ష్మణరావు, కోశాధికారి ఎ.శేఖర్, సీనియర్ క్రీడాకారులు శ్రీనివాసరావు, రవికిరణ్, నల్లి శివ, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ పాలన కోసం ప్రజలు ఎదురుచూపు



చీపురుపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : వైసీపీ అసమర్ధ పాలనలో ఇబ్బందులు ఎక్కువ అవడం వల్ల ప్రజలు టీడీపీ పాలన కోసం ఎదురుచూస్తున్నారని చీపురుపల్లి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి కిమిడి నాగార్జున అన్నారు. చీపురుపల్లి టీడీపీ కార్యాలయంలో మెరక ముడిదాం మండలంలోని శతంవలస గ్రామానికి చెందిన కిమిడి నాగార్జున సమక్షంలో ఆదివారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో జగన్మోహన్‌రెడ్డి విఫలమయ్యారని విమర్శించారు. టీడీపీలో చేరిన వారిలో అల్లూరి సత్య నారాయణ, సల్ల పున్నయ్య, రేగాన గురువులు, సామంతుల రామ అసిరయ్య, సిర్ల పైడయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు తాడ్డి సన్యాసినాయుడు, రామరాజు, పిన్నింటి సన్యాసినాయుడు, బొత్స సాంబయ్య, జమ్ము శంకరరావు, చల్ల శ్రీరామ్, దాలినాయుడు, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులపై అధికారులు ఒత్తిడి మానుకోవాలి



విజయనగరం, (ప్రభాత వార్త) : ఉపాధ్యాయులపై ఉన్నతాధికారులు ఒత్తిడి మానుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పి.రఘువర్మ అన్నారు. ఆదివారం నగరంలోని లక్ష్మి పందిరి వీధిలో గల ఎపిటిఎఫ్ భవనంలో షేక్ బుఖారి బాబు అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పుల భానుమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్రంలోను, జిల్లాలోను ఉపాధ్యాయులపై ఏదో ఒక కారణం చూపి ఉన్నతాధికారులు ఒత్తిడి చేయడాన్ని ఖండించారు. అధికారులు తీరు ఉపాధ్యాయుల బోధనకు ఆటంకం కలిగించే విధంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సంపూర్ణ లత, పిల్లా తిరుపతి, నల్లా కిరణ్‌కుమార్, రాష్ట్ర కౌన్సిల్ రవి, గౌరవ అధ్యక్షులు జోగినాయుడు, మర్రాపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో నవలా రచయితలు తయారయ్యారు

– డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి



విజయనగరం (ప్రభాత వార్త) : తెలుగుదేశం పార్టీలో నవలా రచయితలు తయారయ్యారని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు.. ఆదివారం ఆయన తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈమధ్య జగనాసుర రక్త చరిత్ర అంటూ ఒక పుస్తకం విడుదలైందని, ఆ పుస్తకానికి ఎడిటర్ హోదాలో అచ్చెన్నాయుడే వ్యవహరించినట్లుగా ఉందన్నారు. పుస్తకంలో రచన, డైరెక్షన్, ప్రొడక్షన్ అన్నీ తెలుగుదేశం వారే కావడం విచిత్రమన్నారు. గతంలో చంద్రబాబు తన సొంత మామ అయిన ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి, చివరకు ఆయన మరణానికి పరోక్ష కారణమైనప్పటికీ ఎల్లో మీడియాను అడ్డం పెట్టుకొని పబ్బం గడుపుకునే పరిస్థితి అందరికి తెలిసిందేనన్నారు. అయితే ప్రస్తుతం సోషల్ మీడియా అత్యంత ప్రజాదరణ పొందుతున్న తరుణంలో కపట పుస్తకాలు చదివే ఖాళీ సమయం ప్రజలకు లేదన్నారు. కేవలం తమ ఉనికిని కాపాడుకునేందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్నో కుయుక్తులను పన్నుతున్నారని ధ్వజమెత్తారు. 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ప్రజలకు ఏ మేలు చేశారో చెప్పాలన్నారు. రానున్న ఎన్నికలలో ఓటు అడిగే ధైర్యం ఆయనకు లేదన్నారు. హత్య రాజకీయాలు జరుగుతున్నట్లు మభ్యపెట్టి 2014లో ఏదో రకంగా గట్టెక్కి పబ్బం గడుపుకున్నట్లు చెప్పారు. సరైన పాలన అందించకే 2019లో ఓటమిపాలయ్యారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి రహిత రాష్ట్రంగా పాలన సాగుతుందన్నారు. ఆ ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఏవో పుస్తకాలు సినిమాలు చూపించినంత మాత్రాన ప్రజలు నమ్మరన్న విషయాన్ని గుర్తించాలన్నారు. సైకిల్ పోవాలి... సైకిల్ పాలన వద్దు అంటూ స్వయంగా తండ్రీ కొడుకులైన చంద్రబాబు లోకేష్ ప్రసంగాలు చేయడం విడ్డూరమన్నారు. చివరికి జడ్జీల ఫోన్‌లు కూడా ట్యాప్ అవుతున్నట్లుగా ప్రచారాన్ని చేస్తూ న్యాయ వ్యవస్థని కూడా గుప్పెట్లో పెట్టుకునేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారన్నారు. త్వరలో రాష్ట్రంలో ఇండస్ట్రియల్ సమ్మిట్ జరుగుతున్న నేపథ్యంలో అనేక పరిశ్రమలు ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. మారుమూల ప్రాంతంలో అమరావతిని ఏర్పాటు చేసి పరోక్షంగా పరిశ్రమలు రాకుండా చేసిన ఘనత బాబుదేనన్నారు. ప్రజా అవసరాలను తీర్చే బాధ్యత ప్రభుత్వానిదే అంటున్న అశోక్ గజపతిరాజు జిల్లాలో అనేక సంవత్సరాలుగా మంత్రిగా ఉన్న ఆయన ప్రజలకు ఏ అవసరాలు తీర్చారో చెప్పాలన్నారు. ప్రజలకు కష్టసుఖాలను పట్టించుకోని ఆయన ప్రజావసరాల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. తాము ప్రజల మధ్యలోనే ఉంటూ నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు గుర్తు చేశారు. ఒక సాధారణ పౌరుడిగా భీశెట్టి బాబ్జి క్యాన్సర్ ఆస్పత్రి ఏర్పాటు చేయాలని ధర్నా చేస్తే అక్కడకు అశోక్ వెళ్లి సంఘీభావం తెలపడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మంత్రిగా, శాసనసభ్యుడిగా, కేంద్రమంత్రిగా ఉన్న ఆయన సమయంలో అటువంటి ఆస్పత్రి ఏర్పాటుకు ప్రయత్నాలు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. మాన్సాస్ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల ఏర్పాటుకు కూడా అడ్డంకిగా నిలిచారన్నారు. తాను గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో ఆంధ్రా యూనివర్సిటీ విస్తరణ, జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కేంద్రీయ విద్యాలయ వంటివి ఏర్పాటుకు కృషి చేసినట్లు చెప్పారు. తమ హయాంలో తాను జేఎన్టీయూని విశ్వవిద్యాలయం, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసేందుకు కృషి చేసామన్నారు. ప్రజా ప్రతినిధులుగా ఉంటూ కేవలం పదవులు అలంకరించడానికే తాపత్రయపడ్డారని తెలుగుదేశం నాయకులనుదేశించి అన్నారు. ప్రస్తుతం ప్రజల దగ్గరకు వెళ్లి ఓటు అడిగే అర్హత తెలుగుదేశం పార్టీకి ఉందా అని ప్రశ్నించారు. చంద్రబాబుకు పదవీ దాహం ఎక్కువ అని అటువంటి సమయంలో లోకేష్‌కు చంద్రబాబు హాని తలపెట్టే ప్రయత్నాలు కూడా చేయవచ్చునన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృతంలో ప్రజా రంజక పాలన సాగడం వలన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల చెంతకు ధైర్యంగా వెళుతూ ప్రభుత్వ పథకాలపై ఆరా తీస్తున్నట్లు చెప్పారు. లోకేష్‌ను ప్రజలు రాజకీయంగా ఆహ్వానించ లేకపోవడం వల్లే నాయకుడిగా చిత్రీకరించేందుకు చంద్రబాబు నానా పాట్లు పడుతున్నారన్నారు. అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యాలు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ప్రజా అవసరాలలో మెరుగైన పాలన అందిస్తూ అందరి ఆమోదాన్ని కోరుతున్నామన్నారు. 617 కోట్ల రూపాయలతో తెలంగాణలో సచివాలయ భవనాన్ని నిర్మిస్తే, 900 కోట్లు ఖర్చుపెట్టి అమరావతి అంటూ అతిగతి లేకుండా చేసిన ఘనత చంద్రబాబు దేనని తూర్పారబెట్టారు. గతంలో జన్మభూమి కమిటీల పేరిట దోచుకోవడమే జరిగిందన్నారు. ప్రస్తుతం అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందిస్తూ సుపరిపాలన సాగుతుందన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదే గెలుపని, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరలా ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు.

## ప్రజ్ఞ వికాసంలో విద్యార్థులు హాజరు కావాలి

ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్




పార్వతీపురం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : పదోతరగతి విద్యార్థులలో తమ సృజనాత్మకతను పెంపొందించేందుకు ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో 26న జిల్లా ప్రజ్ఞ వికాసం పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఈ పరీక్షలో పదోతరగతి విద్యార్థులందరూ పాల్గొవచ్చునని ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు పి.రాజశేఖర్, ఎస్.మురళీమోహన్ అన్నారు. ఆదివారం పార్వతీ పురం స్థానిక సుందరయ్య భవనంలో పరీక్షకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్నామన్నారు. పదోతరగతి విద్యార్థులను చదువుల్లో ప్రోత్సహించేందుకు కె.ఎస్.లక్ష్మణరావు, ఎమ్మెల్సీ పర్యవేక్షణలో ఫిబ్రవరి 26వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల వారీగా ప్రజ్ఞ వికాసం పరీక్షలు నిర్వహిస్తున్నామని, 25వేల రూపాయల ప్రవేశ రుసుమును చెల్లించి, హాస్టల్ టికెట్లు పొందాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 7671994813, 9441969693 నంబర్లకు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ నాయకులు సి.హెచ్.సింహాచలం, రాజేంద్ర, నవీన్, టి.రమేష్, జ్యోతి, బాస్కరరావు, కె.మురళీ పాల్గొన్నారు.

## యధావిధిగా స్పందన కార్యక్రమం

పార్వతీపురం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : సోమవారం స్పందన కార్యక్రమం యధావిధిగా కొనసాగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన జారీ చేస్తూ ఎమ్మెల్సీ కోడ్ స్పందన కార్యక్రమం నిర్వహణకు అడ్డుకాదని ఈ కార్యక్రమానికి అనుగుణంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఎన్నికల నియమావళికి అనుగుణంగా జిల్లా అధికారులు, మండల, గ్రామస్థాయి అధికారులు, సిబ్బంది దీన్ని అమలుపరచాలని ఆయన ఆదేశించారు. కాబట్టి సోమవారం స్పందన కార్యక్రమం యధావిధిగా జరుగుతుందని దీనిని ప్రజలు గమనించాలని కోరారు.

## బొగ్గులదిబ్బ దళితులకి ఇళ్ల తొలగించిన చోటే ఇళ్లు కట్టాలి

– సిపిఎం నేత రెడ్డి శంకరరావు





విజయనగరం (ప్రభాత వార్త) : విజయనగరం నగరంలో నిరుపేద దళితులు గత 50 ఏళ్లుగా బొగ్గులదిబ్బ వద్ద నివాసముంటున్న 117 ఇళ్లను అధికారులు అక్రమంగా తొలగించారు. వైసీపీ కార్పొరేటర్ ధనలక్ష్మిని అరెస్ట్ చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సిపిఎం నగర కార్యదర్శి రెడ్డి శంకరరావు డిమాండ్ చేశారు. ఆదివారం కంటోన్మెంట్ ఇల్లు తొలగించిన ప్రాంతంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇళ్లు తొలగించిన చోటే 225 జీఓ ప్రకారం ఇళ్లు కట్టి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు జెసిబితో ఇండ్లను తొలగించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇళ్లు తొలగిస్తామని ఎలాంటి నోటీస్‌లు ఇవ్వలేదనీ, వీరిలో 20 మందికి ఎక్కడా ఇళ్లను ఇవ్వలేదని తెలిపారు. ద్వారపూడిలో ఇళ్లు ఇచ్చినవారికి ఇండ్లను కట్టుకునే స్తోమత లేదని చెప్పారు. రోడ్డునపడిన దళితులకు న్యాయం జరిగే వరకూ సిపిఎం అండగా ఉండి పోరాడుతుందన్నారు. పేదలకు నివాసం ఉన్న చోట ఇల్లు కట్టించి ఇవ్వాలని, పేదలకు న్యాయం చేయాలని కోరుతూ... సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పి.రమణమ్మ, నగర కార్యదర్శి వర్గ సభ్యులు బి.రమణ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆర్.ఆనంద్, పేదలు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త
25 Glorious years
సోమవారం, 13 ఫిబ్రవరి 2023

## మెప్మాలో 'ఉప్మా'లా మేసేస్తున్నారు!!

– సీఓలు, ఆర్పీల హవా – చక్రం తిప్పుతున్న ఓ సీఓ



విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : విజయనగరంలో మెప్మాలో డ్వాక్రా సంఘాల సభ్యుల నుంచి అక్రమ వసూళ్ల పర్వం యథేచ్ఛగా కొనసాగుతోందనే విమర్శలు బాహాటంగా వినిపిస్తున్నాయి. కొత్త రుణాల మంజూరు, రుణమాఫీ, ఆసరా విడుదల తదితర వాటిలో కమ్యూనిటీ ఆర్గనైజర్లు (సీఓలు), కమ్యూనిటీ రీసోర్స్ పర్సన్లు (సీఆర్పీలు) అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా డిప్యుటేషన్లపై కొనసాగుతున్న కొంతమంది సీఓలపై అవినీతి ఆరోపణలు వచ్చినా వారిని కొనసాగిస్తున్నారు. అడ్డగోలుగా డిప్యుటేషన్‌పై వచ్చిన ఈ సీఓలు స్థానికంగా నివాసం ఉండక పోవడమే కాకుండా అవినీతి అక్రమాలకు పాల్పడుతు న్నారనే విమర్శలు వెల్లివెత్తుతున్నాయి. అక్రమ వసూళ్లలో గతంలో సస్పెండైన ఒక సీఓ కీలక పాత్ర వహిస్తున్నారని తెలుస్తోంది. అదేవిధంగా ఆర్పీలు కూడా అందిన కాడికి దోచుకుంటున్నారని ప్రచారం జరుగుతోంది. వీరిని నియంత్రించాల్సిన మెప్మా అధికారులు నిద్రమత్తులో ఉండటం వల్ల సీఓలు, ఆర్పీల అక్రమ వసూళ్ళకు హద్దు లేకుండా పోతుందని డ్వాక్రా సంఘాల సభ్యులు వాపోతున్నారు. సీఓలు, ఆతర్పీల అక్రమ వసూళ్ళపై గతంలో అధికారులకు ఫిర్యాదులు అందినా పట్టించుకోకపోవడంతో అక్రమ వసూళ్ళను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. ఆసరా డబ్బులు ఎప్పుడు వస్తాయో తెలియకపోయినా వేలిముద్రలు వేసేటప్పుడు కొంతమంది నగదు డిమాండ్ చేస్తే, బ్యాంకు రుణాల మంజూరులో మరికొంతమంది సీఓలు, ఆర్పీలు మామూళ్ళకు డిమాండ్ చేస్తున్నారు. పది లక్షల నుంచి 20 లక్షల రూపాయల వరకు కొత్తగా బ్యాంకు రుణాలు మంజూరైన సభ్యుల నుంచి పది నుంచి 20 వేల రూపాయల వరకు పెద్దఎత్తున అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. అదేవిధంగా టిడ్కో ఇళ్ల లబ్ధిదారులను కూడా వదలడం లేదనే ప్రచారం జరుగుతోంది. నగరంలోని 5,323 సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులు ఉండగా, 54,748 సభ్యులు ఉన్నారు. ఇందులో 45,196 సభ్యులకు బ్యాంకు అకౌంట్లు ఉన్నాయి. మిగతా 9,552 మంది సభ్యులకు బ్యాంకు అకౌంట్లను ఓపెన్ చేయలేదు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 4,028 మంది సంఘాలకు 175 కోట్ల 33 లక్షల 12 వేల రూపాయల రుణాలను ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించగా, ఇంతవరకు 3027 సంఘాలకు 206కోట్ల 63 లక్షల రూపాయల మేరకు బ్యాంకు లింకేజి మంజూరు చేశారు. మిగతా 1001 సంఘాలకు బ్యాంకు లింకేజి రుణాలను అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే రుణాలు మంజూరులో ప్రభుత్వ ఆశయాన్ని పక్కన పెట్టి సీఓలు, ఆర్పీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉండి సహకరించాల్సిన వీరు ఆయా సంఘాల సభ్యులపై అజమాయిషీ చెలాయిస్తున్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యుల నుంచి కొంతమంది ఆర్పీలు బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నప్పటికీ, వారి గురించి ఎవరూ పట్టించుకోడంలేదు. దీని ప్రధాన కారణం ఆర్పీలకు అధికార పార్టీ నాయకుల అండదండలు ఉండటమేనని తెలుస్తోంది. కొంతమంది సీఓలు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళతారో తెలియని అయోమయ పరిస్థితి కూడా ఉంది. డ్వాక్రా సంఘాల సభ్యులు, మెప్మా ఉద్యోగుల మధ్య సమన్వయంగా ఉండేందుకు, ఆయా పథకాల అమలుపై ప్రత్యేకంగా దృష్టిసారించేందుకు ఏర్పాటైన మెప్మా కమిటీ కూడా నిద్రమత్తులో ఉంది. డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి నేతృత్వంలో మెప్మా కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఏర్పాటైన మొదట్లో అడపా దడపా సమావేశాలు నిర్వహించారు. క్రమేపీ ఈ కమిటీ కూడా పెద్దగా దృష్టి సారించడం లేదు. ఈ కారణంగా సీఓలు, ఆర్పీలు పెచ్చుమీరుతున్నారనే విమర్శలు ఉన్నాయి. గతంలో సీఓలు, ఆర్పీల పనితీరును డిప్యూటీ మేయర్ శ్రావణి దృష్టికి తీసుకెళ్ళగా కనీసం ఆమె స్పందించకపోవడంతో టిఎల్ఎఫ్ లీడర్లు ఆ విషయంపై పల్లెత్తు మాట్లాడకుండా మధ్యే మార్గంగా ఉండటంతో ఆర్పీలు, సీఓలు దోచుకుంటు న్నారని బాహాటంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ దోచుకున్న మొత్తంలో కొత్త మేరకు 'కప్పం' కూడా చెల్లిస్తున్నట్లు తెలుస్తుంది.

## చిలకాంలో ఇదేమి ఖర్మ కార్యక్రమం



గరుగుబిల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : మండలంలోని చిలకాం గ్రామంలో టీడీపీ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కురుపాం నియోజకవర్గ టీడీపీ పార్టీ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దత్తి లక్ష్మణరావు ముఖ్య అతిథిగా, మాజీ ఎంపిపి ప్రస్తుత ఎంపీటీసీ ద్వారపురెడ్డి సత్యంనారాయణ ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ- మన రాష్ట్రానికి అనే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నేటికీ మూడున్నర సంవత్సరాల అయినప్పటికీ పూర్తిగా అభివృద్ధి కుంటుపడి గిరిజనులు అభివృద్ధి పూర్తిగా నిర్వీర్యం చేశారని మండి పడ్డారు. అలాగే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత బడుగు బలహీనవర్గాల అభివృద్ధి పూర్తిగా శూన్యమైందని గిరిజన గ్రామాలకు కావాల్సిన అన్ని మౌళిక వసతులు కూడా కల్పించ లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం గిరిజనులకు కేటాయించిన ఉప ప్రణాళిక నిధులను ఈ ప్రభుత్వం నవరత్నాలకు దారి మళ్ళింపు గిరిజన అభివృద్ధికి గాలికి వదిలేసింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ ఆశావహులు బిడ్డక తమ్మయ్య, బిడ్డక పద్మావతి, పువ్వల లావణ్య, శ్రీరామ భూపతిదొర, విజయ్‌కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు, మరడాన వెంకటనాయుడు, మీసాల శశిభూషణరావు, చందక రామకృష్ణ, ఎస్.రామారావు, నాగేశ్వరరావు, రాజాను రాము, గవరనన దొర, పంచాయతీ తెలుగు యువకులు పాల్గొన్నారు.

శ్రీ గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో

## ఉచితంగా యోగా, మెడిటేషన్ క్లాసులు



విజయనగరం (ప్రభాత వార్త) : శ్రీ గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా యోగా, మెడిటేషన్ క్లాసులను సంత పేట గవర వీధి శ్రీ జగన్నాధ స్వామి వారి ఆలయంలో ప్రారంభించామని సంఘం అధ్యక్షులు కాండ్రేగుల శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు కాండ్రేగుల శేఖర్ మాట్లాడుతూ జీవితంలో ప్రతి ఒక్కరూ... తమ గోల్స్‌ను చేరుకోవడానికి మానసికంగా ఎంతో ఒత్తిడికి గురవుతున్నారని చెప్పారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని మా జాతీయులకు యోగా, మెడిటేషన్‌లలో శిక్షణ ఇప్పించడం ద్వారా వారు ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా తమ గోల్స్‌ను రీచ్ అయ్యే విధంగా ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. సూర్య నమస్కారాలు, యోగ, మెడిటేషన్‌లపై గవర జాతీయుల్లో అవగాహన కల్పించడానికి విచ్చేసిన యోగా ఇంటర్ నేషనల్ ట్రైనర్ జ్వాల, గంగాధర్ మాస్టారు, కాళ్ల నాగభూషనరావు మాస్టారు, మళ్ళ కాశీ, ఆడారి రుక్మనీలకు సంఘం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని శేఖర్ అన్నారు. ప్రతి రోజు ఉదయం 5.30 నుంచి 7 గంటల వరకు సూర్య నమస్కారాలతో పాటు యోగా, మెడిటేషన్ క్లాసులను శ్రీ గౌరీ సేవా సంఘం ద్వారా ఉచితంగా ఏర్పాటు చేసినందున, ఆరోగ్యంగా జీవించాలని అనుకునే వారందరూ ఉచిత క్లాసులను సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నామని శేఖర్ కోరారు. మొదటి క్లాసులకు హాజరైన వారందరికీ రాగి మాల్ట్‌ను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి కనిశెట్టి సుధాకర్, కోశాధికారి మొల్లేటి చిన్నారావునాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆడారి వెంకట రమణ, మళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి జాతర ఏర్పాట్లు పక్కగా ఉండాలి



**– ఆర్డీవో సూర్యకళ**

**శృంగవరపుకోట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

రానున్న మహా శివరాత్రి సందర్భంగా జరగనున్న జాతర మహోత్సవం కార్యక్రమాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పక్కాగా ఏర్పాట్లు చేయాలని ఆర్డీవో సూర్యకళ తెలిపారు. ఆదివారం ఆర్డీవో సూర్యకళ ఎస్.కోట మండలంలోని జాతర ప్రదేశం పుణ్యగిరి ఆలయంను పరిశీలించారు. ఆలయాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఏర్పాట్లు చేస్తున్నారో పుణ్యగిరి దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్ రామకృష్ణ, ఈఓ నాగేంద్రను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా జాతర ఏర్పాట్లపై వారికి పలు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ పుణ్యగిరి ఆలయం వద్ద క్యూలైన్‌లో భక్తుల తోపులాటలు జరగకుండా భారీ ఎత్తున బారికేడ్లను ఏర్పాటు చేయాలన్నారు. ఇక భక్తులకు తాగునీరు, వసతి, వైద్యం లాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ఎస్డీపిఓ ఇన్‌ఛార్జ్ డిఎస్పీ ఆర్.శ్రీనువాసరావు కూడా ఆదివారం పుణ్యగిరి ఆలయం వద్ద ముందుస్తుగా జాతర ఏర్పాట్లును పరిశీలించారు. ఆలయ అధికారులుతో జాతర ఏర్పాట్లుపై చర్చించారు. శివరాత్రి జాతర మహోత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అలాగే ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పుణ్యగిరి ఆలయం వద్ద పటిష్టమైన భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని డిఎస్పీ శ్రీనువాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహ శీల్దార్ శ్రీనువాసరావు, సి.ఐ సింహాద్రినాయుడు, ఎస్.ఐ తారకేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈపిఎఫ్ 9 వేలకు పెంచాలి



**గరివిడి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

కార్మికుల భవిష్య నిధి పింఛను (ఈపిఎఫ్) తొమ్మిది వేలకు పెంచాలని ఫెన్షనర్స్ రాష్ట్ర కమిటీ ప్రదాన కార్యదర్శి సుధాకర్ డిమాండ్ చేశారు. కనీస పింఛన్ తొమ్మిది వేలకు పెంచాలని కోరుతూ ఈ నెల 13న ఈపిఎఫ్ రీజనల్ కార్యాలయంలో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం ఫేకర్ అధికారులు క్లబ్‌లో ముందుస్తు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన రిటైర్డ్ కార్మికులు, ఈపిఎఫ్ లబ్దిదారులను ఉద్దేశించి ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులను దగా చేస్తుందని విమర్శించారు. రిటైర్డ్ కార్మికులకు ఈఇఎఫ్ పింఛన్ వెయ్యి రెండు వేలరావడం దారుణమన్నారు. కేంద్ర కార్మిక శాఖాధికారులు పింఛన్ తొమ్మిది వేలకు పెంచాలని ప్రతిపాదించినా పార్లమెంటులో ఆమోదానికి మోడీ సర్కార్ ముందుకు రాకపోవడం విచారకరమని ఆయన ధ్వజమెత్తారు. తొమ్మిది వేలకు కనీస పింఛన్ పెంచడంతో పాటు ఉచిత వైద్యం, ప్రయాణంలో అరవై శాతం రాయితీ ఇవ్వాలని రిటైర్డ్ కార్మికులను వారి కుటుంబాలను ఆదుకోవాలని ఆయన కోరారు. 13న జరిగే ధర్నాలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సిటు గరివిడి డివిజన్ అధ్యక్ష, ప్రదాన కార్యదర్శులు జె.విశ్వనాథరాజు, ఎ.గౌరినాయుడు, జిల్లా ఫెన్షనర్ల సంఘ గౌరవాధ్యక్షులు పి.వి. రమణ, కార్యదర్శి ఎ.నాగభూషణం, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఒ.ఎస్.ఎన్.మూర్తి, కొండపాలెం మాజీ ఉప సర్పంచ్, రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ బమ్మిడి అప్పలస్వామి తదితరులు పాల్గొని ప్రసంగించారు. విశ్రాంతి శ్రామికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటరు గుర్తింపు కార్డులకు ఆధార్ లింక్ చేసుకోవాలి



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

ప్రతి ఓటరు తమ ఓటరు గుర్తింపు కార్డునకు ఆధార్ నంబరు లింకు చేసుకోవాలని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని సీతారామునిపేట గ్రామ సచివాలయంలో ఆధార్ లింక్ ప్రక్రియను ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ లింక్ చేయడంతో డూప్లికేట్ ఓటరు కార్డులను నియంత్రించ వచ్చని అన్నారు. ఈ విషయంలో సచివాలయ సిబ్బందికి ఓటర్లు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కళ్యాణపు రమణ, విఆర్ఓ తాడుతూరి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వైశ్యులు అన్ని రంగాల్లో అగ్రగామిగా ఎదగాలి

### రాష్ట్ర కళింగ కోమటి కార్పోరేషన్ చైర్మన్ అందవరపు సూరిబాబు



**వీరఘట్టం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో వైశ్యులు అన్ని రంగాల్లో అగ్రగామిగా ఎదగాలని, అందుకు తనవంతు సహాయ సహకారాలు పుష్కలంగా ఉంటాయని రాష్ట్ర కళింగ కోమటి కార్పోరేషన్ చైర్మన్ అందవరపు సూరిబాబు అన్నారు. ఆదివారం స్థానిక కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వైశ్యసంఘం సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో లక్షలాది మంది వున్న వైశ్యులు వివిధ రూపాలలో సేవలందిస్తున్నారని ఈ సేవలను మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరూ ఐకమత్యంతో ముందుకు పోయి వైశ్య కులాలన్ని సంఘటితం చేయాలన్నారు. రాష్ట్రంలో ఈ సంఘం ఒక శక్తిగా ఎదగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల పథకాలు అర్హులైన వైశ్యులకు అందకపోయినట్లయినా తన దృష్టికి తీసుకువస్తే న్యాయం చేస్తానని అన్నారు. అలాగే విద్య, వైద్యంకు సంబంధించి ఎవరికి తోచిన సహకారాన్ని మరో అందించి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళింగ వైశ్య సంఘం మన్యం జిల్లా అధ్యక్షులు అందవరపు కోటేశ్వరరావు, గురుగుబెల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు వారణాశి కృష్ణ మూర్తి, రాష్ట్ర డైరెక్టర్ శ్రీరామ్మూర్తి సురేష్, మెహరా వీరఘట్టం కళింగ వైశ్య సంఘం నాయకులు కెంగువ ఆంజనేయులు, భోగి, లతా మాణిక్య చంద్రశేఖర్, గౌరీశంకరరావు (కన్న టైపు మాస్టారు), రమేష్, వూనా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పిజి స్టార్ ఆస్పత్రిలో ఉచిత వైద్యశిబిరం



**విజయనగరం (ప్రభాత వార్త) :**

నగరంలోని పిజి స్టార్ ఆస్పత్రిలో ఆదివారం ఎముకలు, కీళ్ల వైద్య శిబిరం నిర్వహించారు. ఆర్థోపెడిక్ డాక్టర్ మీసాల సంతోష్ ఆధ్వర్యంలో తుంటినొప్పులు, మోకాళ్ల అరుగుదల, కండరాలు బిగిసి పోవడం, ఆర్థరైటిస్, దీర్ఘకాలిక నొప్పులు, స్పాండిలోసిస్, డిస్క్ సమస్యలు ఉన్న వారికి ఉచితంగా తనిఖీలు చేసి మందులు అందజేశారు. ఫిజియోథెరిపిస్టు డాక్టర్ పొన్నాడ రామకృష్ణ ఆధ్వర్యంలో ఎముకలు, కండరాల్లో సమస్యలు ఉన్న వారికి ఉచితంగా ఫిజియోథెరపీ చేశారు. 120 మంది ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఎముకలు, కీళ్ళు, తుంటిలో సమస్యలు ఉన్న వారికి ఉచితంగా ఆపరేషన్లు కూడా చేస్తామని వైద్యులు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికకు ఏర్పాట్లు ముమ్మరం

**పార్వతీపురం (ప్రభాత వార్త) :**

ఎమ్మెల్సీ ఎన్నికకు రెవెన్యూ యంత్రాంగం సన్నద్ధమవుతోంది. కొమరాడ ఎంపీడీవో కార్యాలయంలోని బ్యాలెట్ పెట్టెలను అధికారులు శుభ్రం చేయించి స్వాధీనం చేసుకున్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలకు కేటాయించిన పోలింగ్ కేంద్రంలో 119 పెట్టెలను అందుబాటులో ఉంచుతున్నట్లు తహసీల్దారు రాధాకృష్ణ తెలిపారు. వచ్చే నెల 16 వరకు ఎన్నికల నియమావళి ఉన్నందున విగ్రహాలకు ముసుగులు వేయాలని వీఆర్వోలకు ఆదేశాలు ఇచ్చామన్నారు. సోమవారం తుది ఓటరు జాబితా విడుదల చేసే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని రాజకీయ నాయకుల విగ్రహాలను వస్త్రాలతో మూసివేశారు. పలు ప్రాంతాల్లో రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు, పార్టీ జెండాలను తొలగించారు. జిల్లా ఎన్నికల అధికారి ఉత్తర్వుల మేరకు పోలింగ్‌కు సిద్ధమవుతున్నట్లు పురపాలక కమిషనర్ రామప్పలనాయుడు తెలిపారు.

## గిరిజన గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి



**– గిరిజన సంఘం డిమాండ్**

**పాచిపెంట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

మారుమూల గ్రామాలకు గిరిజన గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కల్పించాలని గిరిజన సంఘం డిమాండ్ చేసింది. మండలంలో ఆదివారం కుడుమూరు మెట్టవలస గిరిజన గ్రామాల్లో గిరిజన సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశము గిరిజన సంఘం నాయకుడు సుకూర్ అప్పలస్వామి అధ్యక్షతన జరిగింది. అన్ని గిరిజన గ్రామాలకు రహదారుల సౌకర్యం కల్పించాలని అభివృద్ధి అంటే రహదారులు వేయడమేనని, రహదారులు లేకపోతే ఎటువంటి అభివృద్ధి జరగదని విద్యా వైద్యానికి దూరం అవుతారని, ఎప్పటికైనా రహదారుల పైన జిల్లా కలెక్టర్ ఐటిడిఏ పిఓ ఉన్నతాధికారులంతా ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు . తాగునీటి సమస్యపైన అన్ని గిరిజన గ్రామాల్లో అధికారులు పర్యటించి త్రాగునీటి సమస్య లేకుండా పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు .మండలంలో ఉన్నటువంటి అంతర్వేద భూములు సర్వేలు చేసి హక్కులు కల్పించే వరకు గిరిజన సంఘం పోరాడుతుందని ఎన్నిసార్లు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన ఎంత మంది పిఓలు మారినా భూములు సర్వేలు చేయలేదని దీనికి అందంగా భూములు అన్యాకాంతమయ్యే ప్రమాదం ఉందని అన్నారు. గిరిజన కార్పొరేషన్ ద్వారా జీడి మొక్కలకు ఎరువులు పురుగు మందులు సబ్సిడీ కల్పించాలని లేకపోతే జీడి దిగుబడి రాదని, ధైర్యంతో ఉన్న గిరిజనులు పంటలు లేక దిగుబడి లేక నష్టపోతున్నారన్నారు. తెగుళ్ల లేకుండా ఆర్టికల్చర్ అధికారులు ఐటిడిఏ పర్య వేక్షణతో గిరిజన గ్రామాల్లో జీడి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రస్తుతం ఉపాధి హామీ పనుల్ని అన్ని ప్రాంతాల్లో జరిగేటట్టు చూడాలని నీడ కోసం టెంటులు ఏర్పాటు చేయాలని, గిట్టుబాటు కూలి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజాప్రతినిధులు అధికారులు గిరిజన ప్రాంతం అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కొర్ర కళ్యాణ్ గిన్నెల గోపాలు, దండి కళ్యాణ రామ్ తదితరులు పాల్గొన్నారు. అందులో భాగంగా బోయ వాల్మీకులను ఎస్టిలో చేర్చే ఆలోచన పాలకులు మానుకోవాలని దీనిపై పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. భవిష్యత్తు పోరాటాలకి గిరిజలంతా ఉద్యమించాలని కోరారు.

## అందవరపు సూరిబాబుకు ఎమ్మెల్సీ ఇవ్వాలి



**వీరఘట్టం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

రాష్ట్ర కళింగ కోమటి కార్పోరేషన్ చైర్మన్, సీనియర్ వైకాపా నాయకులు అందవరపు సూరిబాబుకు ఎంఎల్‌సి ఇచ్చి శాసన మండలిలో కూర్చోబెట్టి వైశ్యులకు అందజేసే గౌరవాన్ని మరింత రెట్టింపు చేయాలనీ వీరఘట్టంలో ఏర్పాటు చేసిన కళింగ వైశ్యుల సంఘ సమావేశంలో అందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఇటు కులం కోసం, అటు ప్రజల బాగోగులు కోసం ఆహర్నిశలు శ్రమిస్తున్న సూరి బాబు నూటికి నూరుశాతం అర్హులని వారంతా ముక్తకంఠంతో చప్పట్లతో తమ సంఘీభావాన్ని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో వైశ్యులకు ఎంఎల్‌సి ఇస్తానని అప్పట్లో ప్రకటించారని వారు గుర్తు చేస్తూ సమర్ధవంతమైన నాయకునిగా పేరు గాంచిన సూరిబాబుకు ఇవ్వాలని, అవసరమైతే అందరు వైశ్యులు సూరిబాబుకు మద్ధతుగా సిఎంను కలుస్తామని వారన్నారు. ఈ సందర్భంగా సూరిబాబును దుశ్శాలువతో గనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కోటేశ్వరరావు, ఆంజనేయులు, మణి తదితరులు పాల్గొన్నారు.

## నూతన హంగులతో కళ్యాణ మండపాన్ని ఏర్పాటు చేయాలి



**వీరఘట్టం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

వీరఘట్టంలో కళింగ వైశ్య సంఘం ఆధ్వర్యంలో నూతన హంగులతో కళ్యాణమండపాన్ని నిర్మించాలని రాష్ట్ర కళింగ కోమటి కార్పోరేషన్ చైర్మన్ అందవరపు సూరిబాబు అన్నారు. ఆదివారం కళ్యాణమండపానికి కేటాయించిన స్థలాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ మండపాన్ని త్వరలో శంకుస్థపన చేసి అతి వేగంగా నిర్మాణాన్ని చేపట్టాలనీ ఇందుకు తన సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ కార్యకలాపాలన్నీ పక్కన పెట్టికనీసం రోజుకు రెండు గంటలైనా వెచ్చించాలన్నారు. కార్యక్రమంలో మని, ఆంజనేయులు, సుధా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 26న ప్రజ్ఞా వికాస పరీక్ష

**పార్వతీపురం (ప్రభాత వార్త) :**

పదో తరగతి విద్యార్థుల్లో సృజ నాత్మకతను పెంపొందించేందుకు ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా ప్రజ్ఞా వికాస పరీక్ష ఈనెల 26న జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ పరీక్షల్లో టెన్త్ విద్యార్థులంతా పాల్గొవాలని ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు పి.రాజశేఖర్, ఎస్.మురళీమోహన్ పిలుపు నిచ్చారు. ఈ మేరకు ఆదివారం స్థానిక సుందరయ్య భవనంలో పరీక్షకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్న ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ విద్యారంగం అభివృద్ధికి పోరాటాలే కాకుండా అనేక సూచనలు, ప్రత్యామ్నాయ విధానాలు సూచిస్తున్నా యన్నారు. పదో తరగతి విద్యార్థులను చదువుల్లో ప్రోత్సహించేందుకు ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు పర్యవేక్షణలో ఈనెల 26న జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల వారీగా ప్రజ్ఞా వికాస పరీక్షలు నిర్వహిస్తున్నామని, ప్రవేశ రుసుంగా రూ.25 చెల్లించి హాల్ టికెట్లు పొందాలని తెలిపారు. తెలుగు 10, హిందీ 10, ఇంగ్లీష్ 20, మాథ్స్ 20, పిఎస్ 10, ఎన్.ఎస్ 10, సోషల్ 20 మార్కుల రూపంలో ఈ పరీక్ష పేపరు ఉంటుందన్నారు. వీటిలో జిల్లా స్థాయిలో ఉత్తీర్ణత సాధించిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2 వేలు, మెమోంటో అందజేస్తామన్నారు. మండల స్థాయిలో మొదటి మూడు స్థానాలకు మెమోంటో అందిస్తా మన్నారు. మరింత సమాచారానికి 7671994813, 9441969693 నెంబర్లకు సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ నాయకులు సి.హెచ్. సింహాచలం, రాజేంద్ర, నవీన్, టి.రమేష్, జ్యోతి, భాస్కరరావు, కె.మురళి పాల్గొన్నారు.

## శత శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా చదవాలి



**విజయనగరం (ప్రభాత వార్త) :**

బిసి సంక్షేమశాఖ పరిధిలో గల వసతి గృహ విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా చదవాలని ఆశాఖ జిల్లా సంక్షేమ, సాధికారిత అధికారి యశోధనరావు అన్నారు. వసతిగృహాల్లో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులకు ఆదివారం ప్రేరణ, పునశ్చరణ తరగతులు కస్పా హైస్కూలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సబ్జెక్టుల నిపుణులతో పలు అంశాలపై బోధించారు. బిసి సంక్షేమాధికారి బివి రమణ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో యశోధనరావు మాట్లాడుతూ శతశాతం ఉత్తీర్ణతకు కష్ట పడి పనిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు జి.శంకరరావు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని వసతిగృహ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వసగృహ సంక్షేమాధికారులు డి.జానకీరావు, జి.చంద్రమౌళి, ఇ.అప్పన్న, సన్యాసిరావు. బి.అప్పలకొండ, ఆర్.సత్యన్నారాయణ, పి.కన్నంనాయుడు, రమ, డి.జగదాంబ, శ్రీదేవి పాల్గొన్నారు.

## ఘనంగా లయన్స్ క్లబ్ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు

**సాలూరు (ప్రభాత వార్త) :**

పట్టణానికి చెందిన లయన్స్ క్లబ్ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కెవిఆర్ ఎస్టేట్స్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్లబ్ సేవలను పలువురు వక్తలు కొనియాడారు. ముఖ్య అతిథులుగా హాజరైన హైకోర్టు జడ్జి చీకటి మానవేంద్రరాయ్, డిప్యూటీ సీఎం రాజన్నదొర క్లబ్ సేవలను మరింత విస్తరించాలని కోరారు. గిరిజన ప్రాంతంలో సేవలు చేపట్టాలని జడ్జి జస్టిస్ మానవేంద్ర రాయ్ సూచించారు. మహిళలకు కూడా లయన్స్ క్లబ్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. డిప్యూటీ సిఎం రాజన్నదొర మాట్లాడుతూ విద్య, వైద్య రంగాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వేలకోట్ల రూపాయల ఖర్చు చేస్తోందని చెప్పారు. మెరుగైన విద్య, వైద్యం లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కె.వెంకటరావు, ఉపాధ్యక్షులు జర్జాపు సూరిబాబు, సీనియర్ సభ్యులు సిగిరెడ్డి అప్పారావు దొర, ఎస్పీ రవిప్రకాష్ పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తులను కలిసిన జిల్లా కలెక్టర్



**విజయనగరం (ప్రభాత వార్త) :**

హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జస్టిస్ సురేష్ రెడ్డి, జస్టిస్ మానవేంద్ర నాథ్ రాయ్‌లను జిల్లా కలెక్టర్ సూర్య కుమారి కలిశారు. జిల్లా పర్యటన కోసం ఆదివారం నగరానికి వచ్చిన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.సురేష్ రెడ్డి, జస్టిస్ సి.హెచ్.మానవేంద్రనాథ్ రాయ్ లతో జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఇరువురు న్యాయ మూర్తులకు పుష్ప గుచ్చాలు అందజేశారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశాలను వారికి వివరించారు.

## హక్కుల రక్షణలో న్యాయ వ్యవస్థ కీలకపాత్ర



**విజయనగరం (ప్రభాత వార్త) :**

హక్కుల రక్షణ, భద్రతలో న్యాయ వ్యవస్థ కీలకపాత్ర పోషిస్తుందని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు న్యాయ మూర్తులు జస్టిస్ జస్టిస్ సురేష్ రెడ్డి, జస్టిస్ మానవేంద్ర నాథ్ రాయ్ అన్నారు. జిల్లా పర్యటనకు ఆదివారం విచ్చేసిన వీరిని బార్ అసోసియేషన్ ఆధ్వర్యాన నగరంలోని సుజాత ఫంక్షన్ హాలులో న్యాయవాదులు సన్మానించారు. ఈ సందర్భంగా మానవేంద్రనాథ్ రాయ్ మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో తగినంత మౌలిక, సాంకేతిక సదుపాయాలు లేక కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ న్యాయ పరిష్కారాలు జరుగుతున్నాయన్నారు. గత కొన్నాళ్లుగా న్యాయ స్థానాల భవనాల పరిస్థితి బాగోలేకపోవడంతో జిల్లా జడ్జి సాయి కల్యాణ చక్రవర్తి, స్థానిక న్యాయవాదులు, ప్రజాప్రతినిధుల కృషి వల్ల జిల్లా కేంద్రంలో నూతన భవన సముదాయ నిర్మాణానికి రూ.1.20 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. అలాగే అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుకు అనుమతులు మంజూరు అయ్యాయన్నారు. జిల్లాలో అందరి కృషి వల్లే నేడు జిల్లా కోర్టు నూతన భవనం మంజూరైందన్నారు. భవన నిర్మాణం పూర్తయ్యేవరకు ఇదే కృషి, పట్టుదలతో పనిచేస్తేనే అనుకున్న కల సాకారం అవుతుందన్నారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ అనుమతులకు కృషి చేసిన న్యాయమూర్తులను న్యాయ వాదుల సంఘం అధ్యక్షుడు బి.సంజీవరావు, రాష్ట్ర బార్ కౌన్సిల్ మాజీ ఉపాధ్యక్షుడు కె.వి.ఎన్.తమ్మన్న శెట్టి ఆధ్వర్యంలో న్యాయవాదులంతా సన్మానించారు.

## ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ రంగంలో అద్భుత అవకాశాలు




**విజయనగరం (ప్రభాత వార్త) :**

ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ రంగంలో అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని ఖరగ్‌పూర్ ఐఐటి ప్రొఫెసర్ అరిజిత్‌దే అన్నారు. స్థానిక సీతం ఇంజినీరింగ్ కళాశాలలో 'ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌లో అవకాశాలు' అనే అంశంపై ఆదివారం జరిగిన సదస్సులో ప్రొఫెసర్ అరిజిత్‌దే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకాగ్రతతో కూడిన నిరంతర సాధన ద్వారా మాత్రమే ఏ రంగంలోనైనా అత్యున్నత శిఖరాలను అదిరోహించ వచ్చునన్నారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను సందర్భోచితంగా మెరుగుపరుచుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఖరగ్‌పూర్ ఐఐటి ప్రొఫెసర్లు డాక్టర్ దెబాశిష్ గయాన్, డాక్టర్ బిశ్వజిత్ ప్రమానిక్ తదితరులు మాట్లాడారు. సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.వి.రామమూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ పోటీల్లో పతకాల పంట



**విజయనగరం (ప్రభాత వార్త) :**

కృష్ణా జిల్లా ఈడుపుగల్లు జెడ్‌పి ఉన్నత పాఠశాలలో జరిగిన రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో విజయనగరానికి చెందిన కె.షణ్ముఖ 100 మీటర్ల విభాగంలో కాంస్య పతకం, కెవిఎస్ సిద్ధార్థనాయుడు 200 మీటర్ల విభాగంలో గోల్డు మెడల్, 100 మీటర్ల ఫ్రీ స్టయిల్ విభాగంలో కాంస్య పతకం, కె.ధనుంజయ నాయుడు 100 మీటర్ల ఫ్రీ స్టయిల్ విభాగంలో బంగారు పతకం సాధించారు. జె.జస్వంత్‌శ్రీ 50 మీటర్లు బ్యాక్ స్ట్రోక్ విభాగం, వంద మీటర్ల విభాగంలో బంగారు పతకం సాధించాడు. యువ తేజస్ 200 మీటర్ల ఫ్రీస్టైల్‌లో కాంస్యపతకం, జి.సాకేత్ 15 మీటర్లలో బ్రాంజ్ పతకం సాధించాడు. కోచ్, మేనేజర్ పి.వి.ఎస్.ఎన్.రాజు, సూర్య నారాయణను, క్రీడాకారులకు స్కూలు గేమ్స్ జిల్లా కార్యదర్శి ఎల్.వి.రమణ అభినందించారు.

## అండర్-15 రాష్ట్ర స్థాయి పోటీలకు చేస్ క్రీడాకారుల ఎంపిక



**విజయనగరం (ప్రభాత వార్త) :**

అండర్-15 ఓపెన్ చదరంగం రాష్ట్ర పోటీలకు జిల్లా ఆదివారం జరిగిన సెలక్షన్ విభాగంలో కాంద్రేగుల ప్రహ్లాద్, అక్కి వరపు పర్వేష్, సత్య సాగర్ నాయుడు, జూలూరు భాను కార్తికేయను ఎంపిక చేశారు. అలాగే బాలికల విభాగంలో అక్కివరపు జాస్మిన్, దీక్ష శ్రీ, ధనుశ్రీ, కుందన ప్రియలను రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపిక చేశారు. దీనికి చీఫ్ ఆర్బిటర్‌గా సైదా బేగం, డిప్యూటీ ఆర్బిటర్‌గా శ్రీనివాస్ రావు వ్యవహరించారని విజయనగరం జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి కె.వి. జ్వాలాముఖి తెలియజేశారు. ఎంపికైన వారు త్వరలో జరగనున్న రాష్ట్ర పోటీల్లో పాల్గొనున్నారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

## యువత రక్తదానం చేసిన ప్రాణదాతలుగా నిలవాలి



**విజయనగరం (ప్రభాత వార్త) :**

నేటి యువత రక్తదాతలుగా మారి ప్రాణ దాతలుగా నిలవాలని డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని దాసన్నపేట సింగపూర్ సిటీ ఆవరణలో రోటరీ క్లబ్, రోటరీ క్లబ్ విజయనగరం సెంట్రల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజ హితం కోసం రోటరీ క్లబ్ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతైనా అభినందనీయమన్నారు. రోటరీ క్లబ్ చేసే ప్రతి ప్రజాహిత కార్యక్రమానికి తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. జిల్లాలో రక్త కొరత లేకుండా అన్ని రక్తానిది కేంద్రాలను సమన్వయ పరచి డిప్యూటీ స్పీకర్, శాసనసభ్యులు కోలగట్ల వీరభద్ర స్వామి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని కూడా ఏర్పాటు చేసి ఎంతోమంది క్షతగాత్రులకు, గర్భిణీ స్త్రీలకు రక్తం ఇవ్వడం జరిగిందన్నారు. ఇదే స్ఫూర్తితో యువత ముందుకు వచ్చి రక్తదానం చేసి, ప్రాణాలు నిలబెట్టాలన్నారు. రక్తదానం చేసిన యువతను ఆమె ప్రోత్సహించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ద్వారా సర్టిఫికెట్లను దాతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్, రోటరీ క్లబ్ విజయనగరం సెంట్రల్ ప్రతినిధులు, రక్త దాతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆమెను ఉచితరీతిన సత్కరించారు.



నగరంలోని 40వ డివిజన్‌లో ఇటీవల ప్రభుత్వం తొలగించిన ఇళ్ల బాధితులకు విజయనగరం నియోజకవర్గ టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం. (విజయనగరం - ప్రభాత వార్త)

# స్టార్ హీరోల న్యూలుక్ వైరల్



టాలీవుడ్ స్టార్ హీరో 'కింగ్' నాగార్జున తాజాగా ది ఘోస్ట్ చిత్రంతో ప్రేక్షకులను పలకరించారు. ఈసినిమా తర్వాత ఆయన తన తదుపరి చిత్రాన్ని ఇంకా ప్రకటించలేదు. ఇదిలా ఉంటే చాలా రోజుల తర్వాత కింగ్ నాగార్జు ఆదివారం నగరంలో పబ్లిక్గా కన్పించారు ఆయన తన కుమారులు నాగచైతన్య, అఖిల్తో కలిసి హైదరాబాద్ ఈ ప్రిక్స్ చూడటానికి విచ్చేశారు. పొడవాటి జుట్టు, గడ్డంతో నాగ్ సూపర్స్టైలిష్గా కన్పించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ఇపుడు సోషల్ మీడియాలో తెరవైరల్ అవుతున్నాయి. కాగా నాగ్ తదుపరి ప్రాజెక్టు వివరాలు త్వరలోనే వెల్లడికానున్నాయని సమాచారం.

## శంకర్ మూవీ కోసం చరణ్...




మెగా పవర్స్టార్ రామ్చరణ్ తాజాగా ప్రముఖ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో ఓ చిత్రం చేస్తున్న సంగతి తెలిసిందే.. ఇందులో ఆయనకు జోడీగా కియారా అద్వానీ నటిస్తోంది.. శంకర్ సినిమా అంటే ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఈసినిమా అనేక హంగులతో తెరకెక్కుతోంది కూడ.. అలాగే హీరోరామ్చరణ్ను డిఫరెంట్ లుక్స్ లో దర్శకుడు ప్రజెంట్ చేయబోతున్నారని తెలుస్తోంది. వాటిలో చరణ్ను మంచి అల్ట్రా స్టైలిష్ లుక్లో కూడచూపించారు. నెక్స్ట్ చరణ్ లాంగ్ హెయిర్ పెంచి సినిమా చేశారు. కానీ ఇపుడు ఆయన తన హెయిర్ స్టైలిస్ట్ అలీం హకీమ్ కొత్త హెయిర్ స్టైల్ లుక్ని అయితే చరణ్ కోసం ప్రిపేర్ చేశారు.. దీన్ని కూడ తన సోషల్ మీడియాలో పోస్ట్ చేసి తన సూపర్ డూపర్స్టార్ రామ్చరణ్ను సరికొత్త లుక్లో ప్రజెంట్ చేస్తున్నానని తెలిపారు. మరి ఈ లుక్లో రామ్చరణ్ మరింత స్టైలిష్గా కన్పిస్తున్నారు.. అంతేకాదు ఈ లుక్ ఫ్యాన్స్ కు మంచికిక్ ఇస్తోంది కూడ..

## తాజా ప్రాజెక్టు కోసం హార్డ్వర్క్



టాలీవుడ్ స్టార్ హీరోల్లో ఒకరైన సూర్య ..తెలుగులో సైతం భారీ క్రేజ్ను సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే.. గజినీ సినిమాతో తెలుగులో పెద్ద విజయం అందుకున్నారు. అక్కడి నుంచి మార్కెట్ ఏర్పరచుకున్నారు. తాజాగా శివ దర్శకత్వంలో తన కెరీర్లో 42వ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. భారీయాక్షన్ డ్రామా మూవీగా రూపొందుతోంది. ఈ సినిమాలో ఆయనకు జోడీగా దిశాపటానీ నటిస్తున్నారు. కోలీవుడ్కు చెంది ప్రముఖ నటులు కూడ ఇందులో కన్పించ బోతున్నారు. ఈచిత్రం స్టూడియో గ్రీన్ సంస్థపై ఎంతో భారీ వ్యయంతో ప్రతిష్టాత్మకంగా రూపొందుతోంది.. ఈచిత్రానికి సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది.. 2023 ద్వితీయార్ధంలో ఈసినిమా రిలీజ్ అయ్యే అవకాశం కనపడుతోంది. ఇక ఈ మూవీలోని తనపాత్ర కోసం సూర్య జిమ్లో కసరత్తులుచేస్తున్న వీడియో ఇపుడు సోషల్మీడియాలో వైరల్గా మారింది.. హార్డ్వర్క్ , డెడికేషన్కు సూర్య నిజమైన ఉదాహరణ అంటూ స్టూడియో గ్రాన్ తన సోషల్మీడియాలో పోస్టచేసింది.. ఈ వీడియోకు అభిమానులు ఫిదా అవుతున్నారు.

## 'రావణాసుర' తాజా సమాచారం



మాస్ మహారాజా రవితేజ హీరోగా లేటెస్ట్గా నటించిన రెండు చిత్రాలు కెరీర్లో బ్యాక్టుబ్యాక్ బిగ్గెస్ట్ బ్లాక్బస్టర్లుగా నిలిచాయి.. దీంతో ఫుల్ఫామ్లో ఉన్నారా యన.. ఇక తన తదుపరి ఇంటెన్స్ థ్రిల్లర్ మూవీ 'రావణాసుర' రాబోతోంది.. ఈసినిమాను దర్శకుడు సుధీర్ వర్మ తెరకెక్కించారు. షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. మరోవైపు ఇంట్రెస్టింగ్ అప్డేట్స్ ఇస్తోంది.. కాగా మేకర్స్ ఇపుడు మరో అప్డేట్ను అందించారు. సోమవారం ఉదయం 10.08 గంటలకు మరో సరికొత్త అప్డేట్ను తాము రివీల్ చేస్తున్నట్టు నిర్మాణ సంస్థ అభిషేక్ పిక్చర్స్ ప్రకటించింది.. ఈచిత్రంలో ఆరుగురు భామలు హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రం ఏప్రిల్ 7న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ మేరకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

## 'బిగ్ స్నేక్ కింగ్'



యెలూరి సురేంద్రరెడ్డి సమర్పణలో బుద్ధ భగవాన్ ప్రై.లిలో వస్తున్న సినిమా బిగ్ స్నేక్ కింగ్. మార్చి 3న ప్రపంచ వ్యాప్తం గా రిలీజ్ అవుతున్న ఈసినిమా ట్రైలర్ లాంచ్ వేడుకను ఈనెల 14న నిర్వహిస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. ఈచిత్ర కథాంశం గమనిస్తే. చైనాలోని ఒక గ్రామంలో లీ కొంత మంది గ్రామస్థులను అక్రమ తవ్వకాల కోసం ఒక గుహ దగ్గరికి తీసుకువెళ్తారు. అయితే వారి కారణంగా వందేళ్లుగా నిద్రపోతున్న అతిపెద్దపాము అనూహ్యంగా నిద్రలేస్తుంది.. ఆ గ్రమస్థులు తప్పించుకునే సమయంలో, లీ మాత్రమే బ్రతికి బయటపడతాడు.. కొన్ని రోజుల తర్వాత ఆ పెద్దా పామును తరిమికొట్టటానికి గ్రామపెద్దలు యాగాలు చేయటం ప్రారంభిస్తారు. అపుడు మహారాజు కుమారుడు చెంగ్ ఆ గ్రామానికి వచ్చి వారికి సహాయం చేస్తాడు. లీ కుమార్తె మింగ్ యు కూడ అతనితో కలిసి సహాయం చేస్తుంది. వారిద్దరూ పెద్ద పామును గ్రామస్తుల నుంచి మళ్లించి డైమమైట్తో చంపేస్తారు.భూమిపై ప్రాణికి హాని చేయకూడదని గ్రామస్థులందరూ ప్రతిజ్ఞ చేస్తారు.

# పాన్ఇండియా సెలబ్రిటీ క్రికెట్ లీగ్ (సిసిఎల్)

### ఈనెల 18నుంచి ప్రారంభం - పాల్గొననున్న 8 చలనచిత్ర పరిశ్రమలకు చెందిన స్టార్స్




దేశంలోనే అతిపెద్ద స్పోర్టైన్మెంట్ ఈవెంట్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్ (సిసిఎల్) సందడి మళ్లీ మొదలు కాబోతోంది. మనదేశంలో వినోదంకు రెండు ప్రధాన వనరులైన స్పోర్ట్స్, సినిమాలు.. ఈ రెండింటి యొక్క ప్రత్యేక కలయిక సిసిఎల్.. యావత్ దేశం దృష్టిని ఆకర్షిస్తూ ఈ సీజన్లో 8 వివిధ ప్రాంతాల నుంచి జట్లు పోటీపడబోతున్నాయ. రాయ్పూర్, బెంగళూరు, హైదరాబాద్, జోధ్పూర్, త్రివేంద్రం, జైపూర్ సహా ఆరు నగరాలు, 19 గేమ్లకు అతిథ్యం ఇవ్వనున్నాయి.. ప్రతిష్టాత్మక సిసిఎల్ కంప్ కింద జట్ల మధ్య జరుగుతుంది.. సల్మాన్ ఖాన్ బ్రాండ్ అంబాసిడర్గా




రితేష్ దేశ్ముఖ్ కెప్టెన్గా ముంబై హీరోస్, ఆర్య కెప్టెన్గా చెన్నై రైనోస్, వెంకటేష్ కో ఓనర్- అఖిల్ కెప్టెన్గా తెలుగు వారియర్స్, మనోజ్ తివారి కెప్టెన్గా బోజ్పురి దబాంగ్స్, మోహనలాల్ కోఓనర్గా కుంచాకోఓ బోపన్ కెప్టెన్గా కేరళ స్ట్రైకర్స్, బోనీ కపూర్ ఓనర్గా జిసుసేన్ గుప్తా కెప్టెన్గా బెంగాల్ టైగర్స్, సుదీప్ కెప్టెన్గా కర్ణాటక బుల్డోజర్స్, సోనూసూద్ కెప్టెన్గా పంజాబ్ దే షేర్. లీగ్లో 120 మందికి పైగా సినీ ప్రముఖులు పాల్గొంటున్నందున ఈ సీజన్ ప్రేక్షకులకు బాగా ఉత్సాహంగా ఉండబోతోంది.. బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వంటి స్టేడియంలు మునుపటి సీజన్లలోప్రేక్షకులు పూర్తిగా హాజరయ్యారు. ఈ సీజన్లో మిగతా లొకేషన్స్ లో కూడ ప్రేక్షకులు ఉత్సాహంగా చూడబోతున్నారు. 7 వేర్వేరు జీటివీ నెట్వర్క్ల్లో మ్యాచ్లు ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి.. జీ అన్మోల్ సినిమా మొత్తం 19 సిసిఎల్ గేమ్లను ప్రసారం చేస్తుంది.. ముంబై హీరోల మ్యాచ్లు పిక్చర్స్ హిందీలో, పంజాబ్ దే షేర్ మ్యాచ్లు పీటిసి పంజాబీలో, తెలుగు వారియర్స్ మ్యాచ్లు జీ సినిమాలులో, చెన్నై రైనోస్ మ్యాచ్లు జీ తిరైలో, జీ బంగ్లాలో కర్ణాటతక బుల్డోజర్స్, భోజ్పురి ద బాంగ్స్, బెంగాల్ టైగర్స్ మ్యాచ్లు కేరళ స్ట్రైకర్స్ మ్యాచ్లు ఫ్లవర్స్ టీవిలో ప్రసారం కానున్నాయి.



## ఓటిటిలోకి రాబోతున్న బ్లాక్బస్టర్



'నటసింహ' నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన బ్లాక్బస్టర్ మూవీ వీరసింహారెడ్డి. ఈ చిత్రంలో శృతిహాసన్ హీరోయిన్గా నటించింది.. దర్శకుడు గోపీచంద్ మలినేని తెరకెక్కిం చారు. ఈచిత్రం బాలయ్య కెరీర్లోనే బిగ్గెస్ట్ హిట్గా నిలిచింది. మురళి శర్మ, వైర్సటైల్ నటి వరలక్ష్మీశరత్కుమార్, కన్నడ స్టార్నటుడు దునియా విజయ్ విలన్రోల్లోనటించారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై రూపొందింది. ఈ మూవీ ఇపుడు థియేట్రికల్ రన్ను కంప్లీట్ చేసుకుని ఓటిటి లోకి వచ్చేందుకు సిద్ధమైంది.. ఈసినిమా అఫీషియల్ స్ట్రీమింగ్ హక్కులు డిస్నీప్లస్ హాట్స్టార్ కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే.. ఇందులో అయితే ఈచిత్రం స్ట్రీమింగ్కు సిద్ధమైనట్టు హాట్స్టార్ అనౌన్స్ చేసింది.. ఈ ఫిబ్రవరి 23న స్ట్రీమింగ్ కానుందని అధికారికంగా ప్రకటించారు.



## పాత్రలోంచి బయటకు రావటానికి 2,3 రోజులు పట్టింది

టాలీవుడ్ అందాల భామ రాశీఖన్నా..అందం, అభినయంతో తనదైన స్టైల్లో మూవీస్ చేస్తూ కెరీర్లో దూసుకుపోతోంది. తెలుగు,తమిళ, హిందీ చిత్రాల్లో నటిస్తోంది..ఇక ఈ భామ సోషల్మీడియాలో నిత్యం చురుగ్గానే ఉంటూ అభిమానులకు టచ్లో ఉంటుందనే సంగతి తెలిసిందే. నిత్యం హాట్ ఫొటోలను షేర్చేస్తూ అభిమానులకు ఒకింత అందాల విందు వడిస్తూనే ఉంటుంది. తాజాగా ఈ బ్యూటీ ఫర్జీ అనే వెబ్సిరీస్లో చాలా అందంగా కన్పించింది.. అంతేకాదు రొమాన్స్ సీన్స్ లో అలరించింది.ఇపుడు ఈ వెబ్సిరీస్కు సంబంధించిన సీన్స్ సోషల్ మీడియాలో వైరల్గా మారాయి..ఈ సిరీస్ గురించి ఆమె స్పందించింది కూడ.. ఈ సిరీస్లో మేఘ అనే ప్రభుత్వ అధికారిపాత్రలోనటించానని, ఇది ఛాలెంజింగ్ క్యారెక్టర్ అని పేర్కొనాన్రు. ఈరోజుల్లో కెరీర్ సక్సెస్ఫుల్గా సాగాలంటే కష్టమైన టాస్కులు చేయాలని, అందుకే ఈసిరీస్ కోసం తాను కొత్త విషయాలను నేర్చుకోవాల్సి వచ్చిందని తెలిపారు. ఫర్జీలో నటించేటపుడు వరుసగా16 రోజులు మేఘ పాత్రనుషూట్ చేయటం జరిగిందని, తర్వాత నేను పాత్రలోంచి బయటకు రావటానికి రెండుమూడ్రోజులు పట్టిందని పేర్కొంది.

## కష్టపడితే మంచి ఫలితం



టాలీవుడ్ స్టార్ భామ సమంత రూత్ ప్రభు ఇటీవల మాయోసైటిస్తో బాధపడిన సంగతి తెలిసిందే. దీంతో ఆమె కొన్ని నెలలుగా వైద్యులచే చికిత్స తీసుకుంటున్నారు. తన హెల్త్పై తాజాగా అప్డేట్ అందించారామె.. ప్రస్తుతం తాను మాయాసైటిస్ నెలవారీ చికిత్స ఐవీఐజి లో భాగంగా చికిత్సకు సంబంధించి సెషన్కు హాజరైనట్టు తెలిపారు. దానిని తన సోషల్మీడియాలో ఒక పోస్ట్ షేర్ చేస్తూ న్యూ నార్మల్ అని పేర్కొన్నారు. ఈ థెరపీ ద్వారా ఇమ్యూనిటీ సిస్టమ్ మరింతగా బలపడటంతోపాటు ఇకపై ఎటువటి ఇన్ఫెక్షన్తో కూడిన వ్యాధుల బారిన పడకుండా ఆమె చికిత్స తీసుకుంటున్నారు. దాదాపు 2 నుంచి 4 గంటలపాటు సమయం పట్టే ఈచికిత్సను సమంత ప్రస్తుతం ఇంట్లోనే తీసుకుంటున్నారు.. దీంతోపాటు ఆమె వ్యాయామం ఏమాత్రం మానలేదు.. కష్టపడాలని, కష్టం అని తెలిసినా విడవకుండా కష్టపడితే మంచి ఫలితం తప్పక ఉంటుందని ఆమె మరో పోస్ట్లో పేర్కొన్నారు.ఇదిలా ఉండగా తమ అభిమాన హీరోయిన్ ఇపుడు చాలా వరకు కోలుకుంటున్నారని ఆమె ఫ్యాన్స్ సంతోషం వ్యక్తంచేస్తున్నారు.

## రాఘవ లారెన్స్ 'రుద్రుడు' ఫస్ట్ సింగిల్



మల్టీ టాలెంటెడ్ రాఘవ లారెన్స్ హీరోగా కతిరేసన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ థ్రిల్లర్ రుద్రుడు.. ఈచిత్రం రిలీజ్కు రెడీ అవుతోంది. ఫైవ్స్టార్ క్రియేషన్స్ ఎల్ఎల్పి ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.. కతిరేశన్ సమర్పిస్తున్నారు. ఈచిత్రంలో రాఘవలారెన్స్ సరికొత్తగా ట్రాన్స్ ఫార్మ్ అయ్యారు.. ఇప్పటికే విడుదలైన రుద్రుడు టీజర్కు మంచి స్పందన వస్తోంది.. మ్యూజిక్ ప్రమోషన్స్ లో భాగంగా మేకర్స్ ఫస్ట్సింగిల్ ప్రాణాన పాటలే పాడుతుంది.. అనే పాటను ఆదివారం విడుదల చేశారు.. ఫుట్ ట్యాపింగ్గా ప్రజెంట్ చేశారు. దరన్కుమార్ ఈ పాటను ఎక్స్ట్రార్డినరీగా రీక్రియేట్ చేశారు, రాకేందు మౌమౌళి ఈ పాటకు అందించిన సాహిత్యం ఆకట్టుకుంది.. ఈ పాటలో లారెన్స్ డ్యాన్స్ మూవ్స్ మెస్మరైజ్ చేశాయి. ఈచిత్రంలో శరత్కుమార్ కీలకపాత్రలో నటిస్తున్నారు. లారెన్స్ సరసన ప్రియాభవాని శంకర్ హీరోయిన్గా నటిస్తోంది. ఏప్రిల్ 14న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది..


## యూత్ఫుల్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ : 'మిస్టర్ కింగ్' యూనిట్

ప్రముఖ దర్శకురాలు, దివంగత విజయనిర్మల మనుమడు శరత్కుమార్ హీరోగా , శశిధర్ చావలి దర్శకత్వంలో తెరకెక్కిన యూత్ఫుల్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ మిస్టర్ కింగ్.. హన్వికక్రియేషన్ బ్యానర్పై బిఎన్రావు నిర్మించారు. యశ్విక విష్కల , ఊర్వీ సింగ్ హీరోయిన్గా నటించారు. మణిశర్మ సంగీతం అందించారు. ఈచిత్రంలో పాటలు ఇప్పటికే సూపర్హిట్ అయ్యాయి.. అలాగే టీజర్కు మంచి స్పందన వచ్చింది.. ఈనెల 24న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబో



తోంది.. ఈనేపథ్యంలో యూనిట్ మీడియాతో మాట్లాడింది.. శరత్కుమార్ మాట్లాడుతూ, మణిశర్మగారు ఇచ్చిన సంగీతం అద్భుతంగా ఉంటుందన్నారు. ఈచిత్రాన్ని ఈనెల 24న విడుదల చేస్తున్నామని తెలిపారు. ఈచిత్రం కోసం యూనిట్ హార్డ్వర్క్చేసిందన్నారు. నిర్మాత ఎక్కడా రాజీపడకుండా నిర్మాంచారన్నారు. ఇది తనకు మొదటి చిత్రంగా తెలిపారు. అందరి సహకారం అందించారని, ప్రేక్షకులు ఈచిత్రాన్ని ఆదరించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. దర్శకుడు శశిధర్ మాట్లాడుతూ, ఆత్మగౌరవం ఉన్న ప్రతి అబ్బాయి, చూడాల్సిన సినిమా అన్నారు. ఆడపిల్ల ఉన్న ప్రతి కుటుంబం చూడాల్సిన చిత్రమన్నారు. సినిమా ప్రమోషన్స్ కు మంచి స్పందన వస్తోందన్నారు. కార్యక్రమంలో యశ్విక నిష్కల, ఊర్వీసింగ్, బిఎన్రావు, డిఒపి తన్వీర్, రాజ్కుమార్, తదితరులు మాట్లాడారు.

# గోతులమయమైన సంతబొమ్మాళి రహదారి



**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

సంతబొమ్మాళి-కోటబొమ్మాళి రహదారి గోతుల మయమై పాదచారులకు సైతం దడ పుట్టిస్తోంది. సంతబొమ్మాళి బస్టాండ్ నుంచి పాలేశ్వర స్వామి ఆలయం వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి కోటబొమ్మాళి వెళ్లే వరకు అడుగుకో గొయ్యి దర్శనం ఇస్తుంది. వాహన చోదకులు ఈ గోతులు తప్పించబోయి తరచూ ప్రమాదాలు బారిన పడుతున్నారు. నిత్యం బస్సులు, ఆటోలు, లారీలతో రద్దీగా ఉండే ఈ రహదారిపై పెద్ద గోతులు ఏర్పడినా తమకేమీ పట్టనట్లు రహదారులు భవనాలు శాఖ అధికారులు మొద్దు నిద్ర వహిస్తున్నారని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ రహదారి వెంబడి సిమెంట్ రోడ్డు తారురోడ్డు లింక్‌లు కలిపే చోట పెద్దపెద్ద గోతులు పడి వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. సీతన్నపేట వద్ద రోడ్డుపై ఏర్పడిన గుంటలు పాదచారులకు సైతం ఇబ్బందిగా మారింది. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి గోతులుమయమైన ఈ రహదారిని మరమ్మతులు చేయించాలని ఆటో డ్రైవర్‌లు, ప్రజలు కోరుతున్నారు.

# పట్టభద్ర ఓటర్లుగా నమోదు చేసుకోండి



**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

పట్టభద్రుల ఓటర్ల నమోదుకు ఈనెల 13 వరకు గడువు ఉండడంతో పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు సాయి కామేష్ చెప్పారు. అక్టోబర్ 30, 2019 నాటికి డిగ్రీ పూర్తి చేసిన వారు ఆన్‌లైన్ ద్వారా ఆఫ్ లైన్‌ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటుహక్కు వినియోగించుకోవాలని తెలిపారు.

# సర్వే పరీక్ష లేకుండా గ్రేడ్-2 విఆర్వో ప్రోబిషన్ డిక్లేర్ చేయాలి



**కవిటి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

విఆర్ఎ నుంచి గ్రేడ్2 విఆర్వోలుగా 3795 మందిని జీఓ నెంబరు 13 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రమోషన్ ఇచ్చిందని సంవత్సరంలోపు సర్వే పరీక్ష ఉత్తీర్ణులు కావాలని నిబంధన పెట్టారని రెండు సంవత్సరాల తర్వాత సర్వే పరీక్షలో సగం మందికి పైగా ఉత్తీర్ణత సాధించలేదని చెప్పారు. సర్వీసుపూర్తయినప్పటికి ప్రోబిషన్ డిక్లేర్ చేయలేదని, వెంటనే ప్రోబిషన్ డిక్లేర్ చేయాలని వై.ప్రవీణ్‌కుమార్, రాజ్యలక్ష్మి, రాజేశ్వరరావు, కళ్యాణి, తదితరులు జిల్లా కేంద్రం ఆర్ట్స్ కళాశాలలో ప్రత్యేక సమావేశంలో చర్చించారు.

# కూచిపూడి డిప్లోమా కోర్సులో జిల్లా మొదటి స్థానం



**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

గత ఏడాది జూన్‌లో విజయనగరం మహారాజా సంగీత కళాశాల నిర్వహించిన కూచిపూడి సర్టిఫికేట్ డిప్లోమో కోర్సులో వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ చిన్నారులు మొదటి స్థానం సాధించారు. నాట్య గురువు యేలేశ్వరపు శ్రీనివాసులు ఆధ్వర్యంలో శృతిపట్నాయక్ మొదటి స్థానం, ఎస్.పూజ, జాగృతి, జాహ్నవిదేవి మొదటిస్థానంలో ఉత్తీర్ణుల య్యారు. డ్యాన్స్ మాస్టర్ వై.శ్రీనివాసులు, అకాడమీ వ్యవస్థాపకులు చిన్నా గురుస్వామి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

# కబడ్డీ పోటీలలో విజేతగా నిలిచిన 'సింగుపురం'



**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

మండలంలో బోరుభద్ర పంచాయతీ గోదలాం గ్రామంలో శ్రీశ్రీశ్రీ నంది అన్న 56వ మహోత్సవ సందర్భంగా నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు ఆదివారం గత రెండు రోజులుగా కబడ్డీ పోటీలు 60 జట్లుతో ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగాయి. ఈ కబడ్డీ పోటీలలో సింగుపురం జట్టు ప్రథమ బహుమతి రూ.20వేలు, ద్వితీయ బహుమతి మామిడిపల్లి జట్టు రూ.15వేలు, తృతీయ, చతుర్థ బహుమతులు కొండూరు, గోదలాం రూ.10వేలు దక్కించుకున్నారు. విజేతలకు బహుమతులను టెక్కలి సిఐ చంద్రమౌళి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ క్రీడాకారుల్లో క్రీడలు పట్ల ఆసక్తి పెంపొందించాలనే ఉద్దేశంతో క్రీడా పోటీలు నిర్వహించడంతో క్రీడాకారులకు మేలు జరుగుతుందన్నారు. అడ్డి తిరుపతి అండ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో గ్రామంలో క్రీడలు నిర్వహించడంతో అభినందనలు తెలిపారు. విజేతలకు నగదు బహుమతులతో పాటు ట్రోపీలను ఆయన అందిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి చింతాడ చిన్నారావు, సర్పంచ్ బుసకల లక్ష్మీకాంతం, పిలక అజయ్‌కుమార్, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చెరుకు తోటలో అగ్నిప్రమాదం

**పాతపట్నం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

పర్లాకిమిడి, పాతపట్నం మధ్య మహేంద్రతనయ నది సమీపంలో ఉన్న చెరుకు తోటలో శనివారం సాయంత్రం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. స్థానికుల సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. విషయం తెలుసుకున్న తోట బాధితుడు కొరసవాడ గ్రామానికి చెందిన బోను కృష్ణమూర్తి సుమారు 40 ఎకరాలు తోట కౌలుకు తీసుకుని చెరుకు పంట వేశానని, ఇలా మంటలు అంటుకున్నాయని తెలిసి వచ్చేసరికి 5 ఎకరాలు పంట అగ్నికి ఆహుతి అయిందని వాపోయారు. ప్రభుత్వం సహాయం అందిస్తుందని ఆశిస్తున్నారు.

# లోలెవల్ వంతెన పనులు పరిశీలించిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి సాగర్



**కొత్తూరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

పాతపట్నం నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలం మాతల- మాకవరం మధ్యలో గల లో-లెవల్ వంతెన నిర్మాణానికి గతంలో శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు రూ.23లక్షల రూపాయలు మంజూరు చేసిన సంగతి పాఠకులకు విధితమే. ఈ మేరకు గడచిన నాలుగు రోజుల నుంచి వంతెన పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఇదిలా ఉండగా శ్రీకాకుళం తెదేపా ఎంపి రామ్మోహన్‌నాయుడు లోలెవల్ కోసం మంజూరు చేసిన నిధులతో జరుగుతున్న వంతెన పనులను మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి తనయుడు తెదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ ఆదివారం వంతెన పనులు జరుగుతున్న తీరును పరిశీలించేందుకు సందర్శించారు. ఆయన వెంట తెదేపా నేతలు కూడా పాల్గొన్నారు.

# 10 మంది జాతీయ విజేతలకు రూ.25లక్షలు ప్రకటించిన వివో ఇగ్నైట్

**అరసవిల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

వివో వినూత్న గ్లోబల్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్, తన దేశవ్యాప్తంగా వివో ఇగ్నైట్ సైన్స్ అండ్ ఇన్నోవేషన్ అవార్డుల జాతీయ విజేతలను న్యూఢిల్లీలోని వసంత్‌కుంజ్, గ్రాండ్‌లో ముఖ్యఅతిథి సమక్షంలో ప్రకటించింది. రాజేంద్రప్రసాద్ సింగ్, చీఫ్ సైంటిస్ట్ అండ్ హెడ్, సిఎస్ఐఆర్, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖలో ఐఎండీ అత్యంత శాస్త్రీయంగా వినూత్నమైన, సామాజిక సంబంధిత ప్రాజెక్ట్‌లను అందించిన 25 మంది నేషనల్ ఫైనలిస్టులలో మొదటి 10 మంది విద్యార్థులను జాతీయ విజేతలుగా ప్రకటించారు. రూ.75,000 నుంచి రూ.5,00,000 వరకు నగదు బహుమతులతో పాటు ట్రోఫీ, సర్టిఫికేట్‌ను అందించారు. సమాజంపై సానుకూల ప్రభావాన్ని చూపే సృజనాత్మక సంస్కృతిని ప్రోత్సహించడానికి వివో ఇగ్నైట్ రూపొందించబడింది. 8 నుంచి 12 తరగతుల భారతీయ విద్యార్థులందరికీ ఈ కార్యక్రమం అందుబాటులో ఉంది. సెప్టెంబర్ 2022 నుంచి ఫిబ్రవరి 2023 వరకు మూడు దశలలో నిర్వహించబడింది. ఇక్కడ విద్యార్థులు తమ ఆలోచనలను సారాంశంతో సహ సమర్పించారు.

# కలప అక్రమ రవాణాకు చింతాడ ప్రధాన కేంద్రం

## - చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు



**ప్రభాతవార్త-ఆమదాలవలస**

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని ప్రచారాలు చేస్తున్న ప్రభుత్వాలు ఆ పచ్చని చెట్లును నరికిన వ్యక్తులకు అధికారులు కొమ్ము కాస్తుండడంతో ఆ నినాదం పూర్తిగా మర్చిపోయారు. వృక్ష సంపదను పరిరక్షించాలని, లేకపోతే మానవ మనుగడ ఇబ్బంది తప్పదని అప్పటి ప్రభుత్వాలు కొత్తగా షామిల్లులు అనుమతులు రద్దు చేశారు. కాని అక్రమార్కులు రాత్రి సమయంలో షామిల్లులు యజమానులతో కలిసి చెట్లును నరికి వేస్తున్నారు. చింతాడకు చెందిన ఇద్దరు వ్యక్తులు పగలు సమయంలో గ్రామాల్లో ఉన్న చెట్లును ఎక్కడెక్కడ ఉన్నాయో తెలుసుకుని రాత్రి సమయంలో ఇతర కర్రలు షామిల్లులకు లారీల మీద, ట్రాక్టర్ల మీద ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. కలప అక్రమ వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా నడుస్తుండడంతో నిలువుదోపిడీకి పాల్పడుతున్నారు. ప్రస్తుతం గృహ నిర్మాణాలు సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండడంతో ప్రతి ఇంటికి కలప తప్పనిసరి అవసరంగా మారింది. దీంతో గుట్టుగా రవాణా చేస్తూ ఈ అక్రమ వ్యాపారంతో కొంత మంది రూ.లక్షలుగా సంపాదిస్తున్నారు. ఈ అక్రమ తరలింపును అడ్డుకోవల్సిన అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండడంతో కలప అక్రమ వ్యాపారానికి పూర్తిగా తెర లేనట్లయ్యింది. జిల్లాలోని సరిహద్దు మండలాలతో పాటు పాత కొత్తూరు అటవీ సెక్షన్‌లోని భూభాగం నుంచి కలప అక్రమంగా తరలిపోతుంది. మెళియాపుట్టి, పాతపట్నం, ఎల్.ఎన్.పేట, హిరమండలం, సరుబుజ్జిలి, బూర్జ మండలాల్లోని అటవీ ప్రాంతాల్లో టేకు, మద్ది, గుగ్గిలం వంటి వృక్షాలను నరికివేసి శ్రీకాకుళం, ఆమదాలవలస, సరుబుజ్జిలి, పాతపట్నం, బూర్జ, సంతకవిటి, పాలకొండ మండలాల్లోని కర్రల మిల్లులకు తరలిస్తున్నారు. చింతాడ ప్రధాన కేంద్రంగా ఇద్దరు వ్యక్తులు కర్రలను సంత పరిసర ప్రాంతాల్లో దాచి రాత్రి సమయంలో ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ఈ అక్రమ రవాణా సంబంధిత అధికారులకు తెలిసినప్పటికి వారికి అందవల్సిన మామూళ్లు సకాలంలో అందడంతో వారు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. చింతాడకు చెందిన ఇద్దరు వ్యక్తులు రాత్రి సమయంలో అక్రమ కలప తరలించి లక్షలాది రూపాయలు ఆర్జించారని పరిసర ప్రాంత ప్రజలు వాపోతున్నారు. గ్రామాల్లో టేకుతో పాటు వివిధ రకాల చెట్లును నరకాలంటే రెవెన్యూ, అటవీశాఖ అధికారులు తప్పనిసరి అన్నది ప్రభుత్వ నిబంధన. అయితే ఇందుకు విరుద్ధంగా అధికారులు ముందుగా ముడుపులు చెల్లించి చెట్లును ఇష్టారాజ్యంగా నరికేస్తున్నారు. అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో అక్రమ కలప వ్యాపారులు ఆగడాలకు అంతు లేకుండా పోతుంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఈ అక్రమ కలప రవాణా చేస్తున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఘనంగా 21వ వార్షికోత్సవం

**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

మండలంలోని చిన్నబమ్మిడి పంచా యతీ పరిధిలోని సుబ్బారావుపేట గ్రామంలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీవిజయ వెంకటేశ్వర స్వామివారి దేవాలయ 21వ వార్షికోత్సవం ఈ నెల 14 మంగళవారం నుంచి 16 గురువారం వరకు ఘనంగా నిర్వహించ నున్నట్లు ఆలయ అర్చకులు శ్రీనుబాబు శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. 14 మంగళవారం అఖండ దీపారాధన యాత్ర ప్రారంభం, సాయంకాలం 4 గంటలకు రథోత్సవం, 15 బుధవారం ఉదయం 6 గంటలకు స్వామి వారి సుప్రభాతసేవ, క్షీరాభిషేకం, తులసీ దళార్చన, వేదపండితులచే నిర్వహించబడునన్నారు. అలాగే 16 గురువారం ఉదయం 9 గంటలకు స్వామివారి తిరు కళ్యాణం వేద పండితులచే మహావైభవంగా జరిపించబడునన్నారు. సాయంత్రం 5 గంటలకు సహస్ర దీపారాధన ఆలయ ప్రాంగణంలో జరుపబడునన్నారు. పై కార్యక్రమాల్లో పాల్గొన్న దంపతులు ముందుగా ఆలయ అర్చకులు అరవెల్లి శ్రీనుబాబును సంప్రదించవలెనన్నారు. ఈ కళ్యాణంకు 1116 రూపాయలు చెల్లించి గోత్రనామాలు నమోదు చేసుకోవాలన్నారు.

# ఈ రహదారిలో నడిచేదెలా!



**గార, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

గార పంచాయతీలోని గార ఎస్‌సి కాలనీలో రహదారి మురికిమైపోయింది. నిత్యం రద్దీగా ఉండే రోడ్డు పాడవ్వడంతో రోడ్డు మధ్యలో మురికి నీరు నిలవడంతో అక్కడ నివశిస్తున్న సుమారు 25 కుటుంబాల వారు ఆవేదన చెందుతున్నా రాత్రి వేళలో ఈ మురికి వలన దోమలతో నానా ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన చెందుతున్నారు. ఈరోడ్డు బాగు చేయాలని వారు కోరుతున్నారు.

## శ్రీఅభయాంజనేయస్వామి

# విగ్రహ ప్రతిష్ఠకు హాజరైన 'సిరిపురం'



**పాతపట్నం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

పాతపట్నం మండలం బోరుభద్ర గ్రామంలో శ్రీశ్రీశ్రీ అభయాంజేయస్వామి ఆలయాన్ని నూతనంగా నిర్మించారు. గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఆలయ ప్రతిష్ట కార్యక్రమానికి విద్యావేత్త, పాతపట్నం నియోజకవర్గ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు హాజరయ్యారు. అనంతరం ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బోరుభద్ర సర్పంచ్ ప్రతినిధి సవిరిగాన శ్రీనివాసరావు, సరాళి సర్పంచ్ పడాల షన్ముఖరావు, లింగాల వెంకటకృష్ణ, నాగలపల్లి నాగేశ్వరరావు, పడాల రాజారావు తదితర సిరిపురం మిత్రబృంద సభ్యులు పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవానికి

# రూ.50వేలు విరాళం అందజేత



**పాతపట్నం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

పాతపట్నం మండలం బోరుభద్ర గ్రామంలో శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి రూ.50వేలు విరాళం అందించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు తనయుడు మామిడి సాయిగణేష్. గ్రామస్తులు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకుప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన డాక్టర్ సాయిగణేష్ ఆంజనేయ ఆలయాన్ని దర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ప్రజలందరూ బాగుండాలని కోరుతూ ఎవరికీ ఎటువంటి సహాయం కావాలన్నా వారిని సంప్రదిస్తే తప్పకుండా సహాయం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బోరుభద్ర సర్పంచ్ సవిరిగాన శ్రీనివాసరావు, ఎల్.ఎన్.పేట మండల నాయకులు, వెలమల గోవిందరావు, తామర మాజీ సర్పంచ్ సిరిపురం బాబూరావు, ధనుపురం మాజీ సర్పంచ్ మామిడి గంగాధర్, కోవిలాపు కృష్ణమాచార్యులు ఎంజీఆర్ యువసేన అధ్యక్షులు పోతురాజు శ్రీధర్, బోను వెంకటరమణ, పడ్డాన ఢిల్లేశ్వరరావు, నెయ్యిల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25

సోమవారం, 13 ఫిబ్రవరి 2023

# ఐదుగురు రైతులపై కేసు నమోదు



**పాతపట్నం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

బాణాపురం, జాడుపల్లి, సుర్జని గ్రామాలకు చెందిన ఐదుగురు రైతులు పెద్దింటి చిన్నారావు, పైల హేమాచలం, అగ్గాల వినోద్‌కుమార్, పడాల ఉదయ కుమార్, తెలగల కామేష్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని బాణాపురం ఆర్‌బికెలో అధికారులు ట్రక్ షీట్లు కేటాయించకపోవడంతో రైతులు శుక్రవారం నిరసన తెలిసిన విషయం తెల్సిందే. ఆర్‌బికె ఉద్యోగి ఎన్.లోకేశ్వరరావు ఫిర్యాదు మేరకు అధికారుల విధులకు ఆటంకం కలిగించిన నేరం కింద రైతులపై కేసు నమోదు చేసినట్లు ఎఎస్సై నర్సింగరావు తెలిపారు.

**రైతులపై కేసు పెట్టడం దారుణం:**

రైతులపై కేసులుపెట్టడం సరైన చర్య కాదని, అధికారులు, ప్రభుత్వ చర్యను ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు ఖండించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం, కొనుగోలు చేయకుండానే లక్ష్యం అయిపోయిందని చెప్పడం ప్రభుత్వ వైఫల్యమని అన్నారు. ప్రభుత్వ తీరుపై నిరసన తెలిపిన రైతులపై కేసులు పెట్టి వారిని భయబ్రాంతులకు గురి చేయడం సరైన చర్య కాదన్నారు. పెట్టిన కేసులు వెనక్కి తీసుకోకుంటే రైతులు పక్షాన పోరాడుతామని హెచ్చరించారు.

# శ్రీభ్రమరాంబిక మల్లిఖార్జునస్వామి వార్షికోత్సవంలో పాల్గొన్న 'సిరిపురం'



**కొత్తూరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

కొత్తూరు మండలం గురండి గ్రామ పంచాయతీ దాశరధిపురం గ్రామంలో శ్రీభ్రమరాంబిక మల్లిఖార్జునస్వామి వారి 9వ వార్షిఒత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆదివారం పాతపట్నం నియోజకవర్గ నేత, ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యావేత్త సిరిపురం తేజేశ్వరరావు వార్షికోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాశరధీపురం గ్రామస్తులు విద్యావేత్త సిరిపురం తేజేశ్వరరావును ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన శ్రీభ్రమరాంబిక మల్లిఖార్జునస్వామి దేవాలయాన్ని దర్శించి ప్రత్యే పూజలు చేపట్టారు. కార్యక్రమంలో గురండి సర్పంచ్ బోర సింహాద్రినాయుడు, గేదెల వాసుదేవరావు, సైలాడ రవి, పారసెల్లి ఢిల్లేశ్వరరావు, గేదెల సుందరనారాయణ, మజ్జి అరవింద్, సరాళి సర్పంచ్ పడాల షన్ముఖరావు, పడాల రాజారావులతో పాటు సిరిపురం మిత్ర బృంద సభ్యులు కూడా పాల్గొన్నారు.

# కాపు గోదాయవలసలో కబడ్డీ పోటీలు

**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

సంతబొమ్మాళి మండలం కాపుగోదాయవలస గ్రామంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా నియోజకవర్గం స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. శివ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఈ నెల 16 నుంచి 18 వరకు జరగనున్న ఈ కబడ్డీ పోటీలలో ఆసక్తి గల టీంలు 500 రూపాయలు ప్రవేశరుసుం చెల్లించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు అందులో పేర్కొన్నారు. పోటీలలో గెలుపొందిన టీంలకు మొదటి బహుమతిగా 10వేల రూపాయలు, ద్వితీయ బహుమతిగా 5వేల రూపాయలతో పాటు షీల్డ్ అందిస్తామన్నారు. ఈ కబడ్డీ పోటీలలో పాల్గొనే టీంలు మిగతా వివరాలు కోసం 9182490791, 6302948946 ఫోన్ నెంబర్లుకు సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

# మద్యం సీసాలతో ఒకరు అరెస్టు



**పాతపట్నం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

పాతపట్నం మండలం బూరగాం గ్రామంలో కోరాడ కృష్ణారావు అక్రమంగా మద్యం సీసాలు నిల్వ ఉంచి బెల్ట్‌షాపు నిర్వహిస్తున్నందున పోలీసులకు సమాచారం అందడంతో స్థానిక ఎస్సై ఎన్.కామేశ్వరరావు పోలీస్ సిబ్బందితో దాడి నిర్వహించగా కృష్ణారావు వద్ద నుంచి 36 నిబ్‌లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు ఎస్సై తెలిపారు. ఇటీవల కాలంలో స్థానిక ఎస్సై ఎన్.కామేశ్వరరావు మద్యం బెల్టు షాపులపై దృష్టి సారించి సమాచారాన్ని రప్పించుకుని స్పెషల్ రైడ్‌లు నిర్వహించి మద్యం అక్రమ వ్యాపారులు గుట్టు బట్టబయలు చేస్తున్నారు. ఇది మంచి పరిణామమని పలువురు పోలీసు శాఖను అభినందిస్తున్నారు.

# వైశ్యులు అన్ని రంగాల్లో అగ్రగామిగా ఎదగాలి

## రాష్ట్ర కళింగ కోమటి కార్పోరేషన్ చైర్మన్ అందవరపు సూరిబాబు



**వీరఘట్టం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో వైశ్యులు అన్ని రంగాల్లో అగ్రగామిగా ఎదగాలని, అందుకు తనవంతు సహాయ సహకారాలు పుష్కలంగా ఉంటాయని రాష్ట్ర కళింగ కోమటి కార్పోరేషన్ చైర్మన్ అందవరపు సూరి బాబు అన్నారు. ఆదివారం స్థానిక కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వైశ్యసంఘం సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో లక్షలాది మంది వున్న వైశ్యులు వివిధ రూపాలలో సేవలందిస్తున్నారని ఈ సేవలను మరింత ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరూ ఐకమత్యంతో ముందుకు పోయి వైశ్య కులాలన్ని సంఘటితం చేయాలన్నారు. రాష్ట్రంలో ఈ సంఘం ఒక శక్తిగా ఎదగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల పథకాలు అర్హులైన వైశ్యులకు అందకపోయినట్లయినా తన దృష్టికి తీసుకువస్తే న్యాయం చేస్తానని అన్నారు. అలాగే విద్య, వైద్యంకు సంబంధించి ఎవరికి తోచిన సహకారాన్ని మరో అందించి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళింగ వైశ్య సంఘం మన్యం జిల్లా అధ్యక్షులు అందవరపు కోటేశ్వరరావు, గురుగుబెల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు వారణాశి కృష్ణ మూర్తి, రాష్ట్ర డైరెక్టర్ శ్రీరామ్మూర్తి సురేష్, మెహరా వీరఘట్టం కళింగ వైశ్య సంఘం నాయకులు కెంగువ ఆంజనేయులు, భోగి, లతా మాణిక్య చంద్రశేఖర్, గౌరీశంకరరావు (కన్న టైపు మాస్టారు), రమేష్, వూనా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

13-2Pg10:Layout 1 2/13/23 12:48 AM Page 1






## మూడోటెస్టు వేదిక ధర్మశాలనుంచి మార్పు!

**ధర్మశాల:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలోభాగంగాభారత్ అస్ట్రేలియామధ్య జరిగే మూడో టెస్టు వేదిక మారుతోంది. ముందుగాప్రకటించిన షెడ్యూలుప్రకారం ధర్మశాల వేదికగా మార్చి ఒకటవ తేదీ ప్రారంబం కావాల్సి ఉంది. కానీ ఇటీవలే ధర్మశాల స్టేడియంలో భారీగా పనులుచేపట్టారు. అక్కడి తీవ్రవాతావరణపరిస్థితులను దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంతోపాటు ఔట్‌ఫీల్డ్, పిచ్‌ఏరియాను పూర్తిగా మార్చేశారు. ఇప్పటికే చాలావరకూ పనిపూర్తయింది. కానీ పిచ్ ఔట్‌ఫీల్డ్‌ను ఇంకా పరీక్షించలేదు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ అంతర్జాతీయంగా ప్రతిష్టాత్మకమైన ట్రోఫీ కావడంతో బిసిసిఐ ఎలాంటి రిస్క్ తీసుకోవాలని భావించకుండా వేదికను మార్చాలని నిర్ణయించింది. అయితే మూడో టెస్టు ఏనగరంలోనిర్వహించాలన్న అంశంపై ఒక కొలిక్కిరాలేదు. ఇండోర్, రాజ్‌కోట్, విశాఖపట్టణం, ముంబయి నగరాలు బిసిసిఐ పరిశీలనలో ఉన్నాయి. నిర్మాణపనుల కారణంగాధర్మశాల స్టేడియంలో దేశవాళీ సీజన్‌మ్యాచ్‌లు కూడా నిర్వహించలేదు. హిమాచల్‌జట్టు తన హోంగ్రౌండ్‌మ్యాచ్‌లను నదౌన్‌లో ఆడింది. మూడో టెస్టు ప్రారంభించేలోగా స్టేడియం సిద్ధంచేసేందుకు హెచ్‌పిసిఎ పరుగులుపెట్టినా వర్షం ప్రమాదం నెలకొడంతో పనులు నిలిచిపోయే అవకాశం ఉంది. మూడో టెస్టులోగా అక్కడ దేశవాళీ క్రికెట్‌మ్యాచ్‌నిర్వహించి పిచ్, ఔట్‌ఫీల్డ్‌ను పరీక్షించే అవకాశం లేకపోవడంతో బిసిసిఐ మనసు మార్చుకుంది.

## నన్నెందుకు చూపిస్తావ్.. ముందు రివ్యూ చూపించు

### కెమేరామెన్‌పై రోహిత్ అసహనం

**ముంబయి:** ఆస్ట్రేలియాతోజరిగిన తొలిటెస్టులో భారత్ ఇన్నింగ్స్ 132 పరుగులతేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. బోర్డర్ గావస్కర్‌ట్రోఫీలో టీమిండియా 1:0స్కోరుతో ఆధిక్యంలోనిలిచింది. మూడోరోజు ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో ఆసక్తికరమైన సంఘటన జరిగింది. ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో 17వ ఓవర్ అశ్విన్‌వేశాడు. ఈ ఓవర్‌లో బంతిని హ్యాండ్స్‌కాంబ్ డిఫెన్స్ ఆడే ప్రయత్నం చేసాడు. అయితే బంతి బ్యాట్‌కు తగలకుండా ప్యాడ్స్‌కు తగిలింది. దీనితో బౌలర్ అశ్విన్ ఎల్బీ కోసం అప్పీలుచేసాడు. అంపైర్ అది నాటౌట్ అని



తల ఊపాడు. దీంతో కెప్టెన్ రోహిత్‌శర్మ డిఆర్‌ఎస్‌కు వెళ్లాడు. ఈ సమయంలో కెమేరామెన్ అది ఔటా కాదా అని రీప్లేలను చూపించకుండా రోహిత్‌శర్మను స్క్రీన్‌పై చూపించాడు. దీనితో రోహిత్ అసహనానికి గురయి 'నన్నెందుకుచూపిస్తున్నావ్. ముందు రివ్యూ చూపించు' అని కెమేరామెన్‌వైపు చూస్తూ సీరియస్‌గా అన్నాడు. దీనితో పక్కన ఉన్న సూర్యకుమార్ యాదవ్, షమీ, అశ్విన్ నవ్వుకున్నారు. ఇందుకు సంబంధించిన విడియో సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఈరివ్యూలో హ్యాండ్‌కాంబ్ ఔట్ అయినట్లు తేలింది. మళ్లీ 17నుంచి భారత్ ఆసీస్‌జట్లమధ్య ఢిల్లీలో రెండో టెస్ట్ ప్రారంభం అవుతుంది.



## తొలిటెస్టులో స్టార్ క్రికెటర్లు అట్టర్‌ఫ్లాప్!

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టెస్టులో భారత్ జట్టు విజయం సాధించినా గాడిన పడిందని చెప్పలేం. బ్యాటింగ్‌లో రోహిత్ అక్షర్ , జడేజా మినహా ఎవ్వరూ పెద్దగా ఆకట్టుకోలేదు. ఆసీస్ బ్యాటర్లు కూడా తడబడటంతోనే భారత్ గెలిచింది. టీమిండియాలో కీలక ఆటగాళ్లు కూడా అట్టర్‌ఫ్లాప్ అయ్యారు. టెస్టు క్రికెట్‌లో టీమిండియా మిడిలార్డర్‌లో పంత్ కీలకంగా ఉండేవాడు. ఆతడిస్థానంలో సూర్యకుమార్‌ను తొలిటెస్టులో ఆడించినా దారుణంగా ఫెయిలయ్యాడు. కేవలం ఎనిమిదిపరుగులేచేసి లియన్ బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. ఆతడికంటే గిల్ బెటర్ అన్న భావన వచ్చింది. ఇక సూపర్‌ఫామ్‌లో ఉన్న గిల్‌ను కాదని సీనియర్ బ్యాటర్‌గా రాహుల్‌ను జట్టులోకి తీసుకున్నారు. తొలిటెస్టులో అత్యంత ఘోరంగా విఫలం చెందాడు. అసలు గిల్ వంటివాడిని వదిలి రాహుల్‌ను ఎందుకు ఆడిస్తున్నారని చీఫ్‌సెలక్టర్ మాజీ క్రికెటర్ వెంకటేశ్‌ప్రసాద్‌లాంటివాళ్లు గట్టిగానే విమర్శించారు. శ్రీలంక సిరీస్‌లో రెండు సెంచరీలు బాదిన కోహ్లీ మళ్లీ ఫామ్ అందుకున్నాడనే అంతా భావించారు. టెస్టుక్రికెట్‌లోమ ఆత్రం ఆతడు ఎంతమాత్రం రాణించలేదు. బంగ్లాటెస్టులో ఫెయిలయినట్లే ఆసీస్‌పైనా కోహ్లీ విఫలం అయ్యాడు. రెడ్‌బాల్‌క్రికెట్‌లో స్పిన్‌ను ఎదుర్కొనేందుకు తంటాలుపడుతున్నాడు. అరంగేట్రం ఆటగాడు టాడ్‌మర్ఫీబౌలింగ్‌లో పెవిలియన్‌చేరాడు. రాహుల్‌తోపాటు కోహ్లీని కూడా జట్టులోనుంచి తీసేయాలని నెటిజన్లు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

## ఫుట్‌బాల్‌మిక్స్ క్రికెట్ క్యాచ్

### సోషల్‌మీడియాలో వైరల్ అయిన అద్భుత క్యాచ్



**ముంబయి:** క్యాచ్‌విన్‌మ్యాచెస్ అనేపేరు క్రికెట్‌లో తరచుగా వినిపిస్తుంది. ఫీల్డర్ అద్భుత క్యాచ్‌తో మ్యాచ్‌ను మలుపుతిప్పిన సందర్భాలెన్నో ఉన్నాయి. ఇటీవలికాలంలో బౌండరీ లైన్‌వద్ద ఫీల్డర్లు కళ్లుచెదిరే క్యాచ్‌లు అందుకుంటున్నారు. ఒకప్పుడు బౌండరీదగ్గర ఎగిరి బంతిని అందుకుంటేనే అద్భుతం అనేవారు. ఈమధ్య ఫీల్డర్లు బ్యాలెన్స్ తప్పి బౌండరీ లైన్ దాటినప్పటికీ మళ్లీ ఒడుపుగా బంతిని అందుకుంటున్నారు. బిగ్‌బాష్ లీగ్‌లో ఓ ఫీల్డర్ బౌండరీ లైన్ బయటకు వెళ్లినా చాకచక్యంగా క్యాచ్ అందుకున్న తీరు అందరినీ ఆకర్షించింది. క్రికెట్‌రూల్స్ ప్రకారం అది ఔటేనని గిల్‌క్రిస్ట్ లాంటి మాజీ క్రికెటర్లు కామెంట్రీ చెప్పారు. క్యాచ్‌ను తలదన్నేలా మరో ఫీల్డర్ సిక్స్‌ను క్యాచ్‌గా మలిచిన తీరు అందరినీ ఆశ్చర్యపరిచింది. జావెద్ అనే బౌలర్ బౌలింగ్‌లో మగురే అనే బ్యాటర్ బంతిని గాల్లోకి లేపగా అంతా సిక్స్ అనుకున్నారు. అమాంతం గాల్లోకి ఎగిరిన బంతిని ఫీల్డర్ అందుకున్నాడు. కానీ బ్యాలెన్స్ కంట్రోల్‌చేసుకోలేక కబౌండరీ లైన్ దాటాడు. ఈలోపే బంతిని గాల్లోకి విసిరాడు. తిరిగి బంతిని నేలను తాకేలోపే బౌండరీలైన్ ఆవల ఉన్న ఆతడు గాల్లోకి ఎగిరి బంతిని ఫుట్‌బాల్‌లా తన్నాడు. దీనితో బంతి మరోసారి గాల్లోకి ఎగిరి సమీపంలో ఉన్న ఫీల్డర్‌కు క్యాచ్‌కు వెళ్లింది. ఈ క్యాచ్ మనదేశంలోనే ఏదో క్లబ్‌గేమ్‌లో ఈ క్యాచ్ అయిందని సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్న ఈ క్యాచ్‌పై అందరూ పోస్టులుపెట్టారు. సచిన్ తెండూల్కర్‌సైతం ఫుట్‌బాల్ తెలిసిన ఆటగాడిని క్రికెట్‌లోకి దించారని వ్యాఖ్యలుచేస్తే ఫుట్‌బాల్ తెలిసిన క్రికెటరే ధోనీ మనకు ప్రపంచకప్ తెచ్చాడని మరొకరు వ్యాఖ్యానించారు.

## రెండో టెస్టులో ఆసీస్ జట్టులోకి కొత్త స్పిన్నర్

**ముంబయి:** నాగ్‌పూర్‌లో భారత్‌తోజరిగిన తొలిటెస్టులో ఓటమి పాలయిన ఆస్ట్రేలియా మిగిలిన మ్యాచ్‌ల్లో మళ్లీ ఓటమి పునరావృతంకాకుండా ఉండేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది. మొదటి టెస్టులో స్పిన్నర్లు కీలకపాత్రపోసించారు. మ్యాచ్‌లో మొత్తం 30 వికెట్లుపడితే అందులో 23 వికెట్లు స్పిన్నర్లు తీసినవే. సిరీస్‌లో మిగిలిన మ్యాచ్‌ల్లోను స్పిన్‌ప్రధాన అస్త్రంగా మారుతున్నడ్ల అంచనాకు వచ్చిన ఆసీస్ కొత్త స్పిన్నర్‌ను రంగంలోకి దించుతోంది. తొలిటెస్టుకోసం తుదిజట్టులో చోటు దక్కని లెగ్‌స్పిన్నర్ మిచెల్ స్వెప్సన్‌స్థానంలో మరో ఎడమచేతివాటం మ్యాట్ కుహ్నెమాన్‌ను జట్టులోకి తీసుకుంది. ఈస్పిన్నర్ ఇప్పటివకూ అంతర్జాతీయ టెస్టుమ్యాచ్‌లు ఆడలేదు. నాలుగు వన్డేల్లో ఆరు, 36 టి20ల్లో 27 వికెట్లు తీసాడు. మొదటి టెస్టు ప్లేయింగ్ ఎలెవన్‌లో మిచెల్ స్వెప్సన్‌కు చోటు దక్కలేదు. ఇపుడు ఆతడి భార్య గర్భందాల్చింది. ఆమె బాగోగులకోసం స్వెప్సన్ బ్రిస్బేన్‌కు తిరిగి వెళ్లనున్నాడు. ఆతడిస్థానంలో ఇపుడు కుహ్నెమాన్ మిగిలిన మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటాడు. ఢిల్లీ టెస్టులో పిచ్‌స్పిన్‌కు అనుకూలంగా ఉంటే ఆమ్యాచ్‌లో నాథన్ లయన్ టాడ్‌మర్ఫీతోకలిసి కుహ్నెమాన్ స్పిన్ వేస్తాడని క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించింది. తొలిటెస్టులో విఫలం అయిన డేవిడ్ వార్నర్‌స్థానంలో ఫామ్‌లో ఉన్న ట్రావిస్ హెడ్‌ని రెండోటెస్టులో తుదిజట్టులోకి తీసుకుంటారని అంచనా.

## ప్రపంచమహిళాకప్ టోర్నీలో పాక్-భారత్ మహిళా జట్ల హోరాహోరీ పోరు

**కేప్‌టౌన్:** మహిళల టి20 ప్రపంచకప్‌లో భారత్ పాకిస్థాన్ జట్లు హోరాహోరీపోరాడుతున్నాయి. దక్షిణాఫ్రికాలోజరుగుతున్న మహిళల టి20 ప్రపంచకప్‌పోటీల్లో ఈ జట్ల మ్యాచ్‌పైనే ఇపుడు క్రికెట్‌ప్రపంచం దృష్టిసారించింది. గ్రూప్‌బిపోరులో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో టీమిండియా తలపడుతోంది. టాస్‌నెగ్గిన పాకిస్థాన్ బ్యాటింగ్‌ఎంచుకుంది. భారత్ టీమ్‌లో ఎడమచేతి వాటి స్పిన్నర్ రాధా యాదవ్‌మాయాజాలానికి పాకిస్థాన్ 68 పరుగులకే నాలుగు వికెట్లు నష్టపోయింది. 12.1వ ఓవర్‌లో రాధా బౌలింగ్‌లో రిచా ఘోష్‌కు క్యాచ్ ఇచ్చి పాక్ క్రికెటర్ అమీన్ 11 పరుగులవద్ద ఔట్ అయింది. 15 ఓవర్ల తర్వాత పాకిస్థాన్ మహిళలజట్టు




స్కోరు 91/4గా మిగిలింది. ఈమ్యాచ్‌లో మన బౌలర్లు మంచి ఫైర్‌మీదున్నారు. దీప్తిశర్మ, రాధా యాదవ్, పూజావస్త్రాకర్ తలోవికెట్ తీయడంతో పాక్ 43 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో చిక్కుకుంది. వస్త్రాకర్ బౌలింగ్‌లో రిచాకు క్యాచ్ ఇచ్చి నదాధర్ డకౌట్ అయింది. మ్యాచ్‌లో 42పరుగులవద్ద పాక్‌జట్టులో మునీబా ఆలీ పెవిలియన్‌కు చేరింది. కాగా ఈ మ్యాచ్‌లో భారత వైస్‌కెప్టెన్ స్మృతి మంధాన ఆడటంలేదు. ఆసీస్‌తో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్ సందర్భంగా స్మృతిచేతివేలికి గాయం అయింది. స్మృతి స్థానంలో హర్లీన్ డియోల్ తుది జట్టులోకి వచ్చింది. ఈమ్యాచ్‌కు శిఖాపాండే కూడా దూరంగా ఉందని కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ టాస్ అనంతరం తెలిపారు.

## నిరుపయోగమవుతున్న 13 కోట్ల పాన్ కార్డులు


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** మన ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన వివరాలు తెలుసుకోవాలంటే పాన్‌కార్డు తప్పనిసరి. పాన్ బ్యాంకు ఖాతా తీయడం నుంచి ఆర్థిక లావాదేవీలు జరిపేందుకు




తప్పకుండా కావాల్సిందే. ఆధార్‌కార్డులాగానే పాన్ కార్డు కూడా ముఖ్యమైన డాక్యుమెంట్‌గా మారిపోయింది. దీనిని ఇన్‌కమ్ టాక్స్ డిపార్ట్‌మెంట్ జారీచేస్తుంది. అయితే పాన్‌కార్డును ఆధార్ కార్డుతో అనుసంధానం చేయాలని ఇప్పటికే కేంద్రంతో పాటు ఆదాయపు పన్ను శాఖ కూడా పదే పదే చెబుతూ వస్తోంది. ఇప్పుడు పాన్ కార్డు ఉన్నవారికి ఇది కీలక అప్‌డేట్. నిర్లక్ష్యం చేస్తే మీ పాన్‌కార్డు శాశ్వతంగా రద్దయ్యే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వం జారీచేసిన ఈ అత్యవసర నోటిఫికేషన్ జారీచేసింది. ఈ నోటిఫికేషన్ ప్రకారం కోట్లాది పాన్‌కార్డులు నిరుపయోగం కానున్నాయి. ఈ మేరకు సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (సిబిడిటి) చైర్‌పర్సన్ నితిన్ గుప్తా మీడియా సమావేశంలో ఈ సమాచారం అందించారు. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ తెలిపిన వివరాల ప్రకారం, దేశవ్యాప్తంగా ఉన్న 61 కోట్ల పాన్‌కార్డుల్లో ఇప్పటి వరకూ 48 కోట్ల మంది మాత్రమే తమ పాన్‌కార్డును ఆధార్‌తో అనుసంధానం చేశారు. ఇంకా 13కోట్ల మంది పాన్‌కార్డును ఆధార్ కార్డుతో అనుసంధానం చేయాల్సి ఉంది. మార్చి 31, 2023లోగా పాన్ కార్డును ఆధార్‌తో లింక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటికే విధించిన గడువు ముగిసినందున పెనాల్టీ ఛార్జీలతో అనుసంధానం చేసుకోవాలి. లేకపోతే మీరు బ్యాంకు లావాదేవీలు, ఇతర వ్యాపార కార్యకలాపాలు కొనసాగించలేరు. ఇప్పటి వరకు పాన్‌కార్డు ఉన్నవారు ఆధార్ కార్డుతో అనుసంధానించకపోతే వెంటనే పూర్తి చేసుకోవడం మంచిది. మార్చి 31 తేదీలోగా ఈ పని పూర్తి చేయకుండా మీ పాన్‌కార్డు నిరూపయోగంగా మారేఅవకాశం ఉంది. అయితే ఇప్పటి వరకు పాన్‌ను ఆధార్‌తో అనుసంధానం చేయని వారు మార్చి 31లోగా రూ.1000 పెనాల్టీ చెల్లించి చేసుకోవాల్సి ఉంటుంది.

## ట్విట్టర్ ఉద్యోగిపై మస్క్ వేటు

**వాషింగ్టన్, ఫిబ్రవరి 12:** ట్విట్టర్ ఇంజినీర్ ఉద్యోగి ఒకరు పొరపాటున డేటాను డిలీట్‌చేయడమే సర్వర్ డౌన్ సమస్యకు కారణమని తాజా నివేదికల ద్వారా తెలుస్తోంది. అలాగే ట్విట్టర్ కొత్త బాస్ ఎలాన్ మస్క్ ఉద్యోగాల కోత నేపథ్యంలో టెక్నికల్ సమస్యను పరిష్కరించే నాథుడే లేకపోయాడు. ట్విట్టర్ యూజర్ల ట్వీట్లు, ఫాలోవర్లు తదితర అంశాలపై ట్విట్టర్ కొత్త నిబంధనలను ప్రకటించింది. ఈ సెటింగ్స నిర్వహణలోనే యాక్సిడెంటల్‌గా డేటా డిలీజ్ అయినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా, మరో కీలక పరిణామం హల్‌చల్ చేస్తోంది. వెర్జ్ నివేదిక ప్రకారం ట్విట్టర్ మస్క్ తన అకౌంట్‌ను ఒక రోజు ప్రైవేట్ ఖాతాగా మార్చాడు. తద్వారా ఫాలోవర్ల సంఖ్య పెరుగుతుందా; లేదా తన ట్వీట్ల ఎంగేజ్‌మెంట్, ప్రభావం తదితర విషయాలపై స్టడీ చేస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు ఇంజినీర్లు, సలహాదారుల బృందంతో రివ్యూ చేస్తున్నాడు. అయితే ఈ పరిశీలనలో తనకు 100 మిలియన్‌లకు మించి ఫాలోయర్లు ఉండగా కేవలం పదివేల ఇంప్రెషన్‌లు మాత్రమే వస్తున్నాయని తెలిసి దీనికి సంబంధించి గూగుల్ ట్రెండ్స్ డేటాను కూడా చూపించాడు. అంతేకాకుండా ట్విట్టర్ అల్గారిథమ్ మస్క్ పట్ల పక్షపాతంగా ఉందనడానికి ఎలాంటి ఆధారాలు లేవని కూడా ఇంజినీర్



చెప్పాడు. అంతే మరుక్షణమే యూ ఫైర్డ్ అంటూ మస్క్ మొండిపడడం హాట్ టాఫిక్‌గా నిలిచింది. అయితే తాజా పరిణామం ట్విట్టర్ ఇంకా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. కాగా ట్విట్టర్ డేటా ప్రకారం మస్క్ చేసిన ట్వీట్లు మామూలుగా మిలియన్ల కొద్దీ వ్యూస్ సాధిస్తాయనీ, కానీ మస్క్ 128 మిలియన్ల ఫాలోయర్లతో పోలిస్తే ఇది చాలా తక్కువేనని ఫార్చ్యూన్ నివేదిక వెల్లడించింది. మస్క అసహనంతో రగిలిపోయాడు. దీనిపై అసంతృప్తితోమస్క్ ఇచ్చిన వివరణను అంగీకరించని ఉద్యోగిపై వేటు వేశాడు మస్క్. రెడిక్యూలస్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశాడని నివేదించింది. మస్క్ ట్వీట్లపై ప్రజల ఆసక్తి క్షీణిస్తోందని సదరు ఇంజినీరు వాదించాడు.

## ఫారెక్స్, కరెన్సీ ట్రేడింగ్‌తో జాగ్రత్త !

**ముంబై, జనవరి 12:** గతంతో పోలిస్తే కరోనా మొదలైనప్పటి నుంచి స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెడుతున్న వారి సంఖ్య విపరీతంగా పెరిగింది. ఈక్విటీలు, డెరివేటివ్‌లు, విదేశీ మార్కెట్ల ట్రేడింగ్‌లలో పెద్దఎత్తున పాల్గొంటున్నారు. ఇదే అదునుగా భావిస్తున్న మోస



గాళ్లు, వివిధ మార్గాల్లో వినియోగదారులను ట్రాప్ చేస్తున్నారు. కష్టమర్ల పెట్టుబడి లూటీ చేయడానికి కాచుకుని కూర్చున్నారు. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా వీటిపై ఇన్వెస్టర్లను అప్రమత్తం చేసింది. అనధికార ఫారెక్స్ ట్రేడింగ్ ప్లాట్ ఫారమ్‌లలో మోసపూరిత విధానాలను ప్రమోట్ చేస్తున్న ఎంటిటిలు, ప్లాట్ ఫారమ్‌లు, వెబ్‌సైట్‌ల పేర్లతో కూడిన 'అలర్ట్ లిస్ట్'ని రిజర్వ్ బ్యాంకు అప్ డేట్ చేసింది. 34 సంస్థలతో ఉన్న ఈ జాబితాను మొదటగా గతేడాది సెప్టెంబర్‌లో సెంట్రల్‌బ్యాంకు విడుదల చేసింది. కాగా ఇప్పుడు మరికొన్నిటిని జత చేసి మొత్తం సంస్థలను 48కి పెంచింది. అలర్ట్ లిస్ట్‌లోని అనధికారిక ఎంటిటీలు, ఇటిపిలను ప్రమోట్ చేస్తున్న యాప్‌లు, ప్లాట్‌ఫారమ్‌లు, వెబ్‌సైట్‌ల పట్ల జాగ్రత్త వహించాలని ఆర్‌బిఐ ప్రజలను కోరింది. ఆయా సంస్థల ద్వారా వస్తున్న ప్రకటనలు, శిక్షణ, సలహా సేవలను నమ్మవద్దని సూచించింది. ఒకవేళ ఏదైనా సంస్థ ఈ జాబితాలో లేనంత మాత్రాన, అది అధికారిక ఎంటిటీ అని ధృవీకరించినట్లు కాదని క్లారిటీ ఇచ్చింది. అందుబాటులో ఉన్న అధీకృత వ్యక్తులు, ఇటిపి ల జాబితాను ఆర్‌బిఐ వెబ్‌సైట్‌లో చూడవచ్చు. ఈ జాబితా ద్వారా ఏదైనా వ్యక్తి, ఎలక్ట్రానిక్ ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్ (ఇటిపి) అధికారిక స్థితిని తెలుసుకోవచ్చు. అనధికార సంస్థల ద్వారా విదేశీ కరెన్సీతో చేసే లావాదేవీలకు ప్రజలే బాధ్యత వహించాల్సి ఉంటుంది.

## యాహూలో 20% ఉద్యోగులకు ఝలక్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 12:** టెక్ కంపెనీల్లో ఉద్యోగుల తొలగింపుల పరంపర కొనసాగుతోంది. తాజాగా యాహూ కూడా తమ సిబ్బందిని తగ్గించుకోనున్నట్లు ప్రకటించింది. దాదాపు 20శాతం మంది ఉద్యోగులకు ఉద్వాసన పలకనున్నట్లు ప్రకటించింది. ముఖ్యంగా యాడ్-టెక్ విభాగంలోని ఉద్యోగుల్లో సగం మంది ఇంటి బాట పట్టనున్నారు. ఆర్థిక పరిస్థితులవల్ల ఉద్యోగులను తొలగించడం లేదని యాహూ సిఇఒ జిమ్ లైన్‌జోన్ చెప్పడం విశేషం. లాభదాయకతలేని కంపెనీ బిజినెస్ అడ్వర్టైజింగ్ విభాగాన్ని మరింత బలోపేతం చేయడం కోసమే ఈనిర్ణయం తీసుకున్నామని ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. తమ కీలక ప్రకటనల వ్యాపారమైన డిఎస్‌పిలో పెట్టుబడులను తగ్గించుకోవాలని భావిస్తున్నట్లు యాహూ తెలిపింది. ద్రవ్యోల్బణం, మాంద్యం నేపథ్యంలో చాలా సంస్థలు వాణిజ్య ప్రకటనలపై వ్యయాన్ని భారీగా తగ్గించుకుంటున్నాయి. యాహూను 2021లో ప్రైవేట్ ఈక్విటీ సంస్థ అపోలో గ్లోబల్ మేనేజ్‌మెంట్ ఐదు బిలియన్ డాలర్లకు కొనుగోలు చేసిన విషయం విదితమే.

## వాణిజ్యం

## తాకట్టులో అదానీ కంపెనీల షేర్లు


**ముంబై, ఫిబ్రవరి 12:** ఇటీవల అదానీ గ్రూప్‌పై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో షేర్ల ధరలు భారీగా క్షీణిస్తున్నాయి. దీంతో రుణాలు ఇచ్చిన సంస్థల ప్రయోజనాల కోసం మూడు కంపెనీల ఆధ్వర్యంలోని అదానీ ఎంటర్‌ప్రైజెస్ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాకు చెందిన ఎస్‌బిఐక్యాప్ ట్రస్టీ కోకు షేర్లను తాకట్టుపెట్టింది. దీని ద్వారా లోన్ ఇచ్చిన సంస్థలకు నష్ట భయం ఉండక పోగా, పెట్టుబడిదారుల నమ్మకాన్ని తిరిగి పొందినట్లవుతుందని అదానీ గ్రూప్ భావిస్తోంది. కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం, అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్, అదానీ ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్, అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ కంపెనీలు తమ షేర్లను ఎస్‌బిఐక్యాప్ ట్రస్టీ కోకు తాకట్టు పెట్టాయి. అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ 0.35శాతం షేర్లను తాకట్టు పెట్టింది. అంతకు ముందు ఉన్న 0.65 షేర్లతో కలిసి మొత్తం తాకట్టు పెట్టిన షేర్లు ఒక శాతానికి చేరాయి. అదానీ ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్ 0.11 శాతం షేర్లు తాకట్టు పెట్టగా, పాత షేర్లు 0.44 శాతంతో కలిపి మొత్తం 0.55 శాతానికి చేరాయి. అలాగే అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ మొత్తం తాకట్టు పెట్టన షేర్లు 1.06శాతానికి చేరాయి. ఇందులో పాతవి 0.68 శాతం, కొత్తవి 0.38శాతంగా ఉన్నాయి. ఇటీ వల హిండెన్‌బెర్గ్ రీసెర్చ్ ఆరోపణల కారణంగా అదానీ షేర్ల ధరలు భారీగా క్షీణిస్తున్న విషయం విదితమే. పెట్టుబడిదారులు భారీగా అమ్మకాలకు దిగుతుండడంతో వారి విశ్వాసాన్ని ఎలాగైనా పొందాలనే అదానీ గ్రూప్



తమ కంపెనీల షేర్లను ఇలా తాకట్టు పెట్టి వాని నమ్మకాన్ని తిరిగి పొందాలని భావిస్తోంది. అలాగే ఇటీవల అదానీ గ్రూప్‌కు చెందిన కొన్ని కంపెనీల షేర్ల ధరలు తిరిగి కోలుకుంటున్న సంకేతాలు చూపిస్తున్నాయి.

## భారీ రిటర్నుల దిశగా స్మాల్‌క్యాప్ ఫండ్స్

**ముంబై, ఫిబ్రవరి 12:** ప్రస్తుతం మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టేవారు పెరుగుతున్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో స్మాల్, మిడ్‌క్యాప్ కంటే బ్లూచిప్, ఇండెక్స్ ఫండ్‌లే మంచివని నిపుణులు చెబుతున్నారు. అయితే లాంగ్ టర్మ్‌లో పెట్టుబడి పెట్టేవారు, రిస్క్ తీసుకునే వారు స్మాల్‌క్యాప్ ఫండ్లలో పెట్టుబడి పెట్టొచ్చని సూచిస్తున్నారు. అయితే గత మూడు సంవత్సరాలుగా అత్యుత్తమ పనితీరు కనబరచిన స్మాల్ క్యాప్ ఫండ్లు ఏమిటో ఇప్పుడను తెలుసుకుందాం. క్రిసిల్, వాల్యూ రీసెర్చ్ రెండు రేటింగ్ ఏజెన్సీలు క్వాంట్ స్మాల్‌క్యాప్ ఫండ్‌కు 5 స్టార్ రేటింగ్ ఇచ్చారు. ఈ ఫండ్ 3 సంవత్సరాలలో 50.3శాతం వార్షిక రాబడిని, అదే కాలంలో 99.41శాతం సంపూర్ణ రాబడిని ఇచ్చింది. ఈ ఫండ్ ఐటిసి, ఆర్‌బిఎల్ బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంకు, జిందాల్ స్టెయిన్‌లెస్, ఐఆర్‌బి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్ కంపెనీల్లో ఎక్కువగా పెట్టుబడి పెట్టింది. మీరు ఈ ఫండ్‌లో నెలవారీగా రూ.10వేలను సిప్‌గా ఇన్వెస్ట్ చేసి ఉంటే దాని మొత్తంగా రూ.3,60,000 కడతారు. అంటే 51.1 శాతం వార్షిక రాబడితో 3 సంవత్సరాలలో రూ.7,58.022గా మారి ఉండేది. మీరు ఫండ్‌లో సిప్ పెట్టుబడి పెట్టాలంటే కనీసం




రూ.1000తో ఈ ఫండ్‌లో ప్రారంభించాల్సి ఉంటుంది. ఇది 3 సంవత్సరాలలో 2వ అత్యధిక సిప్ రిటర్న్‌తో జాబితాలో ఉన్న మరొక స్మాల్‌క్యాప్ ఫండ్. ఫండ్ 3 సంవత్సరాల సిప్‌లో 35శాతం వార్షిక రాబడిని అందించింది. ఈ ఫండ్‌లో రూ.10వేలు నెలవారీ సిప్ చేస్తే 3 సంవత్సరాలలో రూ.6,29,394 అయి ఉండేది. ఈ ఫండ్ ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఆఫ్ ఇండియా, బ్యాంకు ఆఫ్ బరోడా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, కెపిఐటి టెక్నాలజీస్, బజాజ్ ఎలక్ట్రానిక్స్‌తో సహా టాప్ హోల్డింగ్‌తో ఈక్విటీలో 96.5శాతం పెట్టుబడులను కలిగి ఉంది. కెనరా రోబెకో స్మాల్‌క్యాప్ ఫండ్ 3 సంవత్సరాల సిప్‌లో అత్యధిక రాబడితో ఈ జాబితాలో 3వ స్థానంలో ఉంది. 3 సంవత్సరాల సిప్‌లో, ఫండ్ 32.94శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. అదే సమయంలో ఇది 59.92శాతం సంపూర్ణ రాబడిని ఇచ్చింది. ఈ ఫండ్‌లో నెలవారీ రూ.10,000 సిప్‌తో 3 సంవత్సరాలలో పెట్టుబడి పెడితే దాని విలువ ఇప్పుడు రూ.6,24,011గా మారి ఉండేది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.